సమావేశము – V
వాల్యూం – I
నెం. 10

వెల : రూ. 125-00
26 మార్చి, 2025
బుధవారము

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

I. **2025-26 సంవత్సరానికిగాను వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెట్) :** ... 1

2025-26 సంవత్సరానికిగాను గ్రాంట్ల కొరకు అభ్యర్థనపై **నాలుగవ మరియు చివరి రోజు** ఓటింగు:

1. గవర్నరు మరియు మంత్రిమండలి
2. సాధారణ పరిపాలన మరియు ఎన్నికలు
3. న్యాయపాలన
4. హోం పాలన
5. విత్తపాలన, ప్రణాళిక, సర్వేలు మరియు గణాంకాలు
6. ఇంధనం
7. రాష్ట్ర శాసన మండలి
8. రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు సహాయం
9. గృహ నిర్మాణం
10. సమాచార మరియు పౌరసంబంధాలు
11. నీటిపారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి
12. పౌరసరఫరాల నిర్వహణ

II. **2024-25 సంవత్సరానికిగాను వ్యయపు అనుబంధ అంచనాలు:**

1. ఉప ముఖ్యమంత్రి (ఆర్థిక, ప్రణాళిక మరియు ఇంధన) శ్రీ భట్టివిక్రమార్క మల్లు ఇలా ప్రతిపాదిస్తారు...2025, మార్చి 25 తేదీ నాటి నోటీసులో తెలిపిన అభ్యర్థనల శీర్షిక ప్రకారం 2024-25 సంవత్సరంలో తదుపరి వ్యయానికి రూ.50471,16,27,000/- లకు మించని సొమ్మును ప్రభుత్వానికి మంజూరు చేయవలెను.
2. 2024-25 సంవత్సరానికిగాను అనుబంధ వ్యయపు అంచనాలపై చర్చ మరియు ఓటింగు.

III. **వాయిదా ప్రతిపాదనలు** ... 154

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
		శ్రీమతి వి.ఎస్.ప్రసన్నకుమారి
ఉప కార్యదర్శులు	:	శ్రీమతి ఎస్. నాగమణి
		శ్రీ ఎమ్. రఘుమారెడ్డి
		శ్రీ ఎ. సుధాకర్
సహాయ కార్యదర్శులు	:	శ్రీ పి. శ్రీనివాస్
		శ్రీమతి ఎ. పద్మాసిని
		శ్రీమతి ఎస్.వి.వి. సత్యశ్రీ
		శ్రీ ఎస్. సుజిత్ కుమార్
		శ్రీ కె. భాస్కర శ్రీనివాస్
		శ్రీ సి.కె. వినోద్‌కుమార్
		శ్రీమతి బి. ప్రమీల
		శ్రీ ఆర్. రమణయ్య
		శ్రీ సిహెచ్. నాగరాజు
		శ్రీ పి. వెంకటేశం
		శ్రీ మహమ్మద్ హామీదుద్దీన్
		శ్రీ పి. వి.సునీల్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ జి. రాజేశ్వరరెడ్డి

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(3వ శాసన సభ)

(ఐదవ సమావేశం – పదవ రోజు)

బుధవారము, మార్చి 26, 2025

(సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

***

MR. SPEAKER:- Fourth and Last Day of voting of Demands for Grants for 2025-26.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 2025-26

I request the Minister for Legislative Affairs, on behalf of the Chief Minister to move the Demand No.II (2) – Governor and Council of Ministers.

SRI D.SRIDHAR BABU: (MINISTER FOR INFORMATION TECHNOLOGY, ELECTRONICS & COMMUNICATIONS, INDUSTRIES & COMMERCE AND LEGISLATIVE AFFAIRS) (DEPUTIZING THE CHIEF MINISTER):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.30,72,50,000/- under Demand No.II(2) – Governor and Council of Ministers."

MR. SPEAKER:- I request the Minister for Legislative Affairs, on behalf of the Chief Minister to move the Demand No.IV (4) – General Administration and Elections.

SRI D.SRIDHAR BABU: (MINISTER FOR INFORMATION TECHNOLOGY, ELECTRONICS & COMMUNICATIONS, INDUSTRIES & COMMERCE AND LEGISLATIVE AFFAIRS) (DEPUTIZING THE CHIEF MINISTER):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.447,63,44,000/- under Demand No.IV (4) – General Administration and Elections."

MR. SPEAKER:- I request the Minister for Legislative Affairs, on behalf of the Chief Minister to move the Demand No.III (3) – Administration of Justice.

SRI D.SRIDHAR BABU: (MINISTER FOR INFORMATION TECHNOLOGY, ELECTRONICS & COMMUNICATIONS, INDUSTRIES & COMMERCE AND LEGISLATIVE AFFAIRS) (DEPUTIZING THE CHIEF MINISTER):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.2072,66,34,000/- under Demand No.III (3) – Administration of Justice."

MR. SPEAKER:- I request the Minister for Legislative Affairs, to move the Demand No.I (1) – State Legislature.

SRI D.SRIDHAR BABU: (MINISTER FOR INFORMATION TECHNOLOGY, ELECTRONICS & COMMUNICATIONS, INDUSTRIES & COMMERCE AND LEGISLATIVE AFFAIRS):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.250,71,52,000/- under Demand No. I(1) – State Legislature.

MR. SPEAKER:- I request the Minister for Transport and BC Welfare on behalf of the Chief Minister to move the Demand No.X(10) – Home Administration."

SRI PONNAM PRABHAKAR (MINISTER FOR BACKWARD CLASSES WELFARE AND TRANSPORT) (DEPUTIZING THE CHIEF MINISTER):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.10188,00,53,000/- under Demand No. X (10) – Home Administration."

MR. SPEAKER:- I request the Deputy Chief Minister to move the Demand No.IX(9) – Fiscal Administration, Planning, Surveys and Statistics.

SRI BHATTI VIKRAMARKA MALLU (DY.CHIEF MINISTER, FINANCE & PLANNING AND ENERGY):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.17589,08,47,000/- under Demand No. IX (9) – Fiscal Administration, Planning, Surveys and Statistics."

MR. SPEAKER:- I request the Deputy Chief Minister to move the Demand No.XXXV (35) – Energy.

SRI BHATTI VIKRAMARKA MALLU (DY.CHIEF MINISTER, FINANCE & PLANNING AND ENERGY):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.16074,76,95,000/- under Demand No.XXXV (35) – Energy."

MR. SPEAKER:- I request the Minister for Revenue and Housing, Information & Public Relations to move the Demand No. V (5) – Revenue, Registration and Relief."

SRI PONGULETI SRINIVAS REDDY (MINISTER FOR REVENUE, HOUSING AND INFORMATION & PUBLIC RELATIONS):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.13339,74,89,000/- Demand No. V (5) – Revenue, Registration and Relief."

MR. SPEAKER:- I request the Minister for Revenue, Housing and Information & Public Relations to move the Demand No. XVIII (18) – Housing.

SRI PONGULETI SRINIVAS REDDY (MINISTER FOR REVENUE, HOUSING AND INFORMATION & PUBLIC RELATIONS):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.8563,37,78,000/- under Demand No. XVIII (18) – Housing."

MR. SPEAKER:- I request the Minister for Revenue and Housing, Information & Public Relations to move the Demand No. XIX (19) – Information and Public Relations.

SRI PONGULETI SRINIVAS REDDY (MINISTER FOR REVENUE, HOUSING INFORMATION & PUBLIC RELATIONS):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.430,13,85,000/- under Demand No. XIX (19) – Information and Public Relations."

MR. SPEAKER:- I request the Minister for Irrigation CAD, Food & Civil Supplies to move the Demand No. XXXIII (33) –Irrigation and Command Area Development.

SRI NALAMADA UTTAM KUMAR REDDY (MINISTER FOR IRRIGATION & COMMAND AREA DEVELOPMENT AND FOOD & CIVIL SUPPLIES):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.23330,65,05,000/- under Demand No. XXXIII (33) – Irrigation and Command Area Development."

MR. SPEAKER:- I request the Minister for Irrigation & CAD and Food & Civil Supplies to move the Demand No. XXXVIII (38) –Civil Supplies Administration.

SRI NALAMADA UTTAM KUMAR REDDY (MINISTER FOR IRRIGATION & COMMAND AREA DEVELOPMENT AND FOOD & CIVIL SUPPLIES):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.3954,80,54,000/- under Demand No. XXXVIII (38) – Civil Supplies Administration."

DEMAND NO. IX - FISCAL ADMINISTRATION, PLANNING, SURVEYS AND STATISTICS

71. Sri Thanneeru Harish Rao:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 17589,08,47,000/- for fiscal Administration, Planning, Surveys and Statistics by 100/-

మహిళలకు మహాలక్ష్మి పథకంలో నెలకు 2500/- రూపాయలు ఇవ్వనందుకు.

72. To reduce the allotment of Rs. 17589,08,47,000/- for fiscal Administration, Planning, Surveys and Statistics by 100/-

రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్, రిటైర్మెంట్ బెనిఫిట్లు ఇవ్వనందుకు.

73. To reduce the allotment of Rs. 17589,08,47,000/- for fiscal Administration, Planning, Surveys and Statistics by 100/-

సర్పంచులకు, చిన్న కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు చెల్లించనందుకు.

74. To reduce the allotment of Rs. 17589,08,47,000/- for fiscal Administration, Planning, Surveys and Statistics by 100/-

ప్రభుత్వం ప్రకటించిన విధంగా కల్యాణలక్ష్మి పథకంలో నగదు సహాయంతో పాటు తులం బంగారం ఇవ్వనందుకు.

75. To reduce the allotment of Rs. 17589,08,47,000/- for fiscal Administration, Planning, Surveys and Statistics by 100/-

ప్రభుత్వం ప్రకటించిన విధంగా సంపూర్ణ ఋణ మాఫీ కోసం 31 వేల కోట్ల రూపాయలు నిధులు ఇవ్వనందుకు.

76. To reduce the allotment of Rs. 17589,08,47,000/- for fiscal Administration, Planning, Surveys and Statistics by 100/-

ప్రభుత్వం ప్రకటించిన విధంగా మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయకపోవడం మరియు ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌ను అమలు చేయకపోవడం

77. To reduce the allotment of Rs. 17589,08,47,000/- for fiscal Administration, Planning, Surveys and Statistics by 100/-

విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు ఇవ్వనందుకు.

78. To reduce the allotment of Rs. 17589,08,47,000/- for fiscal Administration, Planning, Surveys and Statistics by 100/-

ప్రభుత్వ ఉద్యోగులకు D.A.లు ఇవ్వకపోవడం మరియు P.R.C. అమలు చేయనందుకు

79. To reduce the allotment of Rs. 17589,08,47,000/- for fiscal Administration, Planning, Surveys and Statistics by 100/-

రాష్ట్రంలో M.L.A/M.L.C. లకు ACDP నిధులు విడుదల చేయనందుకు నిరసనగా సిద్దిపేట నియోజకవర్గంలో S.D.F. నిదులు రద్దు చేసినందుకు.

80. Sri Kalvakuntla Sanjay:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 17589,08,47,000/- for fiscal Administration, Planning, Surveys and Statistics by 100/-

సర్పంచ్‌లకు వారు చేసిన పనులకు బిల్లులు చెల్లించకపోవడం వలన వారికి కలిగిన ఇబ్బందులు.

To reduce the allotment of Rs. 17589,08,47,000/- for fiscal Administration, Planning, Surveys and Statistics by 100/-

మన ఊరు - మన బడి పనులు చేసి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడం వలన జరిగిన ఇబ్బందులు.

82. Palla Rajeshwar Reddy:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 17589,08,47,000/- for fiscal Administration, Planning, Surveys and Statistics by 100/-

సర్పంచ్‌లు చేసిన గ్రామీణాభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించకపోవడం వలన వారికి అనేక ఇబ్బందులు.

83. To reduce the allotment of Rs. 17589,08,47,000/- for fiscal Administration, Planning, Surveys and Statistics by 100/-

రిటైర్డ్ ఎంప్లాయిస్‌కు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకపోవడం వలన వారికి ఇబ్బందులు.

84. Smt. Vakiti Sunitha Laxma Reddy:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 17589,08,47,000/- for fiscal Administration, Planning, Surveys and Statistics by 100/-

నర్సాపూర్‌లో S.D.F. నిధులు క్యాన్సిల్ చేసినందుకు.

85. Dr. Palvai Harish Babu: Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 17589,08,47,000/- for fiscal Administration, Planning, Surveys and Statistics by 100/-

The Public debt figures shown in the Budget 2025-26 are incorrect. It should also include off Budget borrowings.

DEMAND NO. XXXV - ENERGY

86. Sri Thanneeru Harish Rao:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 16074,76,95,000/- for Energy by 100/-

వ్యవసాయ రంగానికి అప్రకటిత విద్యుత్ కోతలు విధించడం.

87. Sri Palla Rajeshwar Reddy:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 16074,76,95,000/- for Energy by 100/-

గ్రామాల్లో వ్యవసాయానికి కరెంటు సరిగ్గా ఇవ్వకపోవడం వలన రైతులకు ఇబ్బందులు.

88. Dr. Palvai Harish Babu:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 16074,76,95,000/- for Energy by 100/-

The Power distribution companies are reeling under debt to the tune of more than Rs.65,000/- crores and these mere allocations are insufficient.

89. Sri Kunamneni Sambasiva Rao:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 16074,76,95,000/- for Energy by 100/-

సింగరేణి సంస్థలో పెన్షన్ పొందుతున్న మాజీ ఉద్యోగుల పాత పెన్షన్ విధానాన్ని సవరించి, పెన్షన్ మొత్తాన్ని పెంచడంతో పాటు వారికి వైద్య సౌకర్యాలు ఇండ్ల స్థలాల వంటి సౌకర్యాలను కల్పించడానికై అవసరమైన నిధులను కేటాయించనందుకు నిరసనగా.

90. To reduce the allotment of Rs. 16074,76,95,000/- for Energy by 100/-

సింగరేణి సంస్థలో మంజూరైన బొగ్గు గనులకు అనుమతులు లభించకపోవడం. మంజూరైన వాటికి (గనులకు) అటవీ, పర్యాటక శాఖల నుండి సకాలంలో అనుమతులు పొందడంలో ప్రభుత్వం నిర్లక్ష్యానికి నిరసనగా.

91. To reduce the allotment of Rs. 16074,76,95,000/- for Energy by 100/-

జెన్కో, ట్రాన్స్కో విద్యుత్ సంస్థలలో దీర్ఘకాలికంగా పని చేస్తున్న ఆర్టిజన్లకు కనీస వేతన చట్టం అమలు పరిచి, ఉద్యోగ భద్రత కల్పించనందుకు నిరసనగా.

DEMAND No. IV - GENERAL ADMINISTRATION AND ELECTIONS

92. Sri Kunamneni Sambasiva Rao:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 447,63,44,000/- for General Administration and Elections by 100/-

రాష్ట్ర విభజనానంతరం అనేక మంది ప్రభుత్వ ఉద్యోగులు, హోమ్‌గార్డ్స్, తెలంగాణకు చెందిన వారు ఆంధ్ర ప్రదేశ్‌లోను, ఆంధ్ర ప్రదేశ్‌కు చెందినవారు తెలంగాణలోనూ పనిచేస్తున్నారు. తక్షణమే వారందరిని వారి వారి స్వస్థలాలకు బదలీలు చేయవలసిందిగా కోరుతూ.

DEMAND No. X - HOME ADMINISTRATION

93. Sri Kunamneni Sambasiva Rao:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 10188,00,53,000/- for Home Administration by 100/-

రాష్ట్ర పోలీసు శాఖలో పోలీసులకు బకాయిలుగా ఉన్న ఐదు డి.ఎ.లు సరెండర్లు, టి.ఎ.లను ఇంతవరకు చెల్లించనందుకు నిరసనగా.

94. To reduce the allotment of Rs. 10188,00,53,000/- for Home Administrationy by 100/-

రాష్ట్రవ్యాప్తంగా చిరకాలంగా కారాగారాలలో మగ్గుతున్న 65 సంత్సరాలు పైబడిన వృద్ధ ఖైదీలను, అనార్యోగంతో బాధపడుతున్న ఖైదీలను, సత్ప్రవర్తన కలిగిన ఖైదీల విడుదలకై తగు చర్యలు చేపట్టనందుకు నిరసనగా.

DEMAND No. V - REVENUE, REGISTRATION AND RELIEF

95. Sri Thanneeru Harish Rao:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1339,74,89000/- for Revenue, Registration and Relief by 100/-

రాష్ట్రంలో గృహ లక్ష్మి పథకంలో రాష్ట్రంలో నిర్మించిన ఇండ్లకు బిల్లులు చెల్లించుట, ఇందిరమ్మ ఇండ్ల క్రిందకి కన్వర్షన్.

DEMAND No. XVIII - HOUSING

96. Sri Prashanth Reddy Vemula:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 8563,37,78,000/- for Housing by 100/-

ఇందిరమ్మ ఇండ్లను నిర్మించనందుకు మరియు SC, ST లకు అదనంగా లక్ష రూపాయలు కేటాయించనందుకు.

97. Smt. Vakiti Sunitha Laxma Reduy: Speaker Sir, I beg to move.

నార్సాపూర్ మున్సిపాలిటిలో డబుల్ బెడ్ రూమ్‌లు కంప్లీట్ చేయకపోవడం గురించి.

98. Smt. Patlolla Sabttha Indra Reddy:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 8563,37,78,000/- for Housing by 100/-

మహేశ్వరం నియోజకవర్గంలో బబుల్ బెడ్ రూమ్‌లను వెంటనే లబ్ధిదారులకు అప్పగించడం కోరకు.

99. Sri Kunamneni Sabmasiva Rao:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 8563,37,78,000/- for Housing by 100/-

రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన పేదలందరిని గుర్తించి డబుల్ బెడ్ రూమ్‌లను వారికి కేటాయించడానికై తగు చర్యలు చేపట్టనందుకు నిరసనగా.

100. Sri Kunamneni Sabmasiva Rao:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 8563,37,78,000/- for Housing by 100/-

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపులో హామీ ఇవ్వకపోవడం, వారికి సకాలంలో అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, బస్ సౌకర్యాలు కల్పించడంలో వైఫల్యాల పట్ల నిరసనగా.

DEMAND No. XXXIII - IRRIGATION AND COMMAND AREA DEVELOPMENT

101. Sri Thanneeru Harish Rao:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 23330,65,05,000/- for Irrigation and Command Area Dvelopment by 100/-

M-Sagar Project లో నిర్వాసితులకు పెండింగులో ఉన్న బకాయిలు చెల్లించుట గురించి.

102. To reduce the allotment of Rs. 23330,65,05,000/- for Irrigation and Command Area Development by 100/ -

కాళేశ్వరంలో భాగంగా ఉన్న M-Sagar, R-Sagar, K. Pochamma Sagar,Gundlamalla Project ల క్రింద ఆయకట్టు కన్వర్షన్‌కు . L.A. కు నిధులు విడుదల చేయకపోవడం, పనులు జరగకపోవడం.

103. To reduce the allotment of Rs. 23330,65,05,000/- for Irrigation and Command Area Development by 100/-

M-Sagar, Project క్రింద Ivkode Lift పనులు పూర్తి చేయకపోవడం వల్ల 20,000 ఎకరాల ఆయకట్టుకు నీరు అందక పోవడం – పనులు త్వరగా పూర్తి చేయాలని.

104. Sri Palla Rajeshwar Reddy:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 23330,65,05,000/- for Irrigation and Command Area Development by 100/-

దేవాదుల మోటార్స్ సకాలంలో ఆన్ చేయకపోవడం వల్ల వేలాది ఎకరాలలో పంట ఎండిపోవడం – ప్రభుత్వ నిర్లక్ష్యం. రైతులకు నష్టపరిహారం చెల్లించుట.

105. Sri Thanneeru Harish Rao:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 23330,65,05000/- for Irrigation and Command Area Development by 100/-

యాసంగి పంటలకు సరైన సాగునీరు అందించడంలో విఫలం.

106. Sri Palvai Harish Babu:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 23330,65,05,000/- for Irrigation and Command Area Development by 100/-

The Dr. B.R. Ambedkar Pranahitha - Chevella Sujala Sravanthi Project was allocated a mere sum of Rs. 32 Crores which is just sufficient for a DPR to be made.

DEMAND No. XXXVIII - CIVIL SUPPLIES ADMINISTRATION

107. Sri Kunamneni Sambasiva Rao:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 3954, 80,54,000/- for Civil Supplies Administration by 100/-

రాష్ట్ర వ్యాప్తంగా పర్యాటక శాఖలో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, డైలీ వేజెస్ పద్ధతిలో పని చేస్తున్న సిబ్బందికి కనీస వేతన చట్టం అమలుపరచడంలో వారి వారి సర్వీసులను క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రత కల్పించే చర్యలు చేపట్టనందుకు నిరసనగా.

MR. SPEAKER:- All the Demands are moved. Cut Motions from 71-107 are deemed to have been moved.

Now, discussion on the Demands for Grants.

ఈరోజు సాయంత్రం 5 గంటల కల్లా సభను వాయిదా వేస్తున్నాను. కావున సభ్యులు, మంత్రులు సహకరించ వలసిందిగా కోరుతున్నాను. డా. సంజీవరెడ్డి మాట్లాడ వలసిందిగా కోరుతున్నాను.

(ఈ సందర్భంగా సభ్యురాలు శ్రీమతి వాకిటి సునీత లక్ష్మారెడ్డి గౌరవ సభాపతికి పిటిషన్ సమర్పిస్తామన్నారు.)

మేడమ్, నిన్ననే ఇవ్వమన్నాను కదా. ఓ.కె. చెప్పండి.

శ్రీమతి వాకిటి సునీతాలక్ష్మారెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా. తెలంగాణ రజక సంఘానికి సంబంధించిన సమస్యలపైన గతంలో గౌరవ ముఖ్యమంత్రిగారు పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, అదే విధంగా ప్రస్తుతం వారు ఎదుర్కొంటున్న సమస్యలపైన పిటిషన్‌ను ఇవ్వడం జరుగుతోంది. విద్యుత్తుకు సంబంధించి రూ.300 కోట్లు బకాయిలున్నాయని, ఫెడరేషన్ నుండి వారికి లోన్స్ ఇవ్వాలని కోరుతున్నారు. అదేవిధంగా మొన్న ఇస్త్రీ చేసుకుంటూ ఇద్దరు మహిళలు చనిపోవడం జరిగింది. ఇలాంటి ప్రమాదవశాత్తు చనిపోయిన వారికి రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరుతూ, వారి పిటిషన్‌ను మీకు పంపిస్తున్నాను.

శ్రీ పట్లోళ్ల సంజీవరెడ్డి (నారాయణ్‌ఖేడ్):- ధన్యవాదాలు అధ్యక్షా. ముఖ్యంగా నేను రెవెన్యూకి సంబంధించిన అంశం గురించి మాట్లాడుతాను. గత ప్రభుత్వంలో తీసుకొచ్చిన ధరణిలో చాలా అవకతవకలున్నాయన్న విషయాన్ని మీకు ఇంతకు ముందు

కూడా చెప్పడం జరిగింది. మన కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చి మొన్న అసెంబ్లీలో పాస్ చేసుకోవడం జరిగింది కానీ, అవి ఇంకా అమలులోకి రాకపోవడం వల్ల చాలా మంది రైతులు సమస్యలను ఎదుర్కొంటున్నారు. గతంలో ఉన్న పరిణామాలను చూస్తే, ధరణీలో సర్వే నెంబర్ మిస్టేక్స్, భూమి హెచ్చుతగ్గులు, రెక్టిఫికేషన్ గురించి మనము ఇప్పుడు చెప్పడం జరిగింది. 3 ఎకరాలుంటే 3 గుంటలని, 30 ఎకరాలుంటే కూడా 3 గుంటలని, ఒక సర్వే నెంబర్ మీద సిబీఐ కేసు ఉంటే ఆ మొత్తం సర్వే నెంబర్ అంతా సీబీఐ కేసుందని, ఒక సర్వే నెంబర్‌లో పార్శిల్‌గా ల్యాండ్ ఉంటే ఆ ల్యాండ్‌లో కూడా మొత్తం గవర్నమెంట్ ల్యాండ్ అనే విధంగా అనేక అవకతవకలున్న వాటిని ఇప్పటికీ కూడా మనం చట్టం తీసుకొచ్చినా కూడా ఒక దారికి రావడం లేదు. అన్ని అనుమతులు సరిగ్గానే ఉన్నా రెక్టిఫికేషన్ కావడం లేదు. వారు చాలా బీదవారుగా ఉన్న వారికి గవర్నమెంట్ సర్వే నెంబర్-1 అని పడింది. భూమి ఎక్కువ ఉంటే కూడా తక్కువ చూపించడం జరుగుతుంది. ఇవే కాకుండా ఫారెస్ట్ ల్యాండ్స్‌కి సంబంధించి గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఇప్పటి వరకు నెరవేరలేదు. గతంలో మన్మోహన్‌సింగ్‌గారు పట్టాలు ఇచ్చినవాటికి కూడా కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా వాటికి పాస్ బుక్స్ ఇవ్వడం కుదరనందున, పాస్ బుక్స్ ఇప్పించాలని గత సభలో కూడా మాట్లాడినప్పుడు ఇస్తామని చెప్పారు గానీ, ఇప్పటి వరకు కూడా నెరవేరనందున ప్రభుత్వం ఈ విషయం మీద దృష్టి పెట్టాలని కోరుతున్నాను.

10.10 ఉ. మా నారాయణఖేడ్ నియోజకవర్గంలో చాలా చోట్ల పోడు భూముల గురించి రిప్రజంటేషన్ ఇవ్వడం జరిగింది. గత ప్రభుత్వంలో కొంతమంది అధికారులు వారి స్వలాభం కోసం న్యాయంగా ఉన్న వాటిని కూడా ఇప్పటివరకు పూర్తి చేయడం లేదని తమద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకొస్తున్నాను. గత ప్రభుత్వంలో పోడు భూముల గురించి ఎన్నో కేసులు పెట్టడం జరిగింది. చాలా మంది ఎస్టీ సోదరులు మహిళలపై కేసులు పెట్టడం జరిగింది. వారు ఎన్నో సంవత్సరాల నుండి 3 తరాల నుండి పోడు భూములను దున్నుకొని బ్రతుకుతున్నారు. అంతేగాకుండా పెద్ద శంకరంపేట మండలంలో రాణి శంకరమ్మ అనే భూములున్నాయి. 3 తరాల నుండి చిన్న, సన్నకారు రైతులు రెండు, మూడు ఎకరాలు భూమిలో పంటలు పండించుకొని బ్రతుకుతుంటే, దరిద్రమైన ధరణీలో ఎప్పుడో అమ్ముకొని అమెరికాలో ఉంటున్న భూస్వాముల పేర్లు రావడం జరిగింది. దీని గురించి గత కలెక్టర్లకు ఎన్నోసార్లు మొర పెట్టుకున్నప్పటికీ, ఇప్పటి వరకు స్పందన లేదు. గత ప్రభుత్వంలో ఉండే టీఆర్ఎస్ నాయకులు రైతులను భయభ్రాంతులకు గురిచేసి, వారందరిని భయపెట్టి, వీటన్నింటిపై కన్నేసి రూ.10, 20 లక్షలు తీసుకొని వారి పేరు మీద రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని తమద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకొస్తున్నాను.

గతంలో కాంగ్రెస్ వారు ఇచ్చిన అసైన్డ్ భూముల్లో ఇప్పుడు పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు, స్మశాన వాటికలు పెట్టడం జరిగింది. చాలా చోట్ల మన ప్రభుత్వం ఇండ్ల కొరకు స్థలాలను సేకరిస్తుంది. మొదటి విడతలో భూమి ఉన్న వారికి ఇండ్లు శాంక్షన్ చేస్తామని చెప్పారు. రెండవ విడతలో స్థలంతో పాటు ఇండ్లు శాంక్షన్ చేయడం జరుగుతుందని చెప్పాము. ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాలు గానీ, పల్లె ప్రకృతి వనాలు గానీ నిర్వీర్యంగా ఉన్నాయి. గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలు సరిగ్గా లేక గడ్డి మొలిచి పాములు తిరుగుతూ నిరుపయోగంగా ఉన్న పల్లె ప్రకృతి వనాలను తీసుకొని ఔట్ స్కట్స్ లేఔట్లు చేసి బీదవారికి ఇచ్చి ఇండ్లు కట్టివ్వాలని తమ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తున్నాను.

అధ్యక్షా, గతంలో కూడా విరాసత్ భూముల గురించి సభలో చెప్పడం జరిగింది. తండ్రి చనిపోతే వారి పిల్లల పేరు మీద రావాలంటే గత ప్రభుత్వంలో కనీసం ఎకరానికి రూ.3,000/- ఖర్చు అవుతుంది. దీనిని కూడా చేయకుండా సతాయిస్తున్నారు. రైతులు చెప్పులు అరిగే విధంగా తహాశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. ఇది చాలా అన్యాయంగా ఉంది. ఎందుకంటే, వారి తండ్రి చనిపోతే, పిల్లల పేరు మీద రావడానికి ఇంత కష్టపడాల్సిన అవసరం ఏర్పడుతోంది. గత ప్రభుత్వంలో వీటి గురించి పట్టించుకున్న నాథుడే లేడు. గతంలో 54 కాస్తుల కాలం ప్రకారం ప్రభుత్వ భూమి అని పడిందో, అటువంటి వాటిని చేతి వాటం చూపించి, గత ప్రభుత్వంలోని బీఆర్ఎస్ బడా నాయకుల పేరు మీద మార్చుకోవడం జరిగింది. ఒక ఎంక్వైరీ లేదు,

ఒక ప్రొసీడింగ్ లేదు, పంచనామ కూడా చేయకుండా వారందరూ డైరెక్ట్‌గా కంప్యూటర్ ఆపరేటర్లతో కలిసి వారి పేరు మీద చేయించుకోవడం జరిగింది. ఇటువంటి వాటిపై దృష్టి పెడుతున్నాము. చాలావరకు ఇవన్నీ 2017-20లో కూడా వారి పేరు మీద చేయించుకోవడం జరిగింది. ఏ విధంగా వచ్చాయి అని తహశీల్దార్లను అడిగితే జవాబు లేకుండా పోయింది. దీనిపై కలెక్టర్ గారికి కూడా కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. ఎందుకంటే, గతంలో ప్రభుత్వ భూములుగా గుర్తింపబడ్డవాటిన్నింటిని కూడా మధ్యలో ఎవరి పేరు మీదైనా ఛేంజ్ అయితే వారి పేర్లు క్యాన్సిల్ చేయించి, ప్రభుత్వం తిరిగి యథావిధిగా తీసుకునే విధంగా పబ్లిక్‌కు ఉపయోగకరంగా ఉండే విధంగా చేయడం జరిగిందనే విషయాన్ని తమరి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తున్నాను.

రిజిస్ట్రేషన్ స్లాట్ బుకింగ్ గురించి నా దృష్టికి వచ్చింది. మనం స్లాట్ బుక్ చేసి మళ్ళీ క్యాన్సిల్ చేయడం జరిగింది. అటువంటి ఇంకా లక్షల రూపాయలున్నాయని ప్రభుత్వం నుండి ఇప్పటివరకు వెనక్కి రాలేదనే విషయన్ని తమరి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తున్నాను. ముఖ్యంగా కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాలన్నీ కూడా ఈ ప్రభుత్వం తిరిగి తీసుకొని పేదలకు అందేవిధంగా చూడాలని కోరుతున్నాను. గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న నాయకులు చాలా చోట్ల ఇచ్చిన అసైన్డ్ భూములను వారి పేరు మీదకు మార్చుకోవడం జరిగింది. ఇంకొక విషయం అసైన్డ్ చేసిన వారిని భయపెట్టి వారి దగ్గర ఎకరానికి రూ.60 లక్షలుంటే వారు రూ.15 లక్షలు ఇచ్చి వారి పేరు మీద సాదాబైనామాల ద్వారా తీసుకోవడం జరిగింది. అది రిజిస్ట్రేషన్ కాదు కాని, బలవంతంగా వ్యాపార కలాపాలు చేస్తూ, కమర్షియల్ యాక్టివిటీకి వాడుకుంటున్నారు. ఇటువంటివి నారాయణఖేడ్ టౌన్ పరిసర ప్రాంతాల్లో చాలా ఉన్నాయి. వీటన్నింటిని తమరి దృష్టికి తీసుకొస్తున్నాను.

మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇరిగేషన్ శాఖను బాగుపరచడం జరుగుతోంది. గత టీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం కాళేశ్వరం మీదనే దృష్టిపెట్టింది. సర్పంచుల నిధులు, ఎన్ఆర్ఈజీఎస్ నిధులు తీసుకెళ్ళి కాళేశ్వరంలో పెట్టింది. కానీ, ఈరోజు అది కూడా కూలిపోయిందని తమరి దృష్టికి తీసుకొస్తున్నాను. ఇంకా చాలా చిన్న చిన్న ప్రాజెక్టులున్నాయి.

ముఖ్యంగా గత ప్రభుత్వంలో మా నారాయణఖేడ్ నియోజకవర్గానికి సంబంధించి బసవేశ్వర ప్రాజెక్టుకు ప్రతిపాదనలు పెట్టినప్పటికీ, ఎలాంటి నిధులు కేటాయించలేదనే విషయాన్ని తమరి దృష్టికి తీసుకురావడం జరిగింది. 19-A ప్యాకేజ్ పూర్తై కాళేశ్వరం ద్వారా, మల్లన్న సాగర్ ద్వారా నీళ్ళు సింగూరులోకి వచ్చి బసవేశ్వర ప్రాజెక్టు అనేది వయబులిటీ అవుతుంది. కానీ, ఇప్పటి వరకు 19-A ప్యాకేజ్ సర్వే చేపట్టలేదు, అమౌంట్ కూడా పెట్టలేదనే విషయన్ని తమ ద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకొస్తున్నాను. 19-A ప్యాకేజ్ నిధులు అలాట్ చేసి ఆ కాళేశ్వరం ప్రాజెక్టు నుండి మల్లన్న సాగర్ ద్వారా నీరు సింగూరులో వచ్చే విధంగా కృషి చేయాలని చెబుతున్నాను. ఎందుకంటే, సింగూరులో కేవలం 29 టీఎంసీల నీళ్ళు ఉంటున్నాయి. 29 టీఎంసిల నుండి మన జంట నగరాలకు కూడా సుమారు 7, 8 టీఎంసీలు త్రాగునీటి అవసరాలకు వాడుకుంటున్నారు. నిజాంసాగర్‌కు 8 టీఎంసీలు, ఘన్‌పూర్ ఆయకట్టుకు కూడా 4 టీఎంసీల నీటిని ఇవ్వడం జరుగుతోంది. నారాయణఖేడ్ నియోజకవర్గానికి త్రాగునీటి సమస్య వచ్చింది. ఈ నీటిని క్రిందికి వదలడం ద్వారా దాదాపు ఐదారు మండల్లాల్లో బోర్లు ఎండిపోయాయి. జహీరాబాద్, అందోల్ నియోజకవర్గంలోని చాలా మండల్లాల్లో భూగర్భ జలాలు అడుగంటిపోయి త్రాగునీటి కొరత ఏర్పడుతోంది. అందుకే నేను గతంలో కూడా చెప్పడం జరిగింది. ఈ నీటిని కేవలం మంజీర పరివాహక ప్రాంతంలో సింగూరులోనే ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగింది. ముఖ్యంగా నారాయణఖేడ్‌లో మేము ప్రతిపాదించిన ఒకే ఒక మీడియం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఉంది. అది నల్లవాగు ప్రాజెక్టు. ఆ నల్లవాగు ప్రాజెక్టుకు ఎత్తిపోతల పథకం ద్వారా మంజీర నుండి రూ.75 కోట్లతో ప్రతిపాదనలు పెట్టాము. అది ఇప్పుడు ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉందని దీనిని త్వరగా ఫైనాన్స్‌లో క్లియర్ చేయాలని కోరుతున్నాను. పెద్ద పెద్ద చెరువులు, కాకివాగు ప్రాజెక్ట్ అనేటువంటివి అక్కడ ఉన్నాయి. అక్కడొక డివిజన్ ఆఫీసుకు ప్రతిపాదనలు పెట్టడం జరిగింది. నల్లవాగు ఆయకట్టుకు మోడ్రనైజేషన్ ఆఫ్ కెనాల్స్ అని పెట్టడం

జరిగింది. గత ప్రభుత్వంలో రూ.24 కోట్ల శాంక్షన్ అయితే వారు పనులు చేయకుండా అట్లే డిలే చేయడం జరిగితే, మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కాంట్రాక్టర్ల మీద ఒత్తిడి తీసుకొని వచ్చి వారికి పనులు అయ్యే విధంగా చూడడం జరిగింది. ఉపముఖ్యమంత్రి, ఫైనాన్స్ మినిస్టర్ గారి ద్వారా వారికి బిల్లులు చెల్లించడం జరిగింది. ఇంకా కొన్ని బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. అయితే మోడ్రనైజేషన్ పెడితే కెనాల్స్ ఇంకా పూర్తి కాలేదు. దాని గురించి ఇంకొక రూ.25 కోట్లు ప్రతిపాదిస్తే, అది ప్రభుత్వం దగ్గర పెండింగ్ ఉంది. దానిని క్లియర్ చేయాలని తమ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు తమరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను.

డా.పల్లా రాజేశ్వర్‌రెడ్డి (జనగాం):- ధన్యవాదాలు అధ్యక్షా. ఈ రోజు హోంశాఖ, రెవెన్యూ శాఖ, హౌజింగ్ మరియు ఐఅండ్‌పీఆర్ ఈ నాలుగు శాఖలకు సంబంధించిన డిమాండ్ల మీద మాట్లాడేందుకు అవకాశమిచ్చిన మీకు, మా ఎల్‌ఓపీ కేసీఆర్ గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను.

ముందుగా హోంశాఖపై మాకున్న ఆలోచనను తమ ద్వారా ప్రభుత్వం ముందు పెట్టే ప్రయత్నం చేస్తాను. ముఖ్యంగా తెలంగాణ పోలీస్ శాఖకు భారతదేశంలో గాని, ప్రపంచంలో గానీ మంచి పేరు ఉంది. నక్సలిజాన్ని కట్టడి చేయడంలో టెర్రరిస్ట్ యాక్టివిటీస్‌ను ఈ రాష్ట్రం నుండి భారతదేశం నుండి తరిమి వేయడంలో ఇక్కడున్న పోలీసులు చాలా యాక్టీవ్‌గా పనిచేస్తూ, మత కల్లోలాలు రాకుండా, వచ్చిన వాటిని నిరోధించడంలో, శాంతి భద్రతలు కాపాడడంలో కూడా పోలీస్ శాఖ చాలా బ్రహ్మాండంగా పనిచేస్తుండేది.

10.20 ఉ. 2014వ సంవత్సరంలో తెలంగాణ వచ్చిన తరువాత మంచిగా పని చేస్తున్న పోలీస్ డిపార్టుమెంట్‌కు ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అనేక రెవ్యూలు చేసిన తరువాత వాళ్ళకు ఇంకా ఏమిస్తే ఇంకా బెటర్‌గా చేస్తారనే ఉద్దేశంతో వారికి అనేక సదుపాయాలు, అదే విధంగా బడ్జెట్‌లో అనేక నిధులు కేటాయించడం జరిగింది. అందులో కొన్నింటిని మీ ముందు పెట్టే ప్రయత్నం చేస్తాం. ప్రపంచంలోనే ఎక్కడా లేనటువంటి ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్‌ని లక్ష కెమెరాలు ఒకేసారి చూసే విధంగా ఉండే టెక్నాలజీని తీసుకొచ్చి తెలంగాణలో హైదరాబాద్‌లో కట్టడమనేది ఒక బ్రహ్మాండమైన అగ్రెసివ్ స్టెప్ అధ్యక్షా.

అదే విధంగా, మొత్తం పోలీస్ స్టేషన్స్ అన్నింటినీ కూడా మోడ్రనైజేషన్ చేశారు. ఈ మధ్య కాలంలో నన్ను ఒక ఎడెనిమిది సార్లు అరెస్ట్ చేస్తే జనగాం పోలీస్ స్టేషన్, ఇక్కడున్న రాయదుర్గం, అల్వాల్, చాంద్రాయణగుట్ట, నార్సింగి అలాగే గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో కూడా నన్ను పెట్టారు. ఎక్కడికి పోయినా అవి పోలీస్ స్టేషన్ల లాగా లేవు. అది ఒక ఐటి కంపెనీలో ఉండే ఒక ఆఫీస్‌లా ఉంది తప్ప అందులో ఉండే ఫైలింగ్ సిస్టం గానీ, స్టాండర్డ్ ఆపరేటివ్ ప్రొసీజర్స్ (ఎస్ఓపిస్)ను ఫాలో అవ్వడం గానీ నేను అరెస్ట్ అయింది కూడా మర్చిపోయి ఇవన్నీ తెలుసుకున్నాను. అంటే కేసీఆర్ గారు వారికిచ్చిన బ్రహ్మాండమైన సదుపాయాలను ఉపయోగించి కేసులన్నింటినీ త్వరితగతిన పరిష్కరించడానికి ఆ యొక్క మెకానిజాన్ని ఉపయోగించుకుంటున్నారు.

అదే విధంగా, ట్రాఫిక్ పోలీస్ ఉన్నట్లైతే బేసిక్‌లో 30% అదనంగా జీతంలో ఇవ్వడం, అది ఎస్ఐ అయినా సిఐ అయినా ఎవరికైనా వేలాది అత్యంత బ్రహ్మాండమైన ఇన్నోవా వాహనాలను వారికివ్వడం జరిగింది. యూనిఫామ్ అలవెన్స్‌ను కూడా రూ.3,500 ఉంటే రూ.7,500 ఇవ్వడం జరిగింది. హోమ్ గార్డ్స్‌కి ఆరోజు జీతం దాదాపు రూ.10,000 ఉంటే వారికి దాన్ని రూ.30,000 పెంచడం జరిగింది. దేశంలో ఎక్కడా లేని విధంగా, తెలంగాణ రాష్ట్రంలో, హైదరాబాద్‌ను కలిపి 10లక్షల 66వేల కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. భారతదేశంలో మొదటిసారి మన తెలంగాణలో ఇ-చలాన్‌ను ఇంట్రడ్యూస్ చేయడం జరిగింది. పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా గత తొమ్మిది సంవత్సరాలలో 50,475 పోస్టులకు నోటిఫికేషన్ ఇస్తే 47,068 పోస్టులను భర్తీ చేయడం జరిగింది. ప్రమోషన్స్‌ను ఇవ్వడంలో కూడా..,

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, నేను గౌరవ సభ్యులను 2025-26 డిమాండ్స్‌పై మాట్లాడాలని అప్పీల్ చేస్తున్నాను. వాళ్ళు 2014-15 నుంచి మొదలు పెడితే ఎలా అధ్యక్షా? ఈ సంవత్సరంలో ప్రజెంట్ చేసిన డిమాండ్‌కు సంబంధించి ఇది బాగుంది, ఎక్కువ కావాలి, తక్కువ కావాలి,

ఇది చేయాలని చెప్పాలి కానీ, మొత్తం హిస్టరీ, చరిత్ర చెప్పుకుంటూ పోతే సమయం సరిపోదు. అప్పుడు, ఆనాడు, ఆరోజు పెట్టిన డిమాండ్స్‌పై గౌరవ సభ్యులందురూ కూడా మాట్లాడారు. దయచేసి అందరిని సహకరించమని కోరుతున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్:- అధ్యక్షా, గౌరవ మంత్రి గారు ముఖ్యంగా లెజిస్లేచర్ ఎఫైర్స్ మినిస్టర్ గారు.. అంటే మీరు చెప్పింది మాకే వర్తిస్తుందా సార్, మాకే వర్తిస్తుందా లేదా శాసనసభలో అందరికీ వర్తిస్తుందా.? అసెంబ్లీ మొదలైన దగ్గర నుండి మీరు ఎవరికి అవకాశమిచ్చినా గత ప్రభుత్వం, గత ప్రభుత్వం, పదిహేను నెలలైంది సార్, పదిహేను మాసాలైంది అధ్యక్షా. ఇప్పుడే పెద్దలు సంజీవ్ రెడ్డి గారు మాట్లాడారు. మాట్లాడినప్పుడు భూ భారతి, గతంలో ధరణిని తెచ్చారని మాట్లాడారు. మళ్ళీ ఆయన అదే మాట్లాడారు. మీరు అదే మాట్లాడారు.

అధ్యక్షా, నా రిక్వెస్ట్ ఏంటంటే మా సభ్యులు మాట్లాడినప్పుడల్లా, దయచేసి ఏమైనా సలహాలుంటే తీసుకోండి సార్, అంతేకానీ ఇప్పుడు సభ్యులు మాట్లాడినప్పుడు అసెంబ్లీ మొదలైనప్పటి నుంచి పదిహేను నెలలైనా ఇంకా గత, గత ప్రభుత్వం కాదు సార్. మీరు ఏమి చేస్తారో చెప్పండి. మీరు ఏమి చేస్తారో పక్కన పెట్టి.., దయచేసి నేను శ్రీధర్ బాబు గారిని రిక్వెస్ట్ చేసేదేటంటే మాకు చెప్పే ముందు సభకు చెప్పండి. అందరి సభ్యులకు కూడా చెప్పండి. ఏదైన పద్దుల మీద మాట్లాడేటప్పుడు కానీ, బిజినెస్ మీద ఏది మాట్లాడినా కానీ మీరు కూడా పదే పదే చెబుతారు సార్, క్వశ్చన్ అవర్ మాట్లాడినా, పద్దుల మీద మాట్లాడినా మీరు సబ్జెక్టుకు సంబంధించి మాట్లాడమని మీరు కూడా చెబుతారు. అది అందరికీ చెప్పండి. లేకపోతే మీరు స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వండి సార్, అందరూ అంతవరకే పరిమితంగా మాట్లాడాలని చెప్పి మీరు చెప్పండి.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, నేను అందరి గౌరవ సభ్యులను అప్పీల్ చేయడం జరిగింది. ప్రత్యేకించి మేము కూడా గత సభలో సభ్యులుగా ఉన్నాము. ఆనాడు తెలంగాణ రాష్ట్రం రాకముందు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌కు సంబంధించి, మా ప్రభుత్వంపై అనేక అంశాలు పది సంవత్సరాల పాటు మాట్లాడారు. మొత్తం పది సంవత్సరాల కాలం పాటు మాట్లాడారు. ప్రభుత్వం వారి చేతుల్లో ఉన్నా, రెండు మూడు సంవత్సరాలు దాటిపోయినా ఈ రోజు మేము ఏమి చేస్తున్నామంటే, మా సభ్యులు కూడా మాట్లాడేది పద్నాలుగు నెలలు గడిచినా తరువాత కంపారిటివ్ మీరు ఈ విధంగా చేశారు, మేము ఈ విధంగా చేయబోతున్నాము, మార్పు తీసుకురాబోతున్నామని చెప్పడం జరుగుతుంది తప్ప వారు మొత్తం 2014 నుంచి స్టాటిస్టిక్స్ మొదలు పెట్టారు. దాని వల్ల సమయం వృధా అయ్యే ప్రమాదం ఉంది. దయచేసి ఈ రోజు మరలా అందరిని కోరుతున్నాను సాయంత్రం 5.00 గం.ల వరకు పూర్తి స్థాయిలో మన డిమాండ్సన్నింటిపై కూడా చర్చ పూర్తి చేసుకోవాలి. డిమాండ్స్ పాస్ చేసుకునే సందర్భంలో సభ్యులందరిని సహకరించమని కోరుతున్నాను. ఎందుకంటే రెండుమూడు రోజుల నుంచి సమయం పన్నెండు, ఒకటి అవుతోంది. మనతోపాటు అధికారులందరూ కూడా మళ్ళీ తదుపరి రోజు వాళ్ళకు ఉన్న ఫంక్షనాలిటీస్‌లో కూడా ఇబ్బంది జరుగుతున్నందున వాటన్నింటిని దృష్టిలో పెట్టుకొని సభాపతి గారికి సహకరించవల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, ఎల్.ఏ మినిస్టర్ గారు గత అసెంబ్లీ సమావేశాల గురించి మాట్లాడారు కాబట్టే నేను మాట్లాడుతున్నాను సార్. గత అసెంబ్లీ సమావేశాల్లో వారు కూడా నెహ్రూ కాలం నుంచి చెప్పారు. రికార్డులు పరిశీలించండి. నెహ్రూ, ఇందిరా గాంధీ గారు, ఈ బిహెచ్ఈఎల్ ఎవరు కట్టారు, ఐడిబిఎల్ ఎవరు కట్టారు వంటి అన్నింటి గురించి ఎక్కువగా భట్టి గారు, శ్రీధర్ బాబు గారు కూడా చెప్పారు. ఇప్పుడు కూడా మా సభ్యుడు ఏంటంటే మేము పది సంవత్సరాల్లో ఇలా చేశాము, మీరు కూడా ఈ విధంగా చేయండి అని సూచన ఇవ్వడానికే గత ప్రభుత్వంలో మేము చేసిన పనుల గురించి చెప్తున్నారు తప్పితే వేరే ఉద్దేశం ఏమి లేదు అధ్యక్షా.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి:- అధ్యక్షా, గతం లేకుండా వర్తమానం లేదు. ఆ గతం యొక్క రిఫరెన్స్ ఇవ్వాలని శ్రీధర్ బాబు గారు చెప్పారు కాబట్టి ఆ రిఫరెన్స్ మాత్రమే ఇస్తాను. 2014 నుంచి 2023 వరకు మన పోలీసుని ఒక నెక్స్ట్ లెవల్‌కు తీసుకుపోవడానికి కావాల్సింది బడ్జెటే అధ్యక్షా. ఆ బడ్జెట్

కేటాయింపులు, ఆ బడ్జెట్ కేటాయింపులతోనే ఇన్ఫ్రాస్ట్రక్చర్ పెంచడం, ఆ బడ్జెట్ కేటాయింపులతోనే ఎక్కువ పర్సన్స్‌ని అపాయింట్ చేసుకోవడం, బడ్జెట్ కేటాయింపులు అధికంగా ఇవ్వడం వలనే మిగతా అన్ని కార్యక్రమాలు కూడా బ్రహ్మాండంగా జరగడానికి బడ్జెటే మూలం. కాబట్టి ఆ బడ్జెట్ మీదనే నేను మాట్లాడుతాను.

ఆనాడు ఒక్క ఎన్‌కౌంటర్ కూడా పది సంవత్సరాల కాలంలో నక్సలైట్ల మీద జరగలేదు. ప్రతి ఛార్జ్‌షీట్స్ కూడా వితిన్ ది టైం సబ్మిట్ చేయడం వల్ల ఎవరైతే నేరస్తులు ఉన్నారో వారందరికీ కూడా మొత్తం కూడా శిక్ష పడింది. అదే విధంగా, డయల్-100 కి చేసినట్లైతే దాదాపు 5 నుండి 6 నిమిషాల్లోనే రెస్పాన్స్ వచ్చింది. ఇవాళ ఆ రెస్పాన్స్ అనేది 15 నిమిషాలకు పెరిగింది. దానికి కారణమేమిటనేది తెలుసుకోవాలి. 2014 నుంచి 2023 వరకు క్రైమ్ రేట్ బాగా తగ్గింది. ప్రతి సంవత్సరం డిసెంబర్‌లో వాళ్ళు క్రైమ్ మొత్తం ప్రకటిస్తారు. గతంలో ఏమి ఉన్నది, ఇప్పుడేమున్నది నేను మీకు ఖచ్చితంగా తెలియజేయాలి. ఒక సంస్థ కూడా మీరిచ్చిన బుక్‌లోనే Telangana Socio Economic Survey Outlook, 2025 అని ఇచ్చారు. ఇందులో మీరు క్లియర్‌గా మెన్షన్ చేశారు. మన యొక్క పోలీస్ నేషనల్ క్రైమ్ బ్యూరో రికార్డ్స్ ప్రకారం సీసీ కెమెరాల సహాయంతో పెద్ద సంఖ్యలో కేసులను గుర్తిస్తున్నారు. ఛేదిస్తున్నారు. అదే విధంగా మొట్టమొదటిసారి ఇ-చలాన్ సిస్టం తీసుకొచ్చారు.

10.30 ఉ. న్యూయార్క్‌లోని మెర్సెస్ సంస్థ ఏమి చెప్పిందంటే హైదరాబాద్ నగరమనేది ఉత్తమ నివాసయోగ్య నగరంగా ఉన్నది. Livable and lovable city గా ఉందని చెప్పారు. దానికి ఎవరు కారణమనేది దయచేసి గుర్తించాలి. ఇంత బ్రహ్మాండంగా ఉన్న దీనిని అనేక పెట్టుబడులను ఆకర్షించి, బ్రహ్మాండమైన హైదరాబాద్ నగరాన్ని నిర్మించుకున్న మనం .. నేడు జితేందర్ డిజిపిగారు నిన్ననే ఒక యాన్యువల్ రిపోర్టు ఇచ్చారు.అందులో ఏముందంటే, Crime in Telangana jumps by 22% in 2024. Telangana recorded 19,922 cases of crime against women in 2024. దాదాపుగా 13.75శాతం క్రైమ్స్ ఉమెన్స్‌కి వ్యతిరేకంగా పెరిగాయి. హత్యలు, కిడ్నాప్‌లు,రేప్‌లు మహిళల మీద గత సంవత్సరం 19,013ఉంటే, ఈ సంవత్సరం 19,922, అంటే 13.7శాతంగా ఉన్నది. నిన్న ఎమ్ఎమ్‌టిఎస్ ట్రైన్‌లో ప్రయాణిస్తున్న వాళ్లమీద వెంటనే అటాక్ జరిగితే పట్టించుకునే నాథుడు లేడు. హైదరాబాద్ నగరంలో ఒక అడ్వకేట్‌ని అడ్డంగా నరికేశారు. నేడు మొత్తం కత్తులు పట్టుకొని నగరమంతా వీరవిహారం చేస్తున్న పరిస్థితి ఉన్నది.

శ్రీ పొన్నం ప్రభాకర్:- అధ్యక్షా,వారు ఏదైనా చెప్పవచ్చు కానీ, తప్పుడు సమాచారం ఇవ్వకూడదు. నిన్న ఎమ్ఎమ్‌టిఎస్ ట్రైన్‌లో జరిగిన సంఘటనకు సంబంధించిన నిందితుడు అరెస్ట్ చేయబడ్డాడు. అతను పోలీసు స్టేషన్‌లో ఉన్నాడు. వారేమో ఎవరు పట్టించుకోలేదని అంటున్నారు. తర్వాత మీరు పోలీసులకు సంబంధించిన సంస్కరణలు చేయడంలో తప్పేం లేదు, అది తప్పకుండా చేయాలి. మీరు రాకముందు కూడా మొత్తం నక్సలైట్ వ్యవస్థ కావచ్చు.. లా అండ్ ఆర్డర్ వ్యవస్థ కావచ్చు, చాలా పగడ్బందీగా పని చేశాము. ఎంతసేపూ మీరు చేస్తున్న ప్రజా ఉద్యమాలను...... తెలంగాణ ధర్నా చౌక్ ఎత్తివేస్తూ నిర్బంధం, నియంతృత్వంతో నడిపే ప్రయత్నం కొరకు మీరు పోలీసులను బలోపేతం చేసుకొని ఉండవచ్చు. మేము దానిని ప్రజలకు సంబంధించి ఉపయోగించే ప్రయత్నం చేస్తాము. Friendly Police ప్రజలకు ఉండాలి. నేరస్తుల పట్ల కఠినంగా ఉండాలనే పద్ధతులను అవలంబిస్తున్నాము. ఎమ్ఎమ్‌టిఎస్‌కు సంబంధించిన పూర్తి వివరాలు ఉన్నాయి. అక్కడ జరిగిన సంఘటనకు ప్రభుత్వం స్పందించకపోవడం కానీ, చర్యలు తీసుకోకపోవడం లాంటివి లేదు. నేను సమాధానంలో మిగతా అంశాల గురించి చెబుతాను. వారు సంఘటన గురించి అన్నారు కాబట్టి అది చెబుతున్నాను. క్రైమ్ రేటు గురించి మీరు చూస్తున్నారు. మీరు మాట్లాడే క్రమంలో బడ్జెట్ కేటాయించి పోలీసులకు మనోధైర్యాన్ని కలుగజేసే ప్రయత్నం చేయాలని నేను కోరుతున్నాను తప్ప.... definitely Telangana Police is an appreciable police. రాష్ట్రం మొత్తంగా వాళ్లు అవార్డులు తీసుకుంటున్నారు. మనం సమర్థనీయంగా ఉండే విధంగా ప్రభుత్వానికి మీరు ఏమి చెప్పదల్చుకుంటున్నారో చెప్పండి. నిధుల కేటాయింపు కానీ, ఇంకా తీసుకోవలసిన సవరణలు చెప్పే ప్రయత్నం చేయండి. వాళ్ల మనోధైర్యం పోలీసు వ్యవస్థ

నుంచి శాంతి భద్రతలు కాపాడే అంశంలో ఎక్కడ కూడా రాజకీయాలలో దాని మీద ప్రభావితం కాకుండా చూడాలని కోరుతున్నాను.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి:- అధ్యక్షా, నేను నా స్టోరీ చెప్పడం లేదు. నిన్న డిజిపి జితేందర్‌గారు వారి రిపోర్టును ఇతర అధికారులతో ప్రవేశపెట్టిన దానిని నేను ఇక్కడ ఉదహరిస్తున్నాను తప్ప బీఆర్ఎస్ స్టోరీ కాదు, పల్లా రాజేశ్వర్‌రెడ్డిస్టోరీ కాదు. వారే చెప్పారు. దాదాపు 13.75శాతం మహిళలపై నేరాలు పెరిగాయి. Overall గా నేరాలు చూసినట్లయితే 1,38,312 నేరాలు 2023లో జరిగితే, ఈ సంవత్సరం 2024డిసెంబర్ వరకు 1,69,477 నేరాలు, 22.53శాతం నేరాలు పెరిగాయి. ఈ సంవత్సరం కాలంలో ఇన్ని నేరాలు ఎందుకు పెరిగాయనేది దయచేసి ఆలోచించాలని కోరుతున్నాను. నెలకు మన పోలీసు స్టేషన్లు రన్ చేయడానికి రూ.25వేలు, రూ.50వేలు, రూ.75వేలు అని మెయిటెనెన్స్ బిల్లు ఇస్తాం, 5నెలలు నుంచి ఇవ్వకపోతే ఆ పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న వాళ్లు ఎవరైనా కంప్లైంట్ చేయడానికి వస్తే వాళ్లతోనే పెన్నులు, పేపర్లు వంటిని తీసుకుంటున్నారు. 2014కంటే ముందు ఏ పోలీసు వ్యవస్థ ఉందో మళ్లీ అలాగే వెనక్కి వెళ్లిపోయింది. మా హయాంలో పెట్రోలింగ్ వాహనాలను బ్రహ్మాండంగా ఇచ్చాము. నేడు మంత్రులకు, అధికారులకు వాళ్లకు మాత్రమే పెట్రోలింగ్ వాహనాలు తిరుగుతున్నాయి తప్ప జనరల్ ప్రజానీకానికి అందులో పెట్రోలు లేదు, డీజిల్ లేదని వెహికల్స్ అన్ని రోడ్డు పక్కన పెట్టుకొని ఉంటున్నాయి.

(కొంత మంది అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అనేక దొంగతనాలు పెరిగినప్పుడు.. పర్సనల్‌గా నా కాలేజీలో ఈ మధ్య కాలంలో మూడు దొంగతనాలు జరిగాయి. కోదాడ ఇంజనీరింగ్ కాలేజీలో జరిగినప్పుడు రూ.8లక్షలు పోయాయి. మొయినాబాద్‌లో రెండు కాలేజీలలో దొంగతనం జరిగితే నేను చెప్పాను. డిజిపి గారికి కూడా ఫోన్ చేసి ఒకవారం తర్వాత మెసేజ్ పెట్టాను. సిపిగారికి కూడా పెట్టాను. వారికి చెప్పిన తర్వాత మా వాళ్లు ఏమన్నారంటే, పోలీసులు దొంగలను ఏమైనా పట్టుకున్నారా అంటే, ఆ దొంగ ఘరానా దొంగ 90దొంగతనాలు చేశాడు, వాడు దొరకడు సార్ అని చెప్పారు. మేము మొత్తం ఆ వీడియోలన్నీ తీసుకొని వెళ్లివారికి ఇప్పించి, చివరకు పట్టుకున్న తర్వాత మొత్తం మీద 90దొంగతనాలు చేసిన ప్రభాకర్ అనే దొంగ ను పట్టుకున్నారు కానీ, ఒక చిల్లి గవ్వ కూడా రికవరీ చేయలేదు. ఇంకో విషయంలో కూడా ఒక చీటర్ వచ్చి ఏదో కన్సల్టెన్సీ ఇస్తానంటే రూ.15లక్షలు ఇచ్చాము. ఈ విధంగా ఇచ్చామని చెబితే, వాళ్ల దగ్గర డబ్బులు తీసుకున్నారు కానీ చివరకు మనకు ఇచ్చింది ఏం లేదు. అంటే నేరాలు ఎక్కడైతే జరిగాయో దానిని ఛేదించినా కూడా.. వాళ్ల పరిస్థితి ఎలా ఉందంటే పోలీసుల దగ్గర మెయిటెనెన్స్‌కు డబ్బులు లేవు, డీజిల్‌కు డబ్బులు లేవు, వాళ్లపర్సనల్ యూజెస్‌కి డబ్బులు లేవు కాబట్టి మొత్తం ఈ నేరాలు ఛేదించబడట్లేదు, ఆ నేరాలు దాదాపు ఆపరేషన్ సక్సెస్, పేషెంట్ డెడ్‌లాగా నేడు నేరాల పరిస్థితి ఉన్నది. పొలిటికల్‌గా......రాజకీయనాయకులను, కార్యకర్తలను బయపెట్టడానికి వచ్చి..నేడు మూడు నాలుగు కారణాలు ఉన్నాయి. వాళ్లకు కావాల్సిన మెయిన్‌టెనెన్స్ మిగతావి ఇవ్వకపోవడం, అదేవిధంగా ముఖ్యంగా పర్సనల్‌గా మీరు చూసినట్లయితే జనగామలో ఒక సిఐని కానీ, ఏసిపిని కానీ ఇప్పటిదాకా .. నేను ఎప్పుడు పోలీసుస్టేషన్‌కు ఫోన్ చేసినా ఆ సిఐ ఉండడు, ఇంకో సిఐ వస్తాడు, రాష్ట్రంలో ఉండే అనేక పోలీసు ఆఫీసర్లు ఎవరు కూడా మూడు నాలుగు నెలల కన్నా ఎక్కువగా ఉండడం లేదు, మీరు కూడా చూస్తారు.. ఒక జి.ఓ. వచ్చినట్లయితే..... ఆల్‌మోస్ట్ ఒక మ్యూజికల్ ఛైర్‌లాగా వాళ్లతో ఆడుకుంటున్నారు. అంటే విపరీతంగా మొత్తం ట్రాన్స్‌ఫర్స్, మూడు నుంచి నాలుగు నెలలకు ఎస్ఐ, సిఐ,ఏసిపి, సిపి లెవల్‌వరకు కూడా ఈ విధంగా చేయడం వల్ల వాళ్లు మూడు నెలల తర్వాత మేము ఉంటామో పోతామో అనే ఆలోచనతో ఉంటున్నారు తప్ప వర్క్ మీద దృష్టి పెట్టడం లేదు. నేడు పోలీసు వాళ్ల పరిస్థితి ఏ విధంగా ఉందంటే..

(కొంత మంది అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

నేను ఉద్యోగుల అయిదు డి.ఏల గురించి అడగడం లేదు. లేకపోతే పిఆర్‌సి గురించి అడగడం లేదు..

శ్రీ పొన్నం ప్రభాకర్:- అధ్యక్షా, 2014నుంచి 2023వరకు అయిన బదిలీలను మీ ముందు ఉంచుతాము. 2023నుంచి నేటి వరకు అయిన బదిలీలను కూడా మీ

ముందు ఉంచుతాము. ఎవరు ఎంతకాలం ఎక్కడెక్కడ పని చేశారో మీరు సమీక్షించి పోలీసులకు.. నేను ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను. వారు మాట్లాడే ప్రతి మాట తెలంగాణ శాంతిభద్రతలకు సంబంధించి, తెలంగాణ పోలీసుల మనోధైర్యానికి సంబంధించి, ప్రభుత్వం నుంచి పోలీసులకు ఇంకా ఏమి కావాలనేది అడగండి. నెలవారి డబ్బులు మెయింటెనెన్స్ ఎక్స్‌పెండీచర్ రావడం లేదని అన్నారు. తప్పకుండా అటువంటి అంశాలను రెయిజ్ చేయండి. కానీ పోలీసుల బదిలీ అవుతున్నాయి, లేకపోతే మీ దగ్గర చోరీ అయింది ఏమి రాలేదు, వాళ్లను పూర్తి అవినీతిపరంగా చిత్రీకరించే ప్రయత్నం చేయొద్దు. రాష్ట్రంలో రేపొద్దున ఇది ఎవరికో ఒకరికి ఒక రాజకీయ పార్టీలకు ఒక వ్యక్తులకు సంబంధించిన అంశం కాదు, నేను గతంలో చెప్పాను. పోలీసుల అధికారాన్ని వినియోగించుకొని ప్రభుత్వాన్ని నడిపితే మీలాగా ప్రతిపక్షానికి రావాల్సి వస్తుంది. పోలీసుల అధికారాలు శాంతిభద్రతలు కాపాడడానికి మాత్రమే వినియోగించుకోవాలి. గతంలో కొన్ని జిల్లాలలో సెక్షన్ 30 పెట్టి కంటిన్యూగా పెట్టి.. మొత్తం బిఆర్ఎస్ టెన్యూర్‌లో సెక్షన్ 30 ఉన్నది. వాళ్లు న్యాయం గురించి, ప్రజాస్వామ్యం గురించి చెబుతున్నారు. పోలీసులకు సంబంధించిన అంశం మీద ఏమి మాట్లాడుతారో మాట్లాడనివ్వండి. గౌరవ సభ్యులు పల్లా రాజేశ్వరరెడ్డి గారికి తప్పకుండా సమాధానం చెబుతాము. పోలీసుల మనోధైర్యాన్ని బలోపేతం చేసే విధంగా మాట్లాడాలని మీ ద్వారా గౌరవ సభ్యున్ని కోరుతున్నాను. వేరే అంశాల గురించి నేను ఎక్కడ కూడా మాట్లాడలేదు. వారికి నెలవారీ అలవెన్స్ ఇవ్వాలన్నారు. Definitely we will take that point Sir. వేరే విషయాలు మాట్లాడితే ఎలా?

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి :- అధ్యక్షా, లెక్కలలో పొరపాటు ఉంటే నన్ను కరెక్ట్ చేయండి. నేను ఇచ్చింది డిజిపిగారు ఇచ్చిన లెక్కలు. నేను చెప్పినట్లుగా పోలీసు స్టేషన్ మెయిన్‌టెనెన్స్‌కు డబ్బులు కట్టలేదు. అదేవిధంగా డీజిల్‌కు, పెట్రోల్‌కు డబ్బులు లేవు.పోలీసులకు పర్సనల్‌గా ఇవ్వాల్సిన దాంట్లో నేను నాలుగైదు అంశాలను మీకు చెబుతాను. కానిస్టేబుల్ నుంచి ఎస్ఐ వరకు మూడు అదనపు సరెండర్ లీవ్స్ అని ఉంటాయి. సిఐకి రెండు, అదేవిధంగా డిఎస్పి స్థాయి వాళ్లకు ఒకటి ఉంటుంది. వాళ్లకు ఒక్క అదనపు సరెండర్ లీవ్‌ను కూడా ఇంతవరకు ఇవ్వలేదు. No payment. Earned Leaves ఉన్నాయి. వాటిని సెప్టెంబర్, అక్టోబర్ మాసాలలో ఇస్తారు. ఈ 15నెలల కాలంలో ఒకటి కూడా ఇవ్వలేదు. జిపిఎఫ్ లోన్‌లు పెట్టుకుంటారు. ఇప్పటికి సంవత్సరం అయినా ఒక్క పోలీసుకి కూడా ఈ 15నెలలుగా ఇవ్వలేదు. టిఎస్‌జిఎల్ఐ లోన్‌ని అత్యవసర సమయంలో పెట్టుకుంటారు.

10.40 ఉ. అధ్యక్షా, టి.ఎస్.జి.ఎల్.ఐ. లోన్ అత్యవసర సమయాల్లో పెట్టుకుంటారు. అందులో ఇప్పటికీ ఒక్కరికీ కూడా ఇవ్వలేదు. సంవత్సరం నుండి పెండింగ్‌లో ఉంది. అది ఆర్థిక శాఖా మాత్యుల గారికి కూడా తెలుసు. ఆరోగ్య భద్రత కింద నెలకు కనీసం రూ.1600/- కట్ చేస్తారు. కానీ, వాళ్లు ఎవరైనా ఆసుపత్రికి వెళ్లినట్లయితే వారికి చికిత్స చేయడం లేదు. మొన్ననే ఒక ఆర్మ్‌డ్ రిజర్వ్ ఎస్.ఐ., జనార్ధన్ అనే అతను చనిపోయాడు. ఏ ఆసుపత్రిలో కూడా ఆరోగ్య భద్రత కింద పోలీసులకు ట్రీట్‌మెంట్ చేయడం లేదు. ఎందుకంటే ఆరోగ్య భద్రత కింద ట్రీట్‌మెంట్ తీసుకున్న వారి డబ్బులు ప్రభుత్వం ఆసుపత్రులకు చెల్లించడం లేదు. ఇది వాస్తవం.

అదేవిధంగా మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్స్. 15 నెలల నుండి ఒక్క బిల్లు కూడా చెల్లించలేదు, మెయింటనెన్స్ ఇవ్వలేదు. ట్రావెల్ అలవెన్స్ బిల్లులకి సంబంధించి కూడా ఒక్క బిల్లు చెల్లించలేదు. ఇంక్రిమెంట్ కొరకని సప్లిమెంటరీ బిల్స్ వేస్తారు. వాళ్లయే డబ్బులు ఇంతవరకు ఇవ్వలేదు. పోలీస్ డిపార్ట్‌మెంట్‌కి మరియు మంత్రి వర్గానికి మీద్వారా తెలియజేస్తున్నాను. సరెండర్ లీవ్స్ గానీ, ఎర్న్‌డ్ లీవ్స్ గానీ, జి.పి.ఎఫ్. లోన్ గానీ, టి.ఎస్.జి.ఎల్.ఐ. లోన్ గానీ, ఆరోగ్య భద్రత గానీ, మెడికల్ రీయింబర్స్‌మెంట్ గానీ, మెయింటనెన్స్ గానీ, ట్రావెల్ అలవెన్స్ గానీ ఇంక్రిమెంట్ బిల్స్ గానీ వాటిలో ఏ ఒక్క బిల్లును కూడా ప్రభుత్వం ఈ 15 నెలల్లో ఒక్క పోలీస్‌కు ఇవ్వలేదు.

అధ్యక్షా, సిసి కెమెరాలు 10.66లక్షలు పెట్టుకున్నాము. వాటిలో ఏవైనా రిపేరుకు వస్తాయి, వైరు పోతది. వాటిని బాగు చేసుకోవాలి కదా అధ్యక్షా. నో మెయింటనెన్స్. పెట్రోల్ ఇవ్వకపోతిరి, డీజిల్ ఇవ్వకపోతిరి. కనీసం సిసి కెమెరాలు

మెయింటనెన్స్ చేసుకోవడానికైనా ఇవ్వరా అధ్యక్షా? మొన్ననే ముఖ్యమంత్రి గారు కూడా అడిగారు. మేము పిఆర్‌సి ఇస్తాం, డిఏలు ఇస్తాం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తాం, మీరు ఓట్లు వేయమని చెబితే మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడింటిలో ఏమి చేశారో అది అందరికీ తెలుసు.

ముఖ్యమంత్రి గారు ప్రతినిత్యం ఏమంటున్నారంటే, నార్కోటిక్స్‌లో గానీ, డ్రగ్స్ రిలేటెడ్ గానీ అదేవిధంగా సైబర్ సెక్యూరిటీ గురించి మాట్లాడుతూ, ఈ రాష్ట్రంలో సైబర్ సెక్యూరిటీ నేరాలు బాగా పెరిగిపోయాయి. నార్కోటిక్స్ నేరాలు కూడా పెరిగిపోతున్నాయి. వాటిని మేము ఉక్కుపాదంతో కట్టడి చేస్తామని అన్నారు. దానికి వెహికిల్స్ కావాలంటే, కొన్ని వెహికిల్స్ ఇచ్చారు. కానీ, బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి కదా అధ్యక్షా. గతంలో రూ.20కోట్లు ఇస్తే, ఇప్పుడు కూడా రూ.20కోట్లే ఇచ్చారు. ముఖ్యమైనది అనుకుంటున్నప్పుడు రూ.20కోట్లు ఎక్కడికి సరిపోతాయి. తెలంగాణలో తొమ్మిది నగరాల్లో మత కలహాలు జరిగాయంటే నిఘా వైఫల్యం తప్ప మరొకటి కాదు. గ్రామాలల్లో పొలం ఎండిపోయిందని చెప్పి ఒక రైతు ఏదైనా మాట్లాడి వీడియో పెట్టుకుంటే వెంటనే తీసుకువచ్చి అరెస్ట్ చేస్తున్నారు. మొన్న నేను జనగాం జైలును సందర్శించడం జరిగింది. ఆ జైలులో inmates 40 మంది ఉంటారు. అందులో 23 మందిని కేవలం వీడియోలో మాట్లాడారని చెప్పి అక్కడి పోలీసులు తీసుకువచ్చి పెట్టడం జరిగింది. ఎంత దురదృష్టం అంటే, పోలీస్ వ్యవస్థ మొత్తం కూడా. దేనికి పని చేస్తుందంటే, ఇవాళ్ల political vengeance మీద పని చేస్తున్నారు. అదేవిధంగా వాళ్లందరికీ కూడా వాళ్ల యొక్క స్థిరత్వం లేకపోవడం వల్ల, వాళ్లకు కావాల్సిన డబ్బులు రాకపోవడం వల్ల. ఏ పోలీస్ వ్యవస్థ అయితే కష్టపడి పని చేస్తున్నారో వాళ్లందరికీ వాళ్ల హక్కుగా వారికి రావాల్సిన డబ్బులన్నింటినీ గానీ, బెనిఫిట్స్‌ని గానీ వెంటనే ఇవ్వాల్సిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మేము అనడం కాదు అధ్యక్షా. సెక్రటరియేట్ ముందు పోలీస్ వాళ్లే స్ట్రైక్ చేశారు. ఆ పోలీస్ ఫ్యామిలీస్ మీద పోలీస్ వాళ్లు వెళ్లి ఏవిధంగా చేశారో తెలుసు. సెక్రటేరియట్ లోపల 200మంది కాంట్రాక్టర్లు స్ట్రైక్ చేయడం జరిగింది. దాంట్లో పోలీస్ భద్రతా ఎట్లా విఫలం అవుతుంది. నిఘా వైఫల్యం ఎట్ల జరుగుతది అధ్యక్షా? ప్రస్తుతమున్న నిఘా విభాగం అనేది స్వపక్షంలో ఉన్న అసమ్మతిని కట్టడి చేయడం కోసం. అదేవిధంగా విపక్షం మీద దాడికోసం పని చేస్తుంది తప్ప, పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో మొత్తం క్రైమ్ రేట్ పెరిగి political vengeance తప్ప, మరొకటి లేదని మీద్వారా తెలియజేస్తున్నాను.

పోలీస్ పర్సనల్స్‌కి ఇవన్నీ చేయడంతోపాటు, మెయింటనెన్స్ కూడా వెంటనే ఇవ్వాలని చెప్పి కోరుతున్నాను. జనగామ జిల్లా హెడ్‌క్వార్టర్స్ అయింది కాబట్టి, ఒక మహిళా పోలీస్ స్టేషన్ మరియు ఒక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను మంజూరు చేయాల్సిందిగా మీద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో భూభారతి అనే కొత్త చట్టం తీసుకువచ్చామని చెప్పారు. దానిని ఏప్రిల్ 1వ తేదీ నుండి అమలు చేయడం జరుగుతందని చెప్పారు. తెలంగాణ గడ్డ మీద 1946 నుండి 1951 వరకు జరిగిన తెలంగాణ సాయుధ పోరాటం. ఆనాడు భూమి కోసం, భుక్తి కోసం, భానిస విముక్తి కోసం పోరాటం చేయగా 4000 మంది అమరులయ్యారు. 20లక్షల ఎకరాల భూమి ఆనాడు పంచబడ్డది. అదేవిధంగా దున్నేవాడికే భూమి కావాలనే నినాదంతో ఆనాడు నక్సలైట్ ఉద్యమం కూడా వచ్చింది. ఇవాళ్ల భూమికి-రైతుకు, భూమికి-ప్రజలకు ఉండే సంబంధం అనేడిది. ఒక అవినాభావ సంబంధం అని తెలియజేస్తున్నాను. గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి చట్టం బాగా లేదని చెప్పి. ఒక కుక్కను ఊర్లో చావగొట్టాలంటే బాగలేదని, బాగాలేదని అది పిచ్చికుక్క అని కొట్టినట్లు చేసే ప్రయత్నం చేశారు. భారతదేశంలో మొట్టమొదటిసారి తెలంగాణ ప్రాంతంలో ఉండే భూములకు పేర్లాసూరి అని చెప్పి మొదటిసారి క్రమ పద్ధతిలో సర్వే చేయాలని చెప్పి చేయడం జరిగింది. అందులో ఉండే లోపాలను కూడా అక్బర్ అనే వ్యక్తి సవరించి దానిని బెటర్ చేయడం జరిగింది. ఆ తరువాత Nizam's Prime Minister అయిన సాలార్‌జంగ్ దానిని ఇంకా బ్రహ్మాండంగా చేసి అందులో వతన్‌దారి పద్ధతిని తీసుకురావడం జరిగింది. అందులో భాగమే పోలీస్ పటేండ్లు, మాలిక్ పటేండ్లు అనే వతన్‌లు వచ్చాయి. ఇది పూర్వ చరిత్ర అయితే, మన

ప్రజాస్వామ్య చరిత్రలో మొట్టమొదటి సారీ 1981 అనుకుంటా శ్రీ పి.వి. నరసింహారావు గారు ఒక చట్టం తీసుకువచ్చి చిన్న కమతాలు, సన్న కమతాలు అని ఏర్పాటు చేయడం జరిగింది. అది ఒక విప్లవాత్మకమైన చర్య. అయితే, ఆ తరువాత శ్రీ నందమూరి తారక రామారావు గారు ఈ పతన్‌లు రద్దు చేసి ప్రజలందరికీ కూడా బ్రహ్మాండమైన రిలీఫ్ ఇచ్చారు.

ఆ తరువాత అనేక రాష్ట్రాల్లో చేయాలని చెబితే కూడా ROR చట్టం-2020, అదేవిధంగా పోర్టల్ పేరు ధరణి. ఈ రెండింటినీ భారతదేశంలో దరిదాపుగా 87 సంవత్సరాల తరువాత ధైర్యంగా, బ్రహ్మాండంగా చేయాలనే ఉద్దేశ్యంతో Land Record Submission Programme (LRSP)ను తీసుకురావడం జరిగింది. అందులో చిన్న, చిన్న తప్పులు ఉన్నట్లయితే వాటిని చూపించి ఇది బాగా లేదని చెప్పే ప్రయత్నం చేశారు. దీనిని మొత్తంగా 584 మండలాల్లో, 10,823 గ్రామాలలో1507 బృందాలతో ఆనాడు చేపట్టడం జరిగింది. మన భూభాగం విస్తీర్ణం 1,23,000 చ.కి.మీ. అయితే, భూ విస్తీర్ణం రెండు లక్షల ఎనభై కోట్ల ఎకరాలు. అందులో 1.78కోట్ల సర్వే నెంబర్‌లో 72 లక్షల ఖాతాలకు చెందిన భూమిని ఆనాడు చేశారు. వాటిని Part-A and Part-Bగా రెండు భాగాలుగా విభజించారు. ఆనాడు 1.42కోట్లకు సంబంధించిన భూమిని Part-A లో పొందుపరచి ఇది మీ భూమి అని చెప్పి 18 features ఉన్న ధరణి పాస్‌బుక్‌ను వాళ్లకు అందజేయడం జరిగింది. Part-Bలో ఆనాడు దరిదాపు 16.5లక్షల భూమిని పెట్టడం జరిగింది. ఆ తరువాత ఇవాళ్ల ఈ రాష్ట్రంలో 70.60లక్షల మంది రైతులకు ఒక కోటి యాభై ఏడు లక్షల తొంభై ఏడు ఎకరాలను వారి ఖాతాల్లో నిక్షిప్తం చేయడంతో వారందరు గుండెమీద చేయి వేసుకొని వారందరూ హాయిగా నిద్రపోతున్నారు. ఇది వాస్తవం. వీళ్లందరినీ ఈరోజు చెడగొట్టాలని చూస్తే మాత్రం ఈరోజు మరల తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో మళ్లీ పోరాటం చేయాల్సి వస్తుంది.

ధరణిలో కోర్ బ్యాంకింగ్ ధర్నాలో, మంత్రిగారు ఎప్పుడు చెప్పినా కూడా ఇంతకుముందు ఏదీ లేదన్నట్లు, first time అన్నట్లు చెబుతున్నారు. మనం రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లయితే, ఆన్‌లైన్‌లో ఎక్కడ చూసినా తెలుస్తుంది, ఇప్పుడు కూడా అదే ఉన్నది. ఈరోజు మార్చి 26. ఈరోజు కూడా అదే ధరణి సిస్టమ్ రన్ అవుతున్నది, అదే సాఫ్ట్‌వేర్ రన్ అవుతున్నది, అవే మాడ్యూల్స్ రన్ అవుతున్నాయి. ఇది నిర్వివాదాంశం. 1.55కోట్లకు సంబంధించిన 70లక్షల మంది రైతులకు ఈరోజు మీరిచ్చే రైతు బీమా గానీ, రైతు భరోసా గానీ లేకపోతే ప్రొక్యూర్‌మెంట్‌కు మీరు వేసే డబ్బులు కూడా ఇందులో ఉండే డేటాతోని, ఇదే ఎకరాలకు, ఇదే భూమికి మనం వేస్తున్నాము, అది నిర్వివాదాంశం. కాదని చెప్పమని చెప్పండి. అందులో చాలా మారుస్తామని చెప్పి అంటున్నారు.

నేను నాలుగు అంశాలు ఖచ్చితంగా వారికి తెలియజేయాలని అనుకుంటున్నాను. 2014 కంటే ముందు మ్యుటేషన్‌కు పోయినట్లయితే రిజిస్ట్రేషన్ అయిన తరువాత 6 నెలలు గానీ, సంవత్సరం గానీ అయ్యేది. ధరణిలో పెట్టిన feature తరువాత ఒకటేసారి registration, mutation, updation, issuing the passbook. ఇది అయ్యిందా? లేదా. 1.55కోట్ల ఎకరాలకు ఇది జరిగిందా? లేదా. కాబట్టి, ఈరోజు ఈ భూభారతిలో మళ్లీ ఏం చేస్తున్నారు. భూభారతిలో వాళ్లు ఏంచేస్తున్నారంటే..

10.50 ఉ. అధ్యక్షా, భూభారతిలో వాళ్ళేమి చేస్తున్నారంటే, ఇవాళ భూభారతిలో మ్యుటేషన్ విషయంలో..... ఒకవేళ ఆ ఎమ్మార్వోకి గానీ, లేకపోతే రిజిస్ట్రేషన్ చేసే ఆ అధికారికి గానీ మ్యుటేషన్ ఇష్టం లేనట్లైతే..., వాళ్ళు ఒప్పుకుంటేనే...

మిస్టర్ స్పీకర్:- గౌరవ ఉప ముఖ్యమంత్రి గారూ..

శ్రీ మల్లు భట్టివిక్రమార్క (గౌరవ ఉప ముఖ్యమంత్రి – ఆర్థిక మరియు ప్రణాళిక, ఇంధన శాఖామాత్యులు):- అధ్యక్షా, పల్లా రాజేశ్వర రెడ్డి గారు భూముల గురించి, తెలంగాణలో భూముల హక్కుల గురించి, ధరణి గురించి మాట్లాడుతూ చాలా సత్యదూరమైనటువంటి అంశాలని సభకి, రాష్ట్రప్రజలకి కూడా మీద్వారా సభలో ఉన్నటువంటి వాళ్లందరికీ సమాచారమిస్తున్నారు. అది కరెక్టు కాదు.

వారు మాట్లాడుతూ, ధరణిలో పార్ట్-బి లో పెట్టిన భూముల గురించి లేకపోతే ధరణిలో భూములు రిజిస్ట్రేషన్

చేసినటువంటి వాళ్ళందరికీ వెంటనే పాస్‌బుక్కులు ఇచ్చేటువంటి అంశం గురించి మాట్లాడుతూ, ఇది తప్పులు జరిగితే, తిరిగి వుళ్ళీ సాయుధ రైతాంగ పోరాటం చేసేటువంటి పరిస్థితిని మీరు తీసుకువస్తున్నారు, ఇది కరెక్టు కాదు అని వారు చెప్తున్నారు.

అధ్యక్షా, సాయుధ రైతాంగ పోరాటం స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాటి నుండి ఈనాటి వరకు భూములపై హక్కులను ప్రజలకు కల్పిస్తూ వచ్చింది. ఆనాటి సాయుధ రైతాంగ పోరాటం ఏమిటి? దున్నేవాడిదే భూమి. ఇదే కదా నినాదం? దున్నేవాడిదే భూమి అనే నినాదమే సాయుధ రైతాంగ పోరాటం యొక్క ప్రధాన నినాదం. ఆ నినాదం నుంచి ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం బూర్గుల రామకృష్ణారావు గారు ముఖ్యమంత్రిగా, పి.వి. నరసింహారావుగారు రెవిన్యూ మంత్రిగా మొట్టమొదటిసారి తెలంగాణ ప్రాంతంలో భూములపై రైతులకు హక్కులు కల్పిస్తూ, తెలంగాణ టెనెన్సీ యాక్ట్‌ని తీసుకొచ్చి, ఆనాడు చట్టం చేసి, రైతులకు హక్కులు కల్పించింది, కాంగ్రెస్ ప్రభుత్వం అధ్యక్షా.

ఆనాటి నుంచి ఈ రాష్ట్రంలో, ఈ ప్రాంతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు తీసుకువచ్చిన అనేక రీఫార్మ్స్, రైతులకి చక్కగా, దున్నేవాడితో సహా, భూమిపై బ్రతుకుతున్న అందరికీ భూములు పంపిణీ చేసే కార్యక్రమంలో భాగంగా అనేక చట్టాలొచ్చాయి. ల్యాండ్ రీఫార్మ్స్ గానీ...,

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

నేను చెప్తున్నానండీ, ఖమ్మం జిల్లా గానీ, తెలంగాణ అయినా మొత్తం అన్నిచోట్లా జరిగిందని చెప్తున్నాను.

సార్, ల్యాండ్ రీఫార్మ్స్ ద్వారా 1970లలో వచ్చినటువంటి యాక్ట్‌తో అనేకమందికి, కొన్ని లక్షల మందికి భూమిపైన హక్కులు కలిగాయి. ఆ తరువాత తెలంగాణ ప్రాంతంలో జరిగిన అనేక పోరాటాలు, ఒక పోరాటం కాదు, నక్సల్బరీ ఉద్యమం దగ్గరి నుంచి మొదలుపెట్టినటువంటి ఉద్యమాలతో భూములపై ఉన్నటువంటి హక్కుదారులు..., కేవలం పట్టాదారులు ఒక్కళ్ళే కాదు అధ్యక్షా, ఆనాటి భూస్వాములు, జమీందార్లు, జాగీర్దారులు, పట్టాదారులు, కాలమ్‌లో వాళ్లు ఉన్నప్పటికీ కూడా తరువాత వచ్చినటువంటి అనేక ఉద్యమాలు, చట్టాల ద్వారా చాలామందికి కబ్జా కాలమ్‌లో..., అంటే ఆక్యుపేషన్ కాలమ్‌లోకి చాలామంది వచ్చారు. కొన్ని లక్షలమంది వచ్చారు.

పేద, మధ్య తరగతి కుటుంబాలకు సంబంధించినటువంటి వాళ్ళు కొన్ని లక్షలమంది వచ్చారు. వస్తే..., ఒక్క కలం పోటుతో..., రాష్ట్ర చరిత్రలోనే కాదు అధ్యక్షా, దేశ చరిత్రలో, ప్రపంచ చరిత్రలో ఎక్కడైనా ఏదైనా ఉద్యమం జరిగితే, ఆ ఉద్యమం లక్ష్యాలని చట్టాలుగా మారుస్తూ వచ్చినటువంటి పరిస్థితులు చూశాము గానీ, మొట్టమొదటిసారి ఈ రాష్ట్రంలో...., ఉద్యమాల ద్వారా వచ్చినటువంటి తెలంగాణ రాష్ట్రంలో, గతంలో ఉన్నటువంటి చట్టాలన్నింటినీ ఒక్క కలం పోటుతో, ధరణి అనే చట్టం తీసుకొచ్చి, ఆక్యుపేషన్ ఉన్నటువంటి వాళ్ళందరినీ రద్దు చేసి, ఒక్క పట్టేదారు అనే కాలమ్ పెట్టి, 70 ఏళ్ళ వెనకున్నటువంటి భూస్వాములనీ, జమీందారులనీ, జగీర్దారులని తీసుకొచ్చి పట్టేదారు కాలమ్‌లో పెట్టి, భూమిపై ఉన్నటువంటి కొన్ని లక్షల మంది రైతులకు, అసలు ఆ కాలమ్‌యే ఎత్తేసి, భూమిపై వాళ్ళకు ఎటువంటి హక్కూ లేకుండా చేసినటువంటి ఒక దుర్మార్గమైన చట్టమే, ధరణి చట్టం.

దాన్ని మార్చుతాం అని మేము పెద్ద ఎత్తున ఉద్యమం చేశాం. పదేళ్ళు ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజల కోసం ఆలోచన చేశాం. ధరణి తీసుకొచ్చిన దగ్గర్నుంచి ఈ సభలో మాట్లాడాం, బయట మాట్లాడాం, ధరణిని మారుస్తాం, బంగాళాఖాతంలో వేస్తాం, ఈ రాష్ట్ర ప్రజలకు భూమిపైన సర్వహక్కులూ జాగ్రత్తగా ఉండేటట్టుగా తరాలుగా వస్తున్న హక్కులను వారికి అందేటట్లుగా చేస్తాం అనిచెప్పి, ఒక చక్కటి నిర్ణయం తీసుకుని, ఈ సభలో చట్టం తీసుకొచ్చి చేస్తుంటే, మళ్ళీ ధరణీ.., ధరణీ... అని, ఆ పార్ట్-బి లో ఎవరి భూమి పెట్టారు? దాదాపు 24 లక్షల మంది భూమిలేని నిరుపేదలకి ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం భూసంస్కరణల ద్వారా పంపిణీ చేసిన భూముల్లో ఎన్ని భూములు మీరు వాళ్ళకు హక్కుగా ఇవ్వకుండా పార్ట్-బి లో పెట్టి, అధికారుల చుట్టూ తిప్పి, తిప్పి, తిప్పి... ఆ భూములు మీరు వేరేవారి పేరు మీద ధరణి ద్వారా చేసుకున్నారు. లేకపోతే మీకు అడ్డగోలుగా ధారాదత్తం చేసుకున్నారు, ఆ ధరణిలో పెట్టిన తరువాత....

అధ్యక్షా, ఒక్కసారి ధరణిలో ఎక్కించేస్తే, మళ్ళీ దాన్ని..., రిజిస్ట్రార్ గారి దగ్గరకో, ఎమ్మార్వోగారి దగ్గరకో, వాళ్ళకు హక్కులిచ్చారు. వాళ్ళ దగ్గరకు తీసుకుపోగానే, ఇది ఫలానా ఎక్స్ పేరు మీద ఉందా? ఆ.. ఉంది. రిజిస్ట్రేషన్ చేయొచ్చా? చెయ్యొచ్చు.... వెరిఫికేషన్ కూడా లేదు అధ్యక్షా. అధికారుల చేతిలో ఉంది. ఎవరికి కావాలంటే వాళ్ళకి ఎక్కించొచ్చు. కనీసం దానికి వెరిఫికేషన్ కూడా లేదు. ఒక్కసారి ఎక్కించామంటే..., ఎమ్మటే రిజిస్ట్రేషన్ అవుతుంది. ఇంకో వ్యక్తి చేతుల్లోకి పోతుంది. ఆ తరువాత ఇంకొకళ్ళ చేతుల్లోకి వెళ్తుంది. అసలాయన వెరిఫికేషన్ కోసం, నాది అని రిప్రజెంటేషన్ చేద్దామంటే కూడా రెవిన్యూ వాళ్ళ దగ్గర కనీసం అప్పీల్ కూడా లేదు అధ్యక్షా. అటువంటి దుర్మార్గమైనటువంటి చట్టాన్ని తీసుకొచ్చి, ఈ రాష్ట్రంలో అనేక చట్టాల ద్వారా వచ్చినటువంటి అనేక హక్కులను కాలరాసి, పోరాటాల ద్వారా... అధక్షా, వారికి కూడా తెలుసు. ఈ రాష్ట్రంలో అనేక ఉద్యమాలు వచ్చాయి. ఉద్యమాలు వచ్చిన సందర్భంలో జెండాలు పాతి, భూస్వాములు, జమీందారులు, జాగీర్దారులు గ్రామంలో ఉన్నటువంటి పేద, మధ్య తరగతి కుటుంబాలకు తెల్లకాగితాల మీద రాసిచ్చి, ఎంతో కొంత నగదు తీసుకొని వాళ్ళకిచ్చిపోతే, అలా ఇచ్చిపోయినటువంటి భూములన్నీ వాళ్ళ ఆక్యుపేషన్ కాలమ్‌లో ఉంటే, ఇవాళ ఆ భూములన్నీ ఎత్తేశారు అధ్యక్షా. దశాబ్దాలుగా దున్నుకుంటున్నటువంటి భూముల మీద కూడా వాళ్ళకి హక్కు లేకుండా చేశారధ్యక్షా వీళ్ళు. ఎక్కడో అమెరికాలో ఉన్నటువంటి వాళ్ళు, మరచిపోయినటువంటి వాళ్ళు, అమ్మేసుకున్నటువంటి వాళ్ళు లేరు కానీ, వాళ్ళ మనవళ్ళో ఎవరో వచ్చి, మా తాత పేరు మీద పట్టాదారు కాలమ్‌లో ఉంది, ఈ భూమి నాది అని వచ్చేశారు.

నేను చాలా ఉదాహరణలు కూడా చెప్పాను. ఇంకా తగుదునమ్మా అనిచెప్పి, మళ్ళీ ఆ చట్టమే బాగుందని చెప్తే..., ఎట్లా అధ్యక్షా? ఇది కరెక్టు కాదు. మీరు ఈ రకంగా సభనీ, రాష్ట్ర ప్రజలనీ తప్పుదోవ పట్టించొద్దు. బాజాప్తుగా కాంగ్రెస్ పార్టీ, మేము చాలా స్పష్టంగా ఎన్నికల కంటే ముందే చెప్పాము. ధరణిని బంగాళాఖాతంలో వేస్తాం, మారుస్తాం, ప్రజలకి పనికి వచ్చేటువంటి చట్టాన్ని తీసుకువస్తాం అనిచెప్పి, ప్రజలకి నచ్చజెప్పి, వాళ్ళంతా ఒప్పుకున్న తరువాతనే, వాళ్ళందరూ ఓట్లేస్తేనే మేము అధికారంలోకి వచ్చాం. అంటే, ప్రజలందరూ దాన్ని మార్చాలనే, దాన్ని బంగాళాఖాతంలో వేయాలనే మాకు ఓటేశారు. ఓటేసిన తరువాత మేము చెప్పినదానిని చెయ్యాలి కదా అధ్యక్షా. చేస్తున్నాం.

మిస్టర్ స్పీకర్:- పల్లా రాజేశ్వర్ రెడ్డి గారూ,

డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి:- అధ్యక్షా, నేను రెండు నిమిషాలు మాట్లాడకముందే, వాళ్ళు అర్ధగంట మాట్లాడితే, నేనింక ఏం మాట్లాడాలి? అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్: పల్లా రాజేశ్వర్ రెడ్డి గారూ, దయచేసి మీరు డిమాండ్స్‌కు కన్‌ఫైన్ అయ్యే మాట్లాడండి.

డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి:- అధ్యక్షా, నేను డిమాండ్స్‌కు కన్‌ఫైన్ అయ్యే మాట్లాడుతున్నాను అధ్యక్షా. రెవిన్యూ గురించే మాట్లాడుతున్నాను. నేను డీవియేట్ కావడం లేదు సార్.

మిస్టర్ స్పీకర్: మీరు డీవియేట్ అయినందుకే వాళ్ళు మధ్యలో వస్తున్నారు.

డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి:- అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన విషయం సార్. ప్రజలందరికీ కూడా చాలా తెలవాల్సిన అంశం.

మిస్టర్ స్పీకర్:- మీరు లెఫ్ట్ భావాలున్న లీడరు. మీరు నిజాలు, నిజాలే మాట్లాడండి. పాత కథలు చెప్పి వారికి అవకాశమీయకండి. ఉన్న డిమాండ్స్ మీదే మాట్లాడండి.

డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి:- తప్పనిసరిగా సార్. ఒకటి వాస్తవం. ఇవాళ మీరు ఏదైతే దుర్మార్గమంటున్న ధరణిలోనే ఈరోజున 70 లక్షల 60 వేల మంది ఖాతాల్లో 1,55,97,000 ఎకరాలు ఉంటే, వాళ్ళకు సంబంధించి ఇస్యూ ఎక్కడైనా వచ్చిందా? తెలుసుకోండి. రెండవది, ఇదే దాని ప్రకారం రైతు భరోసా, రైతు బీమా, మిగతావి ఇస్తున్నారా, లేదా అనేదానికి మీ రిప్లైలో జవాబివ్వండి. మూడవది, 16.5 లక్షలున్న పార్ట్-బిలో పెద్ద పెద్ద వాళ్ళెవరూ లేరు అధ్యక్షా. చిన్న, చిన్న వివాదాలుండె, కోర్టు కేసులుండె, ఇన్ఫర్మేషన్ లేకుండె. వాటిలో కూడా ఇవాళ 14 లక్షల మందికి వాళ్ళ హక్కులు వాళ్ళ దానిమీద కల్పించబడ్డాయని మీద్వారా ఈ సభకు తెలియజేస్తున్నాను. ఒక కోటి 42 లక్షల ఎకరాలుంటే,

ఇవాళ కోటి 56 లక్షల ఎకరాలకు పాస్‌బుక్కులను ధరణి ద్వారానే ఇవాళ కూడా ఇస్తున్నారని మీ ద్వారా తెలియజేస్తున్నాను. వారు చెప్పిందేంది? ఇంతకుముందు మ్యుటేషన్ అనేది రిజిస్ట్రేషన్‌తోపాటు జరిగేది. ఇంతకు ముందు ఇబ్బంది అయ్యేది. వారిప్పుడు అందులో ఏం పెట్టారు? ఆ ఎమ్మార్వో సంతృప్తి చెందితేనే, ఆ మ్యుటేషన్ జరుగుతుందని చెప్పారు. అది సరైనది కాదని మా అభిప్రాయంగా చెప్తున్నాం.

ఇంకొకటి, ఇప్పుడే ఫైనాన్స్ మినిస్టరు గారు చెప్పారు, అనుభవదారు కాలమ్‌లో అనేకమంది పెట్టి చేశారు, అది కరెక్టు కాదని వారు చెప్పారు. మరి, మళ్ళీ ఎందుకు అనుభవదారు కాలమ్ తెస్తున్నారు అధ్యక్షా? ఈ భూభారతిలో అనుభవదారు కాలమ్‌ని మళ్ళీ తీసుకొచ్చారు. ఇవాళ అనుభవదారు కాలమ్ మళ్ళీ తీసుకొచ్చి, మళ్ళా ఒక దుకాణం తెరుస్తున్నారు అధ్యక్షా.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- అధ్యక్షా, పల్లా రాజేశ్వర రెడ్డి గారు మళ్ళీ సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. అనుభవదారు కాలమ్ ద్వారా వచ్చిన హక్కులన్నింటినీ కాలరాసి ధరణిని తీసుకొచ్చారు, అది కరెక్టు కాదని చెప్పాను, నేను. నేను ఎందుకు చెప్పాననేది కూడా చెప్పాను.

అధ్యక్షా, అనుభవదారు కాలమ్ ఎందుకు ఉండాలో కూడా నేను చెప్తున్నాను. అధ్యక్షా, మనకి స్వాతంత్ర్యం వచ్చేనాటికి, మరీ ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో, ఆనాటి నిజాం పరిపాలనలో రాజు దైవాంశసంభూతుడు. భూమంతా వారిదే. ఎవరికీ హక్కులు లేవు.

11.00 ఉ. ఆ హక్కులు లేవు కాబట్టే, అడ్డగోలుగా పండించే పంట కంటే కూడా ఎక్కువగా పన్నులు వేస్తూ, రైతులని ఇబ్బంది పెడుతోంటే, ఆ ఇబ్బంది పెట్టే క్రమంలో ఉన్న భూములను కూడా కోల్పోయి వెట్టిచాకిరీకి దారితీస్తే, ఆ వెట్టిచాకిరీ లోనుంచి వచ్చిన ఉద్యమమే - సాయుధ రైతాంగ పోరాటం.

భూమి కోసం, భుక్తికోసం, విముక్తికోసం భూ పోరాటం జరిగింది. ఆ భూ పోరాటం జరిగి, రాజు దైవాంశ సంభూతుడు కాదు, భూమంతా వారిది కాదు, ఎవరైతే గ్రామాలలో భూములు దున్నుతున్నారో, ఆ రైతులకే హక్కులు కల్పించాలని పోరాటం చేస్తే, ఆ పోరాట స్ఫూర్తిని అర్థం చేసుకున్నటువంటి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత, తెలంగాణ టెనెన్సీ యాక్ట్‌ని తీసుకొని వచ్చి, దున్నేటువంటి ప్రతీ రైతుకీ.., భూమి రాజ్యానికి కాదు, లేకపోతే రాజుది కాదు, ప్రజలది అనిచెప్పి, మొట్టమొదటగా సాగు భూమిపైన రైతులకు హక్కులు కల్పించి, చట్టం చేసిచ్చింది. చేసిచ్చిన తరువాత కూడా కొద్దిమంది కొన్ని వేల ఎకరాలు, గ్రామాలు గ్రామాలు జమీందారులు, జాగీర్దారుల పేరుమీద ఉంటే, దానిమీద వచ్చినటువంటి ఉద్యమంలోంచి 1970లలో భూసంస్కరణని తీసుకొచ్చి, ఆనాడు అక్కడ ఇందిరాగాంధీగారు, ఇక్కడ ముఖ్యమంత్రిగా పీవీ నరసింహారావుగారు ఉండి, ల్యాండ్ రీఫార్మ్స్ ద్వారా భూపంపిణీ చేశారు. ఇంకా కొద్దిగా మిగిలిపోయి ఉన్నటువంటి ఫ్యూడల్ వ్యవస్థ భూములను చేతిలో పెట్టుకొని, అధికారాన్ని పూర్తిగా చేతిలో పెట్టుకుంటే, నక్సల్బరీ ఉద్యమం వచ్చింది. ఆ ఉద్యమం వచ్చిన సందర్భంలో గ్రామాలలో పెద్ద పెద్ద దొరలు, జాగీర్దారులు, జమీందారులు ఆ గ్రామాలని వదిలిపెట్టి, ఆ భూముల్ని అక్కడ దున్నుకునేటువంటి రైతులకి డబ్బులు తీసుకొని, తెల్లకాగితాల మీద రాసిచ్చేసి, మాకు ఈ భూములు అవసరం లేదు, మీరు దున్నుకుంటున్నారు, డబ్బులియ్యండని ఆ భూమికి సంబంధించిన డబ్బులు తీసుకొని వీళ్ళు వచ్చేస్తే, వాళ్ళు తెల్లకాగితం మీద రాసుకున్నదాంతో ఆక్యుపేషన్ కాలమ్‌లో వాళ్ళ పేర్లు ఎంట్రీ చేసుకుని పనులు చేసుకుంటూ వచ్చారు. దున్నుకుంటూ వచ్చారు. దశాబ్దాలుగా వస్తూ ఉంది. వాళ్ళకు ఆ రకంగా సంక్రమించిన హక్కుని ఆక్యుపేషన్‌లో ఉంచి, ఆ తరువాత క్రమంలో కాంగ్రెస్ పార్టీ మళ్ళీ తిరిగి అధికారంలోకి వచ్చిన తరువాత, విజయభాస్కర రెడ్డిగారు, కుమతం రామిరెడ్డిగారు అనుకుంటాను బహుశా, పట్టేదారు పాస్‌బుక్కులన్నీ కూడా తీసుకొచ్చి ఇక్కడి రైతులకు హక్కులను కల్పించారు. కబ్జా కాలమ్ కూడా వచ్చింది.

ఇవాళ, వాళ్ళందరూ ఆ జాగీర్దారులు, జమీందారులు వదిలేసి వెళ్ళిపోయినటువంటి భూములని దున్నుకుంటూ, డబ్బులిచ్చి పొందినటువంటి హక్కుని ఆక్యుపేషన్ కాలమ్ లోకిస్తే, కొన్ని లక్షల మంది ఉన్నారు. ఆ ఆక్యుపేషన్ కాలమ్‌ని

ఎత్తేశారు మీరు, వాళ్ళకు భూమి మీదున్న హక్కులని ఎత్తేశారు. అరే, ఏ ఉద్యమాల ద్వారా అయితే గ్రామాలను వదిలిపెట్టి, భూములమ్ముకొని పోయినటువంటి వాళ్ళకి మళ్ళీ తిరిగి మీరు హక్కు కల్పించారు, ధరణి ద్వారా. అంటే, అసలు వాళ్ళనేమో అన్యాయం చేసి గాలికొదిలేశారు. మళ్ళీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి గారు మాట్లాడి ఆక్యుపేషన్ కాలమ్ ఉండాలని భట్టీ విక్రమార్క గారు చెప్తున్నారంటారు. నేను ఆక్యుపేషన్ కాలమ్ ఉండాలని చెప్పాను. తీసేయాలని అన్నానని ఆయన చెప్తున్నాడు. నేను తీసేయాలని చెప్పలేదు. మీకు కావాలంటే పాత రికార్డులు కూడా తీయండి. నేను అపోజిషన్ లీడర్‌గా ఉండి, అక్కడి నుండి అనేక సందర్భాలలో కూడా మాట్లాడాను. ఆక్యుపేషన్ కాలమ్ ఉండాల్సిందే, ఉంటేనే న్యాయం జరుగుతుందని.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులచే అంతరాయం)

అన్యాయమే సార్. తరతరాలుగా మీరు చేసిన అన్యాయాన్ని సరిదిద్దడానికే ఈరోజు మేము ఈ చట్టాలు తీసుకొస్తున్నాం. ఇది ఈరోజు కాదు, 1950 ల నుండి మేము చట్టాలను తీసుకొని వస్తూనే ఉన్నాం. మళ్ళీ తీసుకొని వచ్చాం. ప్రజలకు న్యాయం చేస్తూనే ఉంటాం.

శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు పల్లా రాజేశ్వర రెడ్డిగారు ఆనాటి పది సంవత్సరాలలో 2020-చట్టానికి సంబంధించి, ధరణి పోర్టల్‌కు సంబంధించి అనేక విషయాలు మాట్లాడడం జరిగింది. వీటన్నింటికీ లాస్ట్‌లో తప్పకుండా జవాబిస్తాను. గౌరవ డెప్యూటీ చీఫ్ మినిస్టరు గారు చాలా స్పష్టంగా..., మొన్న ఎన్నికలకు పోయేముందు కాంగ్రెస్ పార్టీ ఆలోచన, ధరణిని గురించి చాలా స్పష్టంగా, ధరణినే ఎజెండాగా చేసుకొని, ధరణి కాన్సెప్ట్ మీదనే, ధరణిని రిఫరెండంగా తీసుకొని కాంగ్రెస్ పార్టీ ఒక స్లోగన్ ఇచ్చింది. వాళ్ళొక స్లోగన్ ఇచ్చారు. ఫైనల్ కంక్లూజన్‌గా తెలంగాణ ప్రజలు, ధరణి బాగుందా, బాగలేదా అనే నిర్ణయాన్ని సార్వత్రిక ఎన్నికల్లో ప్రజల తీర్పు చాలా స్పష్టంగా చూశాం.

గతంలో 2020-చట్టం ఏరకంగా చేశారు? ఎంత ఆత్రుతగా చేశారు? ఆ చేసిన దానిలో ఇటున్న సభ్యులే కేవలం ఇబ్బంది పడలేదు. అటున్న సభ్యులు కూడా కోకొల్లలమంది శాసనసభ్యులుగా, ఎమ్మెల్సీలుగా, పార్లమెంటు సభ్యులుగా గతంలో మంత్రులుగా చేసిన అనేకమంది వారి భూములకు సంబంధించిన ధరణి వల్ల... నిన్న, మొన్న నా ప్రక్కనొచ్చి కూర్చొని డిస్కషన్ చేసేవన్నీ కూడా వారికి వ్యక్తిగతంగా సంబంధించిన భూములు ధరణిలో మిస్ అయ్యాయనే వచ్చి అడుగుతున్న సందర్భం. స్పష్టంగా చూశాం.

నేను తమరి ద్వారా గౌరవ సభ్యులకి ఒక్కటే చెప్తున్నాను. ఎస్, కాంగ్రెస్ పార్టీ సైంటిఫిక్‌గా ప్రజల కోరికమేరకు భూభారతి కాన్సెప్ట్‌తోనే మళ్ళీ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మేము పోతున్నాం. మీరు ధరణి కాన్సెప్ట్‌తో ఆనాడు పోయి అదే మళ్ళీ మీది మీరు సమర్థించుకునే పని చేస్తున్నారు తప్ప, మా గౌరవ భట్టి గారు చెప్పినట్లు, నిజాన్ని ఒప్పుకోకుండా, నిజాన్ని నిజమని చెప్పకుండా, అహం అడ్డం వచ్చి, మీరు మాట్లాడుతున్నారే తప్ప, తప్పకుండా భూభారతిని ప్రజల కోసం ప్రజల సౌకర్యార్థం పబ్లిక్‌గా అనేక సందర్భాల్లో, పబ్లిక్ డొమైన్‌లో పెట్టి చర్చించిన తరువాత భూభారతిని తీసుకొచ్చాం. మీరిచ్చే సూచనలు, సలహాలు తప్పకుండా మంచివైతే స్వీకరిస్తాం. మళ్ళీ ఎన్నికల్లో ఈ భూములకు సంబంధించి, భూ ఆసాములకు ఇచ్చే భద్రతకు సంబంధించి భూభారతిని మా ప్రభుత్వం ఇదే రిఫరెండంగా మళ్ళీ ఎన్నికలకు పోతాం , ప్రజలు ఎవరిని ఆశీర్వదిస్తారో చూద్దాం.

డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి:- అధ్యక్షా, మంత్రులు మాట్లాడుతూ ఖచ్చితంగా మాకు రిఫరెండంగా వస్తుందన్నారు. మీకు రిఫరెండంగా వచ్చింది..., ఆరు గ్యారెంటీల మీద మీకు పవర్ ఇచ్చారు తప్ప, మీరిచ్చిన 420 హామీల మీద పవర్ ఇచ్చారు తప్ప, దీనిమీదనే మీకు రాలేదు.

మేము కూడా ఖచ్చితంగా చెప్తున్నాం. మీరు ఏదైతే ఈరోజు భూభారతి పెట్టి భూహారతి చేయబోతున్నారో, ఆ భూహారతి మీదనే మీరనుకున్నట్లుగా ఖచ్చితంగా ప్రజల ముందుకు మీరెళ్ళండి, మేమూ వెళ్తాం. మళ్ళీ ఆరోజు ఏ రిఫరెండం వస్తుందో చూద్దాం. వారు చెప్పారు, భూస్వాములు, జాగీర్దారులు చాలామంది ఉన్నారని చెప్పారు. మీ ఈ చట్టంలోనే..., ఈ తెలంగాణ సోషియో ఎకనమిక్ అవుట్‌లుక్ బుక్కులోనే మీరు ఇచ్చారు. ఏమని? ఈ రాష్ట్రంలో 25 ఎకరాలకంటే ఎక్కువున్న వాళ్ళు కేవలం 9000ల మంది

మాత్రమే ఉన్నారని మీరు లిస్ట్ ఇచ్చారు. మరి, భూస్వాములు ఎక్కడున్నారు? పీవీ నరసింహారావు గారు తెచ్చిన సీలింగ్ యాక్ట్ ప్రకారం 54 ఎకరాలకంటే ఎవ్వరికీ ఎక్కువ ఉండకూడదు. ప్రతి రోజూ నాకు వందెకరాలు, రెండొందలెకరాలు, నాలుగు వందల ఎకరాలున్నది అని మాట్లాడుతూ ఉంటారు. అవగాహన ఉండి మాట్లాడుతున్నారా? లేదా, ఇది తెలియదా? అదేవిధంగా ఈరోజు అనుభవదారు కాలమ్ గురించి మేము ఖచ్చితంగా చెప్తున్నాం. మరలా ఇవాళ అనుభవదారు కాలమ్ పెట్టి వాళ్ళ పేర్లు రికార్డు చేయడమంటే, మళ్ళా కౌలుదారుల పేర్లమీద వివాదాలు సృష్టించడం తప్ప మరొకటి కాదు.

(ఈ దశలో శ్రీ రేవూరి ప్రకాష్‌రెడ్డి గారు అధ్యక్షస్థానం వహించారు)

అదే విధంగా ఫౌతీ విషయంలో కూడా... ఇప్పుడే సంజీవరెడ్డి గారు చెప్పారు, మేము ధరణిలో పెట్టిన ఫౌతీలో..., అంతకుముందు పెట్టిన ఫౌతీలో ఏమున్నది? ఆనాడు వీఆర్ఏ గానీ, వీఆర్ఓ గానీ గ్రామాలలోకి పోయి, నాలుగైదు రోజుల నోటీసిచ్చి, వాళ్ళందరూ కూర్చుని మాట్లాడుకొని, అకల్ అవమని చెప్పేవాళ్ళు. ధరణిలో మేము పెట్టిందేంటి? ఈ వీఆర్ఓ వద్దు, నోటీసులు వద్దు, డైరెక్టుగా మీ కుటుంబం వాళ్ళే మాట్లాడుకోండి మీరొచ్చి మాట్లాడుకొని, మీరు ఒప్పుకున్నట్లైతే, ఇక్కడే వెంటనే మీ రిజిస్ట్రేషన్ కూడా ఫౌతీ సక్సెషన్ అవుతుంది. ఒకవేళ మీరు ఒప్పుకోనట్లైతే మీరు కోర్టుకు వెళ్ళండి అని చెప్పాము. మళ్ళీ మీరు ఇవాళ బయటకి మళ్ళా పంపించి, మళ్ళా వీఆర్ఓలను కూర్చుండబెట్టి, నోటీసులిచ్చేసి, ఆయొక్క ఫౌతీ సక్సెషన్‌లో కూడా మళ్ళా వివాదాలు సృష్టించే విధంగానే ఈ చట్టంలో చెప్పబడింది. కాబట్టి, అది కూడా సరిగ్గా లేదు.

అదేవిధంగా జమాబందీ అని పెట్టారు. ఎందుకు చేస్తున్నారు అధ్యక్షా, జమాబందీ? జమాబందీ అనేది 2011-12 నుంచే మొత్తం బంద్ అయిపోయింది. ఆ ఊర్లో ఉండే భూమి స్వరూపం ఎట్లా ఉంది? భూమి యాజమాన్యహక్కులు ఏమైనా మారినయా? అది తడి ఉందా? కుష్కీ ఉందా? నీళ్ళొస్తున్నయా? అని దానికోసమని పెట్టారు వాళ్ళు. ఇవాళ మొత్తం తీసేసినం. మళ్ళా జమాబందీ పేరు మీద మళ్ళా ఒక దుకాణం తెరిచిన్రు, ఇవాళ భూభారతిలో. అంతేకాదు, ఇవాళ భూమి స్వరూపం తెలుసుకోవడానికి ఏఈఓలు ఉన్నారు. ఐదు వేల ఎకరాలకు ఒకరు చొప్పున 2600ల మంది ఏఈఓ లను గత ప్రభుత్వం రిక్రూట్ చేసింది. వాళ్ళందరూ రికార్డు చేసుకుంటున్నారు. ఎందుకీ జమాబందీ?

అంతేకాకుండా, మాన్యువల్ పహాణి అని మళ్ళా మొదలుపెట్టారు. మాన్యువల్ పహాణి అంటే... ప్రతిసంవత్సరం మీకు రికార్డేడే ఉంటుంది. ఆ రికార్డులో ఉన్న దాన్ని కాకుండా మాన్యువల్ పహాణి అని చెప్పి, ఎండా కాలంలో మళ్ళీ కూర్చొని, వాళ్ళు... పత్వారీ గానీ, లేకుంటే వీఆర్ఏ, వీఆర్ఓ రాసి, మళ్ళా అదొక దుకాణం. ఫౌతీ గానీ, మ్యుటేషన్ గానీ... ఇవన్నీ కూడా మళ్ళా... ఇవాళ మళ్ళా కొత్త దుకాణాలు తెరిచిండ్రు తప్ప ఇంకొకటి కాదు.

మిస్టర్ ప్యానెల్ స్పీకర్:- రాజేశ్వర రెడ్డి గారూ.... ఒక్క నిమిషం.

11.10 ఉ. **శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి:-** అధ్యక్షా, గౌరవ సభ్యులు అసత్యాన్ని సత్యంగా చేయాలని ఏదైతే ఆతృత పడుతున్నారో అవన్నీ రేపొద్దున రూల్స్, అంటే మీరు మాట్లాడే దానిలో.. అసలు మీకు నైతిక హక్కే లేదు. 2020లో చట్టాన్ని చేసి మీరు అధికారంలో నుంచి దిగిపోయేవరకు కూడా మీరు ఆ చట్టానికి రూల్సే ఫ్రేం చేయలేదు. భూభారతికి మేము 2025, జనవరి 4వ తేదీన చట్టం తీసుకువచ్చి రూల్స్ ఫ్రేం చేసిన మమ్మల్ని మీరు వేలెత్తి చూపిస్తుంటే మిమ్మల్ని ప్రజలు ఎలా అర్థం చేసుకుంటారో మీరు అర్థం చేసుకోవట్లేదు.

మాన్యువల్ పాలీ అంటారు. వి.ఆర్.ఓ, వి.ఆర్.ఏలని తీసేశారు. ఎస్, మీరు తప్పుచేశారు కాబట్టే వి.ఆర్.ఓ, వి.ఆర్.ఏ వ్యవస్థలో మంచి వాళ్లని ప్రతి రెవెన్యూ విలేజ్‌లో ఒక రెవెన్యూ ఆఫీసర్‌ని పెడుతున్నాము. బేఫికర్‌గా చెప్తున్నాము. చట్టంలోనే కాదు. ప్రజలు అడుగుతున్నారు. కోరుకుంటున్నారు. మేము అనేక సందర్భాలలో చెప్పాము. ఏదో మాన్యువల్ పాలీ అట, మళ్ళేదో ఓపెన్ చేస్తున్నామట, మ్యూటేషన్ అట. అంటే కట్టుకథలు మళ్ళీ చెప్పి, ఆ కట్టు కథలను పదే పదే

చెప్పి ఇది నిజం అని ఒప్పించడానికి గౌరవ సభ్యులు ఏదైతే తాపత్రయ పడుతున్నారో అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నాను అధ్యక్షా.

డా.పల్లా రాజేశ్వరరెడ్డి :- అధ్యక్షా, కట్టుకథలు చెప్పినా, పిట్ట కథలు చెప్పినా అది మీరు అధికారంలోకి రావడానికి చెప్పారు తప్ప, మేము చెప్తలేదు. ఇప్పుడు చెప్పట్లేదు కూడా. బాండు పేపర్లు ఇచ్చింది మీరే కదా! నేను చెప్పింది అబద్ధం అయిత మీరు కాదు అని చెప్పండి. మీ చట్టం మీద నేను చెప్పిన దాంట్లో పాతీలో ఇంతకు ముందు ఉన్న దాంట్లో వెనక్కిపోయారు. మాన్యువల్ పహానీ తీసుకువస్తున్నారు. మ్యూటేషన్‌లో పద్ధతి మార్చారు..

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- నో నో.. సారీ అధ్యక్షా. భూములు అనేది చాలా ముఖ్యమైన అంశం. ఈ రకంగా రాష్ట్ర ప్రజలను త్రప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయొద్దు. ఇప్పుడే రెవెన్యూ మంత్రిగారు చాలా స్పష్టంగా జమాబంధీ గురించి వారు మాట్లాడుతున్నారు. అధ్యక్షా, జమాబంధీ అంటే ..

(అంతరాయం)

ఒక్క నిమిషం. అధ్యక్షా, ఇది నేను చాలా స్పష్టంగా చెప్పాలి. జమాబంధీ మళ్ళీ తీసుకువస్తున్నారు, దీనివల్ల నష్టం జరుగుతుంది అంటున్నారు. జమాబంధీ అంటే ఏంటి? రెవెన్యూ సదస్సులు. గ్రామాలలో ప్రతీ సంవత్సరం రెవెన్యూ సదస్సులు పెట్టి, గ్రామ సభలు ఏర్పాటు చేసి ప్రజల సమక్షంలో ఈ సంవత్సరం ఎవరు భూమి కొనుక్కున్నారు, ఎవరు అమ్ముకున్నారు, ఏ పంట వేశారు, ఎవరి దగ్గర ఏ భూమి ఉంది, ఎవరు ఏ పంట ఏ స్థాయిలో వేశారు అని ప్రతి సంవత్సరం ఆ గ్రామంలో రెవెన్యూకి సంబంధించిన బదలాయింపులు గురించి రెవెన్యూ రికార్డులు అప్‌డేట్ చేస్తూ ప్రజల సమక్షంలో చేసే ఒక కార్యక్రమం అధ్యక్షా. ప్రజల సమక్షంలో రెవెన్యూ సదస్సు పెట్టి చేయడం కరెక్టా? లేకపోతే నాలుగు గోడల మధ్యలో అడ్డగోలుగా ధరణి చట్టం తీసుకువచ్చి అందులో ఎంట్రీ చేసుకోవడం కరెక్టా? ఏది కరెక్టు అధ్యక్షా? ఏది కరెక్ట్? ప్రజల సమక్షంలో ప్రతీ సంవత్సరం రెవెన్యూ సదస్సులు నిర్వహించి గ్రామసభల్లో జమాబంధీలు చేయడం కరెక్టు కానీ అడ్డగోలుగా నాలుగు గోడల మధ్యలో రాసుకుని, ధరణిలో ఎంట్రీ చేసుకుని మా ఇష్టం వచ్చినట్లు ఒకరి తరువాత ఒకరు రిజిస్ట్రేషన్ చేసుకుంటాము అంటే అది కరెక్టు కాదు. జమాబంధీ గురించి ముందు అవగాహన చేసుకోమని చెప్పండి. అవగాహన చేసుకోమని చెప్పండి ముందు జమాబంధీ అంటే ఏంటో.

మిస్టర్ ప్యానెల్ స్పీకర్:- రాజేశ్వర రెడ్డి గారూ, ఒక్క మాట. ప్లీజ్ ఒక్క మాట. ఇప్పుడు మనకు ఒక ప్రొసీజర్ నడుస్తున్నది..

(అంతరాయం)

ప్లీజ్. కౌశిక్ రెడ్డి గారూ ప్లీజ్. మీరట్లా మాట్లాడొద్దండీ దయచేసి. కేటీఆర్ గారూ ఒక్క నిమిషం. నేనొకటి చెప్తున్నాను. కేటీఆర్ గారూ నేను మాట్లాడతాను అనప్పుడు, నేనొక విషయం చెప్పదలచుకున్నప్పుడు మీరు కోఆపరేట్ చేయాలి. సహకరించాలి. ఒక్క నిమిషం. నేను దానికి జవాబుచెప్తాను అన్నాను. ఛైర్‌లో ఉన్న పర్సన్‌గా నేను మీకు జవాబు చెప్తాను. అవకాశం నేను ఇచ్చాను. అవకాశం ఇచ్చిన తరువాత మాట్లాడతారు. కేటీఆర్ గారూ, నేను చెప్తాను మీకు జవాబు అన్నాను.

(అంతరాయం)

నేను చెప్పేది మీరు వినదలచుకోలేదా? నేను చెప్పేది వినండి. రాజేశ్వర రెడ్డిగారు మాట్లాడుతా అన్నారు. నేను మాట్లాడిస్తా అన్నా కదా! నేను మైకు ఇచ్చిన దానికి జవాబు చెప్తాను అంటున్నాను. నేను మైకు ఇచ్చాను, నేను మీకు జవాబు చెప్తాను. నా జవాబు వినకుండా మీరు ఎట్లా మాట్లాడతారు? కౌశిక్ రెడ్డి గారు ప్లీజ్ కూర్చోండి. రాజేశ్వర రెడ్డి గారూ.. ఒక్క నిమిషం. నన్ను జవాబు చెప్పనియ్యండి. నన్ను జవాబు చెప్పనివ్వండి అన్నాను. నేను ఒకటే విషయం. నేను కూడా 1994 సంవత్సరం ఆ ప్రాంతంలో శాసన సభలో ఉన్నాను. నాకు శాసన సభ ప్రొసీడింగ్స్ గురించి తెలుసు. ఎప్పుడైనా మంత్రులు లేచి ఇంటర్వీన్ కావాలి అన్నప్పుడు.. ఆగండి కమలాకర్ గారు. గతంలో మీరు కూడా పది సంవత్సరాలు అధికారంలో ఉన్నారు. మీరు ఆరోజు నిర్ణయించిన స్పీకరు యొక్క ప్రొసీడింగ్స్ కానీ, ఆరోజు నిర్వర్తించిన విధానం కూడా మీరు చూడండి. మీకు

తెలియంది కాదు. మీరు సీనియర్స్. మీరు ఎల్.ఏ మినిస్టరుగా కూడా చేశారు. మినిస్టర్లు ఎప్పుడు లేచి మాట్లాడడానికి అవకాశం అడిగినా అవకాశం ఇవ్వాల్సిన బాధ్యత ఛైర్‌కు ఉన్నది. దాన్ని లెక్కపెట్టరు. దాన్ని లెక్కపెట్టరు. మీకు తెలియని విషయం కాదు ఇది. మీరెందుకు అనవసరంగా మమ్మల్ని ప్రెజర్ చేస్తారు. No, it is not correct. ప్లీజ్ రాజేశ్వర రెడ్డి గారూ.. దయచేసి ఒక్కటే నేను రాజేశ్వర రెడ్డి గారిని కోరేది. ప్రొవెకేషన్ లేకుండా సబ్జెక్టు మాట్లాడండి.

డా.పల్లా రాజేశ్వర రెడ్డి:- అధ్యక్షా, నేను ఒక్క మాట.. మీరు పెద్దలు. చాలా సీనియర్ శాసనసభ్యులు. మీరు అందరికీ తెలుసు. నేను ఒక్క మాట సౌతీ అనగానే వారు మాట్లాడే. అనుభవదారు అనగానే మళ్ళీ మాట్లాడే. అన్నీ లాస్టుకు చెప్పండి. నేను చెప్పింది తప్పైతే మీరు చెప్పొచ్చు కదా! నేను చెప్పిన దానికి కట్టుబడి ఉన్నాను. మీరు చేస్తున్న భూభారతిలో భాగంగా చేస్తున్న అవన్నీ కూడా సరైనది కాదు. అది మ్యూటేషన్ పద్ధతే కానీ, సౌతీ సిస్టం కానీ, అనుభవదారు కాలం పెట్టడం కానీ లేదా ఒక మాన్యువల్ పహానీ పెట్టడం కానీ ఇవన్నీ సరైన పద్ధతులు కాదు. దీనివల్ల ఇప్పటికే 1 కోటి 55 లక్షల ఎకరాలకు సంబంధించిన రైతులు నష్ట పోతారు అని మీద్వారా ప్రభుత్వానికి నేను తెలియజేస్తున్నాను. అదేవిధంగా పోడు భూములకు సంబంధించి కూడా గత ప్రభుత్వంలో 4 లక్షల 6 వేల 389 ఎకరాలకు సంబంధించిన టైటిల్ డీడ్స్ ఇచ్చాము. ఇంకొంత మంది ప్రస్తుతం ఎదురు చూస్తున్నారు. వారందరికీ టైటిల్ డీడ్స్ ఇవ్వడమే కాకుండా రైతుబంధు, రైతుభీమా అన్నీ ఇచ్చాము. కాబట్టి మిగతా వాళ్ళు ఎవరైతే ఉన్నారో వారందరికీ ఇవ్వాలని చెప్పి మీద్వారా వారిని కోరుతున్నాను. ఇప్పుడు మీరు విలేజ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు అని తీసుకుంటున్న సందర్భంగా వి.ఆర్.ఏలకోసం ఆనాడు దరిదాపుగా 20,560 మంది వి.ఆర్.ఏలు ఉంటే జి.ఓ.నెం. 81, జి.ఓ.నెం.85 ద్వారా 2023 జూలై నెలలో 16,758 వి.ఆర్.ఏలను తీసుకున్నారు. వాళ్లకి జూనియర్ అసిస్టెంట్‌గా కానీ లేకపోతే రికార్డు అసిస్టెంటుగా కానీ లేదా ఆఫీసు సబార్డినేట్‌గా వారి వారి ఎడ్యుకేషన్‌ని బట్టి చేశారు. ఆనాడు సి.సి.ఎల్.ఎలో ఉన్న నవీన్ మిట్టల్ గారితోపాటూ నేను కూడా ఆ కమిటీలో ఉన్నాను. వాళ్లందరిలో మిగిలిపోయిన వాళ్ళు 3797 మంది 61 సంవత్సరాలు పైబడి ఉన్నారు. మీకు తెలుసు ఊర్లలో మస్కూర్ అని, నీరటి అని 80 ఏళ్ళు, 90 ఏళ్ళు వచ్చినా చనిపోయే వరకు వాళ్ళే చేస్తారు. కుటుంబాలలో వాళ్ళు ఇప్పుడు పంచుకున్నారు. మీకు ఉద్యోగం వస్తుంది కదా అని ఊర్లో ఉన్న అర ఎకరమో, పావు ఎకరమో ఉన్నట్లయితే ఒకరికి ఇచ్చి నేను చేసుకుంటా అని ఉన్నారు. వాళ్లందరికీ ఇవ్వాల్సిన క్రమంలో ఎలక్షన్ రావడం వల్ల ఇవ్వలేక పోయాము. కాబట్టి దయచేసి ఖచ్చితంగా ఆ 3797 మంది ఎవరైతే ఉన్నారో వారికి వారసత్వంగా వారికి హక్కుగా తరతరాలుగా ఈ తెలంగాణ ప్రాంతంలో వస్తుంది కాబట్టి దయచేసి వాళ్ళని ఇంక్లూడ్ చేసుకుని.. ఎందుకంటే 61 సంవత్సరాలు అయిన వారికి ఇవ్వలేము కాబట్టి వారికి జి.ఓ ఇచ్చాము, ఇంప్లిమెంటేషన్ కాలేదు కాబట్టి ఈ ప్రభుత్వాన్ని వారి తరపున నేను రిక్వెస్టు చేస్తున్నాను. వారి యొక్క పిల్లల్ని తీసుకోవలసిందిగా మీద్వారా వారిని కోరుతున్నాను.

అదేవిధంగా ఎల్.ఆర్.ఎస్ గురించి ఆనాడు వారు చెప్పారు. భట్టి గారు మాట్లాడుతూ ప్రజల రక్తాన్ని పీలుస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లో కట్టవద్దు. పెద్ద భయాందోళనలకు గురిచేస్తున్నారు అని వారి మాటల్లో అన్నారు. మీరు పర్మిషను ఇస్తే మేము రికార్డు వేసి చూపిస్తాము. సీతక్క గారు కూడా చెప్పారు. ఎల్.ఆర్.ఎస్ పేరుతో దోచుకోడానికి, దాచుకోడానికి ఇదొక నాటకం. ప్రజల దగ్గర చిల్లి గవ్వ కూడా లేకుండా చేయడానికే ఎల్.ఆర్.ఎస్. ఎవ్వరూ కట్టొద్దు అని చెప్పారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డిగారు ఏమి చెప్పారు? ఎల్.ఆర్.ఎస్ జైలుకి పోతది, బి.ఆర్.ఎస్‌ని బొందపెడతారు. మొత్తం 3 లక్షల కోట్లు వస్తున్నది. కాబట్టి మీరెవ్వరూ కట్టొద్దు అని చెప్పారు. మరొక మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఒక అమానవీయ జి.ఓ తీసుకువస్తున్నారు, దాన్ని వ్యతిరేకిస్తాం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుంది. ఉచితంగా రెగ్యులరైజ్ చేస్తాం. నో ఎల్.ఆర్.ఎస్, నో టి.ఆర్.ఎస్. టి.ఆర్.ఎస్ వద్దు కాంగ్రెస్సే ముద్దు అని చెప్పారు. ఈ రికార్డ్స్ అన్నీ కూడా భట్టి గారు, సీతక్క గారు, కోమటిరెడ్డి గారు, అదే విధంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు మంత్రులుగా ఉండి వారి మాటలని నేను రికార్డు చేసుకుని ఉన్నాను. మీ యొక్క సమక్షంలో నేను పెడతాను.

ఏదైతే ఆనాడు ఎల్.ఆర్.ఎస్‌ను అమానవీయంగా చిత్రీకరించి ఫ్రీగా ఇస్తామని చెప్పారో, దయచేసి వారిచ్చిన మాటకు కట్టుబడి.. ఈరోజు లక్షల కోట్లు ఎక్కడ నుంచి వస్తున్నాయో వారికి తెలుసు కాబట్టి, లక్షల కోట్లు వస్తున్నాయా? వేల కోట్లు వస్తున్నాయా? తెలుసుకొని దయచేసి ఆ పేద ప్రజలకు మీరిచ్చిన హామీ ప్రకారం ఖచ్చితంగా చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను. ఉచితంగా చేయాలని చెప్పి కోరుతున్నాను. ఉచితంగా చేస్తామని మీరు చెప్పారు. దాన్నే చేయాలని అడుగుతున్నాము..

మిస్టర్ స్పీకర్:- రాజేశ్వర రెడ్డి గారూ, వన్ అవర్ అయింది.

11.20 ఉ. **డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి:-** అధ్యక్షా, 2014-15వ సంవత్సరంలో ఆనాడు వచ్చిన ఆదాయం రూ.2822 కోట్లు ఉంటే, మేము మీకు ప్రభుత్వం అప్పగించే సమయం 2023-24 నాటికి రూ.14,588 కోట్లు ఉన్నది. ప్రతి సంవత్సరం ఒక్క కోవిడ్ పీరియడ్‌లో తప్ప, రేట్లు పెంచకుండా, LRS amount తీసుకోకుండా, ఆ నాడు రూ.14,588 కోట్ల ఆదాయం వచ్చింది. మరి మీరు అన్నీ బ్రహ్మాండంగా చెప్పి, చేశారు కదా. ఎందుకు ఈ సంవత్సరం, ఇప్పటివరకు రూ.10,911 కోట్లు మాత్రమే వచ్చింది? దాని కోసం మీరు ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా? కచ్చితంగా మంచి ఆదాయంగా ఉన్న దానిని ఈ విధంగా ఆదాయం తగ్గడానికి, రియల్ ఎస్టేట్ పడిపోవడానికి కారణమేమిటి, రిజిస్ట్రేషన్స్ తగ్గడానికి కారణం ఏమిటి? అనేక అపోహలు, అనుమానాలు మీ యొక్క ఎమ్మెల్యేలే చెబుతున్నారు కాబట్టి దయచేసి దానిని గమనంలోకి తీసుకుని ఈ యొక్క వాతావరణాన్ని ఇకో సిస్టాన్ని డెవలప్ చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రెవెన్యూ మీద చివరగా ఒక మాట ఏమిటంటే భట్టిగారు పదేపదే చెప్పారు. ఎందుకంటే కమ్యూనిస్టు ఉద్యమం జరిగిన జిల్లానుండి వారు ఉన్నారు కాబట్టి, అదే జిల్లానుండి రెవెన్యూ శాఖ మంత్రిగారు కూడా ఉన్నారు కాబట్టి భూమికి ఉన్న బంధంలో ఇవ్వాళ 71 లక్షల మంది రైతులకి సంబంధించి 1 కోటి 55 లక్షల ఎకరాలకిచెందిన అంశాల విషయంలో, దయచేసి వారిని ఇబ్బంది పెట్టి భూములకు గుంజుకుందామని చూస్తే, ఏదైతే ఆ నాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి కావచ్చు, నిన్న గాక మొన్న గుంజుకుందామని చూసిన లగచర్ల పోరాట స్ఫూర్తి కావచ్చు, కచ్చితంగా ఏ చట్టాలున్నా కూడా ఆ చట్టాలను ఏదో విధంగా ఉపయోగించి, నిరుపేద రైతుల దగ్గర నుండి భూములు గుంజుకోవాలని చూస్తే బిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు అని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

అదే విధంగా హౌజింగ్ అధ్యక్షా. మొన్న ఒకటి పెట్టారు, ఇవ్వాళ ఒకటి పెట్టారు. గత బడ్జెట్‌లో 3500 ఇళ్లు ఒక నియోజక వర్గానికి ఇస్తాము, అదే విధంగా 4 లక్షల 50 వేల మందికి ఇస్తున్నాము.దరిదాపుగా దానికి కావలసిన బడ్జెట్ కూడా పెడుతున్నాము అని గత బడ్జెట్‌లో చెప్పారు, సంవత్సరం కింద. ఈ సంవత్సర కాలంలో ఏమన్నా ఇచ్చారా అంటే ఒక్కటి కూడా ఇవ్వలేదు. ఒక్క ఇటుక పెట్టలేదు, ఒక్క ముగ్గు పోయలేదు, ఏం చెయ్యలేదు. మళ్లా ఈ బడ్జెట్‌లో దరిదాపుగా same అదే రిపీట్ చేశారు. అక్కడ ఏం చెప్పారో, ఇక్కడ కూడా అదే చెప్పారు. అక్కడికి, ఇక్కడికి తేడా ఏమిటంటే అప్పుడు 4 లక్షల 50 వేల మందికి ఇస్తామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీలకు అదనంగా లక్ష రూపాయలు ఇస్తామని చెప్పారు. కాని ఇందులో ఆ లక్ష రూపాయలు తీసివేశారు. కాబట్టి ఇప్పుడు మీరు ఇచ్చేదాంట్లో మీరు గ్రౌండ్ చేశామని చెప్పారో ఆ గ్రౌండ్ చేసింది కూడా చూసినట్లయితే మనకు కావలసిన అమౌంటు, ఈ హౌజింగ్ మీద, 2024-25కి మీరు చెప్పింది వాస్తవమే అయితే, దానికి రూ.23,625 కోట్లు కావాలి. అలాగే 2025-26వ సంవత్సరానికి మరొక రూ.23,625 కోట్లు కావాలి. మొత్తం రూ.47,250 కోట్లు మీరు చెప్పినట్లు రిక్వైర్‌మెంట్ ఉంది. కాని మీరు పెట్టింది ఎంత? రూ.12,571 కోట్లు. ఇది ఎంతమందికి సరిపోతుంది? 2 లక్షల 51 వేల ఇళ్లకి సరిపోతుంది. మరి మీరు కేటాయించింది ఒక్క సంవత్సరంలో సగం ఇళ్లకు సరిపోదు. మరి ఈ ఇళ్లను మీరు ఎట్లా కట్టబోతున్నారో దయచేసి తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా ఎస్సీ, ఎస్టీలకు లక్ష రూపాయలు తీసివేశారు. లేక పొరపాటున miss అయిందా, ఒకవేళ పొరపాటున మిస్ అయితే, ఇస్తామని చెప్పండి. ఇవ్వాళ ఫైనాన్స్ మినిస్టర్‌గారు చెబుతున్నారు ఇంతకుముందు ఎస్సీ, ఎస్టీ నిధులను సరిగా వాడలేదు, మేము వాటిని పూర్తిగా

ఉపయోగిస్తామంటున్నారు. ఆ ఎస్సీ, ఎస్టీ నిధుల నుండి లక్ష రూపాయలను తీసుకుని, దీనికింద ఇస్తే బాగుంటుందని మీ ద్వా రా విజ్ఞప్తి చేస్తున్నా. అలాగే స్వంత స్థలం ఉన్నవారికి గృహలక్ష్మి పథకం కింద మూడు లక్షలు గత ప్రభుత్వం శాంక్షన్ చేసింది, కొంతమంది ఇళ్లు కట్టుకున్నారు. వాటిని దయచేసి, కన్వర్ట్ చేసి, ఇందిరమ్మ ఇళ్లుగా మార్చి, ఎవరైతే ఇంటి నిర్మాణం మొదలుపెట్టారో వాళ్లని కూడా ఈ ఇందిరమ్మ ఇళ్లలో include చేయవలసిందిగా మీ ద్వారా నేను కోరుతున్నాను. అదే విధంగా డబుల్ బెడ్‌రూం ఇళ్లకు మిగతా infrastructure కాకుండానే పైన మొత్తం మూడు రంగులు చేర్చి, మార్పులు చేస్తున్నారు. దానికి కావలసిన infrastructure ఏర్పాటుచేసి, లబ్ధిదారులను మరల ఎంపిక చేస్తే బాగుంటుంది. ఉత్తగానే రంగులు వేస్తే మార్పు చేసినట్లు కాదు అధ్యక్షా. దయచేసి మీరు అనుకునే ఇందిరమ్మ ఇళ్లు,మీరు చెప్పినట్లుగా 9 లక్షల మందికి, ఎస్సీ, ఎస్టీకి ఒక లక్ష రూపాయలు అదనంగా ఇచ్చి, కచ్చితంగా గ్రౌండింగ్ చేయాలని కోరుతున్నాను. మీరు ఇవ్వాళ గ్రౌండ్ చేసింది వచ్చిన అప్లికేషన్లు చూసినట్లయితే .6 పర్సెంట్ మాత్రమే. మా జనగామ నియోజకవర్గానికి సంబంధించి నేను మొత్తం లెక్కలు మీకు పంపిస్తాను. మీరు ఇవ్వాళ ఇచ్చింది ఎంత అంటే జనగామలో 33,031 దరఖాస్తులు వస్తే, అందులో మీరు శాంక్షన్ ఇచ్చింది 737. అందులో మీరు గ్రౌండ్ చేసింది 212. అంటే పాయింట్ 6 అప్లికేషన్లు మాత్రమే గ్రౌండ్ చేశారు. ఇది వాస్తవం. మరి మీరు చెప్పిన ఆరు గ్యారెంటీలో ఇది అత్యంత ముఖ్యమైనది. మరి దాన్ని మీరు ఇలా గాలికి వదిలేస్తే, మీ మాటలు నీటి మూటలుగా మిగిలపోతాయి తప్ప . .

శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు హౌజింగ్ మీద అదే రకంగా రెవెన్యూ వ్యవస్థలోని VRA,VRO ల గురించి కూడా వారు ఇంతకుముందు మాట్లాడినప్పుడు, చివరలొ వివరంగా సమాధానం చెబుతాను. కాని ఇప్పుడు మధ్యలో కొన్ని విషయాలు చెప్పాలన్నది సభకి, తెలంగాణ రాష్ట్రప్రజలకి కూడా చెప్పవలసిన అవసరం మంత్రిగా నా మీద ఉంది. VRA,VRO వ్యవస్థల మీదవారి మీద ఆనాటి ప్రభుత్వానికి ఉన్న ప్రేమ, అభిమానం ఎంత గొప్పదో ఈ VRA, VRO వ్యవస్థల పనిచేస్తున్న ఉద్యోగస్తుల నడిగితే చాలా స్పష్టంగా కనిపిస్తుంది. తెల్లకాగితాన్ని నల్ల కాగితం చేసి, ఒక G.O. ఇచ్చి, మేము ఇచ్చినం, మీరు తీసుకోండి అని, విధి విధానాలు ఏమీ దాంట్లో చేర్చకుండా నడిరోడ్డు మీద, అర్ధరాత్రి 23 వేల మందిని, నడిరోడ్డు మీద వదిలేసి పోతే, వాటన్నిటిని streamline చేసి, ఈ ఇందిరమ్మ ప్రభుత్వంలో వాళ్లకొక ప్రత్యేకమైన గౌరవం ఇస్తున్నాము అధ్యక్షా. ఇక ఇందిరమ్మ ఇళ్ల విషయానికి, అదే రకంగా వారు పది సంవత్సరాలు పరిపాలించినప్పుడు ఏవైతే డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టాము, ఇది కట్టాము, అది కట్టాము అని ఎన్నికల టైంలో బొమ్మలు చూపించి, రెండుసార్లు అధికారంలోకి వచ్చారు. ఏమి చేశారన్నది వారు మరిచిపోతున్నారు. చిత్తశుద్ధితో ఈ నాడు తెలంగాణ ప్రజలకి ఇచ్చిన మాట ప్రకారం ప్రతి పేదవాడికి, గతంలో లాగా నువ్వు పింక్ కలర్ షర్ట్ తొడుక్కుంటేనే ఇల్లు ఇస్తామనటం లే. గృహజ్యోతి గురించి చెబుతున్నారు. ఆ గృహజ్యోతి కార్యక్రమం, మూడు లక్షల రూపాయలు కూడా ఎవరైతే పింక్ కలర్ షర్టు వేసుకున్నారో వాళ్లకిచ్చారు అధ్యక్షా. ఈ సభ ద్వారా గౌరవ సభ్యులకి, రాష్ట్రంలో ఉండే పేద ప్రజలకి ఒకటి చెప్పదలచుకున్నాను. నిజంగా అర్హులైన పేదవాళ్లు ఆ గృహజ్యోతిలో కట్టుకుని ఉంటే, ఫౌండేషన్ ఉంటే, తప్పకుండా భేషజాలనికి పోకుండా, ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమంలో వారిని కూడా తీసుకోవడానికి, వారిలాగా మాకు అభ్యంతరమేమీ ఉండదు అధ్యక్షా. పేదవారికి ఇవ్వాలనే తాపత్రయం తప్ప, అర్ధరాత్రి హడావుడి చేసి, వాళ్ల తొత్తులకి, వాళ్ల మనుషులకి ఇచ్చుకునే పద్ధతి ఈ ఇందిరమ్మ ప్రభుత్వంలో లేదు, భవిష్యత్తులో కూడా అలా ఉండదు. మేము మా చిత్తశుద్ధిని ప్రధాన ప్రతిపక్షం ప్రశ్నించే పరిస్థితి ఏ రోజూ కూడా రాదు అని తమరి ద్వారా సభ్యులకి తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- ట్రెజరీ బెంచెస్ మరియు ప్రతిపక్షాలను కూడా నేను రిక్వెస్ట్ చేస్తున్నా. దయచేసి క్రాస్ టాక్ చేయకండి. సభను స్మూత్‌గా నడుపుకుందాం, ప్లీజ్.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి:- ఆరోజు వారు పింక్ పార్టీలో ఉన్నారు కాబట్టి వారు చెప్పిన వాళ్లకి మేము ఇవ్వలేదు. 2 లక్షల 77 వేలు ఇచ్చిన దాంట్లొ అక్కడున్న ఎమ్మెల్యేగారు గాని, కలెక్టర్స్ చెప్పిన ప్రకారమే, చట్టప్రకారమే మేము ఆ నాడు చేశాము. వారు ఇవ్వమంటే కూడా ఇవ్వలేదు. వాస్తవం చెబుతున్నా, ఎందుకంటే వారు ఆనాడు పింక్ పార్టీలో ఉండె.

మీరు కూడా ఇప్పుడేం చేశారు రాజకీయాలకు అతీతంగా చేస్తామన్నారు, మరి ఇందిరమ్మ కమిటీలు వేశారు. ఎవరితో వేశారు అధ్యక్షా? కాంగ్రెస్ కార్యకర్తలతోనే కదా వేసింది? మరి మేము శుద్ధ పూసలు అని చెబుతారేంటి అధ్యక్షా?

11.30 ఉ. **శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి:-** గౌరవ సభ్యులు సభను మరలా తప్పుదోవపట్టిస్తున్నారు. ఇందిరమ్మ కమిటీలు వేసి వాటికి అధ్యక్షుడిగా గ్రామ ప్రజలచేత ఎన్నుకోబడిన గ్రామ సర్పంచ్‌ను నియమిస్తున్నాము కానీ కాంగ్రెస్ పార్టీ సభ్యుడిని పెట్టడం లేదు. గౌరవ సభ్యులు సభను పదే, పదే, పదే ఈ సభను తప్పుదోవ పట్టించాలనే తాపత్రయం తప్ప నిజాన్ని నిజమని ఒప్పుకోలేని పరిస్థితిలో ఉన్నారు.

డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి:- అధ్యక్షా, మీ యొక్క నియోజకవర్గంలో మీకు తెలుసు, వారికి తెలుసు. ఇందిరమ్మ కమిటీల్లో లేని సర్పంచ్‌లను పెడతారంట, ఇప్పుడున్న ఉన్నవారందరూ కూడా కాంగ్రెస్ సభ్యులు తప్ప వేరేవారు ఉన్నారు ఇది వాస్తవం. దానిని పదే పదే అబద్ధాలు చెప్పడం కరెక్ట్ కాదు. వీఆర్‌ఏలకు వారు ఏది చెప్పినా జీఓ ఇచ్చి ఊరుకోకుండా సుమారు 16,758 మందికి పత్రాలు ఇచ్చి, జీతాలు కూడా ఇవ్వడం జరిగింది. ఒక్క 3,797 మందికి మాత్రమే కాలేదని చెప్పిన విషయాన్ని దయచేసి మంత్రిగారు గమనించాలి. తెలంగాణ రాష్ట్రం రాకముందు గత 30 సంవత్సరాల్లో అన్ని ప్రభుత్వాలు పెట్టిన ఖర్చు రూ.11 వేల కోట్లు ఖర్చు పెడితే, మేము 9 సంవత్సరాల్లో వారికంటే వెయ్యి కోట్లు ఎక్కువ పెట్టాము. 2.72 లక్షల ఇళ్లు ఇచ్చాము. రాజకీయంగా స్టేట్‌మెంట్ ఇవ్వడం కాకుండా మీరు మంత్రిగా ఉన్నారు కాబట్టి, మీరు లెక్కలు చూసుకొని మాట్లాడండి.

ఐ అండ్ పి ఆర్ ను కూడా వారే చూస్తున్నారు. Information and Public Relations లో నిధులు కేటాయించుకున్నారు. జ్యుడీషియరీ, లెజిస్లేచర్, ఎగ్జిక్యూటివ్, ప్రెస్ అండ్ మీడియా ప్రజాస్వామ్యానికి మూల స్థంభాలని, ప్రెస్ అండ్ మీడియా ని 4th ఎస్టేట్‌గా పిలుచుకుంటాము. ఆనాడు వారికోసమని దేశంలో ఎక్కడా లేని విధంగా 2022–24లో అత్యధికంగా 23,600 మందికి అక్రిడేషన్ కార్డ్సు ఇచ్చాము. ఈరోజు నీటికోసం వెళితే సంఘాలను చూసి ఇవ్వాలని, జర్నలిస్టులు ఎవరూ అని ప్రశ్నిస్తున్నారు. జర్నలిస్టులు ఎవరూ, ఎట్లా ఉండాలి అనే దానిలో మార్పు వచ్చింది. అనేక మంది జర్నలిస్టులు రిటైర్ అయిన తరువాత యాజమాన్యం నచ్చకనో, లేదా వారి అనుభవం గురించి చెప్పాలనో కొంతమంది వెబ్ ఛానల్స్, యూట్యూబ్ పెట్టుకుంటున్న వారికి చట్టప్రకారం అక్రిడిటేషన్ అవసరం లేదు. కానీ, మీరిచ్చే అక్రిడిటేషన్‌లో ఇప్పటివరకు ఏమీ ఇవ్వకుండానే మేము వాటికి వ్యతిరేకం అన్నట్లు చెబుతున్నారు. మా కేటీఆర్‌గారు, కేసీఆర్‌గారు ఆనాడు వారి భూమి అంతా ఆక్రమణలకు గురవుతున్న కేసు సుప్రీంకోర్టులో ఉంటే అనుభవజ్ఞులైన న్యాయవాదులతో వాదించడమే కాకుండా, కేసీఆర్‌గారు ఈ విషయంలో ఇన్‌వాల్వ్ అయ్యి ఆనాడు MA & UD మినిస్టర్‌గా ఉన్న కేటీఆర్‌గారు దానిని రక్షించారు. కాబట్టి, దయచేసి దానిని ఏ విధంగా అన్నా చేసి మొన్న మీరు రవీంధ్ర భారతిలో ఇస్తున్నట్లు మేము తీసుకొచ్చిన దానిని మీరు ఇస్తున్నట్లుగా చేసినందుకు సంతోషం . మరలా అది నిలుపుదల జరిగింది కాబట్టి, వెంటనే ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి.

మీరు రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం అనే దానిలో 400 మందికి లక్ష రూపాయలు ఇస్తామని ప్రకటించిన దానిలో మొత్తం రూ.4కోట్లు ఖర్చు అవుతున్న దానికి అవుట్‌డోర్, ఎలక్ట్రానిక్స్, ప్రింట్ మీడియా, పేపర్ మొత్తంలో కూడా లక్ష రూపాయలు ఇస్తున్నామన్నదానికి, రూ.40 కోట్ల ప్రచారం చేయడం సరైనది కాదు. రాజీవ్‌ఆరోగ్యశ్రీ పథకంలో..,

(అంతరాయం)

శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి:-తెలంగాణ రాష్ట్ర ప్రజలే కాదు యావద్దేశ ప్రజలు గమనించాల్సింది ఈ ఐ అండ్ పిఆర్ సబ్జెక్ట్‌లో ఒక అంశం ఉంది. గౌరవ మా డెప్యూటి చీఫ్ మినిస్టర్ గానీ, గౌరవ ముఖ్యమంత్రిగారు గానీ కోటీ రూపాయలు ఖర్చు పెట్టి 40 కోట్లు యాడ్స్ ఇచ్చుకున్నారని చెబుతున్నారు. వారు ఆనాడు 10 సంవత్సరాలు పరిపాలించినప్పుడు ఐ అండ్ పిఆర్ వారి సొంత ఆస్తి లాగా వాడుకొని ప్రతి సంవత్సరం ఆ సంస్థ నుండి వారి

జేబులో డబ్బులాగా ఈ రాష్ట్రంలోనే కాకుండా దేశంలోని అనేక రాష్ట్రాలలో వారు ఒక జాతీయ పార్టీలాగా, వారి సొత్తు లాగా ఎన్ని వేల కోట్ల రూపాయాలను ఐ అండ్ పిఆర్‌కు అక్రమంగా మరలించి ఖర్చు పెట్టుకున్నారో తమరు అనుమతి ఇస్తే ఈ సభలో ఈ చర్చ పెట్టడానికి సిద్ధంగా ఉంది.

వారు పింక్ కలర్ గురించి మరలా మాట్లాడుతున్నారు. తప్పకుండా ఆ చర్చలో ఆ కలర్‌కి సంబంధించి మీడియాలో సంస్థలున్నందున, ఆ మీడియాలకు, ఆ సంస్థలకు గత మీడియా ఛానల్స్ అయిన ప్రింట్, ఎలక్ట్రానిక్ ఇతరత్రా వాటికి ప్రతి యాడ్‌కు ఎంత డబ్బు ఇచ్చారు? వారు అధికారంలోకి వచ్చిన తరువాత వారి సంస్థలకు, వ్యవస్థలకు ఎంత పెట్టారో తమరు అనుమతిస్తే ఈ ప్రభుత్వం చర్చకు సిద్ధంగా ఉందని తమరి ద్వారా వారికి తెలియజేస్తున్నాను. డబల్ బెడ్రూమ్ ఇండ్లు ఎక్కడ బై ఎలక్షన్స్ వచ్చినా మాజీ గౌరవ ముఖ్యమంత్రిగారి నియోజక వర్గంలో కట్టిన ఆ రెండు ఇండ్లు ఫోటోలు మొదటి పేజీలో బరాబర్‌గా అదే పద్ధతిలో కనిపించేవి. ఇందిరమ్మ ప్రభుత్వంలో ఏ ఒక్క వ్యక్తికి సంబంధించినవి కావని, తప్పకుండా ఇందిరమ్మ ఇండ్లు కడతామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- శ్రీనివాసు గారు ప్లీజ్ కూర్చోండి. కౌశిక్ రెడ్డిగారు ప్లీజ్.., గౌరవ సభ్యులందరికీ కుడా నేను పదే పదే రిక్వెస్టు చేస్తున్నాను. ఎవరన్నా మాట్లాడుతున్నప్పుడు కౌంటర్‌గా క్రాస్‌టాక్ చేయవద్దని, అందరికీ చెబుతున్నాను. మీ ఒక్కరికే కాదు. మనకు సమయం చాలా ముఖ్యము. ఈరోజు డిమాండ్స్ కూడా చాలా ఉన్నాయి. ప్రతి దానికి కొంచెం క్రాస్‌టాక్ చేయవద్దని కౌశిక్ రెడ్డిగారిని రిక్వెస్ట్ చేస్తున్నాను.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి:- అధ్యక్షా, మీరు ఇన్ని పెట్టారు, అన్ని పెట్టారని మంత్రిగారు చెప్పినట్లు వాస్తవంగా ఒకరోజు చర్చకు పెడితే మేము కట్టుబడి ఉంటాము. 30 సంవత్సరాలలో ఖర్చు పెట్టిన దాని కంటే రూ.1900 కోట్లు ఎక్కువ పెట్టామని చెబుతున్నాము. 2 లక్షల72 వేల ఇండ్లకు almost అయిపోయాయి అక్కడక్కడ కొద్దిరీలు ఏమన్నా ఉంటే అవి అవునా, కాదా అన్న వాటిని చూడండి. ఇప్పుడు మీది పింక్ కలర్ కాదు కాబట్టి, మీరు మూడు రంగుల కండువా వేస్తున్నారు కదా! మీరు ఈ 15 నెలల్లో 15 ఇటుకలన్నా ఎక్కడన్నా పెట్టారా? ఒక్క ఇల్లు అన్నా పూర్తి చేశారా? మీరు చెప్పండి. అదే విధంగా ఐ అండ్ పిఆర్ గురించి వారు చెప్పారు. స్పెసిఫిక్‌గా నేను చెబుతున్నాను. సివిల్స్ అభయహస్తంలో ఇచ్చిన 4 కోట్లకు ఎన్ని యాడ్స్ ఇచ్చారు? మహారాష్ట్రకు, హర్యానాకు, ఢిల్లీకి అక్కడ ఎన్నికలు జరుగుతుంటే మనకి ఏం సంబంధమని మన డబ్బులు పెట్టి అక్కడ యాడ్స్ ఇచ్చారు?

(అంతరాయం)

శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి:- మహారాష్ట్ర ఎన్నికల్లో పేపర్ యాడ్స్ ఇచ్చారని గౌరవ సభ్యులు మోపిన అభియోగంలో అక్కడి ఎన్నికలకు సంబంధించి యాడ్స్ ఒక్కరూపాయి అన్నా ప్రభుత్వం ఇచ్చి ఉంటే ప్రభుత్వ పక్షాన మంత్రిగా బాధ్యత నేను తీసుకుంటాను. ఇచ్చి ఉండకపోతే గౌరవ సభ్యులు ఏం చేయాలో ఒక్కసారి తమరి ద్వారా గౌరవసభ్యులకు ఛాలెంజ్‌ను విసురుతున్నాను. ఒక్కరూపాయి, ఒక్కరూపాయి.., అసత్యాలు మాట్లాడడానికే నోరుందని, ఏది మాట్లాడినా ప్రజలు నమ్మరు, సభ్యులు కూడా నమ్మరు అధ్యక్షా.

11.40 ఉ. సభ్యులు నమ్మరు. ఏ రాష్ట్ర ఎన్నికల్లోనైనా తెలంగాణ రాష్ట్రం నుండి I&PR తరఫున ఒక్కరూపాయి మేము ఇచ్చినట్లు ఉంటే దానికి ఛాలెంజ్‌గా ఈ వేదిక ద్వారా సవాలు విసురుతున్నాను.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి:- అధ్యక్షా, వారు మహారాష్ట్రలో మేము పెట్టినామని అన్నారు. దానికి కూడా చూపించమని చెప్పండి. ఒక రోజు చర్చ పెట్టండి. మేము ఏం ఖర్చు పెట్టుకున్నామో చర్చ పెట్టండి? మీరు గొప్పగా చేసుకున్న ఇందిరమ్మ ఇండ్లలో గతసారి 4 లక్షల 50 వేలు అని అన్నారు. ఇప్పుడు 4 లక్షల 50 వేలు అని అన్నారు. ఒక్క ఇల్లు అయిన మీరు కట్టారా? చూపించమనండి?

(ఈ సందర్భంలో ప్రతిపక్ష పార్టీ సభ్యులు షేమ్ షేమ్, సిగ్గు సిగ్గు అన్నారు.)

శ్రీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులకు కళ్ళుండి చూడలేకపోతే నా దురదృష్టం. ప్రతి మండలంలో మోడల్‌గా ఇందిరమ్మ ఇండ్లు కట్టి చూపిస్తున్నాము. అంతేకాదు, ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్ట్‌గా తీసుకొని ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం చేపట్టాము. వారిలాగా ఏదో ఒక వ్యవస్థను మేము చేశామని, హడావుడి పడి చేసే దానిని వందకు వంద శాతం లాగా ఈ ప్రభుత్వం చేయదు.

శ్రీ పాడి కౌశిక్ రెడ్డి:- (మైక్ లేకుండా) అధ్యక్షా, శంకర్ గారు మాటలు విసురుతున్నారు.

శ్రీ కె. శంకరయ్య (మైకు లేకుండా) :- ఏం చేస్తావు, ఏం చేస్తావు, ఏం చేస్తావు?

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- దయచేసి పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు, శ్రీనివాస్ యాదవ్ గారు ప్లీజ్ కూర్చోండి. కౌశిక్ కూర్చోండి. కేటీఆర్ గారు ప్లీజ్ కూర్చోండి. కూర్చోండి అని అన్నప్పుడు వినాలి మీరు. కేటీఆర్ గారిని నేను ఒకటి రిక్వెస్ట్ చేస్తున్నాను. ప్లీజ్ సభ్యులు దయచేసి ఛైర్‌కు సహకరించండి. ప్లీజ్ ఒక్క నిమిషం నన్ను చెప్పనివ్వండి. కేటీఆర్ గారూ, 10.20కి మీకు టైం ఇచ్చాను. స్టార్ట్ చేశారు. ప్లీజ్, దయచేసి మీరు కౌంటర్ మాట్లాడకండి. ఇప్పుడు 11.43 నిమిషాలు అవుతుంది.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్(మైకు లేకుండా)**:-** వారు మాట్లాడిన తరువాత మాట్లాడమనండి అధ్యక్షా.

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- నన్ను మాట్లాడనివ్వండి. మీ నెక్స్ట్ సభ్యుడికి కూడా అవకాశం ఉండాలి అని అంటే దయచేసి కొంచెం మీరు ప్రొవొకేషన్ కాకుండా మీ సబ్జెక్ట్ చెప్పండి వంద శాతం దానికి.., శ్రీనివాస్ గారూ ఎంతసేపు నిలబడి ఉంటారు? వెనక కేటీఆర్ గారు నిలబడి ఉన్నారు, ముందు మీరు నిలబడి ఉన్నారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు, ప్లీజ్ దయచేసి మీరు 5 నిమిషాల్లో క్లోజ్ చేయాలి.

(ఈ సందర్భంగా సభ్యులు శ్రీ. కె. తారక రామారావు గారు.. తనకు మాట్లాడేందుకు మైకు ఇవ్వాలని కోరగా, వారికి అవకాశం ఇవ్వడం జరిగింది.)

శ్రీ కె.తారక రామారావు: అధ్యక్షా, మీరు విశేషమైన అనుభవం కలిగిన సీనియర్ మెంబర్. మీరు గతంలో చాలా ఉన్నతమైన పదవులు కూడా చేసి ఉన్నారు. మేము సిన్సియర్‌గా మిమ్మల్ని ప్రార్థిస్తున్నాము. దయచేసి రికార్డు తెప్పించండి. ఎన్నిసార్లు ఇంటరప్షన్ అయ్యింది, మంత్రులు అంత ఎక్సైట్ అయ్యి మాట్లాడితే ఎట్ల సార్? మంత్రులు Sir, the essence of democracy ..కొత్తసభ్యులు కాంగ్రెస్ నుండి 53 మంది ఉన్నారు. The essence of democracy and the beauty of democracy in the Assembly is discussion, debate and dissent. Sir, we opposition, will have our say and the Government will have its way. That is the essence of democracy. దయచేసి నేను వారిని మిమ్మల్ని కూడా కోరేది, మంత్రులకు సంయమనం ఉండాలి, restraint ఉండాల్సింది ట్రెజరీ బెంచెస్‌కి. అపోజిషన్ సహజంగానే ప్రభుత్వం చేయని పనులు, ఇస్తానని చెప్పిన మాటలు, అమలు కాని హామీలు.. మేము దయచేసి ప్రకాష్ రెడ్డి గారూ, స్పీకర్ గారికి ఒక్కటే రిక్వెస్ట్. మంత్రులకు మీరు దయచేసి చెప్పండి. ప్రవోక్ చేయాలంటే మేము కూడా మాట్లాడవచ్చు సార్.[1] ***

(ఈ సందర్భంగా సభ్యులు డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు మాట్లాడేందుకు ప్రయత్నం చేశారు.)

మిస్టర్ ప్యానల్ స్పీకర్:-మీరు కూర్చోండి, డిప్యూటీ సీఎం గారు మాట్లాడతారు.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క (గౌరవ ఉప ముఖ్యమంత్రి):- సార్, essence of the democracy .. సంతోషం, కేటీఆర్ గారు లేచి చాలా గౌరవంగా మాట్లాడతారని నేను ఊహించాను. ఒక సభ్యతతో మాట్లాడతారేమోనని ఆశించాను. లేచి ఏం మాట్లాడుతున్నారు అధ్యక్షా, democracy లో డిస్కషన్ ఉండాలి, డిబేట్ ఉండాలి. సంతోషం. డిస్కషన్, డిబేట్ వాస్తవంగా ఉండాలా, లేక లేచి మాట్లాడిన ప్రతి మాట అబద్ధంగానే మాట్లాడాలా What are you doing? Are you not misguiding the House? Not only the House, but you are misguiding the entire State. వారు ఏం అన్నారంటే.. అభయహస్తం పేరు మీద అడ్డగోలు

1***Expunged as ordered by the Chair

అడ్వర్‌టైజ్‌మెంట్ ఇచ్చామని చెబుతున్నారు. సివిల్ సర్వీసెస్ స్టూడెంట్స్ కోసం మన రాష్ట్రం నుండి పోతున్న విద్యార్థులకు, పేద మధ్య తరగతి బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన విద్యార్థులకు, ఇన్‌క్లూడింగ్ EWS students కి కూడా ఎవరైనా ఈ రాష్ట్రం నుండి భారతదేశంలో నడుపుతున్న UPSC exam కు డబ్బులు లేకుండా ఇబ్బంది పడుతుంటే వారిని ప్రోత్సహిద్దామని చెప్పి ప్రిలిమినరీ పాసైన వారందరికీ ప్రతి అభ్యర్థి ఎవరు అప్లై చేసుకుంటే వారందరికీ లక్ష రూపాయలు ఇద్దామని.., మెయిన్స్ కంప్లీట్ చేసి ఇంటర్వ్యూలకు పోతుంటే, ఢిల్లీకి పోయి కోచింగ్ తీసుకోవడానికి ఎంతో కొంత సహాయం చేస్తే, ఎక్కువ మంది మన రాష్ట్రవిద్యార్థులు ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయితే రాష్ట్రానికి కొంత గౌరవం, మర్యాద భవిష్యత్తులో వారు ఎక్కడున్నా గానీ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఉపయోగపడతారని వారికి ఒక లక్ష రూపాయలు ఇస్తామని చెప్పాము. ఇది మంచి పథకమే కదా అధ్యక్షా. Is there anything wrong in this? This is only in the interest of the State. చేసిన దానికి మేము నాలుగు కోట్ల రూపాయలు ఖర్చు చేసి, రూ.40 కోట్ల అడ్వర్టయిజ్‌మెంటు చేసుకున్నామని అంటున్నారు, నేను పల్లా రాజేశ్వర్ రెడ్డి గారిని అడుగుతున్నాను. అడ్వర్‌టైజ్‌మెంట్ మీరు చూశారా?

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి:- (మైక్ లేకుండా) yes.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- ఇచ్చామా మేము? Is it not a blanket statement of misguiding the House? Don't do like this.అధ్యక్షా, వారు లేచి, కేటీఆర్ గారు లేచి మాట్లాడుతున్నారు. [2] *** తీసుకున్నారని అన్నారు. ఎవరండీ? రూ. 40 వేల కోట్లతో పనులు చేయించి బిల్లులు ఇవ్వకుండా ఈ రాష్ట్రం మీద లక్షల కోట్లకు పైబడి మీరు అప్పులు చేసిపోతే, వారందరికీ బిల్లులు రాక నానా బాధపడుతూ, రాష్ట్రం కోసం అటు తిరిగి, ఇటు తిరిగి, సెక్రటేరియట్ చుట్టూ తిరిగి నానా బాధలు పడుతున్నారు. మీ పాపం వలన ఈరోజు రాష్ట్రంలో లక్ష కోట్లకు పనిచేసిన వారి బిల్లులంతా రాక ఏడుస్తున్నారు.

(ఈ సందర్భంగా ట్రెజరీ బెంచెస్ సభ్యులు .. షేమ్ షేమ్ అన్నారు)

ఎంతో కొంత బాగు చేసుకుంటూ, సరిచేసుకుంటు ముందుకు పోతుంటే అడ్డగోలుగా ఈ మాటలు మాట్లాడటం వాస్తవమా? నేను కేటీఆర్‌ని ఛాలెంజ్ చేస్తున్నాను. I am challenging KTR. You have to prove about your statement, otherwise you will have to apologize to this House. He has to make a statement Sir. అధ్యక్షా, ఇది మీరు ప్రూవ్ చేయకపోతే ఈ సభకు క్షమాపణ చెప్పాలి, ఈ రాష్ట్ర ప్రజలకు కూడా క్షమాపణ చెప్పాలి. ఈ రకంగా మైక్ దొరికింది కదా అని అడ్డగోలుగా ప్రభుత్వం మీద బ్లాంకెట్‌గా ఈ రకమైన స్టేట్‌మెంట్ ఇస్తే, this is not correct. గౌరవ సభ్యుడు దీని మీద తిరిగి సమాధానం చెప్పాలి, క్షమాపణ కూడా చెప్పాలి.

(ఈ సందర్భంగా ట్రెజరీ బెంచెస్ సభ్యులు ..కేటీఆర్ గారు క్షమాపణ చెప్పాలని అందరూ వారి వారి స్థానంలో నుండి కొంచెం ముందుకు వచ్చారు.)

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- కేటీఆర్ గారు ఏదైతే [3] *** అనుచిత వ్యాఖ్య చేసిండో దానిని రికార్డులో నుండి డిలీట్ చేయడం జరుగుతుంది. ప్లీజ్. పల్లా రాజేశ్వర్ రెడ్డి గారూ 5 నిమిషాలు మాట్లాడండి. పల్లా రాజేశ్వర్ రెడ్డి గారూ

(అంతరాయం)

సభ్యులందరూ సహకరించాలి. డెప్యూటీ సీఎం గారు మాట్లాడుతున్నారు. ప్లీజ్, డెప్యూటీ సీఎం గారు మాట్లాడుతారు, వినాలి మీరు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, మేము ఒక బాధ్యతతో రాజకీయాల్లోకి వచ్చాము. అడ్డగోలుగా మీలాగా రాష్ట్రంమీద పడి బరితెగించి దోపిడి చేసుకోవడానికి రాలేదు. ఒక బాధ్యతో ప్రజలకు సేవ చేయాలని, మేలు చేయాలని, మాలాగా ఈ రాష్ట్రంలో అణగారిన వర్గాలు, బాధితులు, ఇబ్బందిలో ఉన్నటువంటి మధ్యతరగతి కుటుంబాలు బాధ పడకూడదు, వారి కోసం ఏమైనా చేయాలనే ఉన్నతమైన ఆలోచనతో రాజకీయాలకు వచ్చినాము.

(అంతరాయం)

2***Expunged as ordered by the Chair

3***Expunged as ordered by the Chair

మీలాగా అడ్డగోలు పనులు చేసి ఈ రాష్ట్రాన్ని దోపిడీ చేసి, సర్వనాశనం చేసి 8 లక్షల కోట్ల రూపాయలు ఈ రాష్ట్రం మీద భారం మేసి పోవడానికి రాలేదు. సర్వనాశనం చేయడానికి రాలేదు. అధ్యక్షా, మాట్లాడే ముందు ఒక బాధ్యత ఉండాలి. గౌరవ సభ్యులు మాట్లాడేటప్పుడు, ఒక స్టేట్‌మెంట్ చేసేటప్పుడు [4] *** మనం మాట్లాడేది కరెక్టా కాదా, మనం ఏమి చేస్తున్నామో చూసుకోవాలి కదా. అధ్యక్షా ఏం అనుకుంటున్నారు? ఏది పడితే అది మాట్లాడితే చెల్లుతుందని అనుకుంటున్నారా? లేచిన దగ్గర నుండి చూస్తున్నాము ప్రతి స్టేట్‌మెంట్.. it is not correct. He has to apologize.

(అంతరాయం)

శ్రీ టి. హరీష్ రావు:- (మైక్ లేకుండా) [5] *** అని అంటారా అధ్యక్షా..

(చెప్పాలి చెప్పాలి, క్షమాపణ చెప్పాలి .. అంటూ బీఆర్ఎస్ సభ్యులు పదే పదే గట్టిగా నినాదాలు చేయసాగారు)

11.50 ఉ. **మిస్టర్ ప్యానల్ స్పీకర్:-** దయచేసి సభ్యులందరూ కూర్చోవాలి. ప్లీజ్. దయచేసి నేను సభ్యులందరిని రిక్వెస్ట్ చేస్తున్నాను. కేటీఆర్ గారు కూర్చోండి, హరీష్ రావు గారు ప్లీజ్, మీరు కూర్చోండి సార్, నేను వాళ్ళను కూడా కూర్చోబెడుతున్నాను. ఫస్ట్ వాళ్ళను కూర్చోబెట్టిన తరువాతనే మిమ్మల్ని కూర్చోమంటున్నాను. మీరు వినాలి,

(చెప్పాలి చెప్పాలి, క్షమాపణలు చెప్పాలి అని బీఆర్ఎస్ పార్టీ సభ్యులు సభలో ఆందోళన చేయసాగారు)

ఒక్క నిమిషం ప్లీజ్, శ్రీహరి గారు ప్లీజ్, శ్రీహరిగారు కూర్చోండి దయచేసి కేటీఆర్ గారు, మీరు ఒక వ్యాఖ్య చేశారు.

(ఏమి వాఖ్య చేశారు సార్ కేటీఆర్ గారు.. అని బీఆర్ఎస్ సభ్యులు సభలో ఆందోళన చేయసాగారు)

నన్ను చెప్పనివ్వండి మీరు, నన్ను చెప్పనివ్వండి. కేటీఆర్ గారు సీనియర్, హరీష్‌రావుగారు ఎల్.ఏ మినిస్టర్‌గా కూడా చేశారు. కేటీఆర్ గారూ, మీరు ఏదైతే మాట మాట్లాడారో అది అన్‌పార్లమెంటరీ,మన శాసన సభలో మాట్లాడాల్సిన మాట కాదు. ప్లీజ్ హరీష్ రావు గారు, దయచేసి నన్ను మాట్లాడనివ్వండి. నన్ను మాట్లాడనిస్తారా లేదా?

([6] *** అని మాట్లాడితే అది అన్‌పార్లమెంటరీనా కాదా.. అని బీఆర్ఎస్ సభ్యులు సభలో ఆందోళన చేయసాగారు)

నన్ను మాట్లాడనివ్వండి, ఒక్క నిమిషం నేను చెప్తాను, దయచేసి కేటీఆర్ గారూ, దయచేసి కేటీఆర్ గారు, దయచేసి మీరందరూ హౌస్‌కు సహకరించాలి, దయచేసి మీరందరూ ఛైర్‌కు సహకరించండి. ఒక్క నిమిషం హరీష్‌రావు గారు.., పూర్తిగా మీరు వినకుండా మాట్లాడితే ఎలా, పూర్తిగా విని మాట్లాడండి. ప్లీజ్, హండ్రెడ్ పర్సంట్ నేను ఒక్కటి మాత్రం చెబుతున్నాను కేటీఆర్ గారూ, మీరు ఆగండయ్యా స్వాములూ, ప్లీజ్ మీరు ఆగండి. ఒక్కటే విషయం కేటీఆర్ గారూ.. మీరు ఆ మాట అనడంతో హౌస్ డిస్టర్బ్ అయింది, ప్లీజ్ దయచేసి, ఒకటి, రెండు ఏమైనా అన్‌పార్లమెంటరీ వర్డ్స్ ఉంటే డెఫినెట్‌గా మేము డిలీట్ చేస్తాము.

([7] *** అని మాట్లాడితే అది అన్‌పార్లమెంటరీనా కాదా.. అని బీఆర్ఎస్ సభ్యులు సభలో ఆందోళన చేయసాగారు)

హరీష్ రావు గారూ, మీరాంగడయ్యా స్వాములూ, గౌరవసభ్యులని రిక్వెస్ట్ చేస్తున్నాను,

(క్షమాపణలు చెప్పాల్సిందే అని బీఆర్ఎస్ సభ్యులు సభలో ఆందోళన చేయసాగారు)

ఒకటి, గౌరవసభ్యులందరిని నేను రిక్వెస్ట్ చేస్తున్నాను. జరిగింది, ఫస్ట్ స్టార్ట్ అయింది, ప్రొవొకేట్ చేసింది కేటీఆర్ దగ్గర నుండి.

(బీఆర్ఎస్ సభ్యులు సభలో ఆందోళన చేయసాగారు)

మీరు మైక్‌లో మాట్లాడాలి.

(అయితే మైక్ ఇవ్వండి మేము మాట్లాడుతాం అని.. బీఆర్ఎస్ సభ్యులు సభలో ఆందోళన చేయసాగారు)

మళ్ళీ మీకు మైక్ ఇచ్చేది లేదు, మీరు ఒకరికొకరు అట్లా మాట్లాడితే కరెక్ట్ కాదు. పల్లా రాజేశ్వర రెడ్డి గారు ఐదు

4***Expunged as ordered by the Chair
5***Expunged as ordered by the Chair
6***Expunged as ordered by the Chair
7***Expunged as ordered by the Chair

నిమిషాలు టైం ఇస్తాను. మీరు ఐదు నిమిషాల్లో క్లోజ్ చేయాలి. మీరు ఐదు నిమిషాల్లో క్లోజ్ చేయాలి పల్లా రాజేశ్వర రెడ్డి గారూ, లేకపోతే నేను నెక్స్ట్ సభ్యునికి ఇస్తాను.

(మాకు మైక్ ఇవ్వండి అని బీఆర్ఎస్ సభ్యులు పోడియం వద్దకు వచ్చారు)

స్టార్ట్ చేసింది మీరు, ప్లీజ్ , పాల్వాయి హరీష్ బాబు..,

(మాకు మైక్ ఇవ్వండి అని బీఆర్ఎస్ సభ్యులు పోడియం వద్ద ఆందోళన కొనసాగించారు)

ఛైర్‌ను గౌరవించనంత సేపు..., మీరొకటి మాట్లాడారు, హరీష్‌రావు గారూ, అసలు స్టార్ట్ చేసింది కేటీఆర్ గారు, నేను రెండు విషయాలు స్పష్టంగా చెప్పాను,

(ఆయన [8] *** అని మాట్లాడవచ్చా సార్, Let him say, ఆయన క్షమాపణ చెప్పాలి సార్ అని బీఆర్ఎస్ సభ్యులు హరీష్‌రావు గారు పోడియం వద్ద అంటూ, బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన చేయసాగారు. [9] *** అని అన్నారు, ఎట్లా అంటారు సార్, మీరు ఆ మాటను ఎక్స్‌పంజ్ చేయండి అని బీఆర్ఎస్ సభ్యులు శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి, శ్రీ హరీష్ రావు గారు అన్నారు, ఈ క్రమంలో బీఆర్ఎస్ సభ్యులు పోడియం వద్ద ఆందోళన చేయసాగారు)

దయచేసి మీరు నా మాటను, నేను చాలా స్పష్టంగా చెప్పాను, మీరంగడయ్యా స్వామి, ఛైర్ నుండి నేను మాట్లాడేటప్పుడూ, డా.సంజయ్ సాబ్, ప్లీజ్

(సార్, మీ మీద మాకు గౌరవం ఉంది, కానీ, డెప్యూటీ సియం అట్లా మాట్లాడితే ఎట్లా.. అని బీఆర్ఎస్ సభ్యులు డా.కల్వకుంట్ల సంజయ్ అన్నారు)

(ముఖ్యమంత్రేమో [10] *** అంటారు, డెప్యూటీ సియం ఏమో [11] *** అని అంటారు, మేము ఎందుకు ఉండాలి, ఈ చెత్త మాటలు వినడానికా అని హరీష్ రావు గారు ఈ సందర్భంగా అన్నారు. బీఆర్ఎస్ సభ్యులు పోడియం వద్ద ఆందోళన కొనసాగించారు)

8***Expunged as ordered by the Chair
9***Expunged as ordered by the Chair
10***Expunged as ordered by the Chair
11**Expunged as ordered by the Chair

నన్ను మాట్లాడనివ్వకుంటే నేను చేసిది ఏమి లేదు, నేను చాలా స్పష్టంగా చెప్పాను, హరీష్ రావు గారు వినలేదు. ఇప్పటికైనా వినండి,

(ఈ సందర్భంలో ఉప ముఖ్యమంత్రి గారు అన్న మాటను ఎక్స్‌పంజ్ చేస్తున్నానని చెప్పండి.. అని బీఆర్ఎస్ సభ్యులు హరీష్ రావు పోడియం వద్ద ఆందోళన కొనసాగిస్తూ గౌరవ ప్యానల్ స్పీకర్ గారిని కోరారు.)

(సార్, కేటీఆర్ గారు అన్నది మీరు చెప్పారు కదా సార్, వారన్నది కూడా చెప్పండి అని బీఆర్ఎస్ సభ్యులు శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి గారు పోడియం వద్ద ఆందోళన కొనసాగిస్తూ అన్నారు)

ప్రశాంత్ గారూ, మీరు మంత్రిగా చేశారు, వారూ సీనియరే. హరీష్‌రావు గారూ, నేను మాట్లాడేది పూర్తిగా విన్న తరువాత మీరు మాట్లాడండి.

(మరి వారు మాట్లాడిన మాటను విత్‌డ్రా చేసుకోమని చెప్పండి.. అని బీఆర్ఎస్ సభ్యులు పోడియం వద్ద ఆందోళన కొనసాగిస్తూ అన్నారు)

ప్లీజ్ కేటీఆర్ గారు, అన్‌పార్లమెంటరీ మాటలు శాసనసభలో ఉపయోగించరు, ఉపయోగించిన తరువాత ఆవేదనతో, బాధతో ..,

(ఈ సమయంలో నేను ఏమీ తప్పు మాట్లాడలేదు అని ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క గారు అన్నారు)

మీరు ఆవేదనతో మాట్లాడారు అంటున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- ఈ సభలో చాలా గౌరవంగా ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి అన్నాను. [12] *** అందరూ మాట్లాడాలని అన్నాను. నేను [13] *** అని అనలేదు, కావాలంటే రికార్డ్ తీయండి, సార్, House adjourn చేసి రికార్డులు తెప్పించండి, ఈ సభలో చాలా గౌరవంగా [14] *** మాట్లాడమని అన్నాను, [15] *** అందరూ మాట్లాడాలని అన్నాను. మనం మాట్లాడే ప్రతి మాట చాలా జాగ్రత్తగా ఉండాలి, [16] *** మాట్లాడాలని అన్నాను.

12***Expunged as ordered by the Chair
13***Expunged as ordered by the Chair
14***Expunged as ordered by the Chair
15**Expunged as ordered by the Chair
16***Expunged as ordered by the Chair

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- నేను దాని గురించి మాట్లాడడం లేదు. ఏదైతే వారు అన్‌పార్లమెంటరీగా మాట్లాడారో, దాని మీద బాధతో ఆవేదనతో మాట్లాడారు అని అన్నాను, నెంబర్ వన్. రెండవది.., ఇంకొకటి ఏమన్న హరీష్‌రావు గారు ..,

(ఈ సమయంలో బీఆర్ఎస్ సభ్యులు హరీష్ రావు గారు.. మేము కూడా అంటాం, రేపటి నుంచి మా స్పీచ్‌లో [17] *** అని మేము కూడా అంటం, [18] *** మేము కూడా అంటాం, నువ్వు అనవచ్చా, ముఖ్యమంత్రి [19] *** అంటారు, నువ్వేమో [20] *** అని అంటారా? అని అన్నారు)

పాల్వాయి హరీష్‌గారు, ప్లీజ్.., మీరు కూర్చోవాలి.

(ఈ సమయంలో బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన కొనసాగిస్తూనే ఉన్నారు)

శ్రీ పాల్వాయి హరీష్ బాబు:- బడ్జెట్ ప్రసంగంపై, వివిధ పద్దుల...

(ఈ సమయంలో బీఆర్ఎస్ సభ్యులు .. కేటీఆర్ గారికి మైక్ ఇవ్వాలని ఆందోళన కొనసాగిస్తూనే ఉన్నారు)

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- ప్లీజ్ ఇస్తున్నా, మీరు దయచేసి .., కేటీఆర్‌కి మైకు ఇవ్వనండి ప్లీజ్, దయచేసి, no,no, నేను చాలా స్పష్టంగా చెబుతున్నా, మైక్ కేటీఆర్‌కైతే ఇవ్వలేను. పల్లా రాజేశ్వర‌రెడ్డి గారు దయచేసి..,మీరు కూడా సహకరించండి.,

(ఈ సమయంలో బీఆర్ఎస్ సభ్యులు శ్రీ కేటీఆర్ గారికి మైక్ ఇవ్వాలని ఆందోళన కొనసాగిస్తూనే ఉన్నారు)

శ్రీ పొన్నం ప్రభాకర్:- అధ్యక్షా, ఆనాడు భట్టి విక్రమార్క గారు సిఎల్‌పి లీడర్‌గా ఉంటే ఒక దళితుడు సిఎల్‌పి లీడర్‌గా ఉండవద్దని మీరు శాసన సభ్యులను తీసుకుంటిరి. ఇవాళ ఒక ఆర్థికమంత్రిగా ఉంటే అనవసరమైన ఆరోపణలు చేసుకుంటా, దళితుడు ఈ రాష్ట్ర ఆర్థికమంత్రిగా ఉంటే జీర్ణించుకోలేని పరిస్థితిలో ఉన్నారు. దయచేసి ఇవాళ నోరు అదుపులో పెట్టుకోండి, [21] *** అనే మాటలు సంబంధించిన ఇష్యూకి వస్తే నేను అధ్యక్షా ఒకటే అడుగుతున్నాను, ఒక దళితుడు ఆర్థికమంత్రిగా ఉండడానికి వద్దని రాష్ట్రంలో ఏమైనా అనుకుంటే ఆ మాట స్పష్టంగా చెప్పండి, గతంలో సిఎల్‌పి లీడర్‌గా ఉన్నప్పుడు కూడా ఇదే విధమైన విధానాన్ని అవలంభించారు. దయచేసి సభలో అర్థవంతమైన చర్చ జరగాలని అధికారంలో ఉన్న వారు కోరుకుంటారు, ఎవరూ కూడా డిస్టబ్ చేయాలనే మాట కోరుకోరని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- దయచేసి సభ్యులందరూ కూర్చోవాలి ప్లీజ్, మీరు కూర్చోండి ప్లీజ్, శ్రీనివాస్ గారు ప్లీజ్, లక్ష్మణ్ గారూ కూర్చోండి ప్లీజ్,

(ఈ సమయంలో బీఆర్ఎస్ సభ్యులు వారికి కంక్లూడ్ చేయడానికి మైక్ ఇవ్వాలని ఆందోళన కొనసాగిస్తూనే ఉన్నారు)

మీరు నాకు సహకరించడం లేదు, నేనేమి చేయాలి, మీరు కూర్చోనంత సేపు నేను అవకాశమివ్వనండి, దయచేసి మీరు కూర్చుంటేనే అవకాశమిస్తాను. మీరు కూర్చుంటేనే అవకాశమిస్తాను. మరొక సారి నేను చిన్న స్పష్టత ఇవ్వదలచుకున్నాను. డెప్యూటీ సియం గారు ఏదైతే కేటీఆర్ గారు మాట్లాడిన మాటతో మీరు ఆవేదనతో, బాధతో మాట్లాడారని అన్నారు. అది నేను అనేది. రాజేశ్వర రెడ్డి గారు ప్లీజ్, ప్లీజ్, ప్లీజ్ పల్లా రాజేశ్వర రెడ్డి గారు నేను మీకు ఐదు నిమిషాలు టైం ఇస్తున్నాను, ప్రొవొకేషన్ లేకుండా మాట్లాడండి.

డా. పల్లా రాజేశ్వర రెడ్డి:- నేనేమి ప్రొవొకేషన్ చేసి మాట్లాడను సార్, మేమేప్పుడు మాట్లాడలేదు. వారు మాట్లాడింది, కేటీఆర్ గారూ మాట్లాడింది కూడా ఈ విధంగా అనుకుంటున్నారు, మీరు అన్న దాంట్లో ..,

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- మీరు రిపీట్ చేస్తున్నారు,

(ఈ సమయంలో బీఆర్ఎస్ సభ్యులు వారికి మైక్ ఇవ్వాలని ఆందోళన కొనసాగించారు.)

రాజేశ్వరరెడ్డి గారు దయచేసి సబ్జెక్ట్ కంప్లీట్ చేయండి, బ్యాక్‌కు పోకండి, మీరు దయచేసి బ్యాక్‌కు పోకండి,

---

17***Expunged as ordered by the Chair
18***Expunged as ordered by the Chair
19***Expunged as ordered by the Chair
20***Expunged as ordered by the Chair
21***Expunged as ordered by the Chair

డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి:- నేను అన్‌పార్లమెంటరీ మాట్లాడితే మీరు తీసేసేయండి.

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- బ్యాక్‌కు పోకండి,

డా.పల్లా రాజేశ్వర రెడ్డి:- అది కాదు సార్, సభలో అందరం కూడా గౌరవించుకోవాలి, మీరేమో [22] *** అని ఒకరు అని, (మైక్ కట్ చేయబడింది)

(ఈ సమయంలో బీఆర్ఎస్ సభ్యులు వారికి మైక్ ఇవ్వాలని ఆందోళన కొనసాగించారు.)

డా. పాల్వాయి హరీష్ బాబు(సిర్పూర్) :- బడ్జెట్ ప్రసంగంపై, బడ్జెట్ ప్రసంగం సందర్భంగా ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క గారు ఖద్దరు పంచెకట్టుతో, మెండైనా ఆహార్యంతో, ఖమ్మం యాసలో మధ్యమధ్యలో వాయిస్ రెయిజ్ చేస్తూ, చాలా బాగా మాట్లాడారు, వినసొంపుగా ఉంది,

(ఈ సందర్భంలో అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

(ఈ సందర్భంలో బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన చేశారు)

I appreciate అధ్యక్షా, అభినందనలు తెలియజేస్తూ, we don't want to be a destructive Opposition like these people.

(ఈ సందర్భంలో అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

(ఈ సమయంలో బీఆర్ఎస్ సభ్యులు సభ నుండి బయటకు వెళ్ళారు)

12.00 మ. నేను constructive criticism చేయడానికి నాలుగు రోజుల పాటు పొద్దున నాలుగు గంటలకు లేచి 8గంటల వరకు ప్రిపేర్ అయి మీరిచ్చిన పుస్తకాలన్నింటిని ఔపోసన పట్టాను. This is going to be a Research Paper. మీరు వినండి, నేను ఎక్కడ కూడా డీవియేట్ కాను, డైవర్ట్ కాను, ఎక్సెస్ మాట్లాడను. Fiscal Administration… మా బిజేపి నాయకులు 12పద్దులు నాకే ఇచ్చారు. అయిదు నిమిషాలు ఒక పద్దు, 12*5 అనుకుంటే 60నిమిషాలు.. నేను ఎక్కువ టైమ్ తీసుకోను, అందులోనే పూర్తి చేస్తాను. వీలైతే మరో అయిదు నిమిషాలు తగ్గించుకునే ప్రయత్నం చేస్తాను.

మిస్టర్ ప్యానెల్ స్పీకర్ :- హరీష్‌గారూ, ఒక చిన్న రిక్వెస్ట్, దయచేసి 60నిమిషాలు కాకుండా 45 నిమిషాల్లో పూర్తి చేయండి. నేను అంతరాయం కలిగించను, మీరు హౌస్‌కు అంతరాయం కలిగించకండి.

డా. పాల్వాయి హరీష్ బాబు:- అధ్యక్షా, ధన్యవాదాలు. ఆర్థిక పద్దు అనగానే మొదట మనకు గుర్తు వచ్చేది చాణక్యుడు, చాణక్య నీతి ఏమి చెప్పిందో ఒక్కసారి నేను ఉటంకించదల్చుకున్నాను. "గతే శోకో నకర్తవ్య, భవిష్యం నైవ చింతయేత్, వర్తమానేన కాలేన, వర్తయంతి విచక్షణా" ఎంత సేపూ మనం గతం గురించి మాట్లాడుకునే కన్నా, అంటే వీళ్లు అప్పులు చేశారు, వీళ్లు మనకు న్యాయం చేయలేదు, వీళ్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు.. కాబట్టే వాళ్లు ట్రెజరీ బేంచీల నుంచి అపోజిషన్ బెంచీలకు వచ్చారు. కాబట్టి గతం గురించి మరచిపోయి, వర్తమానమున మీ కర్తవ్యాన్ని దండిగా నెరవేర్చండని చాణక్యుడు చెప్పాడు. ఎంతసేపు గతం గురించి బాధపడకండి, వర్తమానమున మీ కర్తవ్యాన్ని దండిగా నేరవేర్చండని చాణక్యుడు చెప్పాడు. కాబట్టి మీరు వర్తమానమున మీ కర్తవ్యాన్ని దండిగా నెరవేరుస్తారని ఆశిస్తూ తెలంగాణ GSDP growth has decreased from 11.9% to 10.1% .... 2శాతం తగ్గింది. ఎప్పుడైతే గ్రోత్ రేటు తగ్గుతుందో అందరి కన్నా ఎక్కువ ఇబ్బంది .. మేము గతంలో రామకృష్ణారావుగారు మాకు పునశ్చరణ తరగతుల సందర్భంగా ఎమ్‌సిఆర్‌హెచ్‌ఆర్‌డిలో మాకు ట్రైనింగ్ సెషన్ ఇచ్చారు. Whenever the growth rate decreases, the rich will not have a problem and the elite will not have a problem. The poorest of the poor will have a problem. గ్రోత్ రేటు తగ్గితే అందరి కన్నా ఎక్కువ ఇబ్బందిపడేది.. పిరమిడ్‌లో కింద ఉన్న వాళ్లే ఇబ్బందిపడుతారు. The poor people will be hurt. ఈ గ్రోత్ రేటు క్రిందకు చూడడమనేది చాలా ఇబ్బందికరమైన పరిస్థితి అని నేను మీకు తెలియజేస్తున్నాను. GSDP of Telangana ఎంత ఉందంటే రూ.16లక్షల కోట్లు, మన బడ్జెట్ రూ.3.05లక్షల కోట్లు, మనం తమిళనాడుతో బాగా కంపేర్ చేసుకుంటాము. తమిళనాడును మనం రోల్‌మోడల్‌గా

22***Expunged as ordered by the Chair

తీసుకుంటాము. ఇటీవల మన ముఖ్యమంత్రిగారు తమిళనాడుకు వెళ్లి వచ్చారు. అక్కడ గొప్పగా పరిపాలన సాగిస్తున్నారని చెప్పుకున్నారు. నేను తమిళనాడు జిఎస్‌డిపి కోట్ చేయదల్చుకున్నాను. 36 కోట్ల వాళ్ల జిఎస్‌డిపిలో వాళ్ల బడ్జెట్ ఎంతంటే నాలుగు లక్షల ఎనభైఆరు వేల కోట్ల రూపాయలు మాత్రమే. అంటే మనకన్నా more than double GSDPఉన్న రాష్ట్రం , మనకన్నా తక్కువ బడ్జెట్ పెట్టుకుంటుంది. ఎందుకంటే మనం ఇక్కడ ఓవర్ ఎస్టిమేషన్ చేస్తున్నాము. మన బడ్జెట్ ఫిగర్స్‌ను inflate చేస్తున్నాము. ఖర్చు దానికి అనుగుణంగా ఉండడం లేదు. 20శాతం మనం తక్కువ పెడుతున్నాము. మనం పెట్టినా ఫిగర్స్‌కి మనం చేస్తున్న ఖర్చుకి.. మన actual Budget Expenditure కి, మనం బడ్జెట్ ఎస్టిమేట్‌కు 20శాతం తేడా ఉంటుంది. గతంలో వాళ్లు కూడా అదే పని చేశారు. అదే విధానాన్ని మీరు కూడా కొనసాగిస్తే ఎలా? ఈ overestimation and underspending should be curtailed at any cost. అనేది నా ఉద్దేశం. ముఖ్యమంత్రిగారే చెప్పారు, రూ.60వేల కోట్ల నుంచి 70 వేల కోట్ల ఖర్చు మేము తక్కువ ఈసారి పెడుతున్నాము, ఎందుకంటే మాకు నిధులు లేవని చెప్పారు. అంటే నెలకు సుమారు అయిదు వేల కోట్ల రూపాయలు తక్కువ పడుతుందని.. అభివృద్ధికి నిధులు లేవని వారే చెప్పారు. Capital Expenditure మీద మనం ఎంత ఖర్చు పెడుతున్నాము. ఇంత పెద్దపద్దు పెట్టాము, ఇన్ని లక్షల కోట్లు .. రూ. 3.05 లక్షల కోట్లు బడ్జెట్ పెట్టి మూలధన వ్యయం ఎంత అంటే రూ. 36,500 కోట్లు and 50% of the Budget goes for committed expenditure. 50% of our Budget goes for salaries, pensions and all other liabilities ఏదైతే committed expenditure ఉంటుందో.. తప్పకుండా మనం స్పెండ్ చేయాలో.. 50 శాతం నిధులు మనం దాని మీద స్పెండ్ చేస్తే మనం ఎలా ముందుకు పోతాము. దాని మీద ఆలోచన చేయండి.

ఈ రాష్ట్రంలో రియల్‌ఎస్టేట్ రంగం పూర్తిగా కుదేలయింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలింది. గ్రామాలలో చిన్న అప్పు పుట్టే పరిస్థితి లేదు. నేడు రైతుల అయిదు వేలు, పది వేలకు ఇబ్బంది పడే పరిస్థితి ఉన్నది. రెవెన్యూ మంత్రిగారు ఇక్కడే ఉన్నారు, ఇండ్ల అమ్మకం హైదరాబాద్‌లో 47శాతం తగ్గింది. గత సంవత్సరం హైదరాబాద్‌లో ఫస్ట్ క్వార్టర్‌లో 20835 ఇండ్లు అమ్మితే, ఈ ఫస్ట్ క్వాటర్‌లో మనం అమ్మిన ఇండ్లు 11114ఇండ్లుమాత్రమే అమ్మాము. మార్కెట్‌లో కాన్ఫిడెన్స్ లేదు. Buoyancy లేదు. There is no floating in the market. There is no cash rotation in the market. This is severely hurting the common man. అనేది నా ప్రధాన ఆరోపణ. సభ్యులు మల్లారెడ్డిగారు ఉంటే ఈ విషయాన్ని చాలా dramatic గాచెప్పేవారు. అంత dramatic గా నేను చెప్పలేను కానీ.. మొన్న ఉపముఖ్యమంత్రిగారు చెప్పారు. ఆకలి రాజ్యంలోని పాటలు, శ్రీశ్రీ కవిత్వాన్ని కూడా ఉటంకించారు. " కూటి కోసం కూలి కోసం, పట్టణంలో బ్రతుకుదామని, తల్లి మాటలు చెవిన బెట్టక, బయలు దేరిన బాటసారికి, ఎంత కష్టం, ఎంత కష్టం " అని చెప్పారు. వలస కార్మికులు ఎంత ఇబ్బంది పడుతున్నారంటే, నేను ఈరోజు పొద్దున.. మా ఇల్లు కొంపల్లిలో ఉంటుంది. ఇక్కడకు రావడానికి ..దూలపల్లి ఫారెస్ట్ అకాడమి పక్కనే మా ఇల్లు ఉంటుంది. అక్కడ నుంచి వస్తుంటే, అడ్డా కూలీలు ఎంత ఇబ్బంది పడుతున్నారంటే, సగం మందికి కూడా నేడు రాష్ట్రంలో ఉపాధి దొరకడం లేదు. Migrant workers are badly hit because of the slump in real estate sector. This needs to be corrected at any cost. వలస కార్మికులు చాలా ఇబ్బందిపడుతున్నారు. మా దగ్గర నుంచి మంచిర్యాల, కరీంనగర్, హైదరాబాద్‌కు వెళుతుంటారు.వాళ్లకు ఉపాధి లేదు. ఎందుకంటే నేడు Real estate slump is a big factor.. దాన్ని మనమందరం పట్టించుకోవాల్సిన అవసరం ఉన్నది.

Percentage contribution of GSDP from Agriculture 18 శాతం. కానీ ఆ రంగం ఎంత మందికి ఉపాధిని అందిస్తుందంటే, 42.7 శాతం. 43% of the people live on agriculture and their contribution to GSDP is just 18%. Industries sector's contribution towards GSDP is just 16% when compared to its employment rate of 22.5%. . అది సర్వీసెస్‌కు వచ్చేసరికి 35 % people work in

Services Sector and their contribution to GSDP is 67%. అంటే మనం కేవలం సేవల రంగం మీదనే ఆధారపడుతున్నాము. ఇది కరెక్ట్ కాదు. ఇది మన భవిష్యత్తుకు ఇబ్బందికరమైన పరిణామం. వ్యవసాయం మరియు అనుబంధ రంగాలను మనం గాడిలో పెట్టాలి.పరిశ్రమలు పుంజుకోవాలి. అప్పుడే మనం సర్వీసెస్ సెక్టార్ మీద ఆధారపడడం తగ్గుతుంది. మన భవిష్యత్తు బాగుంటుంది.

పేరుకుపోయిన అప్పుల గురించి చాలా మంది చెబుతున్నారు. కాగ్ రిపోర్ట్ 2025 జనవరి the total Receipts at the end of January, 2025 are Rs.1.82 lakh crore which is just 66.5% of the estimated Rs. 2.74 lakh crore అంటే మనకు వస్తాయనుకున్న రాబడులు.. కేవలం జనవరి 31నాటికి వచ్చిన రాబడి ఎంతంటే 66శాతం మాత్రమే. ఇంకా 34శాతం మనం వెనుకబడ్డాము. మనకు రాబడే లేదు. మనం చాలా ముచ్చట్లు చెప్పుకుంటున్నాము and major chunk of those receipts were in the form of borrowings which stood at Rs.58,586 crore i.e. 9,000 crore higher than the projected amount of Rs. 49,255 crore for the fiscal year. మనం అనుకుంటాము. ఎక్సైజ్ ఆదాయం చాలా బాగుంది,స్టాంప్స్ రిజిస్ట్రేషన్‌లో ఆదాయం బాగుందని, ఇవన్నీ Receipts కన్నా.. ప్రభుత్వానికి ఆదాయ వనరు ఏమంటే పూర్తిగా.. ఆదాయ వనరులో మొదటి పద్దు ఏమి ఉంటుందంటే మనకు లెక్క కడితే Borrowings.. అప్పులే మనకు ప్రధాన ఆదాయవనరుగా ఈ రాష్ట్రంలో మిగిలిపోయింది. ఇది నర్మగర్భమైన సత్యం. ఈ విషవలయం నుంచి విష చక్రం నుంచి మనం బయటపడనంతకాలం మనం బాగు పడే ప్రశక్తి లేదు. కాబట్టి ఆర్‌బిఐ ఇచ్చే స్పెషల్ డ్రాయింగ్ ఫెసిలిటీ Ways and Means Advances (WMA) overdraft ఎన్ని సార్లు ఉపయోగించు కుంటున్నామో ఒకసారి చెబుతాను.

12.10 మ. అధ్యక్షా, పోయిన డిసెంబర్‌లో 31 రోజులు ఉన్నాయి. 31రోజులు Special Drawing Facility... రూ. 4,500కోట్లు Special Drawing Facility కింద. Special Drawing Facility ద్వారా వచ్చే సమస్య ఏమిటంటే, అది రెపో రేటు కన్నా 2శాతం ఎక్కువ ఇంట్రెస్ట్ ఉంటుంది. దానివలన మనం ఇంట్రెస్ట్ రేటు ఎక్కువ కట్టాల్సిన పరిస్థితి. ప్రతిరోజు మనం ఓవర్ డ్రాఫ్ట్ తీసుకుంటే, Ways and Means Advances క్రింద 31 రోజుల్లో 24 రోజులు మనం WMA కింద డబ్బులు తీసుకున్నాం. అవి రూ. 1776 కోట్లు. ఇవన్నీ మనకు సరిపోక గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని అమ్ముదామని ఆలోచిస్తోంది ఈ ప్రభుత్వం. ఇది ఎంత దారుణం అంటే, గచ్చిబౌలిలో ఉన్నటువంటి 400 ఎకరాలు lung space అధ్యక్షా. హైదరాబాద్ నగరానికి breathing space. ఎక్కడికి పోయినా కాంక్రీట్ జంగల్. కింద కాంక్రీట్, పైన కాంక్రీట్, ఎడమ సైడ్ కాంక్రీట్, కుడి సైడ్ కాంక్రీట్. అంతా అయిపోయింది, మనకు అవకాశం ఇస్తే, స్పేస్‌లో కూడా కాంక్రీట్ వేస్తాం, ఆరోజు కూడా వస్తుంది. ఆ 400 ఎకరాలు lung space, breathing space ఉండి అక్కడ mushroom rocks ఉండి, lakes ఉండి, biodiversity.... అక్కడ పక్షులున్నాయి, నెమళ్లు, జింకలు ఉన్నాయి. వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనమీద లేదా? Please reconsider your decision అని ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేస్తున్నాను. గచ్చిబౌలి భూముల అమ్మకం, మన భావి పౌరుల భవిష్యత్తుకు ఒక గొడ్డలి పెట్టు లాంటిది. దయచేసి దానిని విరమించుకోండి. ప్రత్యామ్నాయ మార్గాలు వెతకండి గానీ, భూముల అమ్మకం అనేది చాలా హేయమైన చర్య. గతంలో వీళ్లు చేశారు, వీళ్లకు ప్రజలు శిక్ష వేశారు. వాళ్లు అందుకే అపోజిషన్‌లో కూర్చున్నారు. కాబట్టి, అదే తప్పు మీరు చేయకండి.

కూటికోసం కోటి పాట్లు అనేది పాత సామెత. అప్పుల కోసం కోటి పాట్లు పడే కొత్త ఒరవడికి ఇవాళ్ల మనం శ్రీకారం చుట్టాం. 15 నెలల్లో మన అప్పు ఎంత అధ్యక్షా? రూ. 1,53,000కోట్లు. అంటే, ప్రతి నెల రూ. 10,000 కోట్లు అప్పు తీసుకుంటే గానీ పూట గడవని పరిస్థితి. స్టేషన్ ఘన్‌పూర్‌లో ముఖ్యమంత్రి గారు మాట్లాడారు. ఇకపై తాను అప్పులు చేయను, అప్పులతో రాష్ట్రానికి ముప్పని చెప్పడం జరిగింది. నేను ఏమి చెబుతున్నానంటే, అప్పులు చేయకపోతే రోజులు గడిచే పరిస్థితి కూడా లేదు. మొన్న మనం కొత్తగా SEEEPC Survey చేయడం జరిగింది. రాష్ట్రజనాభా 3.54 కోట్ల మంది. రాష్ట్ర ఋణం రూ. 7,52,000 కోట్లు. ఇది

conservative estimate మాత్రమే. ఈ కొత్తపద్దు ద్వారా ఇప్పుడైతే 8లక్షల కోట్లు దాటింది. తలసరి అప్పు ఎంత అవుతందని అంటే, రూ. 2,12,000/-లు. అంటే, పుట్టే ప్రతి బిడ్డ రూ. 2,12,000/- అప్పుతో ఈ తెలంగాణ రాష్ట్రంలో పుడితే, GSDPలో 28శాతం అప్పుల కిందకే పోయింది. మార్చి 31 నాటికి మన ఋణ భారం 8 లక్షల కోట్లు దాటి, 8.06 లక్షల కోట్లకు పోయే అవకాశం ఉంది. అప్పుడు తలసరి అప్పు రూ.2,26,000/- అవుతుంది. ఇక మనం ఏం సాధించామని మనందరం జబ్బలు చరుచుకోవాలో ఒకసారి ఆలోచన చేయాలని కోరుతున్నాను.

కొత్త అప్పు చేస్తే కేవలం కిస్తీలు, వడ్డీలు కట్టడానికి. వడ్డీలు, అసలు కట్టడానికే కొత్త అప్పు చేయాలి. అప్పు చేసి పప్పు కూడు అనేది పాత సామెత. అప్పు చేసి పస్తులుండాలనే ది కొత్త సామెత. కొత్తగా ఈ పరిస్థితి దాపురించింది. భట్టిగారు పాత బడ్జెట్‌లో ఏమన్నారో చూడాలని 2024-25 బడ్జెట్ ప్రసంగం పుస్తకాన్ని నేను తెచ్చుకున్నాను. ఇందులో భట్టి గారు ఏమి చెప్పారంటే, సంపద సృష్టిస్తాము, సంపద పెంచుతాం. పెంచిన సంపదను దామాషా ప్రకారం పంచుతామన్నారు. ఎక్కడ పెంచాం అధ్యక్షా? మనం నిజంగా సంపద పెంచామా? హిందీ బాబీ సినిమాలో ఒక పాట ఉన్నది. ఝూట్ బోలే క్వ్వా కాటే, కాలే క్వ్వే కో క్వ్వే సే డరియో అని. మీరు ఇన్ని రకాలుగా అబద్ధాలు చెబుతా ఉంటే కాకి లెక్కలు అని అందామా? కాకి మనల్ని కరుస్తదా ఒకసారి ఆలోచన చేయాలి. కాబట్టి, ఈ వ్యవస్థ నుండి మనం బయటపడాలి. ఇదిగోండి మీ ఆంధ్రజ్యోతి పత్రికల్లోనే, మీ అనను, మన ఆంధ్రజ్యోతి అందాం. అందులో వ్రాసింది నేను చెబుతున్నాను. వడ్డీ చెల్లింపులకే 14.2శాతం సొమ్ము హరీ. కేవలం వడ్డీలకే మన బడ్జెట్‌లోని 14శాతం పైసలు పోతున్నాయి. మనం ఎంత విషవలయంలో ఉన్నామో ఒకసారి ఆలోచన చేయండి. తలసరి అప్పు రూ.2,12,000/-లు, ఇంతకుముందే చెప్పాను. సామాజిక, ఆర్థిక నివేదిక ఇచ్చిన అంశాలు. కాబట్టి, వీటన్నింటి నుండి బయట పడాలంటే ఒకసారి ఆలోచన చేయాలి.

'Telangana Rising' అనేది మన నినాదం. 'Feel Good' factor generate చేయడం బాగుంది. కానీ, In fact Telangana is drowning in public debt. మొత్తానికి అప్పుల ఊబిలో కూరుకుపోయే దిశలో మనం ఉన్నాం. ఇది వాస్తవం. వాస్తవాన్ని మనం అంగీకరించిన రోజే మన పిల్లల బ్రతుకు బాగుపడుతుంది. మన ఎకానమీ సైజ్ ఎంత అనుకుంటున్నారు అధ్యక్షా? Very small economy of 200 Billion Dollars. ముఖ్యమంత్రి గారు మొన్న మాట్లాడుతూ, One Trillion Dollars అంటే, పది సంవత్సరాల్లో వెయ్యి బిలియన్ డాలర్ల వైపు మనం పోతాం అన్నారు. అంటే, 5 రేట్లు పెంచుతామని చెప్పారు. సరే, ambitious target... అబ్దుల్ కలాంగారు కూడా చెప్పేవారు. కలలు కనడం మానకండీ, ఆ కలలను సాకారం చేసుకొనే కార్యాచరణకు పూనుకోండని. మనదగ్గర కార్యాచరణే లేదు. Just we are hogwashing..., just టైంపాస్ చేస్తున్నాము. భారతదేశ ఎకానమి రికార్డు బ్రేక్ చేస్తా ఉంది. తెలంగాణ ఎకానమీ ఇట్లా ఉంటే, ఈరోజు భారతదేశంలో ఎకానమీ...

(కేంద్ర ప్రభుత్వ అప్పులు కూడా చెప్పాలి.. అని పాలక పక్ష సభ్యులు అన్నారు)

చెబుతాను, we should not compare apples and oranges. I will compare that. 105% GDP growth in the last 10 years రికార్డ్ బ్రేక్ అయింది. మనది - 2014 వరకు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం నాటికి, India was a 2 Trillion Dollar economy. ఇవాళ్ల మోదీజీ వచ్చిన తరువాత 105% increase. Today our economy's size is 4.3 Trillion Dollars. ప్రపంచంలో ఏ దేశం కూడా ఈ వృద్ధి సాధించలేదు. No other country in the world has achieved this target. ఇదే రేటు కొనసాగిస్తే, ఇదే సంవత్సరం మనం జపాన్‌ను దాటి 4వ స్థానానికి పోతాం, రెండు సంవత్సరాల్లో జర్మనీని దాటి 3వ స్థానానికి పోతాం. We are going to be the 3rd largest economy in the world in just 2 years. హైదరాబాద్‌ను సెకండ్ చైనానా... ఏదో ఈక్వేషన్ తీసుకువస్తున్నారు ముఖ్యమంత్రి గారు. Hyderabad +1, China +1... ఏదో చెప్పారు. కానీ, China's growth in last 10 years was 74%... 74శాతం. America's growth percentage was mere 28%. నేను ఏమి చెబుతున్నానంటే, 60 సంవత్సరాల కాంగ్రెస్

పాలనలో మనం సాధించింది, two trillion Dollar economy మాత్రమే. పదేండ్లల్లో తెలంగాణ ఎకానమిని వన్ ట్రిలియన్ డాలర్ ఎకానమీ చేర్చగలుగుతారా అధ్యక్షా? జాతీయంగా మన ఎకానమీ సైజే టు ట్రిలియన్ డాలర్. పదేండ్లల్లో మీరు టు ట్రిలియన్ డాలర్ ఎకానమి నేషన్ వైడే మీరు దాటించలేని వారు, ఇవాళ్ల వన్ ట్రిలియన్ డాలర్ చేర్చగలుగుతారా అధ్యక్షా? ఇంత చిన్న లాజిక్ ఎట్ల మిస్ అవుతారు అధ్యక్షా? వెనకటికి ఒక సామెత ఉంది. నవ్వి పోదురు గాక నాకేంటి సిగ్గని. ఉత్తరాంధ్ర సామెత, అట్లనే ఉంది. కాబట్టి, నేను ఒకటే చెబుతున్నాను.

కేంద్రం ఏమిస్తుందీ అని గగ్గోలు పెట్టే నాయకులు చాలామంది ఉన్నారు. కానీ, దానికి నేను సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు. ముఖ్యమంత్రి గారు గవర్నర్ గారి ప్రసంగంలో ధన్యవాదాలు తెలిపే తీర్మానంలోనే పెద్దన్నలాగా మోదీజీ వ్యవహరిస్తున్నారు, ఈ రాష్ట్రానికి RRR ఇచ్చారు, పి.ఎం. మిత్రా కింద వరంగల్ టెక్స్‌టైల్ పార్క్ ఇచ్చారు, Railway Manufacturing Unit ఇచ్చారు, Airport ఇచ్చారు, National Highways ఇచ్చారని, కేంద్రం సహకరిస్తుందని వారే స్పష్టంగా చెప్పారు. 11 సంవత్సరాల్లో కేంద్రం, తెలంగాణ రాష్ట్రానికి 11 లక్షల కోట్లు ఇచ్చింది. ప్రతి సంవత్సరానికి ఒక లక్ష కోట్లు. బడ్జెట్‌లో మనం పెట్టుకున్న అంకెల్లో లక్ష కోట్లు కేంద్రమే జమ చేస్తుంది. ఇంకో రకంగా Centrally Sponsored schemes, Grants-in-Aid as well as Devolution of Central Taxes ఈ మూడు పద్దుల కింద మనకు వచ్చేటివి లక్ష కోట్ల రూపాయలు.

శ్రీ పొన్నం ప్రభాకర్ :- అధ్యక్షా, వారు మాట్లాడుతూ, లక్ష కోట్లు కేంద్రం ఇస్తుందని చెబుతున్నారు. ఆ విషయం ఆర్థిక మంత్రి గారు, ముఖ్యమంత్రి గారు చూసుకుంటారు. అవి ఒక తెలంగాణ రాష్ట్రానికే ఇస్తున్నారా? లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చే పద్దులల్లో భాగంగా మాకు వస్తున్నాయా? మేము అనేక సందర్భాల్లో ముఖ్యమంత్రి గారు, మంత్రులందరు పోయి, తెలంగాణ రాష్ట్రం కొత్తగా ఏర్పడిన రాష్ట్రంగా మేము వెళ్లి కేంద్ర ప్రభుత్వాన్ని అడిగాము. అందుకు కేంద్రం ప్రత్యేకించి ఏమైనా ఇచ్చిందా? రాజకీయంగా వాళ్లు మీకు నిలబడ్డారు కాబట్టి, పక్క రాష్ట్రానికి అనేకం ఇస్తా ఉన్నారు. దేశంలో ఉన్నటువంటి 29 రాష్ట్రాలకు ఇచ్చేది కాకుండా తెలంగాణకు ప్రత్యేకంగా ఏమిచ్చారో చెప్పండి. రాష్ట్రానికి సంబంధించిన అప్పులు మాట్లాడుతున్నారు. భారతదేశ అప్పుల పరిస్థితి ఏమిటీ? మీరు యాపిల్‌తో, ఆరేంజ్‌తో పోల్చకండి. యాపిల్ ఎవరు, ఆరేంజ్ ఎవరు ప్రభుత్వానికి తెలుసు, ప్రజలకు తెలుసు. ఈరోజు ఆర్భాటంగా, అట్టహాసంగా సత్యదూరమైన మాటల మీద బ్రతుకుతున్నది ఎవరు? వాస్తవానికి దగ్గరగా గత పది సంవత్సరాలుగా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న దాని నుండి ఎట్ల బయటకు తేవాలనే ప్రయత్నం చేస్తున్నాము. అందులో భాగంగా గత ప్రభుత్వం కేంద్ర సహకారం తీసుకోలేదు కావచ్చు. దానివల్ల ఇబ్బంది జరిగి ఉండవచ్చు. తీసుకోక పోయినా రాష్ట్రం నుండి ఇచ్చే నిధులు ఫెడరల్ సిస్టమ్‌లో ఇవ్వాల్సి వస్తుంది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వాన్ని మేము అభ్యర్థిస్తున్నాము. రాష్ట్ర ప్రభుత్వానికి ఇబ్బందులు ఉన్నాయి, సహకరించాలని అడిగితే ప్రత్యేకించి మీరు తీసుకున్న చొరవ వల్ల, రాష్ట్ర నాయకత్వం తీసుకున్న చొరవ వల్ల, ఇక్కడి నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు తీసుకున్న చొరవ వల్ల, కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా పక్క రాష్ట్రానికి ఇస్తున్న విధంగా, వీళ్లు కొత్తగా ఏర్పడిన రాష్ట్రం అని చెప్పి ఇస్తున్నటువంటి దాఖలాలు ఏమైనా ఉంటే, అవి ఏమైనా ఉంటే చెప్పండి. రొటీన్ ప్రాసెస్‌లో ఇచ్చే లక్ష కోట్లు ఇస్తున్నామని చెబుతున్నారు.

12.20 మ. రొటీన్ ప్రాసెస్‌లో ఇచ్చే లక్ష రూపాయలు, ఎలా ఇస్తున్నారో చెప్పాలి? లక్షల కోట్ల రూపాయలు మాకిస్తున్నామని చెప్పినప్పుడు, ఈ రాష్ట్రం నుంచి ఎన్ని పైసలు కేంద్రానికి పోతున్నాయో చెప్పాలి. తప్పకుండా పాల్వాయి హరీష్‌బాబు గారు ఢిల్లీకి వెళుతూ ఉంటారు కాబట్టి, వాళ్ళు అప్పుడప్పుడు డుయల్ రోల్ ప్లే చేస్తారు, కాబట్టి వాస్తవాలు చెప్పాలని కోరుతున్నాను అధ్యక్షా.

డా. పాల్వాయి హరీష్ బాబు:- నేను ఎక్కువ డీవియేట్ కాదలచుకోలేదు. కేంద్రం సహకరించకపోతే ఈ రాష్ట్రం ఒక్కరోజు కూడా మనుగడ సాగించలేదు. ఇది నా ప్రగాఢ విశ్వాసం. అందరికీ తెలిసిన విషయమే. దీనికి వివాదమే లేదు. Fiscal Administration పద్దు అయిపోయింది.

విద్యుత్ రంగం. విద్యుత్ రంగం కేటాయింపులు పెంచారు, మంచిదే. రూ. 16 వేల కోట్ల నుంచి రూ. 21 వేల కోట్లకు పోయారు. మన పీక్ లోడు కూడా 17 వేల మెగా వాట్లు దాటింది, 17,162 మెగా వాట్లు. మొన్న గురువారం, అంటే వారం రోజుల క్రితమే మన పీల్ లోడ్ పెరిగింది. భట్టిగారు లేరు కానీ వారిని నేను అభినందించాల్సిందే. పోడు భూముల్లో గిరిజనులకు, గిరి, జల వికాసం క్రింద ఫారెస్టు వాళ్ళు ఇబ్బంది పెడుతా ఉంటే, మేము సోలార్ పంపుసెట్లు పెడతామని వారు హామీ ఇవ్వడం చాలా గొప్ప విషయం. మా 25 నియోజకవర్గాలు ఇవాళ పోడు రైతులతోటి, పోడు భూములతోటి పోడు రైతులు 25 నియోజకవర్గాలలో ఇబ్బందిపడుతుండే. వారందరి తరఫున భట్టిగారికి నేను మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను. ఎక్కడైనా మంచిని మంచే అనాలి, బట్ట కాల్చి మూతి మీద వేయడం మాకవసరమే లేదు.

కాబట్టి, DISCOMs యొక్క accumulated losses కూడా చాలా ఎక్కువ ఉన్నాయి. రూ.62 వేల కోట్లు ఉన్నాయని మనకు భట్టిగారిచ్చిన Telangana State Power Sector's White Paper, at page 28, it is stated that the accumulated losses of DISCOMs as on 31st March, 2023 stand at Rs. 62,000 crores and the DISCOMs have a data of Rs.81,000 crores as on 31.10.2023. మరి ఏమైనా తగ్గినాయా అని నేను చూశాను. పెరిగినాయి. The accumulated losses have increased. రూ. 62 వేల కోట్లు ఇవాళ రూ. 65 వేల కోట్లు అయినాయి. మనం ముందుకెక్కడికి పోతున్నాం? That too, Government pending dues రూ. 28,673 కోట్లున్నాయి. Lift Irrigation Schemes ద్వారా రూ. 14 వేల కోట్ల రూపాయలు డిస్కాంలకు ఇవ్వాల. రూ. 15 వేల కోట్లు Government defaults ఉన్నాయి. DISCOMs continued to bleed, ఏదైతే విద్యుత్ పంపిణీ సంస్థలేవైతే ఉన్నాయో అవి రక్తం ఓడుతున్నాయి. వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి మీదుందని తెలియజేస్తున్నాను. అట్లానే page 6 of your Manifesto Sir, కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో కాంగ్రెస్ నాయకులు చదువుతున్నారో లేదో గానీ, నేనైతే రోజు దీనిని తలాపు పెట్టుకుని పడుకుంటున్నాను. ఎక్కడ టైం దొరికితే ఆ మ్యానిఫెస్టో చదువుడు. పొద్దున లేసేటప్పుడు ఒక 5 నిముషాలు, రాత్రి పడుకునేటప్పుడు 5 నిముషాలు. మీరు మాకు అజెండా ఇచ్చారు, దానినెందుకు ఉపయోగించు కోవట్లేదు. పేజీ నెం.6 చదువుకోండి మీరు, ఎంత మంచి మ్యానిఫెస్టో తయారు చేశారు. శ్రీధర్ బాబు గారిని మెచ్చుకుందామంటే వారు సభలో లేరు.

పేజీ నెం.6లో మూడవది ప్రతి కుటుంబానికి గృహ జ్యోతి రూ. 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇస్తామన్నారు. ఇచ్చారు గానీ, అక్కడ ఇబ్బందేమిటంటే, ఒక్క యూనిట్ ఎక్కువ వచ్చినా zero bill కు ineligible చేస్తున్నారు. నేనేమి రిక్వెస్ట్ చేస్తున్నానంటే, ఈ 200 యునిట్ల వరకు ఫ్రీ ఇచ్చి, ఆ పైన ఉండే అమౌంట్ ఉంటే దాన్ని వసూలు చేసే కార్యక్రమం చేయండి తప్పించి, ప్రతి ఒక్కరు.. ఈ ఎండాకాలం ఏలాగూ కొంత ఇబ్బందవుతుంది. అందరూ ineligible అవుతున్నారు. కాబట్టి మీరు మ్యానిఫెస్టోలో 'లోపు' అని రాయలేదు.

శ్రీ పొన్నం ప్రభాకర్:- 200 వరకు..(మైక్ లేకుండా)

డా. పాల్వాయి హరీష్ బాబు:- పేజీ నెం. 6.. (మ్యానిఫెస్టో కాపీ చూపుతూ) ఇదిగో ఇక్కన్నే ఉన్నది.

(అంతరాయం)

బిల్లు లేటుగా ఇవ్వడంతోటి కూడా బిల్లు ఒక యూనిట్ పెరిగితే దాని మీద కూడా zero bill కు ineligible అని చెబుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కరెంటు లైన్ల extension గానీ, కరెంటు లైన్లషిఫ్టింగ్‌కానీ పది సంవత్సరాలుగా జరుగలేదు. ఒక రూపాయి కేటాయిస్తలేరు, డబ్బులు లేవంటున్నారు. రైతులుగానీ, domestic users గానీ వాళ్ళ సొంత డబ్బులు పెట్టి పోల్ షిఫ్టింగ్ చేయించుకోవాలంటే ఎంత ఇబ్బంది? గతంలో ఇండ్లు లేకుండే, కొత్తగా ఇండ్లైనాయి. వైర్ల కింద ఇండ్లు వస్తే, వాటిని షిఫ్ట్ చేయాలంటే మళ్ళీ డబ్బులడుగుతున్నారు. ఏ నియోజకవర్గానికి రాలేదు, రాజగోపాల్ రెడ్డిగారు ఇక్కడ లేరు, వారొక్కరికే రూ.67 కోట్లు వచ్చినాయి. మాకైతే సున్నా, ఒక్క రూపాయి కూడా రాలేదు. దయచేసి దీనికి స్పెషల్ ప్రావిజన్ పెట్టండని ప్రభుత్వానికి

విజ్ఞప్తి చేస్తున్నాను. Line extension, as well as shifting కోసం కొన్ని డబ్బులివ్వండి. అట్లానే ఇవాళ renewable energy పునరుత్పాదక రంగంలో 20 వేల మెగావాట్లు 2030 వరకు సాధిస్తామని చెప్పడం చాలా అభినందనీయం. అట్లాగే Centrally sponsored scheme, PM Surya Ghar Yojana.. మొన్న మహారాష్ట్రకు పోయాను హింగణ్‌ఘాట్‌లో ఒక పెళ్లి కోసం పోతే ప్రతి ఇంటి మీద సోలార్ ప్యానల్స్ ఉన్నాయి. రూ.70 వేలు సబ్సిడీ ఇస్తారు. కేవలం రెండు లక్షల రూపాయలకు మూడు కిలోవాట్ల solar installation మనం చేసుకోవచ్చు. కాబట్టి PM Surya Ghar Yojanaను తెలంగాణలో ప్రొమోట్ చేయాలి. Directగా ఒక national portal ఉంది గానీ, రాష్ట్ర ప్రభుత్వం చేయకపోవడం తోటి మందకొడిగా సాగుతోంది. దానిని increase చేయాల్సిన అవసరముంది. Singareni ఉంది, DMFT నిధులు మా నిధులే, ఎందుకంటే మా దగ్గర సింగరేణి గనులున్నాయి. CSR నిధులున్నాయి కానీ మాకొక్క రూపాయి ఇవ్వరు. Rajiv Gandhi Civils Abhaya Hastamకి వాటిని మళ్ళిస్తారు. DMFT చట్టంలో ఏముంది? Mining affected areas కు డబ్బులివ్వాలని క్లియర్‌గా రాసుంది. మా జిల్లాకొక్క రూపాయి ఇవ్వలేదు. మేము నెత్తి, నోరు కొట్టుకొని బలరాం గారికి, సి.ఎం.డి.గారికి ఎన్నిసార్లు మేము రిక్వెస్ట్ చేసినా కూడా ఒక్క రూపాయి ఇవ్వలేదు. ఒక బోరింగ్ వేయిద్దామంటే పైసల్లేవు. మీరేమో ఒకవైపు ACDP నిధులు ఇవ్వరు. SDF కాంగ్రెస్ నాయకులకిచ్చారు, అవి ఖర్చుకాలేదు. ఖర్చయిన చోట బిల్లులు రాలేవు. మా శాసన సభ్యుల హక్కు ప్రతి సంవత్సరం బడ్జెట్‌లో రూ.5 కోట్లు పెట్టి బిల్లులు చెల్లించే ఏర్పాటు చేయండని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే, పల్లెటూర్లలలోకి పోతే ఒక బోరింగ్ వేయించలేని, ఒక చిన్న డ్రైనేజ్ సమస్య ఉంటే దానిని తీర్చలేని, ఒక కరెంటు తీగను జరుపలేని పరిస్థితిలో ఎమ్మెల్యేలుంటే రాష్ట్రానికి కూడా మంచిది కాదు. కాబట్టి, దయచేసి మన స్పీకర్‌గారు చొరవ తీసుకొని మా ACDP నిధులు కనీసం ఈ సంవత్సరమైనా ఇప్పించి, ఇప్పించడమే కాదు, ఆ బిల్లు కూడా త్వరగా వచ్చేట్లు, రెండు, మూడు, నాలుగు నెలల టైం తీసుకొని, బిల్లులు ఇచ్చే ఏర్పాటు చేయాలి. అలాగే, DMFT నిధుల విషయంలో కూడా మాకు జరుగుతున్న అన్యాయాన్ని మేము వెలుగెత్తి చాటుతున్నాం, కాబట్టి తప్పకుండా వాటిని కూడా మాకు ఇప్పించాలని నేను కోరుతున్నాను.

Home Administration - Police Department వారి రాజకీయ.... Politicisation of Police Department గురించి ఈ opposition leaders (BRS) వాళ్ళు మాట్లాడితే దయ్యాలు వేదాలు వర్ణించినట్టే ఉంది. Because they have totally politicized the Police Department. వాళ్ళకు మాట్లాడే అర్హతే లేదు. SI లు, CI లు, DSP లను transfer చేయడానికి ఎమ్మెల్యేల దగ్గరకు పోయి లెటర్లు తీసుకునే సంస్కృతికి వీళ్ళే శ్రీకారం చుట్టారు. కాబట్టి వాళ్ళు మాట్లాడితే బాలేదు. ఇప్పుడు రాజకీయ జోక్యం ఇంకా కొన్ని ప్రాంతాల్లో కొన్ని చోట్ల జరుగుతుంది. దానిని అరికట్టాల్సిన అవసరమెంతైనా ఉంది.

Cyber Crimes are on the increase Sir. My wife is a victim of cyber crime fraud Sir.. మా చిన్నమ్మ నిన్నా, మొన్న కుంభమేలా టైంలో ఒక టెంట్ బుక్ చేసుకుంది. కాల్ సెంటర్‌కి ఫోన్ చేసి ఆ వ్యక్తికి క్రెడిట్‌కార్డ్ నెంబరు చెబితే ఆ అకౌంట్‌కి వెళ్ళి ట్రాన్స్‌ఫర్ చేస్తే, ఆ వ్యక్తి ఎవరైతే కాల్ సెంటర్లో ఉన్నాడో ఆయన తన own account కి మళ్ళించుకున్నారు. ఆ firm owners ఎవరైతే ఉన్నారో, వాళ్ళు చేతులెత్తేశారు, మాకు సంబంధం లేదన్నారు. మేము Cyber Crime portal కు కంప్లైంట్ చేసినా ఇంతవరకూ చర్యల్లేవు. మొన్న రాజస్థాన్‌లో bedsheets చాలా బాగుంటాయి, కొనమనంటే తను మా దగ్గరకు పార్సల్ చేసింది. పార్సల్ చేస్తే ఆయన ఫోన్‌లో ఎవరైతే పార్సల్ డెలివరీ బాయి ఉంటాడో ఆయన వీళ్ళకేదో మాల్‌వేర్ పంపిస్తే, totally Google Pay నుంచి, PhonePe నుంచి అకౌంట్‌లోకెల్లి 7 లక్షల రూపాయలు మాయమైనాయి. ఇది చాలా సీరియస్ ప్రాబ్లమ్. దీనికి integrated approach కావాలి. బ్యాంకు వాళ్ళు ఏమంటున్నారు, ఒక fraudster account లోకి పైసలు పోయిన తరువాత వాడు ఇంకొక అకౌంట్‌లోకి ట్రాన్స్‌ఫర్ చేస్తాడు. కాబట్టి బ్యాంక్ వాళ్ళు మాకు సంబంధం లేదంటున్నారు. దీనికి నేషనల్ వైడ్ బండి సంజయ్ కుమార్‌గారే ఆ సైబర్ క్రైమ్స్ సెల్‌కి హెడ్‌గా ఉన్నారు, మేము కూడా వారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. There

should be an integrated approach towards curtailing these cyber crimes in the State of Telangana.

బెట్టింగ్ యాప్స్.. IPL సీజన్ వచ్చింది. బెట్టింగ్ అయితే మా కాగజ్‌నగర్ అయితే అన్నింటికీ అడ్డా. సట్టాకు, మట్కాకు మా అంత.. I think it's a capital of Telangana for all satta, matka gangs. రోజు వందల సార్లు మేము ఎన్నోసారు... నేను ముఖ్యమంత్రిగారికి లేఖ రాశాను. అయినా అది తగ్గిన పాపానపోలేదు. బెట్టింగ్ యాప్‌ల ఫ్రాడ్ వలన 15నెలల్లో 24 మంది ఆత్మహత్య చేసుకున్నారు. మంథనీ, శ్రీధర్‌బాబుగారి సొంత నియోజకవర్గం విలోచవరంలో నిన్న గాక మొన్న కొరవేని సాయి తేజా అనే వ్యక్తి ప్రైవేటు ఆసుపత్రిలో గోదావరిఖనిలో పని చేస్తాడు, గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు, గడ్డి మందు అనగానే నాకింకొటి గుర్తొచ్చింది, నేను డాక్టర్‌ని Sir. Paraquat poisoning is a serious threat to the people of Telangana. గడ్డి మందు తాగిన వాడు ఎవరూ బ్రతకడు, 95 శాతం, 98 per cent mortality... ఆ గడ్డి మందును కేరళ బ్యాన్ చేసింది, గుజరాత్ బ్యాన్ చేసింది, మనం కూడా బ్యాన్ చేయాలి. నేను Central Ministerని కూడా..

(బ్యాన్ చేశామంటూ పలువురు అధికార పార్టీ సభ్యులు స్పందించారు)

బ్యాన్ చేశారా? Still paraquat poison దొరుకుతోంది మరి.

12.30 మ. మా కార్యకర్త గజ్జి ప్రసాద్ అనే వ్యక్తి ఉండే. Monocrotophos తాగితే చచ్చిపోలేదని చెప్పి రెండవ టైంలో paraquat తాగి చచ్చిపోయాడు.

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- హరీష్ బాబుగారు ప్లీజ్.. మీరు టైం కూడా చూసుకోండి.

డా. పాల్వాయి హరీష్ బాబు:- Okay అధ్యక్షా. నెక్స్ట్ పద్దు General Administration and Elections.. delimitation మీద ఈ దేశంలో అనవసర రాద్ధాంతం జరుగుతోంది. దక్షిణ భారతానికి అన్యాయం జరుగుతుందని చెప్పడంలో అర్థమే లేదు. ఎందుకంటే సెన్సస్ ఇంకా కాలేదు. గైడ్‌లైన్స్ రాలేదు, పార్లమెంట్ చట్టం చేయలేదు. మీ సభ్యులు కూడా పార్లమెంటులో ఉన్నారు. కాబట్టి, దక్షిణ భారతదేశంలో బీజేపీకి సీట్లు తక్కువ వచ్చినాయని చెప్పడం, వచ్చినాయి కాబట్టి మేము కక్ష్య కట్టినామని చెబుతున్నారు. మాకేమీ తక్కువ రాలేదు. కర్నాటకలో NDAకు 19 సీట్లు వచ్చినాయి, తెలంగాణలో 8 సీట్లు, ఆంధ్ర ప్రదేశ్‌లో 21 సీట్లు, కేరళలో 1 సీటు, తమిళనాడులో మేము బోనీ కొట్టలేదు కానీ, మిగతా అన్ని చోట్ల మాకు సీట్లొచ్చినాయి.

(అంతరాయం)

Delimitation అంశంలో నేను చెప్పేది ఒక్కటే. తెలంగాణ రాష్ట్రానికి గాని, దక్షిణ భారతదేశానికి గానీ, ఎక్కడైనా నష్టం జరిగితే పోరాటానికి మేమే ముందుంటాం. మీరెవ్వరూ టెన్షన్ పడాల్సిన అవసరం లేదు. తప్పకుండా ఈ రాష్ట్రానికి దక్షిణ భారతదేశానికి మనకు దక్కాల్సిన సీట్లు దక్కితీరుతాయి, దానిలో ఎవరికీ వివాదమే అవసరం లేదు.

తెలంగాణ భవన్ కూడా GAD క్రిందికి వస్తుంది. అదెంత దారుణంగా ఉందంటే అందులోకి పోతే కుక్కలు సావాసం చేస్తున్నాయి, destitutes అంతా పడుకుంటున్నారు, తెలంగాణ భవన్‌కు పోతే ఇజ్జత్ పోతోంది. ఎంపీలు, ఎమ్మెల్యేలుండే భవనమేనా అన్నట్లుంది. పట్వాడి నివాస్ హౌజ్ దగ్గర మనకి 5 ఎకరాల భూమి ఇచ్చారు, దాంట్లో త్వరగా తెలంగాణ భవన్ నిర్మాణం కావాలి.

స్థానిక సంస్థల ఎన్నికలు కూడా త్వరగా జరపాలి. Sarpanch, MPTC, ZPTC, మున్సిపల్ ఎన్నికలు జరగక ఏడాదిన్నర అయిపోయింది, గ్రామ పంచాయతీలకు కేంద్రం ఇవ్వాల్సిన రూ.1200 కోట్ల నిధులు కూడా ఈ సర్పంచ్‌లు లేక ఆగిపోయినాయి. సర్పంచ్‌లు లేక గ్రామ పంచాయతీలు కూడా కునారిల్లుతున్నాయి కాబట్టి తప్పకుండా ఆ విషయంలో చొరవ తీసుకోవాలి.

Law & Justice పద్దు.. కోర్టుల నిర్మాణం కోసం వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించడం చాలా సంతోషకరమైన విషయం కానీ, మా ఆసీఫాబాద్‌లో జిల్లా కోర్టు లేదు. 10 ప్లస్ 2, అంటే 12 కోర్టుల నిర్మాణం అన్ని పది కొత్త జిల్లాలలో చేస్తున్నారు, మా ఆసీఫాబాద్‌లో లేదు. బార్ కౌన్సిల్

అధ్యక్షులు భువనగిరి సతీష్‌బాబు గారు పెద్దయెత్తున పోరాటం చేస్తున్నారు. దయచేసి ఈ న్యాయ నిర్మాణ్ పద్దు క్రింద.. Nyay Nirman Scheme క్రింద మా ఆసీఫాబాద్‌ను కూడా తీసుకోవాలి. ఎందుకంటే, centrally sponsored scheme అది, 60% will be given by the Central Government and 40% by the State Government Sir కాబట్టి తప్పకుండా చూడాలి.

MR. PANEL SPEAKER:- 10 minutes more...

డా.పాల్వాయి హరీష్ బాబు:- Okay అధ్యక్షా.. Pending cases in High Courts and in lower courts are 11 lakhs in the State of Telangana Sir. నేను ఆదిలాబాద్ జిల్లా జైల్‌లో 40 రోజులున్నాను. కాబట్టి ఖైదీలెట్లా ఉంటారు, వారి జివన స్థితిగతులు ఎలా ఉంటాయనేది నాకు పూర్తిగా తెలుసు. ఖైదీలెవ్వరు కూడా upper middle class, rich people లేరు, అందురూ poor people. ఎందుకంటే, పైసలున్నవాడికి ఎలాగోలా బెయిల్ వస్తుంది. పైసలు లేని వాడే జైల్లో మగ్గుతున్నాడు. ఈ వ్యవస్థ మారాలి. పైసలకు justice delivery system కు ఏం సంబంధం. దాని మీద సమగ్రంగా ఒక రోజు చర్చ జరగాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

Legislature పద్దు... 2024-గత సంవత్సరంలో మనం శాసన సభను 24 రోజులపాటే నడుపుకున్నాం. ఇది చాలా తక్కువ. దయచేసి, 50, 60 రోజులైనా సభను నడపాలని నేను మనస్ఫూర్తిగా ప్రభుత్వ పెద్దలని కోరుతున్నాను. బడ్జెట్ సమావేశాలు రెండు నెలలు జరిగిన సందర్భం కూడా చాలామంది పెద్దలు చూశారు. ఇవాళ పార్లమెంట్ ఎప్పుడు మొదలైంది అధ్యక్షా? జనవరి 30 నాడు మొదలై ఏప్రిల్ 3 వరకు కొనసాగుతుంది. దాంట్లో సగం అన్నా మనం చేసుకోకపోతే ఎట్లా? కాబట్టి దయచేసి ఆ విషయంలో ఆలోచన చేయాలి.

రెవెన్యూ పద్దు.. 44 లక్షల సర్వే నెంబర్లున్నాయి. ఇవన్నీ 80 సంవత్సరాల క్రితం నిజాం టైంలో సర్వే జరిగింది. మళ్ళీ సర్వే జరగలేదు. భూ కమతాల సర్వే జరగలేదు. ఇందులో 70 శాతం వాటికి మాత్రమే t-ponds ఉన్నాయి. Measurement records maintain చేయబడినవి 70 శాతం, మిగిలిన 30 శాతం వాటికి లేనే లేవు. ధరణి క్రింద ప్రతి 20 సంవత్సరాలకు ప్రభుత్వం సర్వే చేయాలి, కానీ చేయట్లేదు. మన కమతాలు 208 lakh land holdings ఉన్నాయి. మ్యానిఫెస్టోలో మీరు క్లియర్‌గా చెప్పారు 24వ పేజీ 'దరణి స్థానంలో భూమాత పోర్టును ప్రవేశపెట్టి సమగ్ర భూకమతాల సర్వే ఆధారంగా భూ హక్కులు కోల్పోయిన రైతులందరికీ న్యాయం చేస్తాం, భూదాన కార్డులు అందజేస్తాం, రెవెన్యూ ట్రైబ్యునల్‌ను ఏర్పాటు చేస్తాం, 25 లక్షల ఎకరాలేవైతే కాంగ్రెస్ ప్రభుత్వం పంచిందో వాటికి భూహక్కులు కల్పిస్తాం, నిషేధిత జాబితాలో చేర్చిన పట్టా భూములను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో పరిష్కరిస్తాం'. ఎక్కడండి పరిష్కారం? అయిందా? ఒకసారి గుండె మీద చేయి వేసుకొని మనం ఆలోచన చేయాల్సిన అవసరముంది. భూ భారతి ఏప్రిల్ నుండి అమలు చేస్తామని మంత్రిగారు చెప్పడం, సంతోషకరమైన విషయం కానీ ఆలస్యం, అమృతం, విషం కూడా. మీరు ఆలస్యం చేయకండి. గుజరాత్‌లో Land Grabbing Act బ్రహ్మాండంగా నడుస్తోంది. మన కేసీఆర్‌గారి ఆధ్వర్యంలో Land Grabbing Act ఎత్తేశారు. దయచేసి ఆ పగడ్బందీ Land Grabbing Act ను తిరిగి తీసుకురావలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. ఎందుకంటే, ఎక్కడైనా land grabber ఉంటే వానికి 5 సంవత్సరాలు imprisonment, కానీ అలాంటి శిక్ష లేనే లేదు.

VRO లను మళ్ళీ అపాయింట్ చేస్తామని చెప్పడం చాలా మంచి పరిణామం. ఎందుకంటే, గ్రామ స్థాయిలో ఒక రెవెన్యూ అధికారి ఉండడం తప్పనిసరి. ఆయన ఏదైనా చిన్నగా Disaster relief కానివ్వండి, ఏదైనా రెవెన్యూ అంశం ఉన్నా గానీ, ఎవరైనా ఆఫీసర్లు వచ్చినా కానీ, వారికి చేదోడు వాదోడుగా ఉంటుంది. రిజిస్ట్రేషన్‌లో ఆదాయం కూడా చాలా వరకు తగ్గింది రూ.6 వేల కోట్ల వరకు తగ్గింది. ఇప్పుడు మళ్ళీ రూ.5 వేల కోట్లు పెంచుతామంటున్నారు, ఎలా పెంచుకుంటారో నాకు అర్థం అవుతలేదు. ఎందుకంటే, real estate పుంజుకోవడం ఇప్పట్లో సాధ్యం కాదు. భూముల విలువ పెంచుతామని మంత్రిగారు చెబితే అది మళ్ళీ ప్రజల

నెత్తిన భారం మోపినట్టే కాబట్టి దయచేసి అటువంటి ఆలోచన విరమించుకోండని మంత్రిగారికి సవినయంగా మనవి చేస్తున్నాను. ధరణీ అక్రమాలపై forensic audit చేస్తామని మంత్రిగారు హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు అదేమీ కాలేదు. ఎందుకంటే, మా దగ్గర చింతలమానపల్లె మండలంలో బాబాసాగర్ అని ఏజెన్సీ గ్రామం ఉంది, దందర అంకుబాయి అనే మహిళ రోజు మా దగ్గరకు వచ్చేది, వంద సంవత్సరాల క్రితం నుంచి ఆమె సాగు చేసుకుంటోంది. పాత పహాణీని తీసుకువచ్చి ధరణీని అడ్డం పెట్టుకొని ఒక వ్యక్తి పట్టా తీసుకొని కబ్జా చేసుకున్నాడు. ఆమే landless అయిపోతే వాళ్ళ పిల్లలు ఒక కొడుకు ఆత్మహత్య చేసుకున్నాడు, ఇంకొక కొడుకు మంచిర్యాలకు బ్రతుకుదెరువు కోసం పోయిండు. చాలా దారుణం. ధరణీ వలన ఎంత మంది జీవితాలు నాశనం అయిపోయినాయో మనం చెప్పాల్సిన అవసరమే లేదు. ఈ ధరణీ మీద పూర్తి స్థాయిలో forensic audit చేయాలి. కేవలం ప్రక్షాళణ చేస్తే సరిపోదు forensic audit చేయాలి. ఎవరైతే అక్రమార్కులున్నారో వారికి ఊచలు లెక్కపెట్టే ఏర్పాటు కూడా చేయాలి. ఎవరైతే ప్రజల సొమ్మును దోపిడీ చేశారో, వాళ్ళను కూడా కటకటాల పాలు చేయాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

MR. PANEL SPEAKER:- Harish garu…7 minutes more…

డా. పాల్వాయి హరీష్ బాబు: Okay అధ్యక్షా.. చివరిగా ఒక్కటే పద్దు ఉంది. గ్రామ పంచాయితీలలో పారిశుధ్య కార్మికులకు కూడా జీతాలు లేని పరిస్థితి. నిర్వాహణ గురించి డబ్బులు లేవు.

(ఈ సందర్భంలో స్పీకర్‌గారు అధ్యక్షస్థానం వహించారు)

Disaster Management పద్దు గురించి మాట్లాడినట్లైతే, ఇటీవల అకాల వర్షాలు వడగండ్ల వలన రాష్ట్రంలోని 13 జిల్లాల్లో చాలా ఇబ్బందులు తలెత్తినాయి. మా దగ్గర బెంగాలీ క్యాంపు కాగజ్‌నగర్‌లో ఉంది. కాగజ్‌నగర్ రూరల్ మండల్‌లో కూడా చేతికి వచ్చిన మొక్కజొన్న, కూరగాయలు మామిడి తోటలన్నీ నాశనం అయిపోయినాయి. కాబట్టి దయచేసి రూ. 10 వేల నష్టపరిహారం సరిపోదు, ఎందుకంటే ఇది terminal stages of a crop. కాబట్టి దయచేసి పెంచవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. మాదగ్గర కూరగాయలలో పర్వల్ అని దొండకాయ ఆకారంలో ఉంటుంది, బెంగాలీలు పండిస్తారు, అది బెంగళూరులో కిలో రూ.150/- ఉంటుంది. Highly nutritious food Sir అవి మొత్తం రాలిపోయినాయి. కాబట్టి దయచేసి ఈ నష్టపరిహారాన్ని పెంచవలసిందిగా కోరుతున్నాను. Pradhan Mantri Fasal Bima Yojana implement చేస్తే వచ్చే సంవత్సరం నుండి ఇబ్బంది ఉండదు కాబట్టి దయచేసి ఆ ఫసల్ బీమాను అమలు చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

మైదాన ప్రాంత గిరిజనులు మా ప్రాంతంలో మెండుగా ఉంటారు. మా దగ్గర, చెన్నూరులో, బెల్లంపల్లిలో, మంచిర్యాలలో .. వారిని మన్యవార్లు అంటాము. గతంలో మైదాన ప్రాంత గిరిజనులకు కులం సర్టిఫికేట్లు ఇచ్చేవారు, ఇప్పుడు కులం సర్టిఫికేట్లు లేవు. ఎందుకంటే రెవెన్యూ శాఖ క్రిందనే ఆ caste certificate ఉంటుంది కాబట్టి వాళ్ళు PVTG లుగా ఆరోజు గుర్తింపు పొందారు. వాళ్ళకు ఆ certificate ఇవ్వకపోవడంతోటి మన్యవార్లు చాలా ఇబ్బందులు పడుతున్నారు. మా ఊర్లోనే చాలామంది మన్యవార్లు ఉంటారు. మా ఊరిపేరే మన్నెరెబ్బెన.. కాబట్టి దయచేసి వారిని ఆదుకోవాల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

12.40 మ. హౌసింగ్ పద్దు మీద పెద్దగా మాట్లాడేది ఏమీ లేదు కానీ నేను ఒక్కటే చెప్తున్నా అధ్యక్షా, హౌసింగ్ పద్దు మీద గతంలో వాళ్ళు పూర్తిచేయని డబుల్ బెడ్ రూం ఇళ్ళు ఏమైతే ఉన్నాయో, మీరు రూ.300 కోట్లు కేటాయించారు. తప్పనిసరిగా వాటిని వినియోగించండి. ఎందుకంటే చిన్న చిన్న పనులే ఉన్నాయి. మా కాగజ్‌నగర్‌లో డబుల్ బెడ్‌రూం ఇళ్ళు 90 శాతం పూర్తయ్యాయి. సెప్టిక్ ట్యాంకు కాలేదు, కరెంటు కాలేదు, ఇంక చిన చిన్న రెండు మూడు అంశాలే ఉన్నాయి కాబట్టివాటిని పూర్తి చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

సివిల్ సప్లైస్ పద్దు last but one. ఇంకొక్కటే పద్దు ఉంది అధ్యక్షా. అన్ని పద్దుల మీద మాట్లాడేస్తున్నాను. సివిల్ సప్లైస్ పద్దులో సన్న వడ్లకు 224 మెట్రిక్ టన్నులకు 1200

కోట్ల రూపాయల బోనస్ ఇచ్చామని చెప్తున్నారు. ఇది అబద్ధం అధ్యక్షా. ఎందుకంటే మా దగ్గర దయగాం ప్రాథమిక వ్యవసాయ సంఘం ఉంది. నేనిప్పుడే వివరాలు తెప్పించుకున్నాను. 260 మెట్రిక్ టన్నుల సన్న వడ్లు వాళ్లు సేకరించారు. సన్న ధాన్యాని వారు సేకరిస్తే 40 శాతం మందికి ఇంకా పేమెంటు రాలేదు. దయచేసి రెక్టిఫై చేయాలి. అధికారులు కూడా ఇక్కడ ఉన్నారు.

అలాగే సివిల్ సప్లైస్ కార్పోరేషన్‌కు కొత్తగా బ్యాంకు రుణాలు ఆగిపోయాయట అధ్యక్షా. ఎందుకంటే మనం బడ్జెట్‌లో దానికి ప్రొవిజన్ పెడతలేమని ఆగిపోయాయట. వారు జాతీయ సహకార అభివృద్ధి సంస్థ నుంచి తొమ్మిదివేల కోట్లు తెచ్చుకున్నారట. ఒకవేళ సివిల్ సప్లైస్ కార్పోరేషన్‌కి డబ్బులు పుట్టకపోతే చాలా ఇబ్బంది కాబట్టి తప్పకుండా ఆ విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకోవాలి. సివిల్ సప్లైస్ కార్పోరేషన్ ఎం.డి ఎవరైతే ఉన్నారో చౌహాన్ గారు వారు చాలా ప్రొయాక్టివ్‌గా పనిచేస్తున్నారు. మేము ఎప్పుడు పోయినా కూడా.. మాదగ్గర వారు ఓ.ఎస్.డిగా పనిచేశారు. మంచి క్యాలీబర్ ఉన్న వ్యక్తి. వారి ఆధ్వర్యంలో సివిల్ సప్లైస్ కార్పోరేషన్ ఇంకా పురోగమించాలని మనస్ఫూర్తిగా వేడుకుంటున్నాను. ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారు కూడా సహకరిస్తున్నారు.

ఇది నిన్నటి పేపరు అధ్యక్షా. ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో బండెనక బండికట్టి మీరు వరి కొనుగోలు కేంద్రాలు స్టార్ట్ చెయ్యలేదు. దయచేసి యాసంగిలో వరికొనుగోలు కేంద్రాలు స్టార్ట్ చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

సివిల్ సప్లైస్ పద్దు మీద ఇంకొకటే విషయం అధ్యక్షా. రేషన్ షాపులకే సన్నబియ్యం ఇస్తామని చెప్పారు. చాలా సంతోషం. మేము అభినందిస్తున్నాము. ఈ దొడ్డుబియ్యం ఎవ్వరూ తినడంలేదు. మా ప్రక్కనే మహారాష్ట్ర ఉంటది. మా దగ్గర అయినంత స్మగ్లింగ్ ఎక్కడా కాదు. ఇక్కడ నుంచి రోజూ లోడ్లకు లోడ్లు ఈ దొడ్డు బియ్యం డైరెక్టు రేషన్ షాపులో పది రూపాయలకు కొంటారు, మహారాష్ట్రలో ఇరవైఆరు రూపాయలకు అమ్ముకుంటారు. ఇదొక వ్యాపారం అయిపోయింది. కాబట్టి దీనిని అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దీనికొక్కటే పరిష్కార మార్గం. సన్నబియ్యం ఇస్తే ప్రజలు తినాలి. మనం తినే బియ్యమే రేషన్ షాపులకు ఇవ్వాలనే కాన్సెప్టు చాలా బాగుంది అధ్యక్షా. దాన్ని అమలుచేయాలి. కానీ రెండులక్షల టన్నుల సన్నబియ్యం అవసరం అధ్యక్షా. ఎక్కడ నుంచి తెస్తారో ఒక్కసారి ఆలోచన చేయాలి. ఎందుకంటే వానాకాలంలో మనం సేకరించిన సన్న వడ్లు మిల్లింగ్ చేస్తే సరిపోయే పరిస్థితి లేదు.

యాసంగి సన్నాలు కూడా కావాలి. కానీ యాసంగి సన్నాలు ఇప్పటికిప్పుడు తినాలి అంటే ముద్ద అయితది. కొత్త అన్నం వండితే అన్నం ముద్ద అయితది కాబట్టి ఒక ఆరు నెలలు బియ్యం పాత బడితే ఆ బియ్యం మనం వండుకుంటే అన్నం తినడానికి బాగుంటుంది. కాబట్టి దయచేసి ప్రభుత్వం దానికి కూడా ఒక ప్రొవిజన్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. అలాగే ఒక్కొక్కరికి ఆరు కిలోల సన్న బియ్యం ఇస్తామని చెప్పడం చాలా సంతోషకరమైన విషయం. కొత్త రేషన్ కార్డులు మాత్రం ఇవ్వడం లేదు. ఆరు సార్లు ధరఖాస్తులు తీసుకున్నారు. ఎప్పటినుంచి ఇస్తారో మంత్రిగారు తప్పకుండా చెప్పాలి. ఎందుకంటే రాజీవ్ వికాసానికైనా, ఇందిరమ్మ ఇళ్లకైనా అనేక ప్రభుత్వ పథకాలకు రేషన్ కార్డులు అవసరం. కాబట్టి త్వరలోనే ఈ రేషన్ కార్డులు అర్హులందరికీ ఇవ్వాలని నేను కోరుతున్నాను అధ్యక్షా. రేషన్ డీలర్లు కూడా ఐదువేల రూపాయల గౌరవ వేతనాన్ని ఆశిస్తున్నారు. మేనిఫెస్టోలో మీరు కమిషన్ పెంపు అనే అంశాన్ని చేర్చారు. కాబట్టి బియ్యంతోపాటూ.. ఈరోజు చాలా మందికి డయాబెటిక్ ఉంది. చెక్కెర వ్యాధి చాలా మందికి ఉంది కాబట్టి గోధుమలు కూడా ఇవ్వాలి. గతంలో మనం తొమ్మిది రకాల సరుకులు ఇచ్చాము, 2014వ సంవత్సరం వరకు. కాబట్టి గోధుమలు, చెక్కెర కూడా రేషన్ షాపులకు సప్లై చేయాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

ఆఖరి పద్దు – ఇరిగేషన్. నాకు ఇష్టమైన పద్దు అధ్యక్షా. కేటాయింపులు రూ. 23,000 కోట్లు. కానీ రూ. 10,000 కోట్లు అప్పులకు, వడ్డీలకు, అసలుకేసరిపోతావుంది. ప్రాజెక్టుల పూర్తికి రూ. 10,000 కోట్లు కూడా మిగలడం లేదు. ఈ కాళేశ్వరం గుదిబండ ఎంత అయిందంటే, ఈ సంవత్సరం కాళేశ్వరం కె.ఎల్.ఐ.పికి మనం చేసిన అప్పులకు రూ. 11,000 కోట్ల రుణభారం కట్టాలి. అవుట్‌రైట్‌గా మన బడ్జెట్ నుంచి

రూ. 11,000 కోట్లు కాళేశ్వరం అప్పులకు జమచేయాలి. మిగతా ప్రాజెక్టులను కలుపుకుంటే ఇంకో ఐదువేల కోట్లు. అంటే మొత్తం రూ. 16,000 కోట్లు వచ్చే సంవత్సరం బడ్జెట్ నుంచి మైనస్ చేయాలి. అప్పుల క్రింద మనం దాన్ని జమచేయాల్సిన పరిస్థితి అధ్యక్షా. గత సంవత్సరం మనం రూ. 22,000 కోట్ల రూపాయలు పెడితే మనం ఖర్చు చేసింది రూ. 7,000 కోట్లు మాత్రమే. ఆ రూ. 7,000 కోట్లలో కూడా పాలమూరు-రంగారెడ్డికి రూ. 3,000 కోట్లు ఖర్చు చేశారు. సీతారామ సాగర్‌కు రూ. 660 కోట్లు, కాళేశ్వరానికి రూ. 630 కోట్లు, సీతమ్మ సాగర్‌కు రూ. 440 కోట్లు, డిండి ప్రాజెక్టుకు రూ. 420 కోట్లు.

ఈ ప్రాజెక్టులన్నీ ఉమ్మడి మహబూబ్‌నగర్, ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి నల్గొండ జిల్లాలోనే ఉన్నాయి. ఈ రూ.7,000 కోట్లలో గత సంవత్సరం ఉత్తర తెలంగాణ కి గానీ, దేవాదులకి వేరే దీనికీ కానీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఇట్ల జరిగితే మాకు తీవ్రమైన వివక్ష, అన్యాయం జరుగుతది అధ్యక్షా. దీన్ని తప్పకుండా సరిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే ఈరోజు దేవాదుల మూడవ మోటరు, మంత్రిగారు వెళ్ళి ఆరోజు ఆన్ చేస్తా అంటే ఆరోజు ఆన్ కాలేదు. అధికారుల మీద చర్యలు తీసుకోవాలి. డ్రైవ్ రన్ లేకుండా ఎట్లా చేస్తారు వాళ్ళు? మంత్రిగారు రాత్రంతా ఉండి మళ్ళీ తెల్లవారి వాపసు వచ్చిన పరిస్థితి.

ఎస్.ఎల్.బి.సి నెల రోజులు అయింది అధ్యక్షా. ఇంకా వాళ్ళని వెలికితీయలేకపోయాము. ఆ చిక్కటి బురదలో పైనుంచి నీళ్ళు ఊరుతున్నాయి. వాళ్ళ శరీరాలు ఇప్పటికే డీకంపోజ్ అయ్యి దానిలో కలిసిపోయి ఉంటాయి. ఏమైనా దొరికితే ఎముకలు తప్పించి ఇంకేమీ మిగలవు అధ్యక్షా. చాలా దారుణం. మేము వెళ్ళాము అక్కడికి. మేము వెళ్ళాము. చూశాము. చాలా హృదయవిదారకమైన పరిస్థితి అధ్యక్షా. దయచేసి దాని కార్యాచరణ తీసుకోవాలి. తప్పకుండా వాళ్ళ కుటుంబాలకి శాంతన చేపించాలి. వాళ్ళకి అడిక్వేట్ కాంపెన్సేషన్ కూడా ఇవ్వాలని నేను కోరుతున్నాను.

ప్రాజెక్టులకు గ్రీన్ ఛానెల్ అనే కొత్త పదం వాడుతున్నారు. గ్రీన్ ఛానెల్ అంటే మాకు గుండె దడ పెరుగుతావుంది. అంటే సీతమ్మ సాగర్‌కు లేకపోతే ఖమ్మం ప్రాజెక్టులకు, నల్గొండ ప్రాజెక్టులకు, మహబూబ్‌నగర్ ప్రాజెక్టులకు గ్రీన్ ఛానెల్ అట. ఇక మా ఉత్తర తెలంగాణాకు ఆరెంజ్ ఛానెలా? రెడ్ ఛానెలా? మీరు చెప్పాలి. ఇక మాకు ఛానెలే లేదు. గ్రీన్ ఛానెల్ అంటే వారికి ఇబ్బడిముబ్బడిగా పైసలు ఇస్తారు. మాకేమో గుండుసున్నా. మా ప్రాణహిత ప్రాజెక్టుకు పోయిన సారి రూ.250 కోట్లు కేటాయిస్తే, 250 పైసలు కూడా ఖర్చు పెట్టలేదు. ఇంత అన్యాయం ఎక్కడైనా ఉంటదా? ఒక్కసారి ఆలోచన చేయండి అధ్యక్షా.

కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు గురించి మనం తప్పకుండా మాట్లాడుకోవాలి. ఎందుకంటే వీళ్ళుంటే బాగుండేది కానీ (బిఆర్ఎస్ సభ్యులను ఉద్దేశించి, వారు సభలో లేరని) వాళ్ళు తప్పించుకుని పోయారు. ఈడ ఉంటే.. ఇరిగేషన్ పద్దు అనగానే వాళ్ళకి గుండె దడ.

కొలాసల్ వేస్టేజ్ ఆఫ్ పబ్లిక్ మనీ అంటే కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్. ఈ శతాబ్దపు అతి పెద్ద ఇంజనీరింగ్ తప్పిదం కాళేశ్వరం అధ్యక్షా. ఈ శతాబ్దం. వాళ్ళు eighth wonder of the world అని చెప్పుకున్నారు. పెయిడ్ న్యూస్ ద్వారా ప్రచారం చేసుకున్నారు. జుడీషియల్ కమీషన్ ఎంక్వయిరీ వేశాము. ఎన్.డి.ఎస్.ఎ రిపోర్టు ఆల్మోస్ట్ డన్. మనకు శాసనసభలో పెట్టలేదు. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ రిపోర్టు వచ్చింది. అదికూడా శాసన సభలో పెట్టలేదు. జుడీషియల్ ఎంక్వయిరీ ఇంకా పెండింగు అనుకుంటా. ఈ రిపోర్టులను శాసనసభలో పెడితే దానిమీద పూర్తి స్థాయి చర్చ జరగాల్సిన అవసరం ఉంది. ఏడవ బ్లాక్ మొత్తం క్రుంగిపోయింది. పదకొండు గేట్లు మొత్తం తీసేసి కొత్త గేట్లు అమర్చాలి. అది సాధ్యమయ్యే పనా? కాదా? ఒక్కసారి ఆలోచన చేయాలి. ఈ ఏడవ బ్లాకు క్రుంగిపోతే భవిష్యత్తులో దాన్ని రిపేరు చేస్తే ఆ ప్రక్కన ఉన్న ఇంకొక బ్లాకు క్రుంగదని నమ్మకమేముంది అధ్యక్షా. వాళ్ళు కట్టిందే లూజ్ సాయిల్ మీద. లూజ్ ఫౌండేషన్ మీద. మా దగ్గర తుమ్మిడిహట్టి కట్టాల్సిన ప్రాజెక్టును తీసుకుపోయి, ఆ లూజ్ సాయిల్.. మా దగ్గర రాక్ ఫౌండేషన్ ఉండే అధ్యక్షా. దాన్ని కాదని ఈ పాపాత్ములు అక్కడ నుంచి తీసుకుపోయి లూజ్ ఫౌండేషన్ మీద కడితే అది ఎలక్షన్ కన్నా

మూడునెలల ముందు, ఏదో వీళ్ళ పాపం పండిందని అనుకోవాలి. ఎలక్షన్‌కి సరిగ్గా మూడునెలలకు ముందు అది క్రుంగింది. వారి బండారం అంతా బయటపడ్డది. ప్రజలు వాళ్ళని శిక్షించారు.

12.50 ప. అధ్యక్షా, అప్పటి ముఖ్యమంత్రి, అప్పటి నీటి పారుదల శాఖ మంత్రి బాధ్యులు కాదా? ఆదేశాలిచ్చింది వాళ్లే కదా? ఇది అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌గారి మానస పుత్రిక కాదా? వారికి బాధ్యత లేదా? ఆ సైట్ సెలెక్షన్ వారే చేశారు. డిజైన్ వారే ఇచ్చారు, ప్లాన్ వారే ఇచ్చారు, కాంట్రాక్టర్‌ను వారే ఎంపిక చేశారు. కాబట్టి తప్పకుండా క్రిమినల్ ప్రాసిక్యూషన్ ఏదైతే ఇంజనీర్ల మీద, L&T Contractors మీద చేస్తున్నారో అదే Criminal Prosecution should happen against the then Chief Minister as well as Irrigation Minister అనేది మా డిమాండ్ అధ్యక్షా. ఇవ్వాళ పొన్నం ప్రభాకర్‌గారు ఇక్కణ్ణే ఉన్నారు. మొన్న మాకు శీల పరీక్ష పెట్టారు. ఔనా? శీల పరీక్ష అన్న పదం ఉపయోగించారు కదా. అప్పటి ముఖ్యమంత్రిగారు,అప్పటి ఇరిగేషన్ శాఖ మంత్రి మీద చర్యలు తీసుకునే శీల పరీక్షలో మీరు నెగ్గుతరా, నెగ్గరా అనేది మేం చూస్తాం అధ్యక్షా. కాబట్టి తప్పకుండా ఈ మేనిఫెస్టో 20వ పేజీలో పెట్టారు- కాళేశ్వరంలో జరిగిన అక్రమాల మీద పూర్తి స్థాయి న్యాయ విచారణ సిట్టింగ్ జడ్జితో, అన్నారు. సిట్టింగ్ జడ్జి దొరకలేదు గాని రిటైర్డ్ జడ్జితో మనం చేయిస్తున్నాము. పూర్తి స్థాయి విచారణ చేయించి, దోషులందరినీ శిక్షిస్తాం అని చెప్పడం జరిగింది. కాబట్టి తప్పకుండా ఆ విధంగా ఆలోచన చెయ్యాలి. దీనికి ప్రత్యామ్నాయం, కాళేశ్వరం కుంగిపోయింది. కాళేశ్వరం ఒడిసిన ముచ్చట. కా ళేశ్వరాన్ని beyond repair ఇవ్వాళ దాని మీద పెట్టుబడి పెడితే రూపాయి కూడా మనకు రాదు. ఇవ్వాళ అదొక colossal wastage of money అని మనకు అర్థమవుతుంది. ప్రత్యామ్నాయం కేవలం డా.బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రాణహిత చేవెళ సుజల స్రవంతి ప్రాజెక్టు ఇదొక్కటే శరణ్యం మనకు. 2008లో అప్పటి ముఖ్యమంత్రి డా.వై. ఎస్. రాజశేఖర రెడ్డిగారు, మీరు కూడా దానికి వచ్చారు. తుమ్మిడిహట్టి దగ్గర శంకుస్థాపన చేశారు, సగానికి ఎక్కువ కాలువలు కూడా అయిపోయినయి. ఇవ్వాళ కాళేశ్వరంలో నీళ్లు లిఫ్ట్ చేసే పరిస్థితి లేదు. మా దగ్గర ప్రాజెక్ట్ కట్టండి. నేను సూపర్‌వైజర్ లాగా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నా అధ్యక్షా. ఈ సంవత్సరం కేటాయింపులు రూ.150 కోట్లు మాత్రమే చేశారు. డిపిఆర్‌కి కూడా సరిపోవు. మొన్న మంత్రిగారు ప్రాణహిత ప్రాజెక్టు అన్నారు. కాని వార్ధా ప్రాజెక్టుకి కేటాయించారు. అంటే ఇంకా ఎగువన వార్ధా నదిమీద కడతామని. మీకొక క్లారిటీ లేకపోతే మాకు ఇబ్బంది అధ్యక్షా. గతంలో మనకు వ్యాప్కోస్ ఒక డిపిఆర్ ఇచ్చింది. దాన్ని accept చేస్తారా, లేదా అన్నది స్టడీ చెయ్యండి. రాజగోపాల్‌రెడ్డి గారు ఇరిగేషన్ ప్రాజెక్టుల మీద ఎంతో స్టడీ చేశారు. Please take initiative Sir. మాది మారుములా ప్రాంతం. వెనుకబడిన ప్రాంతం, బాగుపడాలంటే ఇరిగేషన్ ద్వారానే మా బతుకులు బాగుపడతాయి. రెండు పంటలో, మూడు పంటలో పండించుకుంటే మా రైతులు బాగుపడతారని మీకు తెలియజేస్తున్నాను. అలానే మా తండ్రిగారి పేరైన పాల్వాయి పురోషత్తంగారి పేరు మీద పి.పి. ఎర్రవాగు ప్రాజెక్టు ఉన్నది. మెయిన్‌టెనెన్స్‌కు ఒక్క రూపాయి ఇవ్వలేదు, ఇరవై సంవత్సరాలుగా. గత బడ్జెట్‌లో రూ.650 కోట్లు కేటాయించారు. కాని రూ.91 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. O&M కి డబ్బులు ఇవ్వకపోతే ప్రాజెక్టులకి చాలా కష్టం అధ్యక్షా. అలాగే కాగజ్‌నగర్ మండలంలో జైనథ్ ప్రాజెక్టు 90 శాతం పూర్తయింది, పది శాతానికి నిధులిస్తే, అది పని పూర్తి అవుతుంది. కడెం ప్రాజెక్టు ద్వారా మా దగ్గర 25 వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వొచ్చు. దానికి ఒక్క రూపాయి కేటాయించలేదు. నేడు ఆ ప్రాజెక్టు పట్టిపోతున్నది. ఒక్కివాగు కూడా అలాగే, ట్యాంకు లాగా ఉంది. కాలువల నిర్మాణం కాలేదు. పుచ్చమల్ల వాగు కూడా అలాగే ట్యాంకు మాత్రమే నిర్మాణం అయింది. చెరువు మాత్రమే నిర్మాణం అయింది. కాలువలు కాలేదు. కాబట్టి వీటన్నిటి మీద ఒక సమగ్రమయిన చర్చకు అవకాశం ఇవ్వాలి. మంత్రిగారి మీద మాకు అపారమైన నమ్మకం ఉంది. తప్పకుండా మా సమస్యలను పరిష్కరిస్తారనే నమ్మకం ఉన్నది. దాన్ని నిలబెట్టుకోవలసిన బాధ్యత వారిమీద ఉంది. కాబట్టి ప్రభుత్వం ఈ విషయంలో ఆలోచన చేయాలని కోరుతున్నాను.

చివరగా మరొక ముఖ్యమైన అంశం జర్నలిస్టుల సంక్షేమం. ఇది చాలా ప్రాముఖ్యతతో కూడినది. వారు రెక్కాడితేగాని డొక్కాడని పరిస్థితిలో ఉన్నారు. కొద్దిమంది మాత్రం మంచి స్థితిలో ఉండవచ్చు గాక. వారికి ఇళ్ల స్థలాల కేటాయింపు చాలా కాలంగా పెండింగ్‌లో ఉంది. కేసీఆర్‌గారి ప్రభుత్వంలో ఎవరికీ ఇవ్వలేదు. ఇందిరమ్మ ఇళ్లు అడిగేవాళ్లు కూడా ఇందులో ఉన్నారు. దయచేసి హౌజింగ్ మినిస్టర్‌గారు ఈ విషయంలో ఆలోచన చేయాలి. అలాగే Health Insurance. కిరణ్‌కుమార్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వాళ్లకు Comprehensive Health Policy ఉండేది, జర్నలిస్టుకి, వారి కుటుంబానికి. వారు సంవత్సరానికి రూ.900 జమచేసేవారు. ఇవ్వాళ నిమ్స్ తప్పించి, వేరే ఏ ఇతర ఆసుపత్రిలో cashless treatment దొరకడం లేదు. దయచేసి Comprehensive Health Policy ఇప్పించవలసిందిగా కోరుతున్నా. అలాగే వారికి Group Insurance కూడా చేయించాలని కోరుతున్నాను. అలాగే వారికి హెల్త్ ఇన్సూరెన్స్ కూడా చాలా ఇంపార్టెంట్ అధ్యక్షా. ఎందుకంటే హాస్పిటల్‌కి వెళితే ఐదు లక్షలు, పది లక్షలు ఖర్చు అవుతుంది. దానిని ఎవరూ afford చేయలేని పరిస్థితిలో ఉన్నారు. అలాగే అక్రిడేషన్ కార్డులు కూడా మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయి. ఈ సంవత్సరం తప్పకుండా వాటిని ఇవ్వాలని కోరుతున్నాను. అలాగే వారి పిల్లలకు స్కూళ్లలో 50 శాతం డిస్కౌంట్ ఇస్తామని గతంలొ ప్రభుత్వాలు చెప్పినాయి కాని, అది ఎక్కడా కూడా అమలు కావడం లేదు. ప్రభుత్వం యాజమాన్యాలను ఒప్పించి, ఈ విషయంలో చొరవ తీసుకోవాలని కోరుతూ, ఈ పద్దులన్నిటి మీద సమగ్రంగా మాట్లాడేందుకు అవకాశం ఇచ్చిన తమకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి (గౌరవ నీటిపారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి, ఆహార మరియు పౌరసరఫరాల శాఖామాత్యులు):- అధ్యక్షా, గౌరవ సభ్యులు డా. పాల్వాయి హరీష్‌బాబు గారు సివిల్ సప్లైస్ ఇష్యూస్ మీద, ఇరిగేషన్ గురించి చాలా విషయాలు చెప్పారు. Firstly I compliment him for his very positive speech on the Demands. వారు లేవనెత్తిన అంశాల పై వారికి, రాష్ట్ర ప్రజలకి క్లారిటీ ఉండాలని, నేను తమరి అనుమతితో I am taking a few minutes. రాష్ట్రంలో ఇప్పుడు సుమారు 24 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం రేషన్ ద్వారా ఇవ్వబడుతున్నది. అయితే ఈ సిస్టంలో కొన్ని లోటుపాట్లు ఏమిటంటే చాలా రోజుల నుండి కోర్స్ బియ్యం ఇస్తున్నారు. అయితే ఆ కోర్స్ బియ్యం మీరు చెప్పినట్లుగా సుమారు 70 నుండి 80 వరకు లబ్ధిదారులు వినియోగించడం లేదు. అది అక్రమ వ్యాపారానికి గురై, ఇది డైవర్ట్ కావడం, లబ్ధిదారులు అమ్ముకోవడం లేదా రేషన్ డీలర్లు అమ్ముకోవడం మనందరం చూస్తుండగానే సుమారు ఏడు, ఎనిమిది వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టే ఈ పథకం ఎవరికీ ఉపయోగపడడం లేదు. ఒక ఇల్లీగల్ మాఫియా లాగా కొంత కాలం నుండి నడుస్తున్న విషయం అందరం గమనించాము. ఈ రేషన్ కార్డు లబ్ధిదారులందరికీ వాళ్లు తినే విధంగా, ఒక మంచి క్వాలిటీ fine rice ఇవ్వాలని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్‌రెడ్డిగారు, గౌరవ ఉప ముఖ్యమంత్రి భట్టిగారు మరియు కేబినెట్ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇదొక విప్లవాత్మక మార్పుగా మనం భావించాలి అధ్యక్షా. స్వతంత్ర భారతదేశంలో, ఈ స్థాయిలో ఆహార భద్రత కోసం ఫైన్ రైస్ ఇంట్రడ్యూస్ చేయడం ఇదే first initiative అని మనవి చేస్తున్నా. అదే విధంగా ఉగాది రోజున 30వ తారీఖున గౌరవ ముఖ్యమంత్రిగారి ద్వారా ఈ PDS ద్వారా Ration card beneficiaries కి ఫైన్ రైస్ ఇచ్చే స్కీం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించడం జరుగుతుంది. ఈ విషయంలో గౌరవ సభ్యులందరూ చొరవ తీసుకుని, వారివారి నియోజకవర్గాల్లో, ప్రతి లబ్ధిదారుడికి ఆరు కిలోల నాణ్యమైన బియ్యం మన ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందనే విషయం మనం గర్వంగా చెప్పుకోవాలని మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులందరికీ మనవి చేస్తున్నా. స్వతంత్ర భారత దేశంలో, ఏ రాష్ట్రంలో జరగని విధంగా ఆహార భద్రత విషయంలో, 84 శాతం మంది జనాభాకి ఉచితంగా, మంచి నాణ్యమైన బియ్యం పథకం ఈ ఉగాది నుండి మనం మొదలుపెడుతున్నాం. ఈ విషయంలో మీరు సలహాలు చేయదలచుకుంటే తప్పనిసరిగా తెలియజేయాలని మనవి చేస్తున్నాను. Definitely we will take it positively. అదే విధంగా రేషన్ కార్డుల విషయంలో

ఇప్పుడు రాష్ట్రంలో ఉన్నవి సుమారు 89.8 లక్షలు. మేము మొదటి విడతగా వెంటనే additional members ని add చేయాలని నిర్ణయించాము. ఇది చాలా ఏళ్లుగా పెండింగ్‌లో ఉంది. కొత్త ఫామిలీ మెంబర్స్‌ని కూడా ఈ సిస్టంలోకి తీసుకొచ్చి, వాళ్లకు కూడా సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుంది. అదే విధంగా కొత్త రేషన్ కార్డుల ప్రక్రియ కూడా కొంత సిస్టమాటిగ్గా, కొంత మెటిక్యులస్‌గా చేయాలనే ఉద్దేశంతో మేము ముందుకుపోతున్నాం. ఏప్రిల్ నెలలో కొత్త మెంబర్స్‌కి, కొత్త రేషన్ కార్డులను ఐడెంటిఫై చేశారో, వారందరికీ కూడా సన్నబియ్యం ఇవ్వబడుతుంది. మీకు ఫిజికల్‌గా కొత్త రేషన్ కార్డు చేరకపోయినా, మీ పేరు beneficiaries list లో ఉంటే మీకు తప్పనిసరిగా ఆ రేషన్ వస్తుంది. అదే విధంగా మీరు రాష్ట్రంలో ఎక్కడ ఉన్నా సరే, ఉదాహరణకి మీకు సిరిపూర్ కాగజ్‌నగర్‌లో మీ కార్డు ఉండి, మీరు హైదరాబాద్‌లో ఉన్నట్లయితే, ఇక్కడ మీరు రేషన్ తీసుకునే విధంగా మేము ఫెసిలిటీ క్రియేట్ చేస్తున్నామని మనవి చేస్తున్నాను.

1.00 మ. Hon'ble Speaker Sir, I want to come on record and say that it is an independent India. ఈ విధంగా ఫుడ్ సెక్యూరిటీ అందరికీ ఆహార భద్రత కల్పించడం 84 శాతం జనాభాకి కడుపునిండా మంచి క్వాలిటీ ఫుడ్‌గ్రెయిన్స్ ఇవ్వడం తెలంగాణ రాష్ట్రంలో మొదలుపెడుతున్న విషయాన్ని హర్షించాలని మనవి చేస్తున్నాను.

అదే విధంగా రేషన్ డీలర్లకు సంబంధించిన విషయానికి వస్తే ఈ మధ్యకాలంలో వీరికి కమీషన్‌ను పెంచడం జరిగింది. We are looking at ways and measures to improve the life of the Ration Dealers without the significant burden on the Government. వీరు రేషన్ సరుకులతోపాటు ఇతర సరుకులను అమ్ముకునే సదుపాయాన్ని కూడా కల్పించబోతున్నాము. నేను మరొక పెద్ద పాలసీ డెసిషన్‌ను కూడా అనౌన్స్ చేయబోతున్నాను. నాకు ఈ విషయం ఎందుకు గుర్తొచ్చిందంటే డా.హరీష్‌గారు ఈ అంశాన్ని లేవనెత్తారు. అతిత్వరలో రైస్‌తోపాటు ఇతర నిత్యావసర వస్తువులు మొదలుపెట్టే ప్రక్రియను ప్రారంభించబోతున్నామని కూడా మనవి చేస్తున్నాను. ఆ విషయంలో కూడా మీరు ఏమన్నా సలహాలు ఇవ్వదలుచుకుంటే తప్పనిసరిగా ఇవ్వండి. Definitely, we will take it and whatever best we can, we will do.

మీరు ఇరిగేషన్ బడ్జెట్ గురించి మాట్లాడినది వాస్తవం. ఇరిగేషన్ శాఖకు బడ్జెట్ రూ. 23,300 కోట్లలో గత ప్రభుత్వం చేసిన అప్పుల్లో వడ్డీ, అసలు కలిపి ఎక్కువ భాగం పోతున్న విషయం మాత్రం వాస్తవం. ఇది చాలా దురదృష్టకరం, ఎందుకు ఎలా జరిగిందన్న విషయానికి వాళ్లే జవాబు చెప్పాలి. Normally, Infrastructure projectsకి Irrigation projectsకి long gestation... Infrastructure projectsకి ప్రభుత్వాలు soft loans with no interest, long term loans అంటే 2 శాతం లేదా 5 శాతం ఇంట్రస్ట్ 30 ఏళ్లు కట్టేవిధంగా లోన్స్ తీసుకుంటాయి. గత ప్రభుత్వంలో షార్ట్ టర్మ్ లోన్స్ హై ఇంట్రస్ట్ లోన్స్ తీసుకునేసరికి ప్రాజెక్టులేమో పూర్తి కాలేదు. వాస్తవానికి ayacut జనరేట్ కాలేదు. గానీ ఆర్థిక భారం రాష్ట్రం మీద పడింది. ప్రతి సంవత్సరం ఇరిగేషన్ లోన్స్‌కే సుమారు రూ. 13 నుండి 15 వేల కోట్లు interest component along with principal amount కట్టవలసి వస్తుంది. ఇది మాకు వారసత్వంగా వచ్చిందన్న విషయం కూడా మనవి చేస్తున్నాను.

ప్రాజెక్టుల విషయంలో కొంత వివక్ష జరుగుతుందన్న అనుమానాన్ని వ్యక్తం చేసారు. I will finish it off. Otherwise, it will be late. పెద్దమనషులు వచ్చినప్పుడు దానికి మరలా జవాబు చెబుతాను. ప్రాజెక్టుల విషయంలో ఎటువంటి వివక్ష ఉండదు. మేము కొన్ని categorization of projects చేశాము. ఏ ప్రాజెక్టులైతే తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు షార్ట్ టైమ్‌లో బాగయ్యే వాటిని Category-A లో పెట్టుకుంటాము. దాని తరువాత Category-B లో పెట్టుకొని ముందుకు పోతాము. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు ఇచ్చే ప్రాజెక్టులకు, ఆ కేటగిరీ మేరకే ప్రయారిటీ ఇచ్చి ముందుకు పోతున్నావు. శాసన సభ్యులు మీ, మీ నియోజకవర్గాలలో అటువంటి ప్రాజెక్టులను మా దృష్టికి తీసుకొస్తే వాటికి తప్పనిసరిగా ప్రయారిటీ ఇచ్చి మార్పులు, చేర్పులు చేయాలంటే తప్పనిసరిగా చేస్తామనే హామీనిస్తున్నాను.

దేవాదుల ప్రాజెక్టు పంపింగ్ స్టేషన్ 3 గురించి అడిగినదానికి సమాధానంగా, ఎంతో ప్రోగ్రెస్ ఉన్న ప్రాజెక్టు నిజానికి గత పది సంవత్సరాల నుండి కొంత నిర్లక్షానికి గురై పంపింగ్ స్టేషన్ 3 కూడా పూర్తి కాలేదు. Relentlessly trying.. ఆ పంపింగ్ స్టేషన్ ఈరోజు లేదా రేపన్నా ఆన్ చేయబోతున్న విషయాన్ని మీకు మనవి చేస్తున్నాను.

అదేవిధంగా SLBC Tunnel .. it is a very unfortunate and sad accident Sir. మేము ప్రపంచంలోనే ఈ టన్నెల్, టన్నెల్ యాక్సిడెంట్ ఎక్స్‌పర్ట్స్, దేశ విదేశాల నుండి ఫామ్ చేసి యాక్సిడెంట్ అయిన మూడు గంటలకు నేను అక్కడికి చేరుకున్నాను. అక్కడే ఉండి rescue and relief operations కూడా relentlessly మానిటర్ చేస్తున్నాము. ముఖ్యమంత్రిగారు, ఇతర మంత్రులు అక్కడికి వచ్చి ఆపరేషన్స్ సూపర్‌వైజ్ చేయడం జరిగింది. దురదృష్టవశాత్తు ఈరోజు వరకు మనకు రెండు శవాలే దొరికాయి, rescue and relief operations are going on. మొన్న ముఖ్యమంత్రి గారి లెవెల్లో ఆ Tunnel accident, rescue and relief operations, the way forward కూడా ఆలోచన చేయడం జరిగింది. మేము మీ ద్వారా యావత్ తెలంగాణ ప్రజలకు తెలియజేసేదేమంటే ఇది మాకు టెంపరరీ సెట్ బ్యాక్ మాత్రమేనని, ఎస్ఎల్‌బీసీ పనులు పూర్తి చేయడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని మనవి చేస్తున్నాను. ప్రాణాలు కోల్పోయిన ప్రతి ఒక్కరికీ రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నామని తెలియజేస్తున్నాను.

ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టుకు సంబంధించిన ప్రశ్నకు సమాధానంగా ఈ ప్రాజెక్టు మా మేనిఫెస్టోలో ఉంది. We are committed to start the work as early as possible. దానిని కొంత Financial, Technical and Commercial analysis చేయిస్తున్నాము.

తుమ్మడిహట్టి దగ్గర బ్యారేజ్‌కు ఏ విధంగా వెళ్లాలని అడిగిన ప్రశ్నకు సమాధానంగా గతంలో పని చేసిన వాళ్లనే ఎంగేజ్ చేసి ముందుకు పోతున్నాము. We are committed to it. తుమ్మడిహట్టి దగ్గర ఈ ప్రాణహిత -చేవెళ్ల ప్రాజెక్టు పనులు కూడా అతి త్వరలో మొదలుపెడతామని మనవి చేస్తున్నాను.

మీరు చెప్పిన విధంగా విజిలెన్స్ రిపోర్టు వచ్చింది. NDSA report స్వయంగా ముఖ్యమంత్రిగారు, నేను పోయినసారి ఢిల్లీకి వెళ్లి కేంద్ర జల వనరుల మంత్రి సి.ఆర్. పాటిల్‌గారితో కలిసి NDSA రిపోర్టును తొందరగా ఇవ్వమని కోరడం జరిగింది. దీనిలో చాలా స్పష్టంగా Vigilance report or NDSA report గానీ, design and construction లో గానీ, operation లో maintenance లో లోపాలున్నాయని స్పష్టంగా తెలియజేయడం జరిగింది. ఎంత సీరియస్ ల్యాప్స్ జరిగాయంటే నిపుణులైన National Dam Safety experts చెప్పిన విషయం ప్రకారం బ్యారేజ్ డీపీఆర్‌లో secant pile foundation లో వాడుతున్నామని డీపీఆర్‌లో ఉంది. నిజానికి బ్యారేజీని కట్టింది secant pile foundation technology తో వాళ్లు కట్టారు. మరి ఆ soil లో secant pile foundation technology నిలబడుతుందో లేదో అనే అనుమానం కుడా ఉంది. ఆ విషయంలో NDSA రిపోర్టు వచ్చిన తరువాత way forward ఏవిధంగా ముందుకు వెళ్లాలో చూసి ముందుకెళ్తామని నేను మనవి చేస్తున్నాను.

అదేవిధంగా జుడీషియల్ కమిషన్ కూడా ఒక రిటైర్ సుప్రీంకోర్టు జడ్జీ, భారతదేశానికి మొదటి మాజీ లోక్‌పాల్, వారితో జుడీషియల్ కమిషన్ ఎన్‌క్వైరీ వేసినది కూడా తుది దశకు వచ్చింది. తప్పనిసరిగా జుడీషియల్ కమిషన్‌లో వారు ఎవరిని తప్పు పడతారో వారి మీద ప్రభుత్వం తప్పనిసరిగా చర్యలు తీసుకుంటుందని నేను మనవి చేస్తున్నాను.

అదేవిధంగా డా.హరీష్ గారు అడిగినదానికి సమాధానంగా, మీ ఫాదర్ పేరు మీద ఉన్న పి.పి.రావు ప్రాజెక్టు, కొమరం భీమ్ ప్రాజెక్టు, చనాక-కొరాట ప్రాజెక్టు, జగన్నాధపురం ప్రాజెక్టు గానీ వీటన్నింటిని హై ప్రయారిటీలో తీసుకొని తప్పనిసరిగా పూర్తి చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఆది శ్రీనివాస్ (గవర్నమెంట్ విప్):- ధన్యవాదాలు అధ్యక్షా, ఇంతకు ముందు సభలో జరిగినటువంటి అంశాన్ని మీ దృష్టికి తీసుకురావడం కోసం మీ అనుమతి కోరడం జరిగింది. ప్యానల్ స్పీకర్ గారు సభ నడుపుతున్న సందర్భంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గారికి మాట్లాడే అవకాశం ఇచ్చారు. వారు

ఉద్దేశపూర్వకంగా, సభను తప్పు దోవ పట్టించే విధంగా, ప్రజలకు తప్పుడు సమాచారాన్ని ఇచ్చేటటువంటి వాదన/ డ్రామా చేసిన సందర్భంగా పదే పదే సబ్జెక్ట్ మాట్లాడమని ప్యానల్ స్పీకర్ గారు చెప్పినప్పటికీ కూడా సభలో తమ నిరసనను తెలిపే అవకాశం ఉన్నప్పటికీ కూడా ఆ సమయంలో కేటీఆర్.., నేను ఈ సందర్భంగా ఒకటి అడుగుతున్నాను. సభలో ఫ్లోర్ లీడర్ గానీ, ప్రతిపక్షనాయకుడు గానీ మంత్రులు లేస్తే మీరు అవకాశం ఇస్తారు. పదే పదే ఛైర్ పైన ఒత్తిడి చేసి మాట్లాడే అవకాశం తీసుకున్న తరువాత సభను గందరగోళానికి దారి తీసిన సందర్భంలో సభలో తమ నిరసనను తెలిపే అవకాశం ఉన్నప్పటికీ కావాలని లాబీలోకి వెళ్లి షో చేశారు.

1.10 మ. సభ నడుస్తున్నప్పుడు, స్పీకర్ గారి అనుమతి..., స్పీకర్ గారి ఆర్డరుంది అధ్యక్షా. సభ నడుస్తున్నప్పుడు, లాబీల్లో ఫోటోలు వీడియోలు తీయడం నిషేధం. అయినా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాళ్ళ స్టాఫ్ లాబీల్లో ఎమ్మెల్యే ఎంట్రీ పాయింట్ దగ్గర ఫోటోలు, వీడియోలు తీశారు. తక్షణమే వారిపైన చర్యలు తీసుకోవాలని నేను ఈ సందర్భంగా కోరుతూ, బీఆర్ఎస్ సభ్యులు, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సభ్యులకు సంబంధించి, సిబ్బంది మార్షల్స్‌పైన దౌర్జన్యం చేసి, ఫోటోలు వీడియోలు తీశారు, వారిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. ఇది మంచి సాంప్రదాయం కాదని చెప్పే ప్రయత్నం చేస్తున్నాను. వారు సభలో నినాదాలు చేస్తూ, ఒకవైపు సభ నడుస్తోంది. ఒకవైపు సభ నడుస్తుంటే, వీళ్ళు వెళ్ళి.., అది కూడా ఈరోజు 'ది ఎస్టేట్' అనే గ్రూపులో పోస్టు చేశారు. వీరికి సంబంధించిన ఫోటోలు వీడియోలు ప్రభుత్వాన్ని విమర్శించే విధంగా మాట్లాడిన మాటలు.., అంటే సభలో అవకాశం ఇచ్చినప్పుడు కూడా ఈ విధంగా చేయడమనేది సరైనది కాదు.

ఒక అంశాన్ని నేను ఈ సందర్భంగా చెబుతున్నాను. పదే పదే, పదే పదే ఛైర్‌ను ఒత్తిడి చేయడమూ.., ముఖ్యమంత్రి గారంటే లెక్కలేదు, ఈరోజు ఉపముఖ్యమంత్రి గారిపైన కూడా వ్యక్తిగతంగా వారిని ఇబ్బంది పెట్టే విధంగా మాట్లాడిన మాటలు..,

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

[23] ***

మిస్టర్ స్పీకర్:- ఆది శ్రీనివాస్ గారూ...,

శ్రీ ఆది శ్రీనివాస్:- ఒక్కటే నిమిషం సార్, అయిపోవచ్చింది. ఒక ఐడియా జీవితాన్ని మార్చేస్తుందని..., అలాంటిదే [24] *** అధ్యక్షా, ఢిల్లీలో ప్రభుత్వమే మారిపోయింది అధ్యక్షా.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు.)

వీళ్ళా అధ్యక్షా, మా గురించి మాట్లాడేది...? మా సీఎం గారి గురించి, మా డెప్యూటీ సీఎం గారి గురించి, స్పీకర్ ఛైర్ అంటే లెక్క లేకుండా.., ఈ రోజు అవినీతి, అక్రమాలు చేసింది మీరు, అందుకే తెలంగాణ ప్రజలు మిమ్మల్ని అక్కడ కూర్చోపెట్టారు. మీ ఒక్క [25] *** వల్ల ఢిల్లీలో ప్రభుత్వమే పోయింది అధ్యక్షా. వీళ్ళా? ఈరోజు మాట్లాడేది? అంటున్నాను. ఈ విధానం సరైనది కాదు. ఈ రోజు ఈ సభలో గొడవకు కారణం వారే అధ్యక్షా. వారు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి గారు మాట్లాడేటప్పుడు అనవసరంగా మైక్ తీసుకొని, ఈ ప్రభుత్వంపై ఆడిపోసుకునే మాటలు మాట్లాడింది, వారు అధ్యక్షా. మా డిప్యూటీ సీఎం గారు ఆరోజు ప్రతిపక్ష నాయకుడుగా ఉంటే ఓర్వలేరు. ఈ రోజు ఉపముఖ్యమంత్రిగా ఉంటే కూడా వారిపైన, వారిని వ్యక్తిగతంగా వారి ఇమేజ్‌ని దెబ్బతీసే విధంగా మాట్లాడడం ఎంత వరకు సబబు అధ్యక్షా? వారు ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడమని చెబితే, వాళ్ళంటారు, ఒళ్ళు బలిసి అని మాట్లాడారు మమ్మల్ని అనంటారు. ఆవిధంగా ఎందుకు మీదేసుకుంటున్నారు? అధ్యక్షా. క్షమాపణ చెప్పమని చెప్పినా అధ్యక్షా.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- సాంబశివరావు గారూ...,

శ్రీ కూనంనేని సాంబశివరావు:- Thank you Sir, అధ్యక్షా,

మిస్టర్ స్పీకర్:- మీరు లేరు కదా సార్,

(ఈ సందర్భంలో బీఆర్ఎస్ సభ్యులు వారికి మైకు ఇవ్వాలని సభలోఆందోళన కొనసాగించారు)

23***Expunged as ordered by the Chair
24***Expunged as ordered by the Chair
25***Expunged as ordered by the Chair

శ్రీ కె. తారక రామారావు:- స్పీకర్ సార్, డెప్యూటీ చీఫ్ మినిస్టర్ పెద్దలు భట్టివిక్రమార్క గారితో నేను 2009 నుంచి కలిసి పని చేస్తున్నాను. 2009లో వారు డెప్యూటీ స్పీకర్‌గా ఉన్నారు, నేను మొట్టమొదటిసారిగా శాసనసభ్యునిగా ఇక్కడికి వచ్చాను. గత 16 సంవత్సరాలుగా వారు హౌస్‌లో ఉన్నారు, నేను హౌస్‌లో ఉన్నాను. వారితో నాకు ఫ్రెండ్‌షిప్ ఉంది. వారంటే గౌరవం ఉంది. ఒక పెద్దన్నలాగా వారిని గౌరవిస్తాం. మిమ్మల్ని కూడా కోరుతున్నాను, you have to come to our rescue. ఇప్పుడు ఆది శ్రీనివాస్ గారు లేచి ఎన్ని చదివారు సార్? అలా చదవవచ్చా? ఇది పార్లమెంటరీ ప్రొసీజరా? ఇవన్నీ పార్లమెంటరీ మాటలా? నేను అనలేనా అధ్యక్షా? [26] *** నేను ఇంకొక మాట చెబుతున్నాను. దయచేసి మీరు మా రెస్క్యూకి రావాలి. నేను వారిని ఏమీ అనలేదు. జడ్చర్ల శాసనసభ్యులు అనిరుథ్‌రెడ్డి గారు 30 శాతం కమీషన్ అనే మాట అన్నారు. దాని మీద చర్య తీసుకోమని నేను రెవెన్యూ మినిస్టర్‌గారిని అడిగాను. 20 శాతం కమీషన్ అని సెక్రటేరియట్లో కాంట్రాక్టర్లు ధర్నాలు చేస్తున్నారు, దాని మీద చర్యలు తీసుకోమని అన్నాను. నేను అనవచ్చు కదా, [27] ***

(బీఆర్‌ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ కూనంనేని సాంబశివరావు(కొత్తగూడెం):- మీరంతా కూర్చుంటే నేను మాట్లాడుతాను సార్. అధ్యక్షా, ఈరోజు ఈ సభ జరుగుతున్నటువంటి తీరు చాలా దురదృష్టకరంగా ఉంది. ఈరోజు వీధుల్లో కూర్చుని, వీధి పోరాటాల్లాగా ఇలా మాట్లాడడం న్యాయంగా లేదు. ఎవరైనా సరే ఇలా మాట్లాడకూడదు. వ్యక్తిగతంగా ఎవరైనా హర్ట్ చేస్తే, ఎమ్మెల్యేలైనా, మంత్రులైనా, ముఖ్యమంత్రైనా, వ్యక్తిగతంగా మానసికంగా..

మిస్టర్ స్పీకర్:- గౌరవ సభ్యులు కేటీఆర్ గారి వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తున్నాం.

శ్రీ కూనంనేని సాంబశివ రావు:- మనకు బయట రాజకీయ వేదికలు చాలా ఉంటాయి సార్. రాజకీయ వేదికల పైన మాట్లాడవచ్చు. రాజకీయ వేదికలపై మాట్లాడుకునే భాష.

(బీఆర్‌ఎస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ఆది శ్రీనివాస్ మాట్లాడిన మాటలను పరిశీలించి ఏమైనా తప్పుగా ఉంటే రికార్డుల నుంచి తొలగిస్తాను.

1.20 మ. **శ్రీ కూనంనేని సాంబశివ రావు :-** ఎందువల్లంటే ఈ అసెంబ్లీలో దాదాపు నాలుగున్నర కోట్ల మంది ప్రజల భవిష్యత్తు గురించి మంచి చర్చ జరుగుతుందని, మంచి నిర్ణయాలు జరుగుతాయని ప్రజలందరూ మన వైపు ఎదురుచూస్తుంటారు. కానీ దురదృష్టం ఏమిటంటే మనం ఒక స్థాయిలో ఉన్న వాళ్ళము. ఎంతైనా కోపం, ఆవేశం ఉండవచ్చు, ఎంతైనా బాధ ఉండవచ్చు కానీ పరిధి దాటకూడదు. పార్లమెంటరీ సాంప్రదాయాలుంటాయి, అసెంబ్లీ సాంప్రదాయాలుంటాయి, వాటిని దాటి మాట్లాడినప్పుడు ఇటువంటి ప్రాబ్లమ్స్ వస్తుంటాయి. అందులో అద్దాల మేడలో కూర్చొని రాయివేస్తే మళ్ళీ ఆ అద్దాల మేడ పగిలిపోతుంది. అది వీరైనా, వారైనా సరే. ముందు ఒక వ్యక్తిని మానసికంగా పర్సెంటేజ్‌లని అటువంటి మాటలు అనకూడదు అధ్యక్షా.

(ప్రతిపక్ష బీఆర్‌ఎస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

వారన్న తప్పే, మీరన్న తప్పే, ఇది మీరన్నారు. సార్, కేటీఆర్ గారు, నేను అనేది దయచేసి వినండి. ఎవరైనా సరే, ఇది ఒకరిని బట్టి ఒకరు నేర్చుకుంటున్నారు. మీరొక మాట అంటున్నారు, వాళ్ళొక మాట అంటున్నారు. నేను ఇద్దరికి చెబుతున్నాను. ఈరోజు సభలో జరిగిన పరిణామం గురించి నేను మాట్లాడుతున్నాను. జనరల్‌గా భట్టి గారు ఎప్పుడూ కూడా he doesn't lose his temper Sir. మీరొక 30 పర్సెంట్ అంటే వాళ్ళు కూడా ఒకటి అంటారు. ఏమి ఉపయోగం చెప్పండి. మీరొక పర్సెంటేజ్ అంటారు, వాళ్ళు ఇంకొకటి అంటారు.

(ప్రతిపక్ష బీఆర్‌ఎస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

సార్ నేను అనేది ఒకటే, ధర్నాలు చాలా అవుతాయండి, ఇవన్నీ ఇక్కడ మాట్లాడుకునేవి కాదు. మీరు అట్లా అనుకుంటే ఇంకా సభ ఎందుకండి? సభలో మాట్లాడుకునే పద్ధతులు వేరే ఉంటాయి. బయట మాట్లాడుకునే విధంగా మాట్లాడకూడదు. దయచేసి నేను as a well-wisher of

26***Expunged as ordered by the Chair
27***Expunged as ordered by the Chair

both the sides, I want to advise both the sides to be under control, ఎందుకంటే ఇది ఇలా పోతుంటే, ఎవరికైనా సరే బాధకరం, ఇబ్బంది ఉంటుంది. దయచేసి ఇక్కడ నుంచి ఫుల్‌స్టాఫ్ పెట్టి మంచిగా మాట్లాడుకుందాం, సబ్జెక్ట్ మాటాడుకుందాం. బీఆర్ఎస్ వేదికలున్నప్పుడు ఎన్నైనా అనండి, వారి వేదిక ఉన్నప్పుడు వారంటారు. మేము ఉన్నప్పుడు ఇద్దరిని అనవచ్చు. అవి బయట అనుకుందాం. ఇక్కడికి వచ్చే సరికి ఎజెండా ఉంటుంది, టైం ఉంటుంది, ఆ టైం పరిధిలో మాట్లాడాలి, టైం దాటిపోతుంటే అసలు సబ్జెక్ట్ వెళ్ళిపోతుంది. ఎటో వెళ్ళిపోతుంది. తప్పుడు సంకేతాల పోతాయి. Don't think that I am taking any side. Just as a neutral person, I want to advise both the sides.

అధ్యక్షా, సబ్జెక్ట్ కొనసాగిస్తాను. ముందుగా హోమ్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి మాట్లాడదామని అనుకుంటున్నాను. ఈ హోమ్ శాఖా చాలా కీలకమైనది. రాష్ట్రాన్ని గానీ, దేశాన్ని గానీ అంతర్గతంగా శాంతి భద్రతల సమస్య పైన వారు చాలా క్రియాశీల పాత్ర, నిర్మాణాత్మక పాత్ర వహించి ప్రజల్లో మంచి పేరు సంపాదించుకోవాల్సిన పోలీస్ డిపార్ట్‌మెంట్‌ను కోరుకుంటాము. మనం సినిమాల్లో చూస్తుంటాము. ప్రజల్లో బాగా పేరు సంపాదించుకునే హీరోయిక్ పర్సనాలిటీ ఉన్న ఆఫీసర్లను చూస్తుంటాము. పొల్టికల్‌గా పొల్టికల్ లీడర్స్‌తోనో లేకపోతే మాఫియాలతోనో కొలీడ్ అయ్యి వేరే పద్ధతిలో ఉన్న వారిని కూడా చూస్తుంటాము.

ఇక్కడ మన పోలీస్ వ్యవస్థ బ్రిటీష్ వాళ్ళు మనకు ప్రసాదించిన సిస్టం. ఐపిసి పేరు మార్చవచ్చు. దానికి మన సంస్కృతి పదం, హిందీ పదం కలిసి వచ్చేటట్లుగా Bharatiya Nyaya Samhita (BNS) అని పేర్లు పెట్టారు. కానీ లోతుల్లోకి వెళ్ళి సిస్టంని మార్చలేదు. ఈనాటికి కూడా పోలీస్ అంటే భయం లేకుండా, నిర్భయంగా, సామాన్యుడు పోలీస్ స్టేషన్‌కు వెళ్ళి కంప్లైంట్ ఇచ్చే పరిస్థితి లేదంటే ఆ పోలీస్ వ్యవస్థ ఫ్రెండ్లీ వ్యవస్థ కాదనేది నా అభిప్రాయం.

ఒక సామాన్యుడు, ఒక పేదవాడు, ఒక దళితుడో, ఒక గిరిజనుడో లేకపోతే ఒక అనాధో, ఒక మహిళో వెళ్ళి ధైర్యంగా పోలీస్ స్టేషన్‌కి వెళ్ళి కూర్చోని ఎస్ఐ సమక్షంలో నా బాధ ఇది అని చెప్పుకునే పరిస్థితి లేదు. అది రావాలి, మారాలి, మారడానికి అవసరమైన తగు సంస్కరణ ఏంటో చూడాల్సిన అవసరం మన హోమ్ డిపార్ట్‌మెంట్ మీద ఉందని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

మధ్యలో అసలేమి ప్రయత్నాలు చేయలేదని కాదు, కొన్ని ప్రయత్నాలు చేస్తున్నారు కానీ, అవి చాలడం లేదు, ఆ ప్రయత్నాలు ప్రయత్నాల వరకే ఉంటున్నాయి, ఆచరణలోకి వచ్చే సరికి పోలీసింగ్ అనేది సామాన్యుడిది కాదు అనేది అర్థమయ్యింది. No common man feels that policing and police system will be helpful to him. వాళ్ళు బాధలో ఉన్నప్పుడు ఇది హెల్ప్ చేస్తుందని nobody will repose his faith in the system at all. దీన్ని ఎట్లా మార్చాలో వాళ్ళు మార్చుకోవాల్సిన అవసరం ఉంటుంది.

అదేవిధంగా, a person whose mind is not free, he may be in chains and not a free man. ఆయనికి సంకెళ్ళు లేకపోయినా సరే ఎవరి మనస్సైతే స్వేచ్ఛగా ఉండదో అతను ఒక బానిస లాంటి వాడే, స్వేచ్ఛా జీవి కాదు అని అంబేద్కర్ చెబుతారు. Article 19(1) of the Constitution guarantees Fundamental Right to Freedom of Speech and Expression to all the citizens, అంటే Freedom of Speech and Expression ఆర్టికల్-19 ప్రసాదించింది. మావో సేటుంగ్ అంటారు. సరే భావాలు వైనా సరే, ఏ భావాలు వికసించని.. అని మావో సేటుంగ్ అంటారు. ఇవాళ భావాన్ని వ్యక్తం చేసే అవకాశం, అదృష్టం లేదు. ఫ్రీగా మాట్లాడే అదృష్టం, అవకాశం లేదు. ఇది ఏలా జరుగుతుందో, ఎందుకు జరుగుతుందో ఆ స్థితికి మనం ఎప్పుడు తీసుకెళ్తామో ఆలోచన చేయాల్సిన అవసరమున్నది. అర్ధరాత్రి ఆడపిల్ల రోడ్ల పైన ధైర్యంగా తిరిగిన రోజే నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్టు అని మహాత్మా గాంధీ గారు చెప్పారు. అది లేదు. నేరస్థుల వల్ల కానివ్వండి, నేరస్థులను నియంత్రించాల్సిన పోలీస్ వైఫల్యం కానివ్వండి, I am not confining to this Government or the Police Department, I am referring to the inception of this police system itself. అందుకని దీని గురించి ఆలోచన చేసుకోవాల్సిన అవసరమున్నది.

మనం ప్రపంచంలో ఫ్రెండ్లీ పోలీస్ ఎక్కడెక్కడ ఉందని ఒక సారి ఆలోచన చేస్తే నేను చదివిన దాని ప్రకారంగా Scandinavian Countries ఎడ్యుకేషన్ కూడా అక్కడే ఉంది. Denmark, Netherland, Sweden, Iceland, New Zealand, ఇటువంటి దేశాల్లో ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉంటుంది. అందులో మంచి ఏమైనా ఉంటే స్టడీ చేద్దాం. ఆ విధంగా ఫ్రెండ్లీ పోలీస్ ద్వారా ఈ వ్యవస్థలో పోలీస్ అంటే ఒక నమ్మకం, విశ్వాసం ఉండే విధంగా ప్రయత్నం చేయాలి.

పోలీస్ వ్యవస్థలో ఇంటర్నల్‌గా కూడా ఒక బానిసత్వం ఉంటుంది. ఆర్డిజన్లు ఉంటారు. క్రింద ఉన్న పోలీసులు పెద్ద వాళ్ళకు బానిసలుగా పని చేయాలి. ఆ పెద్ద వాళ్ళు ఆ పెద్ద వాళ్ళకు పని చేయాలి. ఆ పెద్ద వాళ్ళు ఇంకెవరికో బానిసలుగా పని చేయాలి. వాళ్ళందరూ కలిసి రాజకీయ నాయకులకి, మంత్రులకి, ముఖ్యమంత్రులకి చేయాలి. వాళ్ళు డ్యూటిని డ్యూటీగా చేయడం లేదు. ఇంకెక్కడో పని చేసే పరిస్థితి వస్తుంది. ఆ సిస్టం తీసేయాలి. Auxiliary Promotions అంటారు. Auxiliary Promotions అంటే ఏంటి అధ్యక్షా? అడ్డగోలుగా చంపడానికి Auxiliary Promotions ఇస్తారా? ఎన్‌కౌంటర్ పేరుతో అడ్డగోలుగా చంపితే ఆయన్ను హీరో అని చెప్పి ఐపిఎస్‌కి కన్ఫర్ చేస్తారు. లేకపోతే ఇంకా ఎక్కడో స్థాయి ఇస్తారు. మరి పోలీసులకు న్యాయబద్ధంగా పని చేయాలనే ఆలోచన ఎలా వస్తుంది? ఎలా ప్రభుత్వం మెప్పు పొందాలి, ఏ విధంగా అడ్డగోలు పని చేయాలనే ఆలోచన వస్తుంది. ఇవన్నీ రావాలంటే సిస్టం మారాలి. ఆ విధంగా మారని వ్యవస్థ ఉంటే చాలా ఇబ్బందిగా ఉంటుంది. దాన్ని మార్చడానికి ఏమి చేస్తారో ఈ రోజు జరిగే డిస్కషన్స్ ఎన్నో జరగాలి. వ్యవస్థను మార్చాడానికి ప్రయత్నం చేయాల్సిన అవసరమున్నదని చెప్పి మీ ద్వారా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా, జైళ్ళల్లో ఉన్న వాళ్ళని బయటకు రానివ్వరు. జైళ్ళలో కనీస సౌకర్యాలు తక్కువగానే ఉంటాయి. వాళ్ళు మాట్లాడలేరు, ధైర్యం చేయలేరు. వాళ్ళు అప్పటికే నేరస్థులు, మళ్ళీ గొడవ జరిగితే, ఇంకేమి కేసులు పెడ్తారో, బయటకు రారేమో అని భయం ఉంటుంది. మేము కూడా చాలా సార్లు జైలుకు వెళ్ళాము. నెల, రెండునెలలు ఉన్నాము. అప్పుడప్పుడు మేము ఆందోళన చేసేవాళ్ళము. కానీ యావజ్జీవ శిక్షపడిన వాళ్ళు ఏమి చేయగలుగుతారు. అప్పటికే మానసికంగా వాళ్ళది సగం జీవితం అయిపోయి ఉంటుంది. అటువంటి వాళ్ళకి కనీసం సత్‌ప్రవర్తన కలిగిన వాళ్ళని బయటకు రాకుండా ఏదో ఒకటి అడ్డం వేసే పరిస్థితి ఉన్నది. ఇంతకు ముందు, గవర్నర్లో, ముఖ్యమంత్రులో సత్‌ప్రవర్తన కలిగిన వారు బయటకి తీసుకువచ్చే విధంగా చేసే అవకాశం ఉండేది. ఇప్పుడైతే ఏదో పేరుతో లేటు అవుతుంది. దానికి నేను I don't find fault with this Government/ Chief Minister or somebody who is taking care of this Department.

1.30 మ. పోలీసు వాళ్లు వద్దు బయటకు రావద్దు, ముఖ్యమంత్రిగారు, మంత్రులు కూడా వారి మాటలే వింటున్నారు. ఇది మారాలి. ముఖ్యమంత్రిగారైనా, మంత్రులైనా సరే పోలీసు విధానం ఎలా ఉండాలి అని చెప్పగలిగే పరిస్థితి ఉండాలి. ఈ మధ్య ఒకతను నా దగ్గరకు వచ్చారు. అతనిది నాగార్జున అనే పేరు ఏదో ఉంది. అతను ఇతర దేశాలలో చదువుకోవడానికి వెళ్లి అక్కడ, at the spur of moment, he was involved in a murder case and suffered an imprisonment for 14 years. Legally he got a bail order and also a release order, but he is not being allowed to come out. ఆ విధంగా ఉంటే నేరస్తుడు మరింత నేరాలకు పాల్పడుతాడు తప్ప సత్‌ప్రవర్తనకు అవకాశం ఉండదు. అతనిపేరు మిస్టర్ నాగరాజు నల్లూరి, నాకు ఆంధ్రప్రదేశ్ నుంచి రెకమెండ్ చేశారు. వాళ్లు సంగారెడ్డిలో ఉంటారు. ఈ విధంగా ఈ సిస్టమ్‌ను మార్చడానికి మరింతగా కృషిచేయాలని మీ ద్వారా ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని నేను కోరుతూ కొన్ని అంశాలకు సంబంధించి చెబుతాను. Defend of Police systemలో కూడా మార్పు రావాలి. వాళ్లకు షిఫ్ట్ సిస్టమ్ ఉండాలి. పోలీసులకు షిఫ్ట్ సిస్టమ్ లేకపోవడం వల్ల వాళ్లకున్న ఎఫిసియన్సీ, కెపాసిటీ, కేపబిలిటీస్ అన్ని కోల్పోతున్నారు. అదొక యాంత్రికలోకం, పోలీసు ఉద్యోగం అంటే ముందు క్రేజ్ ఉండేది. ఆ తర్వాత ఈ వ్యవస్థలో వాళ్లకు కూడా బానిసల్లాగా ఉన్న పరిస్థితి. వాళ్లకు షిఫ్ట్ సిస్టమ్ అవకాశం ఉంటే చూడాల్సిన అవసరం ఉన్నది. అలాగే ట్రాఫిక్ పోలీసులను తీసుకుందాము. ట్రాఫిక్ పోలీసులు గంటల తరబడి

నిలబడాలి. తమిళనాడు రాష్ట్రంలో వాళ్లకు టైమింగ్స్ ఉంటాయి. కూర్చోవడానికి కూడా సిస్టమ్ ఉంటుంది. గత సమావేశాల సందర్భంగా సభలో నేను ఆ అంశాన్ని లేవనెత్తితే ముఖ్యమంత్రిగారు దానిపైన మంచి ఆలోచన చేస్తామని చెప్పడం జరిగింది. పోలీసులకు సంబంధించిన రిఫార్మ్‌రావాల్సిన అవసరం ఉంది.

తెలంగాణ ఉద్యమకారులపైన కేసులు ఇప్పటికీ ఉన్నాయి. వాటిని ఎత్తివేయాలని కోరుతున్నాను. పోడు భూములు సంబంధించిన వాళ్లపైన కేసులు ఇప్పటికి కూడా ఉన్నాయి. వాటిని కూడా ఎత్తివేయాలని కోరుతున్నాను. అదేవిధంగా మల్టీజోన్ సిస్టమ్ వల్ల వరంగల్‌లో 1989,1991,1995 వాళ్లందరికి ప్రమోషన్లు ఆలస్యమవుతున్నాయని వాళ్లందరూ అప్రోచ్ అయ్యారు. అది కూడా సరిచేయాల్సిన అవసరం ఉందని నేను కోరుతున్నాను. అలాగే ఇక్కడ లా అండ్ ఆర్డర్‌కి సంబంధించి ఇంకా విపరీతమైన నేరాలు ఎందుకు జరుగుతున్నాయి, why it is being deteriorated day by day and why so many Law and Order problems are arising? All such things are to be thoroughly probed. దానికి సంబంధించి ఇక్కడ సి.సి.కెమెరాలు అని అంటున్నారు. షీ-టీమ్స్ వేశామని అంటున్నారు. Still this menace is going on. నేరాలు జరుగుతూనే ఉన్నాయి. కమాండ్ అండ్ కంట్రోల్ తర్వాత కూడా ఇంకా నేరాలు పెరుగుతూనే ఉన్నాయి. అదేవిధంగా రేవ్‌పార్టీలు, క్లబ్‌లు,పబ్‌లు, beyond the permitted time, they are being allowed, అలాగే గంజాయి, నార్కోటిక్ డిపార్ట్‌మెంట్.. ఇవన్నీ జరుగుతున్నాయని అంటున్నారు. Anti Drug Soldiers ని పెట్టారు గానీ వర్క్‌అవుట్ కావడం లేదు. నైజీరియా నుంచి డ్రగ్స్ పెద్దఎత్తున వస్తున్నాయని అంటున్నారు. నైజీరియా నుంచి వచ్చే డ్రగ్స్‌ను ఎలా కంట్రోల్ చేయాలో చూడాల్సిన అవసరం ఉన్నది. ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి, సైబర్ క్రైమ్స్ day by day ఎక్కువ అయిపోతున్నాయి. దాన్ని ఎలా కంట్రోల్ చేయాలో చూడాలి. మహిళలకు,బాలికలకు రక్షణ లేకుండా పోయింది.హైదరాబాద్‌లో ఆ రేటు ఎక్కువ ఉందని రిపోర్టులు వస్తున్నాయి. దాని పైన కూడా శ్రద్ధ పెట్టాలని కోరుతున్నాను. పోలీసులకు పిఆర్‌సీలు, సరెండర్‌లు పెండింగ్‌లో ఉన్నాయి. అవి చిన్న అమౌంట్స్ ..వాళ్లు చిన్నచిన్న పోలీసు కానిస్టేబుల్స్ వాళ్లకు దయచేసి మీ ద్వారా డిపార్ట్‌మెంట్ త్వరిత గతిన వాళ్ల grievancesని resolve చేయాల్సిన అవసరం ఉందని కోరుతున్నాను.

హోంగార్డులకు సంబంధించి.. మేము మనుషులము కాదా అని హోంగార్డులు అడుగుతున్నారు. వాళ్లు కూడా they are doing their duties, whatever duties Police personnel do, they do the same duties. వాళ్లకు సంబంధించిన బాధలు ఉన్నాయి. వాళ్లకు సంబంధించిన ట్రాన్స్‌ఫర్లు, ప్రమోషన్లు ఉన్నాయి. వాళ్లకు హెల్త్ కార్డులు లేవు, ఈ మధ్య ఒక రెప్రజెంటేషన్ వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో నుంచి ఇటురావాలని, ఇటు నుంచి అక్కడకు పోవాలని.. ఇటువంటి వాటిని కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలి. I would like to conclude this discussion on the Home Department. Lastly, I would like to emphasize on one point, UAPA, NIA లాంటి కేసులు urban naxals అని పేరు పెట్టి చాలా మందిపైన .. ఏదైనా ఫ్రీగా మాట్లాడితే, స్వేచ్ఛగా మాట్లాడితే, వారి భావాన్ని చెబితే వాళ్ల మీద కేసులు పెడుతున్నారు. దయచేసి అటువంటి వాటిపై ఆలోచన చేయాలి. అందులో మీరు చూడండి, ఆ కేసుల్లో ఇరికించబడ్డవాళ్లు ఎవరంటే అంతా లెఫ్ట్ వాళ్లు, అందరూ social consciousness ఉన్న వాళ్లు. వాళ్లపైన ఈ కేసులు ఉంటున్నాయి. వరవరరావు లాంటి వాళ్లు బయటకు వచ్చే పరిస్థితి లేదు. స్టాన్‌స్వామి లాంటి వాళ్లు బేడీలతోనే చనిపోయారు. హరగోపాల్ లాంటివాళ్లపైన కూడా ఉపా లాంటి కేసులు మేధావులు ఇటువంటి వాళ్లపైన పెడుతున్నారు. చివరికి నిన్న మొన్న కొన్ని ధర్నాలు చేశారు. సంతోషం. ఇందిరాపార్కు ధర్నాలకు కేంద్రంగా దాన్ని అలా చేయాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే వెంటిలేట్ కావాలి. బాధలు వెంటిలేట్ అయితే గవర్నమెంట్‌కు కూడా మంచిది. నేను చాలా సార్లు చెప్పాను. అదేవిధంగా ఉస్మానియాలో ఇచ్చిన సర్క్యులర్ ఏమిటో మొన్న మంత్రిగారి సమాధానంలో అది అడ్మినిస్ట్రేటీవ్ బ్లాక్ వరకే అని చెప్పారు. అడ్మినిస్ట్రేటీవ్ బ్లాక్‌కి , Universityకి it makes no difference, అక్కడ పాత రోజుల్లో ఎలా నడుస్తుండేనో అలా నడవనివ్వండి. అందులో ఎప్పుడు కూడా anti social

elements, వాళ్లు ఈ రాష్ట్రానికి ఉపయోగపడే.. ఉద్యమానికి కేంద్రబిందువుగా అక్కడున్న పిల్లలున్నారు. దాని మీద జాగ్రత్తలు తీసుకోవాలని నేను కోరుతున్నాను.

ఇరిగేషన్‌కు సంబంధించి మొత్తం 34భారీ ప్రాజెక్టులు, 39మధ్యతరహా ప్రాజెక్టులు, రెండింటిలో ఒకటి వరద ప్రాంతప్రాజెక్టు మొత్తం 76 ప్రాజెక్టులు చేపట్టారు. గత సంవత్సరం రూ. 22122 కోట్లు, ఇందులో 50 శాతం మాత్రమే ఖర్చు పెట్టారు. ఈ సంవత్సరం కేవలం రూ. 11618 కోట్లు మాత్రమే ప్రాజెక్టులకు కేటాయించారు. ఈ ప్రాజెక్టులు ఎక్కువ భాగం, ఇంతకు ముందు అనేవాళ్లు, ఎటిఎమ్‌లు లాగా అక్రమార్కులకు ఉపయోగపడ్డాయని అనేవారు. ఇప్పుడు ఇంకా ఆ ప్రాజెక్టులు మొదలే అవ్వలేదు. వీటి మీద ఈ ఖర్చు ఎలా పెట్టాలి, ఎలా పూర్తి చేయాలని దానిపై దృష్టి సారించకపోతే సంవత్సరాల తరబడి నడుస్తూనే ఉంటాయి. ఈ ప్రాజెక్టులను అయిదు భాగాలుగా చూడాలి. 1.మైనర్ ఇరిగేషన్ అంటే చెరువులు , కుంటలు 46 వేలు ఉన్నాయి. వీటి ద్వారా 68 లక్షల ఎకరాలు సాగు జరుగుతుంది. మైనర్ ఇరిగేషన్‌కు మిషన్ కాకతీయలో 46వేల చెరువులకు గానూ 22వేల చెరువులను మాత్రమే బాగు చేశారు. మిగిలిన చెరువులను కూడా రిపేర్ చేయాల్సిన అవసరం ఉన్నది. రెండవది, 748 ఐడిసి లిఫ్ట్ పథకాలు ఉన్నాయి.ఇవి సగం పని చేయడం లేదు. ఆ లిఫ్ట్ పథకాలు రైతులకు అప్పజెప్పారు. అవి పంపింగ్ విడుదల చేయలేక బీడు భూములుగా మారుతున్నాయి. ఆ లిఫ్ట్ పథకాలను ప్రభుత్వం టేకప్ చేస్తే బాగుంటుందని నేను ఒకసారి మీటింగ్‌లో చెబితే ఆనాడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డిగారు కూడా మీ సూచన బాగుందని చెప్పారు. లేకపోతే రైతులు చేయలేరు, గవర్నమెంట్ పట్టించుకోదు. డబ్బులన్నీ అక్కడ వృధా అవుతాయి సాగు జరుగదు యంత్రాల మీద పెట్టిన డబ్బులన్నీ వేస్ట్ అవుతాయి.

1.40 మ. అధ్యక్షా, అలాగే గ్రౌండ్ వాటర్‌కి సంబంధించి వాల్టా పథకాన్ని కఠినంగా అవులు చేయాలని కోరుతున్నాను. 39 మధ్య తరహా ప్రాజెక్టులున్నాయి. యాభై నుండి అరవై కోట్లతో ప్రారంభమై ఇరవై వేల కోట్లు అయినప్పటికీ ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఆదిలాబాద్, ఉమ్మడి ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఎక్కువగా ఉన్నాయి.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఈ ఇరిగేషన్ మీద ఒక శ్వేత పత్రం విడుదల చేసింది. అందులో కొన్ని ప్రాజెక్టులకి ఎంత డబ్బు అవసరమో చెప్పారు. శ్వేత పత్రంలో 24 ప్రాజెక్టుల గురించి 26వ పేజీ నుండి 30వ పేజీ వరకు చెప్పారు. 24 ప్రాజెక్టులకి రూ. 974 కోట్లు కావాలి. ఈ రూ. 974 కోట్లు ఖర్చు పెడితే 73లక్షల 58వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందుతుంది. భారీ ప్రాజెక్టులు చాలా ఉన్నాయి, సమయం లేక స్పీడప్ చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వంతో సరైన కోఆర్డినేషన్ ఏర్పాటు చేసుకుంటే చాలా ప్రాజెక్టులు కూడా పూర్తయ్యేటువంటి అవకాశం ఉంటుంది. ఆసిఫాబాద్‌లో జగన్నాథపూర్ అనే ప్రాజెక్టు ఉంది. దానిని రూ. 70 కోట్లతో 15 సంవత్సరాల క్రితం ప్రారంభించారు. అది అలాగే ఉంది. ఇటువంటివి ఉదాహరణకి చాలా ఉంటాయి.

కెసిఆర్ గారు మూడు భారీ ప్రాజెక్టులకు రీడిజైన్ చేశారు. పాలమూరు-ఎత్తిపోతల, కాళేశ్వరం మరియు సీతారామ ఎత్తిపోతల. పాలమూరు ఎత్తిపోతలకు జూరాల నుండి తీసుకువచ్చి శ్రీశైలం బ్యాక్‌వాటర్‌లోకి పడేశారు. మొదట ఇది రూ. 18,000 కోట్లతో ప్రారంభిస్తే ఇప్పుడు రూ. 70,000 కోట్లకు పెరిగింది. దీనిమీద ఇప్పటికే రూ. 32,000 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఇప్పటికీ ఒక్క ఎకరానికి కూడా నీరు ఇవ్వలేదు. ప్రాజెక్టులన్నీ పూర్తయినాయి, కాలువలు లేవు. ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు దీనిపైన ఆలోచన చేసి అవసరమనుకుంటే ఆ ప్రాంత రైతులతో ఒక ఇంటరాక్షన్ ప్రోగ్రాంను ఫిక్స్ చేసుకొని ఎలా చేయాలో చూడాలని కోరుతున్నాను.

ఇక ప్రధానంగా కాళేశ్వరం ప్రాజెక్ట్. Here, Government has to take a firm decision whether to continue this Kaleswaram Project or to stop the Project. We need to have a meeting on this with experts from related fields. కాళేశ్వరం ప్రాజెక్ట్ అనే దానిని ఆపేయడం అంటే ఒకసారి గుండెలు ఆగుతాయి. చాలామందితో నేను చర్చించాను. I discussed this with many experts. Most of them suggested to stop the Project at that stage itself. ఎందుకంటే, కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను వదిలేయడం వలన ఇప్పటికి ఎంత నష్టం వస్తుందంటే, రూ.34,000కోట్లు. కానీ, కంటిన్యూ చేస్తే ఒక ఎకరం

పండించాలంటే దానికి అయ్యేటువంటి విద్యుత్ ఖర్చు రూ. 40,000/- అవుతుంది. అదే ప్రాణహిత-చేవెళ్ల అయితే, ఎందుకంటే ఎల్లంపల్లి నుండి ఉన్నవన్నీ యథాతథం. కాళేశ్వరం కింద అయినా అదే, ప్రాణహిత-చేవెళ్లకు తుమ్మిడి హట్టి దగ్గర తీసుకున్నా అదే అవుతుంది. కాబట్టి, కాళేశ్వరాన్ని ఆపుచేసి ప్రాణహిత-చేవెళ్లను తుమ్మిడిహట్టి నుండి తీసుకువచ్చి ఎల్లంపల్లిలో వేస్తే, ఎల్లంపల్లి నుండి యథాతథంగా అన్ని ప్రాజెక్టులు కొనసాగుతాయి. ఆ విధంగా గ్రావిటీ ద్వారా ఎకరాకి రూ. 10,000/- మాత్రమే ఖర్చు అవుతుంది. రూ. 40,000/-లకి, రూ. 10,000/-లకి ఎంత తేడా ఉంటుందో చూడాల్సిన అవసరం ఉంది. అందుకని మరోసారి లాంగ్ డిస్కషన్ పెట్టాలని కోరుతున్నాను. కాబట్టి, పనికిరానివన్నీ ఆపేసి. సెంటిమెంట్‌గా ఇంత పెద్దది ఎలా ఆపేస్తారనే ఆలోచన చేయకుండా దానిని వదిలేసి. మొత్తంమీద pros and cons study చేసి ఏది లాభదాయకం, ఏది నష్టదాయకం అనేది చూడాలని కోరుతున్నాను. మనం భవిష్యత్తును కూడా చూసుకోవాలి. ఈ విద్యుత్ చార్జీలు పెరుగుతున్నా కొద్దీ ఇప్పుడున్న నలభై వేలు కాస్తా ఇంకా పెరిగిపోతుంది. ఎలా కంటిన్యూ చేస్తారనే విషయం ఆలోచన చేసి గ్రావిటీ ద్వారా చేసే అవకాశం ఉన్న దానిని టేకప్ చేయాల్సిన అవసరముందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అదేవిధంగా ఇప్పుడున్నటువంటి కమీషన్ రిపోర్ట్, National Dam Safety Authority, Vigilance & Enforcement, Justice Pinaki Chandra Goshe Commission. ఇటువంటివి కూడా ఉన్నాయి. వాటిపైన ఏమి చేస్తారో త్వరితగతిన నిర్ణయం చేసి, there must be an end; there must be a final card on the entire episode చేసి రోజు దానిచుట్టూ తిరగవద్దు ఇక.

సీతారామ ప్రాజెక్టు మా జిల్లాకు సంబంధించినది. దాని విషయంలో నేను ప్రభుత్వానికి చాలాసార్లు రిప్రజెంట్ చేశాను. మా వాళ్లకి ఒక ఫీల్ ఉంది. అది బూర్గంపహాడ్ ప్రాంతంలో మొదలవుతుంది. బూర్గంపహాడ్ నియోజకవర్గం ప్రజలకి నీళ్లు పోకుండా, దాటి కొత్తగూడెం నియోజకవర్గానికి పోవాలి. మాకు నీళ్లు అందకుండా, అటువక్క భద్రాచలానికి అది వేరే ప్లాన్ ఉంటుంది. గోదావరి అంతా కూడా మా జిల్లాలోంచే పోతా ఉంటుంది. మాకు నీళ్ల రాకుండా ఎక్కడికో పోతున్నాయి. మా ఉమ్మడి జిల్లా అనుకోండి. ఉమ్మడి జిల్లా అయినా సరే అక్కడికి కూడా రావాలి కదా. దానిపైన కూడా ఆ జిల్లా ఎమ్మెల్యేలతోనూ, ఆ జిల్లా మంత్రులతోనూ ఒక సమావేశం ఏర్పాటు చేసి ఎక్కడెక్కడ ఏమి చేయాలో ప్రభుత్వం ఆలోచించాలి. నాకు తెలిసి without incurring much expenditure you can take up gravity canals. నేను అంచనా ఏపించాను. ఆవిధంగా ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేస్తున్నాను.

అదేవిధంగా శ్రీరాంసాగర్ రెండవ దశ, నాగార్జున సాగర్ వరద కాలువ, నారాయణపేట్ కొడంగల్ ఎత్తిపోతల పథకం, గట్టు తుమ్మల ఎత్తిపోతల పథకం, కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా 1, 2 దశలు ఇవి 80శాతం పనులు పూర్తయినటువంటివి. వీటిమీద ఫోకస్ పెట్టాలని కోరుతున్నాను. ఎందువల్లనంటే, ముందుగా తక్కువ ఖర్చుతో పూర్తయ్యేటివి ఏవి ఉన్నాయో, చెరువులు, కుంటలు, లేకపోతే మైనర్ ప్రాజెక్టులన్నీ త్వరితగతిన పూర్తిచేయాలని కోరుతున్నాను.

మధ్య తరగతి వాటిని తరువాతి ప్రైయారిటీలో పెట్టండి. తరువాత 80శాతం పూర్తయిన వాటిని పూర్తి చేయాలని కోరుతున్నాను. అలా కాకుండా 80శాతం వాటిని అలాగే వదిలేసి మరో ప్రాజెక్టుకు వెళ్లడం వల్ల ఈ వ్యవస్థ ఇంత నాశనం అయిపోయింది. ఇన్ని లక్షల కోట్లు ఖర్చవుతున్నా సరే అంతిమ ఫలితం రావాలంటే ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తయ్యేసరికి 40, 50 ఏళ్లు అవుతున్నాయి. దీనికి సంబంధించి, how to expedite the process అనేది జాగ్రత్తగా ఆలోచన చేయవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను.

రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి అందరం. అటువైపు, ఇటువైపు విప్లవం లాగా, ఇక తుపాకి పట్టడమే అన్నట్లుగా, ముఖ్యంగా ఇటుపక్క చాలామంది మాట్లాడారు. నాకు చాలా సంతోషం అనిపించింది. ప్రతి ఒక్కరు కమ్యూనిస్టు పరిభాషేమాట్లాడుతారు. కమ్యూనిస్టుల్లాగానే మాట్లాడుతారు భూములకు సంబంధించి, ఇంకా ఏదైనా వచ్చినా. ఇంకా చెప్పాలంటే, చాలామంది ఇందులో ఒకనాడు AISF, AIYF, PDSU, SFI లాంటి వాటిలో పని చేసి గానీ, నక్సల్స్ పార్టీలో పని చేసో, కొంతమంది మంత్రులుగా కూడా చేసినట్లు ఉన్నారు,

ఎమ్మెల్యేలుగా కూడా వచ్చారు. ఒకాయన మాట్లాడుతూ, తుపాకి పట్టే పరిస్థితి వస్తుందని అంటారు. సాయుధ పోరాటం లాగా మనం చేయాల్సిన పరిస్థితి వస్తుందని అంటారు. ఏమంటున్నారో తెలియదు, ఎందుకు అంటున్నారో తెలియదు. కానీ, నిజంగా హృదయంలోంచి ఆ పేదవాళ్ల పైన ప్రేమ ఉండాలని చెప్పి నేను కోరుకుంటున్నాను.

ధరణి అనేది అప్పుడు తెలంగాణకు పట్టినటువంటి పెద్ద శాపం, పెనుభూతం. ఆ పెనుభూతం వల్లనే ఆ గవర్నమెంట్ దెబ్బతింది, మిగిలిన కారణాలు నాకు తెలవదు. మళ్లీ ఇవాళ్ల కూడా గట్టిగా ఆర్గుమెంట్ పెడుతున్నారు. అందులో ప్రధానమైంది కాస్తు కాలం. కాస్తు కాలం ఉండవద్దని చెబుతున్నారు. కాస్తు కాలం అంటే, అనుభవదారుల కాలం అధ్యక్షా. అనుభవదారుడి కాలం లేకపోతే ఆ భూములన్నీ వెనకటి జమీందారులకి వెళ్లిపోతాయి. ఇన్ని రోజులు ఆ రైతుబంధు నిధులు ఆ జమీందారుల పేరిటనే పడ్డాయి. నేను ఉదాహరణ కూడా చెప్పాను. మా రేగల్ల దొరగారు ఉన్నారు. ఆయన ఎక్కడో ఉంటాడు. డబ్బులు ఆయన ఖాతాల్లోకి వెళ్లిపోయాయి. ఇట్లా చాలామంది దొరలకి. కాబట్టి, ఇప్పుడు వచ్చేటువంటి భూభారతిలో ఖచ్చితంగా ఆ కాలంను పెట్టవలసిన అవసరవుందని రెవెన్యూ మంత్రివర్యులను, ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలా పెట్టి ఎవరి చేతిలో ఆ భూములున్నాయో, వెనకటి నుండి. పాత రికార్డు తీయండి మీరు. పాత రికార్డులోని కాస్తు కాలంలో ఉన్నటువంటి పేర్లను యథాతథంగా ఎక్కించండి మీరు. ఆ విధంగా చేస్తే దానివల్ల మారిందన్న దానికి ఉపయోగం ఉంటుంది. Government is committed to that decision. I don't think you have adopted any change on that policy. మీరు అదే పనిమీద ఉన్నారని అనుకుంటున్నాను.

అలాగే సాదాబైనామాలు అంతకుముందు చేశారు. సాదా బైనావూలు అంతకువుందు ఉన్నటువంటి గవర్నమెంట్ చేసింది. ఇంకా 9లక్షలు ఆగిపోయి ఉన్నాయి. సాదా బైనావూలు అంటే, వునం ఎప్పుడో కొనుక్కున్నటువంటివి. తెలంగాణలో సరైన సర్వేలు, రిజిస్ట్రేషన్లు ఇవన్నీ ఉండవు. జనరల్‌గా కొనుక్కొని, ఒక నమ్మకంతో ఏదో ఒకకాగితం వ్రాసుకున్నటువంటివి ఉంటాయి. అటువంటి సాదా బైనామాలు ఏమున్నాయో వాటిని మరలా ఒకసారి రీఓపెన్ చేసి అవన్నీ కూడా పూర్తి చేస్తే లక్షలాది మందికి అది ఉపయోగకరంగా ఉంటుందని కోరుతున్నాను.

కౌలు రైతులకు సంబంధించి, అందులో ఒకవేళ దేవాలయాల భూములున్నాయి. అమ్మ సత్రం లాంటి భూములున్నాయి. ఇంకా చాలా భూములున్నాయి. వాళ్ల రక్షణకు సంబంధించి, భద్రతకు సంబంధించి ఆ కౌలు రైతులకు ఒక ఆత్మ విశ్వాసం పెరిగే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది.

1.50 మ. వై.ఎస్.రాజశేఖర రెడ్డిగారు ఉన్నప్పుడే కౌలు రైతులకి కార్డులిచ్చారు. అది చాలా ఉపయోగదాయకంగా ఉంది. దానివల్ల ఆ కౌలు రైతుకేమీ ఆ భూమి మీద హక్కు రాదు. కానీ, అతను వేసే పంటకు నష్టపరిహారం గానీ, లేదా, అతనికి ఇంకేదైనా రాయితీలు రావాలన్నా, పంటకు బోనస్‌ల వంటివి రావాలన్నా కూడా కౌలు రైతులకి కార్డులుండాల్సిన అవసరముందని మీద్వారా ముఖ్యమంత్రిగారికీ, మంత్రిగారికీ, ప్రభుత్వానికీ విజ్ఞప్తి చేస్తున్నాను.

అదేవిధంగా, ఇందులో పనిచేసేటువంటి తహశీల్దారులని, డెప్యూటీ తహశీల్దారులని ఎప్పుడో ఎన్నికలప్పుడు మార్చారు. కానీ, వాళ్ళని ఎక్కడి నుంచి మార్చారో అక్కడికి తీసుకెళ్తే బాగుంటుంది. వాళ్ళు అలాగే ఉన్నారు. మరి టైమ్ గ్యాపా? లేదా, ఏదైనా ఇబ్బందులున్నాయేమో మరి తెలవదు. ఎవరి ప్రాంతానికివాళ్ళని తిరిగి తీసుకెళ్ళాల్సిన అవసరముందని విజ్ఞప్తి చేస్తున్నాను.

అదేవిధంగా, సాదా బైనామాల విషయంలో, షెడ్యూల్డ్ ఏరియాల్లో 1970 కంటే ముందు నాన్‌ట్రైబల్స్ కొనుగోలు చేసిన దానికి, అవసరమైతే గ్రామ సభలు మాదిరిగా పెట్టి, వాళ్ళకి సాదాబైనామాల ప్రకారం... పోయినసారి ఇచ్చారు. వాళ్ళు కూడా ఇచ్చారు. ఆ మేరకు మంచిపనే అనుకున్నారు. ఇంకా 9 లక్షలు ఆగినాయి. ఆవిధంగా వాళ్ళకి అవకాశమివ్వాలి. ట్రైబ్ టు ట్రైబ్ ఎప్పుడైనా మార్చుకోవచ్చు. దానిపైన కూడా శ్రద్ధ పెట్టాలని శ్రీనివాసరెడ్డి గారిని నేను కోరుతున్నాను.

అదేవిధంగా, 58, 59 కి సంబంధించి, వాటిని... 58 అంటేనేమో ఉచితంగా, 59 అంటేనేమో కొంత మినిమమ్ రేటు వేసి చేయాల్సిన అవసరముంటుంది. దానిద్వారా ప్రభుత్వానికి కూడా డబ్బులు వస్తాయి కాబట్టి, ఆవైపు దృష్టి కేంద్రీకరించాలని నేను కోరుతున్నాను.

అదేవిధంగా, జీ.ఓ.76 కు సంబంధించి, ఈ మధ్య మా శ్రీనివాసరెడ్డిగారు కూడా మీటింగ్ పెట్టారు. ఎప్పుడో రాజశేఖర్‌రెడ్డి గారున్నప్పుడు పెట్టిన స్కీం అది. మా సింగరేణి ప్రాంతంలో ల్యాండ్ రెగ్యులరైజేషన్ చేసేందుకు తెచ్చిన ఆ జీ.ఓ.76 ను త్వరితగతిన అమలుచేయాలని జనమందరూ కోరుతున్నారు, చాలా బాధ పడుతున్నారు. 80% భూములైపోయాయి. ఇంకొద్దిగా ఉంది. దాన్ని తొందరగా చేయాలని కోరుతున్నాను.

అదేవిధంగా, అసైన్‌మెంట్ భూములు. అంటే, పేదవాళ్ళ క్రిందున్నటువంటి అసైన్‌మెంట్ భూములు పేదవాళ్ళకే. అంటే, ఎవరైతే అసైనీస్ ఉంటారో, వాళ్ళ భూములు వాళ్ళ పేరు మీదే రిజిస్ట్రేషన్స్ అయి ఉంటాయి. లేకపోతే చేయాలి. వాళ్ళు ఒకవేళ మరో పేదవాడికి అమ్మి ఉంటే, వాళ్ళిద్దరి మధ్య డిస్‌ప్యూట్స్ లేకుండా ఉంటే, కొనుక్కున్నది కూడా పేదవాడే కాబట్టి, అటువంటి వాళ్ళకు కూడా అవకాశం ఇవ్వాలని నేను కోరుతున్నాను.

అదేవిధంగా, వెయ్యి సర్వేయర్ పోస్టులున్నాయి. ఇక్కడ, వీఆర్‌ఓలు...చేస్తామంటున్నారు. దానికి సంబంధించి నటువంటి చదువులు చదివినటువంటివాళ్ళు, డ్రాఫ్ట్‌మెన్‌లు, సివిల్ ఐటిఐలు, డిప్లొమా సివిల్ వంటి చదువులు చదివినటువంటివాళ్ళున్నారు. వాళ్ళకి అవకాశమిస్తే బాగుంటుంది.

అదేవిధంగా, వీఆర్‌ఏలు 3600ల మంది 61 సంవత్సరాలు దాటినవాళ్లున్నారు. చాలామంది చనిపోయారు కూడా. ఇప్పుడు వారి పిల్లలు పనిచేస్తున్నారు. షేర్‌కారీలు..... అలా, అప్పుడు గ్రామాల్లో పనిచేసే వారి పేర్లు రకరకాలుగా ఉంటాయి.. వాళ్ళ సమస్య ఏమిటో ఒకసారి వాళ్ళ నుండే విని, వాళ్ళకు ఏ మేరకు న్యాయం చేయగలిగితే ఆ మేరకు, ఎందుకంటే, పనులు వాళ్ళే చేస్తున్నారు. చదువుకున్న వాళ్ళేమో వీఆర్‌ఏలుగా డిజిగ్నేటెడ్ అయిపోయారు, ఇంకా 3600ల మంది వాళ్ళ తండ్రులు పెద్ద వయస్సు కావడంతో ఆగిపోయినటువంటి వాళ్ళు ఉన్నారు. ఇంకా వాళ్ళు పని చేస్తున్నారు. కాబట్టి, త్వరితగతిన వాళ్ళకు కూడా అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. ఇందాక చెప్పినట్లు సర్వేయర్ పోస్టులు గానీ, లేకపోతే స్టాటిస్టిక్స్ ఆఫీసర్స్ పోస్టులు గానీ, ఇటువంటివన్నీ చదువుకున్నటువంటి వాళ్ళున్నారు. వాళ్ళకు ఆ అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

హౌసింగ్‌కు సంబంధించి, రియల్ ఎలిజిబిలిటీ ఉన్నవాళ్ళను ఎంపిక చేసేందుకు గ్రామసభలు పెడితే, వారికి న్యాయం జరుగుతుందనేది నా అభిప్రాయం. తప్పులేమైనా ఉంటే అప్పుడు ఎమ్మెల్యేల పాత్ర ఉంటే ఉపయోగముంటుంది. ఎమ్మెల్యేలకు కొంత తెలుసు కాబట్టి, వాళ్ళు ఎవరినైనా రికమెండ్ చేసినా, వాళ్ళకు ఆ అర్హత ఉందా లేదా అనేది గ్రామసభల ద్వారా చేయిస్తే బాగుంటుంది. గతంలో ఇందిరమ్మ ఇళ్ళు నమోదయినా, వారి పేర్లు ఇప్పుడు రావడం లేదు. నమోదయినా ఇళ్ళు రాలేదు. అవకాశముంటే అటువంటివి కూడా చూడాలని కోరుతున్నాను.

అదేవిధంగా, మొన్న సర్వే చేశారు. బానే ఉంది. కానీ, కొన్ని మాయలు జరిగిపోయినయి. కొందరు మాయగాళ్ళు, తెలివి కలిగినటువంటి వాళ్ళు..., ఆ గుడిసెల ముందుకు వెళ్ళి నిలబడడం, ఫోటోలు దిగడం... అసలైనటువంటి వాళ్ళేమో, వాళ్ళు కిరాయికుండేటువంటి డాబా ఇళ్ళ ముందు నిలబడడంతో, కిరాయికి ఉన్నవాళ్ళ పేర్లు రాకపోవడం జరిగింది. ఏమీ లేనివాడు, కిరాయికి ఉన్నాడు. ఇటువంటివి అన్నీ ఉన్నాయి. దానిని కూడా అవకాశముంటే, ఆ ప్రజాప్రతినిధుల ద్వారా సరిదిద్ది, అధికారులను కూడా ఇన్‌వాల్వ్ చేస్తే, నిజంగా లేని వాళ్ళెవరో, వాళ్ళకి న్యాయం జరుగుతుంది.

డబుల్ బెడ్రూంలు చాలా చోట్ల అయినవి వున్నాయి. అవి ఎవరి పేరుతో ఉన్నాయో వారికే ఇస్తే మంచిది. అదేవిధంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజనను కూడా మనం పూర్తిగా వినియోగించుకోవలసిన అవసరముంది. దాదాపు 35 లక్షల పైన అప్లికేషన్లు వచ్చినాయంటున్నారు. మరి లక్షలాది ఇండ్లు కడుతూ ఉన్నారు. దీని పరిష్కారమేందో కూడా చూడాలి. 35 లక్షల ఇండ్లు ఎప్పటికి కడతారు? ఎప్పుడు

ఇవ్వగలుగుతారు? ఎలా చేయాలి? ఏ పద్ధతిలో? అన్నప్పుడు...., మీరున్న కాలంలోనే అన్నీ అయిపోయేటట్లు ప్లాన్ చేసుకుంటేనే మంచిది. దాదాపు ఐదేళ్లు ఉంటారని అనుకుంటున్నాను. ఈ ఐదేళ్ళలో దాదాపు అన్నీ పూర్తయ్యేందుకు ప్రయత్నం చేయండి. అందులో పూరెస్ట్ ఆఫ్ పూర్‌ని జాగ్రత్తగా చూడాలని నేను కోరుతున్నాను. ఇందులో ఇచ్చేవాళ్ళలోకి, జర్నలిస్టులను కూడా ఈ ఖాతాలోకి తీసుకురావాలని కోరుతున్నాను.

అదేవిధంగా, ఇన్‌ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్‌కు సంబంధించి, జర్నలిస్టులు..., ప్రధానంగా వాళ్ళ జీవితాలకు సంబంధించినటువంటి ఒక కమిటీ..., వాళ్ళెలా బ్రతుకుతున్నారు? మొత్తం ఎంత మంది జర్నలిస్టులున్నారు? అందులో మఫిషియల్ జర్నలిస్టులు ఎంత మంది? పెద్ద పత్రికల్లో పని చేసేటువంటి వాళ్ళు ఎంత మంది ఉన్నారు? అంటే, సిటీలలో పని చేసేవాళ్ళు. మఫిషియల్ అంటే గ్రామాలలో పని చేసేవాళ్ళు. అందులో ఫేక్ వాళ్ళు కూడా చాలా మంది ఉన్నారు. ఏదో ఒకటి, సోషల్ మీడియాలో ఒకటి పెట్టుకొని, ఇబ్బందులు పెడుతూ, సోషల్ మీడియాలో ఎవరిపైన పడితే వారిపైన ఇష్టమొచ్చినట్లు కామెంట్‌లు చేస్తూ, బ్లాక్‌మెయిల్ చేసే వాళ్ళు కూడా ఉన్నారు. కానీ, దాన్ని స్క్రీనింగ్ చేసి, మంచి జర్నలిస్టులు అనుకునే వాళ్ళకు.... అవసరమైతే, వాళ్ళ ఆరోగ్యం, వాళ్ళ చదువులు, వాళ్ళకొక పెన్షన్, ఇళ్ళు..., ఎందుకంటే..., వీళ్ళకు లైన్ అకౌంట్ అని ఒకటుంటుంది. చాలా పత్రికలు వాళ్ళకి ఈ లైన్ అకౌంట్‌లు కూడా ఇవ్వలేకపోతున్నాయి. ఆవిధమైనటువంటి అంశాలలో ఏదైనా ఒక స్పెషల్ పాలసీని జర్నలిస్టులకి సంబంధించి చేపట్టాలని ముఖ్యమంత్రి గారికి, సంబంధిత మంత్రి శ్రీనివాసరెడ్డి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మా దగ్గర జర్నలిస్టులకి ఇళ్ళిస్తామన్నారు. ఖమ్మంలో అయితే ఆల్‌రెడీ వాళ్ళకు అంతకు ముందు స్థలం ఇచ్చారు. కానీ, ఇప్పుడు ఇవ్వలేకపోతున్నారు. కొత్తగూడెంలో ధర్నాలు చేస్తున్నారు. వాళ్ళకు తెలవదు కదా! ఆ ధర్నాలలో... ఎమ్మెల్యే ఏమీ చేయడం లేదు, మంత్రులు ఏమీ చేయడం లేదు,అని మా మీద పెడుతున్నారు. సరే, మీకేమో.... సుప్రీమ్ కోర్టు... ఏదో అంటున్నారు. అందుకని వాళ్ళని పేదవాళ్ళ క్రింద చూస్తూ, పేదవాళ్ళకి ఇచ్చేదానిలో జర్నలిస్టులకు కూడా ఇచ్చేవిధంగా, వాళ్ళకి స్థలాలు ఎక్కడైతే పూర్తయి ఉన్నాయో, ఆ స్థలాలు వాళ్ళకి అందేవిధంగా చేయాలని నేను కోరుతున్నాను.

ఇక పౌరసరఫరాల శాఖకు సంబంధించి. దీని బడ్జెట్ రూ.3,954 కోట్లు. 8 లక్షల రేషన్ కార్డులున్నాయి. 54 లక్షల కార్డులను కేంద్రం గుర్తించింది. మిగిలిన 34 లక్షల కార్డులకు మనమే సబ్సిడీ ఇస్తున్నాం. దీనికి సంబంధించి...., మనం కేవలం బియ్యం మాత్రమే ఇస్తున్నాం. బియ్యం మాత్రమే ఇవ్వడం వల్ల ఏమీ ఉపయోగం లేదు. నేను ఒకసారి చెప్పాను. మా మధిరలో అప్పటి ముఖ్యమంత్రి గారైన కిరణ్ కుమార్ రెడ్డిగారు ఒక మీటింగు పెట్టారు. మీటింగు పెట్టి, రెండు రూపాయల కేజీ బియ్యాన్ని ఒక్క రూపాయి చేశారు. ఒక్క రూపాయికే నేను ఇస్తున్నా అన్నారు. నేను లెక్క చెప్పాను. సార్, మీరు ఒక్కొక్కరికీ ఒక్క రూపాయే ఇస్తున్నారు. ఒక్కొక్కరికీ ఐదు కేజీలు వస్తున్నాయి. ఆ ఇంట్లో ఒకళ్ళకి ఐదు కేజీలే ఇస్తున్నారు. అంటే, ఐదు రూపాయలే మీరిచ్చేది.

2.00 మ. ఒక రూపాయికి నేనిస్తున్నానన్నారు. నేను లెక్క చెప్పాను. సార్ మీరు ఇచ్చేది, ఒక్క రూపాయికే ఇస్తున్నారు, ఒకొక్కరికి 5 కేజీలు వస్తున్నాయి. అంటే, ఒక ఇంటికి 5 కేజీలు ఇస్తున్నారు. అంటే, రూ. 5/- ఇస్తున్నారు, రూ.5/- ఇచ్చి అంత ప్రచారం అని నవ్వుతూ చెప్పాను..దాని బదులు, దానితోబాటు మిగిలిన అన్ని వస్తువులు కలిపి ఒక సంచిలో పెట్టి అందరికీ ఇస్తే మంచిది కదా అని సలహా ఇస్తే, చేస్తా అన్నారు, చేశాడు. అపుడేదో పేరు పెట్టారు దానికి..

('అమ్మ హస్తం' అంటూ కాంగ్రెస్ సభ్యుల నుంచి స్పందన)

అమ్మ హస్తం...మధిరలో నేనే ఆ సలహా ఇచ్చాను. ఆ విధంగా అప్పుడు 'అమ్మ హస్తం'కి మంచి పేరు కూడా వచ్చింది. ఇప్పుడు కూడా నేను కోరేదేమిటంటే ఉత్తమ్ కుమార్ రెడ్డిగారు చాలా మంచి మాట చెప్పారు. నేను మొదటి నుంచి కూడా అడుగుతున్నాను. ఒక్క బియ్యం అందజేస్తే సరిపోదు. దీనిలో ప్రాబ్లం ఏమిటంటే ఆహార భద్రత నుంచి తప్పించుకోవాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తూ చిన్న చిన్నగా అన్నీ మానేస్తా ఉంది. ఆ బియ్యానికి సంబంధించి కూడా కొంత ఇచ్చేట్లు ఉన్నారు, కొంత మీరే

భరించాల్సి వస్తుంది. మిగిలిన సామాన్లకు సంబంధించి వాళ్ళ దగ్గర కూడా ఫైట్ చేయాలి, వాళ్ళు ఇచ్చినా, ఇవ్వకపోయినా సరే, నూనె, పప్పు, ఉప్పు వంటివి ఎన్.టి. రామారావు గారున్నప్పుడు 14 రకాలు ఇచ్చేవాళ్ళు. కనీసం పాత 9 రకాలైనా ఇస్తే సామాన్యులు కాస్త కడుపునిండా తిండి తిని పడుకునే అవకాశముంటుంది. ఆ విధంగా చేయాలని కోరుతా ఉన్నాను.

అదే విధంగా, మిల్లర్లకు సంబంధించి, అనేక ఇబ్బందులు ఎదురవుతా ఉన్నాయి. వడ్లు అమ్మేవాళ్ళు దానిలో అదీ, ఇదీ తీసేస్తారు, తాలు అంటారు, ఇంకేదో అంటారు, మొత్తం మీద వేసుకునే వడ్లకు కాపలా ఉండాల్సిన పరిస్థితి. కాబట్టి, దానిని స్ట్రీమ్‌లైన్ చేయాల్సిన అవసరముంది. వడ్లు అమ్మాలనుకుంటే వెంటనే మిల్లర్లు తీసుకునేట్లుగా, ఆ మిల్లర్ బాధ ఏమిటో వినండి, విని ఇందరికీ సమన్వయం చేయకపోతే చాలా మంది ఇబ్బందిపడుతున్నారు. అదే విధంగా మిల్లర్లకి తక్కువ రేటుకి వాళ్ళు అమ్మేసుకునే పరిస్థితి వస్తోంది. కారణం ఏంటంటే రీసైక్లింగ్ చేస్తున్నారంటున్నారు. మరి ఎంత మంది రీసైక్లింగ్ చేశారు, ఎన్ని కేసులు వచ్చాయో కూడా వివరణలో.. అంటే food security క్రింద ఇచ్చేదాన్ని రీసైక్లింగ్ చేసి అమ్ముతున్నారంటున్నారు. అది ఏమిటో కూడా వివరంగా చెబితే బాగుంటుందని తెలియజేస్తున్నాను.

బియ్యం డీలర్లకు సంబంధించి చాలా సార్లు మీరు వాగ్దానాలు చేశారు. వాళ్ళకు కూడా ఎంతో కొంత రేటు పెంచాలి. పెంచి వాళ్ళను కూడా ఉద్యోగస్తులు లాగా చూడాలి. వాళ్ళింక వేరే చేయలేరు. కాబట్టి వాళ్ళను కూడా ఉద్యోగస్తులు లాగా చూడాల్సిన అవసరముందని తెలియజేస్తున్నాను. అదే విధంగా, మార్కెట్ ద్వారా రైతుల నుంచి కొనుగోలు చేస్తే రైతులకు కూడా ఉపయోగం ఉంటుంది. ఆ రైతులు పండిచ్చే పంటలు, దాన్ని మళ్ళీ మీరు ఉపయోగించుకోవొచ్చు. నిన్న కూడా వ్యవసాయానికి సంబంధించి మీకు చెప్పడం జరిగింది. ధరల నిర్ణయానికి ఒక కమిషన్‌ను ఏర్పాటు చేసి, ఏ దానికి ఎంత ధర అనేది కేంద్రం ఏదైనా చేసినా కూడా మనకేమీ ఉపయోగం జరగట్లేదు. పెద్దయెత్తున ఉద్యమాలు జరుగుతున్నాయి. దాన్ని సరిచేసి మార్కెట్ ద్వారా మళ్ళీ మనం కొంటే మంచిదనేది, కందులు, పెసలు, సోయా, సన్ ఫ్లవర్, రాగులు, సజ్జలు వంటివన్నీ చేస్తే గిట్టుబాటు ధర వస్తుంది, తరువాత వీళ్ళకు కూడా ఉపయోగం ఉంటుందని నేను మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

పబ్లిక్ రిలేషన్స్‌కు సంబంధించి...ఒకటి, మా పత్రికలు కొన్ని ఉన్నాయి. ఇంతకు ముందు మాది విశాలాంధ్ర ప్రజాపక్షం ఇప్పుడు. విశాలాంధ్ర కూడా ఇక్కడికి కూడా వస్తోంది. అటువంటివి జనం కోసం పత్రికలయ్యాయి.. వ్యక్తిగతంగా మాకేమీ సంబంధం లేదు, మాకేమీ ప్రయోజనం కాదు. మనందరి మంచి కోసమే, అటువంటివి కొద్దిగా మీరిచ్చేది.. యాడ్స్ అవన్నీ కూడా కన్సిడర్ చేయాలని చెప్పి నేను కోరుతున్నాను. గతంలో ఇచ్చారు, ఇప్పుడు కూడా ఇస్తున్నారు కానీ అప్పుడప్పుడు ఇస్తున్నారు, అప్పుడప్పుడు ఇవ్వడం లేదు. కంటిన్యూగా ఇవ్వమని కోరుతా ఉన్నాను.

విద్యుత్తుకు సంబంధించి..రాష్ట్రల జాబితాలో ఉన్న విద్యుత్తు అంశాన్ని ఈరోజు ఫెడరల్ స్పిరిట్‌కి వ్యతిరేకంగా కేంద్ర జాబితాలోకి తీసుకువెళ్ళారు, దాని వలన వారు మన మీద కండీషన్ పెడుతున్నారు. ఆ కండీషన్‌ను మనం అంగీకరించాల్సిన అవసరం లేదని తెలియజేస్తున్నాను. గత పది సంవత్సరాలలో విద్యుత్ స్వయంపోషకత్వమని గత ప్రభుత్వం చెప్పింది. కానీ, ఇప్పుడు మనకు 16000 మెగా వాట్లు కావాలి. ఈ ఆధునిక ప్రపంచంలో విద్యుత్ వినియోగం పెరుగుతుంది రోజుకు ఒక లక్ష మిలియన్ యూనిట్లు కావాలి. ఇప్పుడు రోజుకు 200-250 మిలియన్ యూనిట్లకి డిమాండ్ పెరుగుతా ఉంది. ప్రభుత్వం 200 యూనిట్ల వరకు సబ్సిడీ ఇచ్చింది, రాష్ట్రంలో రెండు కోట్ల కనెక్షన్లు ఉంటే, కోటి కనెక్షన్లకు 200 యూనిట్ల మాఫీ వర్తిస్తుంది. ఇది ఆహ్వానించదగ్గ విషయం. దీనికి రూ. 350 కోట్ల సబ్సిడీ ఇస్తున్నారు. కానీ, 25,26కు సంబంధించి డిస్కంలో ఇచ్చినదేమిటంటే రూ. 80,151 కోట్లు లోటులో ఉన్నామని ప్రకటించారు. డిస్కంలో లోటు ప్రకటించింది. దీనిలో రావాల్సిన బకాయిలు రూ. 22,622 కోట్లున్నాయి. అందులో 11,756 కోట్ల రూపాయలు ప్రభుత్వ ఆఫీసు బకాయిలున్నాయి. ప్రభుత్వం నుంచి వాడుకోవడం అవుతోంది కానీ తిరిగి ఇచ్చే పరిస్థితి ఉండటం లేదు. వాళ్ళు లోటులో పడుతున్నారు. లిఫ్ట్‌ల నుంచి రూ.770 కోట్లు

రావాలి. పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్ నుంచి రూ. 1021 కోట్లు రావాలి, మిషన్ భగీరథ నుంచి రూ.1686 కోట్లు రావాలి. మెట్రో నుంచి రూ. 900 కోట్ల బకాయిలున్నాయి. అందువల్ల ఈ బకాయిలు లేకుండా రెండూ కూడా బ్యాలెన్స్ చేస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను.

రెండవది, మనకి ఉత్పత్తి బాగా అవుతోందని చెబుతున్నారు. ఆ ఉత్పత్తిలో కూడా సోలార్ పైన ఎక్కువ శ్రద్ధ పెట్టాలని చెబుతా ఉన్నారు. కానీ, ఇప్పుడు మన దగ్గర ఇంత ఉత్పత్తి అన్నప్పుడు చత్తీస్‌గఢ్ నుంచి వెయ్యి మెగావాట్లు యూనిట్‌కు రూ. 10 నుంచి రూ. 15 భారం పడే పి.పి.యే. ఏర్పాటు ఏందుకు చేసుకున్నారు చెప్పాల్సిన అవసరముంది. ఒక వేళ ఇప్పుడు దాని నుంచి బయటకు రావాలంటే అగ్రిమెంట్స్ ఉండే ఉంటాయి బహుశా, ఎలా అగ్రిమెంట్ నుంచి బయటకు రావాలి, మన సొంత విద్యుత్తును ఎలా ఉపయోగించుకోవాలి దాని మీద ఆలోచన చేస్తే, విద్యుత్ సంస్థలు బ్రతుకుతాయి. ప్రభుత్వం విడుదల చేసిన శ్వేత పత్రంలో మొత్తం రూ. 52,000 కోట్ల అప్పులని చెప్పారు. అందులో మనకున్న జెన్కో ఆస్తులు రూ. 53,963 కోట్లు, ట్రాన్స్‌కో రూ. 24,476 కోట్లు, డిస్కం ఆస్తులు రూ. 59,132 కోట్లు. ఈ మూడింటికి ఆస్తులెన్ని ఉన్నాయో, అప్పులన్నే ఉన్నాయి. ఉదాహరణకు, మూడింటికి కలిపి అప్పులు ఉదాహరణకి, రూ. 60 వేల కోట్లు అనుకుంటే, ఈ రూ. 60 వేల కోట్లు వీళ్ళకు రావాల్సినవి. వీళ్ళు మళ్ళ మాకివ్వాల్సినవి ఎన్ని? అంటే, సింగరేణికి ఇవ్వాల్సినదుంది. సింగరేణికి మా జెన్కో వాళ్ళు రూ. 30 వేల కోట్లు ఇవ్వాలి. అందువల్ల వీటన్నింటి మీద జాగ్రత్తగా సమన్వయం చేస్తూ, ఒకరి నుంచి ఒకరికి అప్పులు పెరిగే విధంగా లేకుండా, అన్నీ కూడా independent గా స్వయంప్రతిపత్తిగా నడిచే విధంగా చేయాల్సిన అవసరముంది. అధికారం మన దగ్గర ఉంది కాబట్టి, మనకు వాళ్ళేమీ ఎదురు చెప్పలేరు కాబట్టి, అవన్నీ మనం వాడుకుంటా ఉంటే అవన్నీ చివరికి ఏదో ఒక రోజు కొలాప్స్ అయి, అల్టిమేట్‌గా ఈ ప్రభుత్వం నడపలేక ప్రైవేటువారు కావాలనే పేరుతో ప్రైవేటు వారికిచ్చేటటువంటి పరిస్థితులున్నాయి. ఇప్పుడిది సోలార్ అనేది ఫ్యాషన్ అయింది. సోలార్‌ది ఇవేళ మొత్తం కలిపితే చాలా ఖర్చవుతుంది. దానిని కూడా encourage చేస్తూనే.. నా దగ్గర కోల్ ఉంది, మా పాల్వంచలో actually it is the mother of entire electrical units అక్కడంతా ash pond ఉంది, రైలుంది, పక్కనే కిన్నెరసాని ఉంది, అన్నీ ఉన్నాయి, అటువంటి చోట్ల పెడితే సగం ఖర్చుతో వస్తుంది. దానిని నేను అడిగినప్పుడల్లా సోలార్ అంటున్నారు. సోలార్‌కంటే కూడా ఇది ఉపయోగకరం. సోలార్‌తో పొల్యూషన్, environmental problems ఉండకపోవచ్చు, కానీ మొత్తం సోలార్ అయితే నడపలేం కదా? అందువల్ల దానిని కూడా నేను మీ ద్వారా గుర్తు చేస్తున్నాను, సోలార్‌ది కూడా చాలా రేటు పడుతుంది. సోలార్‌కు యూనిట్‌కు పది రూపాయలు పడుతుందంటున్నారు, దానిలో క్రాస్ సబ్సిడీ ధర మనకుండట్లేదు. అదే విధంగా, 2003 ఎలక్ట్రిసిటీ యాక్ట్‌ని రద్దు చేయండని చెప్పి అసెంబ్లీలో తీర్మానం చేస్తే బాగుంటుందని కోరుతున్నాను.

ఉద్యోగస్తులకు సంబంధించి ఆ తీర్మానం కూడా ఉంది, సమయం లేక నేనవి చదవడం లేదు. అవసరం అనుకుంటే ఎప్పుడైనా సరే ఖాళీగా సమయం ఉన్నప్పుడు ఎలక్ట్రిసిటీకి సంబంధించి ప్రత్యేకమైన చర్చ జరిపినప్పుడు, 2003 ఎలక్ట్రిసిటీ యాక్ట్ ఏం చెబుతుంది, అవన్నీ కూడా చర్చలో పెట్టాలని తెలియజేస్తున్నాను.

2.10 మ. అదేవిధంగా అక్కడ ఆర్టిజన్స్ 30 వేల మంది ఏదో కన్‌స్ట్రక్షన్‌లో ఉన్నప్పుడు వారికి ఆ పేరు పెట్టారు అధ్యక్షా. వాళ్ళు పైకి వెళ్ళలేరు, క్రిందకి రాలేరు. ఆ విధంగా ఉన్నారు. వాళ్ళ డిజిగ్నేషన్ మార్చాలి. ఆర్టిజన్స్ పేరు అందంగా ఉంది. కానీ డిజిగ్నేషన్ మార్చాలి. మిగిలిన వాళ్ళకి ఉన్న హక్కులు వీళ్ళకు ఇవ్వాలి. ఇదేమీ పెద్ద భారం కూడా అవ్వదు. అందువల్ల ముఖ్యమంత్రిగారు, ఉప ముఖ్యమంత్రిగారు.. ఆర్టిజన్స్ చాలా ఇబ్బందిదాయకంగా ఉన్నారు. రాష్ట్రమంతా ఉన్నారు. దానిమీద శ్రద్ధ పెట్టాలని నేను కోరుతున్నాను.

అదేవిధంగా ఎస్.సిలు, డి.ఇలను ఏ.ఇలుగా డీమోట్ చేశారు. ఆ సమస్యని కూడా మీరు పరిష్కరించాల్సిందిగా కోరుతున్నాను. ఎందుకంటే వెలుగుని మనకు ఇచ్చేది వాళ్ళు. వాళ్ళ హృదయాలలో చీకటి ఉంచుకుని వెలుగుని మనకు ఇవ్వలేరు. దానిమీద ఫుల్‌ఫ్లెడ్జ్‌గా, జెన్‌కో లాంటి సంస్థల మీద

ఫుల్‌ఫ్లెడ్జ్‌గా చూసే అధికారులు లేరు. సందీప్ గారు ఉన్నారు. కానీ ఆయన ఫుల్‌ఫ్లెడ్జ్‌గా చూడడంలేదు. అక్కడ ఒక అధికారి ఫుల్‌ఫ్లెడ్జ్‌గా ఉండి సమస్యని పరిష్కారం చేయాల్సిన అవసరముందని నేను మీద్వారా తెలియజేస్తున్నాను. కన్‌స్ట్రక్షన్ కార్మికులు కూడా మూడునాలుగొందల మంది ఉన్నారు. వారికి ఐడి కార్డులు కూడా ఉన్నాయి. వారికి కూడా ఎటువంటి అవకాశం ఇవ్వడం లేదు. అవి కూడా ఇవ్వాల్సినటువంటి అవసరం ఉంది.

జెన్‌కోకి సంబంధించి 398 ఏ.ఇలు, కెమిస్ట్‌లని కొంతమందిని నియమించారు. ఇంకా 81 ఖాళీలు ఉన్నాయి. మెరిట్ లిస్టులో నెక్స్ట్ వచ్చిన వాళ్లకి అవకాశం ఇవ్వాలని రిప్రజెంటేషన్ ఇచ్చి ఉన్నాను. భూములు ఇచ్చిన వాళ్ళ వారసులకి ఇంకా ఉద్యోగాలు దొరకలేదు. వాళ్ళకి కూడా అవకాశం ఇవ్వాలి. సింగరేణికి సంబంధించి కాంట్రాక్టు కార్మికులు ఉన్నారు. వారికి జి.ఓ.నెం.22 అమలుచేస్తే చాలు వాళ్ళ మీద భారం పడకుండా సింగరేణి సంస్థనే వారికి మినిమం వేజ్ ఇస్తుంది. అది కూడా చేస్తే కొన్ని వేల కోట్ల మందికి లాభం కలుగుతుంది.

అదేవిధంగా కొత్త మైన్స్‌లో సత్తుపల్లి, ఇల్లందు లాంటి చోట్ల.. ఇప్పుడు మనం చెప్పింది ఏంటి ప్రైవేటు వాళ్ళకి మైన్ ఓవర్ బర్డెన్ వరకే ఇవ్వాలి. చివరికి కోల్ కూడా వారికే ఇచ్చేస్తున్నారు. కోల్ కూడా వాళ్ళే కాంట్రాక్టర్లే తీస్తున్నారు. కోల్ అనేది చట్ట వ్యతిరేకం. దీన్ని ఎట్లా చేస్తారో నాకు తెలియదు. సార్, భట్టి గారు దయచేసి ఈ విషయాన్ని చూడండి. కోల్ వాళ్ళకి అప్పజెప్పకండి. ఆ సంస్థ చచ్చిపోతుంది. సింగరేణి వేల లక్షల కోట్లను ఇవ్వగల సంస్థ అది. జెన్‌కో లక్షల కోట్లు. అలాగే ఆర్.టి.సి. ఇలాంటివి వీటిని మనంతటు మనం చంపుకోవద్దని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. కోల్ మాత్రం ఖచ్చితంగా ప్రైవేటు వాళ్ళకి ఇవ్వద్దు. ఓవర్ బర్డెన్ ప్రైజెస్ కూడా మనమే ఇస్తున్నాము. ఇప్పుడు సత్తుపల్లి ఉంది మనం ఏమనుకున్నాం ప్రైవేటు వాళ్ళని అలా చేయొద్దు అనుకున్నాము. వాళ్ళు వచ్చారు. వచ్చినపుడు మనమే వాళ్ళకి రెడ్ కార్పెట్ పరచి, ఓవర్ బర్డెన్ ఇక్కడ వేసుకుని వందల ఎకరాలు వాళ్ళకి ఇస్తున్నాము సార్ మనం. దాని వల్ల మళ్ళీ అందరూ ప్రైవేటు వాళ్ళు వచ్చేస్తున్నారు. సరే, వద్దు అని ఇప్పుడు చెప్పే పరిస్థితిలో లేము. కానీ ఆ పాట మీరు పాడుకుంటే మన ప్రభుత్వానికే, సింగరేణికే రావాలి. సింగరేణికే రావాలంటే ఆ ఆక్షన్‌లో మనం పాల్గొనాల్సిందే. మనకు వస్తది. కానీ ఇట్లా వాళ్ళకి అన్నీ సౌకర్యాలు మనమే కల్పిస్తుంటే మనం వాళ్ళతో పోటీ పడలేము అధ్యక్షా. అందుకని దానిపైన శ్రద్ధ పెట్టమని కోరుతున్నాను.

చివరిగా ఆ ప్రాంత అభివృద్ధికి సంబంధించి డి.ఎం.ఎఫ్.టి, సి.ఎస్.ఆర్ ఫండ్లు ఉంటాయి. పూర్వం సింగరేణి సంస్థను కామధేనువుగా చూసుకున్నారు. సింగరేణికి వచ్చే డబ్బులన్నీ అన్ని చోట్లా పెట్టారు. ఆ పేర్లన్నీ నేను చెప్పను. ముక్కుపుడకలు అన్నారు, చెవులు అన్నారు. ఇంకేదేదో అన్నారు. కనకదుర్గమ్మ అన్నారు. ఇంకా ఏదేదో చెప్పారు. దయచేసి అటువంటివి చెయ్యకండి. ఎందుకంటే మొత్తం సింగరేణికి బెనిఫిట్ రావాలి. కాంగ్రెస్ పార్టీని గెలిపించిందంతా సింగరేణి కార్మికులే. సింగరేణి కార్మికులు ఉన్న చోట్ల అంతా మీరు గెలిచారు సార్. అందులో మా పాత్ర కూడా ఉంది. దయచేసి అక్కడ వచ్చే ఫండ్స్‌ని మనకి చట్టబద్ధంగా సి.ఎస్.ఆర్ క్రింద ఎంత వస్తదో, డి.ఎం.ఎఫ్.టి ఎంత వస్తదో ఆ ప్రాంతంలోనే వాటిని పెట్టండి. ఒక ప్రాంతమనే కాదు కదా! ఆ ప్రాంతాలకు ఉపయోగం ఉంటుందని తెలియజేస్తూ నాకీ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి(మునుగోడు):- ధన్యవాదాలు అధ్యక్షా. చాలా మంది సభ్యులు ఉన్నారు కాబట్టి ఎక్కువ సమయం తీసుకోను. డిటైల్డ్‌గా పోను. ఎందుకంటే మంత్రులు, ముఖ్యమంత్రిగారు కూడా వివరంగా సమాధానం చెప్తారు కాబట్టి. అధ్యక్షా, కరెంటు విషయానికి వస్తే గత అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో కూడా నేను మాట్లాడాను. ఆరోజు కూడా నేను చెప్పాను. వాళ్ళు చేసిన నిర్వాకం గురించి పదే పదే చెప్పడం మాకు కూడా ఇష్టం లేదు. ఎందుకంటే నిర్వాకం చేసి, నిర్ణయాలు తీసుకున్నాయనేమో సభకు వస్తలేదు. వీళ్ళని పట్టుకుని ఎన్నిసార్లు అడగాలి. అడిగీ అడిగీ మాకే యాష్టకు వస్తుంది. అసలు ఆలోచన చేయకుండా విద్యుత్ రంగంలో ఆరోజున్న పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని తెలంగాణ పునర్విభజన చట్టంలో

నాలుగువేల మెగావాట్ల ఎన్.టి.పి.సి పవర్ ప్లాంట్ పెడతామని చెప్పి, వాళ్ళ ఇన్వెస్టిమెంట్‌తోని పెడతామని చెప్పినా సరే, వాళ్ళు ఒప్పుకున్నా సరే, వాళ్ళు ముందుకు వచ్చినా సరే కనీసం సహకరించకుండా, ప్లాంట్ పెట్టకపోవడమే కాక హై రేట్ ఆఫ్ ఇంట్రెస్ట్‌తోని డబ్బులు తీసుకువచ్చి సింగరేణి గనులకు 250 కిలోమీటర్ల దూరంలో యాదాద్రి దగ్గర పవర్ ప్లాంట్ పెట్టారు అధ్యక్షా. ఆ కాస్ట్ నెంబర్లు చెప్పాలంటే చాల సమయం పడతది. పోయిన సారి కూడా చెప్పాను సభలో. వాళ్ళు అనుకున్న బడ్జెట్ ప్రకారం టెండర్లు కూడా పిలవకుండా బి.హెచ్.ఇ.ఎల్‌కి ఇచ్చారు. భద్రాద్రి పవర్ ప్లాంట్ అయినా, యాదాద్రి పవర్‌ప్లాంట్ అయినా.. నాకు సబ్జెక్టు ఉన్నది కాబట్టి పోయిన సారి నేను 2018 సంవత్సరంలో శాసనసభ్యునిగా ఉండి చాలా సార్లు మాట్లాడినాను. కానీ ఆరోజు దురదృష్టవశాత్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా, ప్రతిపక్షం లేకుండా చేసిన వ్యక్తులు ఈరోజు మాకు నీతులు నేర్పిస్తున్నారు అక్కడ ఉండి.

కాంగ్రెస్ అంటేనే కరెంటు, కరెంటు అంటేనే కాంగ్రెస్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో. ఉచిత పథకాన్ని తీసుకువచ్చింది కాంగ్రెస్ పార్టీ. అటువంటి కాంగ్రెస్ పార్టీని ఈరోజు ప్రజలు ఆశీర్వదించి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారి నాయకత్వంలో వాళ్ళు చేసిన తప్పులను సరిదిద్దడమే కాకుండా రాబోయే కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ఎన్నో సంస్కరణలను తీసుకువస్తున్నారు. మామూలుగా మిగులు బడ్జెట్‌తోని రాష్ట్రాన్ని అప్పజెప్తే బ్రహ్మాండంగా పనిచేయాల్సింది. ఆలోచన చేయకుండా ఎన్నో తప్పుడు నిర్ణయాలు తీసుకుని రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు. మేము మంచి పనులు చేస్తుంటే వారు ఫ్రస్టేషన్‌తో 15 నెలల నుంచి ముఖ్యమంత్రిగారు పదే పదే మా మంత్రులు.. అధ్యక్షా, మీరు చూస్తున్నారు మా మంత్రులు ఎంతో ఓపికతో మంచి సమాధానం చెప్తున్నారు. ప్రతి విషయంలో కూడా కాంగ్రెస్ పార్టీ ఎక్కడా కూడా ఏ విషయం దాచిపెట్టలేదు. ఫైనాన్స్ విషయంలో కానీ, కరెంటు విషయంలో కానీ ఏ విషయంలోనైనా వైట్ పేపర్ పెడుతున్నారు మా ముఖ్యమంత్రిగారు. ప్రజలకు తెలవాల్సిన బాధ్యత మా మీద ఉంది. కానీ ఈరోజు కూడా వారు మాట్లాడిన పద్ధతి, మమ్మల్ని విమర్శించే పద్ధతి, ఊ అంటే ఆ అంటే వాళ్ళు బైకాట్ చేసే పద్ధతి కూడా.. ప్రజలు ఇచ్చిన తీర్పుని కూడా గౌరవించకుండా.. మీరంటే ప్రతిపక్షం లేకుండా చేశారు. మేము ఆ పని చేస్తలేము. వదిలిపెట్టి మీరే పోతున్నారు. ఎందుకంటే మీ నాయకుడు లేడు. ప్రజా సమస్యలని ప్రభుత్వం దృష్టికి తీసుకువద్దామంటే, ఆయన రావట్లేదు. అది మీ తప్పు. మా తప్పు కాదది. అది ప్రజల తప్పు కాదు. బాధ అనిపిస్తుంది అధ్యక్షా.

మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మంచోడు కాబట్టి 15 నెలల నుంచీ మీరు ప్రశాంతంగా పడుకుంటున్నారు. లేకపోతే నిన్నటి దాకా ఒక లెక్క, రేపటినుంచి ఇంకొక లెక్క ఉంటది. మీరు గుర్తు పెట్టుకోండి. మీరు చూడండి. అధ్యక్షా, ఏది ఏమైనా నేను రాజకీయాల్లోకి పోదలచుకోలేదు.

2.20 మ. 2014 నుండి 2023 వరకు మీ ప్రభుత్వ హయాంలో, పోలీసుల్ని అధికారులని అడ్డుపెట్టుకుని ఏ విధంగా అరాచకాలు సృష్టించారో అందరికి తెలుసు. కాని ఇది కాంగ్రెస్ పార్టీ, ఇది కుటుంబ పార్టి కాదు. ఒక ప్రాంతీయ పార్టీ కాదు. ఒక జాతీయ పార్టీ. నేను సబ్జెక్టు డీవియేట్ కాను కాని, కరెంటు గురించి మాట్లాడతాను. ఈరోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత వాళ్లు అనుకున్నారు, వీళ్లకి పరిపాలన చేతకాదు. మేము మాత్రమే తెలివి కల వాళ్లం, వీళ్లకి తెలివి లేదు, వీళ్లు పరిపాలించలేరు అనుకున్నారు. వాళ్లకంటే మెరుగ్గా, ఒక్క నిమిషం కరెంటు పోకుండా, అత్యధికంగా, గరిష్ట డిమాండ్ ఉన్న సమయంలో కూడా నిరంతరాయంగా కరెంటు పంపిణీ మా కాంగ్రెస్ పాలనలో అందించాము. ఉచితంగా పేదలకు ఇచ్చినా, 200 యూనిట్లు గృహజ్యోతి పథకం కింద అందిస్తున్నాము. ఇది మీరు జీర్ణించుకోలేకపోతున్నారా, నిద్ర పట్టడం లేదా? మేము చేయలేము అనుకుంటున్నారా? విద్యుత్తు సరఫరా స్థితి గురించి చెబుతాను. యాదాద్రి పవర్‌ప్లాంట్ విషయంలోగాని, మిగతా పవర్ ప్లాంట్ల విషయంలో గాని లేదా renewable energy విషయంలోగాని ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది. రాబోయే పది నుండి 15 సంవత్సరాలకు సరిపోయే ప్రణాళికలు కూడా తయారుచేశాము. మీరు ఆ

విషయంలో ఏం బాధపడకండి. మీ కంటే మంచిగా మేము చేస్తాము. రాష్ట్ర ప్రజలకు, రైతులకు కరెంటు ఉచితంగా అందిస్తాము. మీరు అందించిన దానికంటే మెరుగైన విద్యుత్తును అందిస్తాము. పేదల గృహాలకు ఉచిత విద్యుత్తును అందించే బాధ్యత కాంగ్రెస్ పార్టీకి ఉంది. వాళ్లు చేసిన తప్పులు చెప్పాలంటే చాలా సమయం పడుతుంది. ఎప్పుడు తప్పుల గురించి చెప్పినా, లేచి గొడవ చేస్తున్నారు. మీరు కొంచెం అర్థం చేసుకొండి, ఎన్ని పొరపాట్లు చేశారో. మీరు దయచేసి అర్థం చేసుకొండి. మీకు ఎంతసేపు ఆ సైరన్ చప్పుడు, బుగ్గ కార్లు లేనిదే నిద్ర పట్టడం లేదు. అవి లేకపోవడం వలన అంతా పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారు. ఈ యాదాద్రి పవర్ ప్లాంట్ విషయంలో కూడా స్వయంగా మా ముఖ్యమంత్రిగారు, భట్టి విక్రమార్కగారు మానిటరింగ్ చేస్తున్నారు. ఆనాడు వాళ్లు అత్యధిక రేట్లకి అప్పు తీసుకొచ్చారు. మామూలుగా అయితే ఆ రోజు వాళ్లు ఆ నిర్ణయం తీసుకోవలసిన అవసరం లేకుండె. కాని తీసుకున్నారు. ఛత్తీస్‌ఘడ్ పవర్ ప్లాంట్ విషయంలో కూడా తప్పుడు నిర్ణయం తీసుకున్నారు. భద్రాద్రి విషయంలో కూడా ఇలాగే సూపర్ క్రిటికల్ టెక్నాలజీ విషయంలో తప్పుడు నిర్ణయమే తీసుకున్నారు. ఎన్ని సార్లు చెప్పినా బాధ అనిపిస్తుంది కాబట్టి, నేను చెప్పదలచుకోలేదు. కాని ఒక్కమాట చెప్పదలచుకున్నాను. ప్రజలు మాకు అధికారం ఇచ్చారు కాబట్టి కరెంటు విషయంలో అది లేనిమనకు గంట కూడా గడవదు. ఒక్క నిమిషం కూడా గడవదు. అటువంటి విద్యుత్తు విషయంలో మేము ఒక బాధ్యతగా ముందుకుపోతున్నాము. అలాగే హోం డిపార్టుమెంట్ విషయానికి వస్తే, అప్పుడు పనిచేసిన పోలీస్ అధికారులు కూడా బాధలు పడి, బలి పశువులై, విదేశాలకు పారిపోయారు. మొత్తం పోలీస్ యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకుని, అందరి ఫోన్లు ట్రాప్ చేసి, మునుగోడు ఉప ఎన్నికల్లో గెలవడం కోసం, పాపం వీళ్ల అధికార దాహానికి పోలీసులు బలైపోయారు. ఇప్పుడు వీళ్లు మాట్లాడుతుంటే, వీళ్లకి నేను ఏం చెప్పాలి అధ్యక్షా? అధికార దుర్వినియోగం అంటే, ఈ భారతదేశ చరిత్రలో అది బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలనలో జరిగింది. అక్రమాలు, దుర్మార్గాలు, అవినీతి, దోపిడీ, అహంకారపూరిత పరిపాలన జరిగిందంటే ఈ భారతదేశ చరిత్రలో అది BRS Party పాలనలో. పదేళ్ల కాలంలో జరిగింది, ఇది నిజం. మొత్తం ప్రజాస్వామ్యం ఖూని కాబడిందంటే ఈ భారతదేశ చరిత్రలో, BRS Party పదేళ్ల కాలంలో జరిగింది. వాళ్లు ఒప్పుకున్నా, ఒప్పుకోకున్నా, ఆ నాడు లా అండ్ ఆర్డర్ పరిస్థితి దిగజారింది. ఏ రాష్ట్రమైనా, ఏ దేశమైనా డెవలప్ కావాలంటే investments రావాలంటే, employment create కావాలంటే Law and Order correct గా ఉండాలి. గత పదేళ్ల కాలంలో అధికారిక లెక్కల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో 2014 నుండి 2023 వరకు 8,742 హత్యా కేసులు నమోదు అయినాయి. 18,246 అత్యాచార కేసులు నమోదు అయినాయి. అలాగే దొంగతనాలు 1,30,521 కేసులు నమోదు అయినాయి. 469 దోపిడిలు, 5051 లూటిలు ఇంకా BRS నేతల ఒత్తిడితో మరెన్నో కేసులు పోలీసులు రికార్డు కూడా చెయలేదు. మీరు చెప్పమంటే నా దగ్గర వివరాలు అన్నీ ఉన్నాయి. కాని ఇంకా ఎంతో మంది సభ్యులు మాట్లాడవలసి ఉంది. ముఖ్యమంత్రిగారు సమాధానం చెబుతారు. కాబట్టి నేను ఎక్కువగా లోతుల్లోకి పోవడం లేదు. వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు మంథనిలో లాయర్ దంపతుల హత్య కేసు. అలాగే నగరంలో Outer Ring Road ప్రాంతంలో వెటర్నరి డాక్టర్ హత్య కేసు. ఆ రోజుల్లో భూసేకరణ ఎలా చేసేవారంటే పోలీసులని పెట్టి, బెదిరించి, మా శివన్నగుడెం రిజర్వాయర్ దగ్గర జరిగింది. భూ నిర్వాసితులకి R&R Package ఇవ్వకుండా పోలీసుల్ని పెట్టి, ప్రాజెక్టు పనులు నడిపించారు. ఆ ప్రాజెక్టులో నీళ్లు వచ్చేది లెదు, చచ్చేది లెదు. తెలంగాణ కోసం రైతులు, సర్వజనులు ఉద్యమం చేశారు. వాళ్ల పదేళ్ల కాలంలో పోలీసులని పెట్టి రైతుల దగ్గర భూములను లాక్కున్నారు. అది మీ Law and Order. పోలీసులని ఆ విధంగా వాడుకున్నారు. మంథని నియోజక వర్గంలో BRS నాయకుల అరాచకాలు, గట్టు వామనరావుగారి హత్య. ఇసుక మాఫియా గురించి చెప్పవలసిన అవసరం లేదు. మా నల్గొండ జిల్లాలో కోట్ల రూపాయల ఇసుక అక్రమంగా దందా చేశారు. వాళ్ల కాలంలో real estate వ్యాపారం చాలా బాగా సాగింది. బలవంతంగా భూములు గుంజుకున్నారు. మొత్తం settlements. అది వారి Law and Order. కాని ఈ రోజు కాంగ్రెస్ పార్టీ వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి

రేవంత్‌రెడ్డిగారి నాయకత్వంలో ఈ రోజు ప్రజలు ప్రశాంతంగా ఉన్నారు. ఒక సామాజిక తెలంగాణ వైపు, పేదల ప్రభుత్వం వచ్చింది, ప్రజా ప్రభుత్వం ఏర్పడింది, ప్రతి ఒక్కరు కూడా ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. దయచేసి, ప్రతిపక్ష సభ్యులు ఆలోచన చేసి, ప్రజా పాలన సాగిస్తున్న కాంగ్రెస్ పార్టీకి సూచనలు, సలహాలు ఇవ్వండి గాని, ప్రతి రోజు అసెంబ్లీలో కొట్లాడుతాం అనడం మంచిది కాదు. మీకు అధికారం కావాలనుకుంటే ప్రజల కష్టాలు మాట్లాడండి, వాళ్ల తరపున మాకు చెప్పండి గాని, మీరు సభలో ఈ విధంగా అల్లరి చేయడం మంచిది కాదు. మిమల్ని కూడా అన్నారు అధ్యక్షా, ఈ సభ మీ సొంతం కాదు అని. మరి గత అసెంబ్లీలో మా గొంతు వినిపించకుండా చేయలేదా వాళ్లు? బయటకు పంపించారు. మరి అప్పుడు ఎక్కడికి పోయింది ఈ ప్రజాస్వామ్యం? అప్పుడు మా గొంతు నొక్కలేదా? అందుకనే ప్రజలు మిమ్మల్ని అటు పంపించి, మమ్మల్ని ఇటు పంపించారు. చరిత్రలో ఎప్పుడైనా సరే, చివరికి ధర్మం గెలుస్తుంది. ఆ ధర్మం నిలబడింది కాబట్టే ఈ రోజు కాంగ్రెస్ పార్టీ ఇక్కడుంది. మీ దుర్మార్గమైన పాలన పదేళ్లు. అది ప్రజలు చూశారు.

అధ్యక్షా, వీళ్ల గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. మనం ప్రజల పక్షాన, వాళ్లకి మనం ఇచ్చిన హామీల గురించి చర్చించే విషయంలో, ఒక్క నిమిషం వృథా చేయకుండా, ఈ తెలంగాణ ప్రజల కోసం పని చేద్దాం. వీళ్ల సంగతి ప్రజలు చూసుకుంటారు. వీళ గురించి తక్కువ మాట్లాడాలని నిర్ణయానికి వచ్చాం కాబట్టే ఎక్కువ మాట్లాడదలుచుకోలేదు. ప్రతిపక్షం గురించి. మొన్న పార్లమెంట్ ఎన్నికల్లో గుండుసున్నా గురించి ముఖ్యమంత్రిగారు చెప్పారు కదా. కాబట్టి మీకు మళ్లా భవిష్యత్తు లేదు. వెయ్యి జన్మలెత్తినా తెలంగాణలో BRS Party అధికారంలోకి రాదు. మీకు నేను చెబుతున్నా, అర్థం చేసుకోండి. ఎప్పుడైతే BRS అని పేరు మార్చారో, అప్పుడే మీ పని ఖతం అయిపోయింది. సరే, ఎమ్మెల్యేగా గెలిచారు కాబట్టి రండి, హుందాగా ప్రవర్తించండి. మంచి సలహాలు, సూచనలు ఇవ్వండి గాని, అనవసరంగా మీరు మమ్మల్ని రెచ్చగొడితే ప్రజలు మెచ్చరు. మేము ప్రజల పక్షాన నిలబడి ఉన్నాము. ఇచ్చిన హామీల అమలు గురించి మా ప్రభుత్వం పనిచేస్తున్నది.

2.30 మ. అన్నింటికంటే ముఖ్యమైనఅంశం ఇందిరమ్మ ఇండ్లు అధ్యక్షా. ఎంతోమందికి రూపాయి ఆస్తి లేక రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేదలు, ఎండకు ఎండి, వానకు తడుస్తూ, మాకు ఇండ్లు రాకపోతాయా అనే ఆశతో తెలంగాణ వస్తే మంచి జరుగుతుందని వీళ్ల మాటలు నమ్మి ఒక్కసారి కాదు రెండుసారి కూడా 90 సీట్లతో గెలిపించి రెండు సార్లు ప్రజలు వీరికి అధికారం ఇచ్చారు. ఇండ్లు లేని పేదవారికి, నమ్ముకున్న పేదవారికి మళ్లీ వీళ్లు మొండిచెయ్యి చూపించారు. కానీ ఈసారి మాత్రం ఈ అన్నం పెట్టే చెయ్యి, కాంగ్రెస్ పార్టీ చెయ్యి ఎవరి కోసమైతే అధికారంలోకి వచ్చిందో , ఎవరికోసమైతే పనిచేస్తుందో వారికి తప్పకుండా ఇండ్లు కట్టించి ఇస్తాము. ఈరోజు గౌరవ ముఖ్యమంత్రిగారు, మంత్రిగారైన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిగార్ల నాయకత్వంలో గ్రామాల్లో అర్హులైన నిరుపేదలకు సొంత స్థలం ఉండి ఇండ్లు లేని వ్యక్తులకు ఈ సంవత్సరం, వచ్చే సంవత్సరం, రాబోయే సంవత్సరాల్లో కూడా మొదటి ఫేజ్‌లో తప్పకుండా ఇండ్లు కట్టిస్తాము. గంటలు గంటలు మాట్లాడే రాజకీయ ప్రసంగాలు చేయదల్చుకోలేదు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చే విషయంలో వెనకకి పోయారు, విఫలమయ్యారని ప్రజలందరికి విపరీతమైన గోబెల్స్ ప్రచారం చేసి బదనాం చేశారు. మీ ద్వారా తెలంగాణ ప్రజలకు, తెలియజేసేదేమంటే వీరు చేసిన నిర్వాకం వల్ల మా కాంగ్రెస్ ప్రభుత్వం కాబట్టి తెలంగాణలో ఉన్న ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టి ఇచ్చిన హామీలను ఒకొక్కటిగా నెరవేర్చాలని ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేవంత్ రెడ్డిగారి నాయకత్వంలో ముందుకు వెళుతున్నాము. పేదల కన్నీరు తుడవడం కోసం నిజాయితీగా, నిర్విరామంగా కష్టపడి ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని మీద్వారా తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి(గద్వాల్):- ధన్యవాదాలు అధ్యక్షా. మా గద్వాల్ నియోజకవర్గంలో ఇరిగేషన్‌కు సంబంధించి చాలా సమస్యలున్నాయి. జోగులాంబ గద్వాల్ జిల్లాలో ర్యాలంపాడు రిజర్వాయర్ 12 టీఎంసీలు అంటే 2లక్షల ఎకరాలకు నీటి పారుదల ఉన్న రిజర్వాయర్ ఇది. ఈరోజు కష్టాలలో మునిగిపోయింది. లాస్ట్ టైము గౌరవ ముఖ్యమంత్రిగారిని రిక్వెస్టు చేశాను. దీనిని 4 టీఎంసీలు నింపుకునే విధంగా రెస్టోర్ చెయ్యాలని కోరుతున్నాను.

పాలమూరు-రంగారెడ్డి జిల్లాల్లో రాబోయే కాలంలో కృష్ణానది కష్టాలు కూడా ఎక్కువవుతున్నాయి. దీనిలో నీళ్లు లేకపోవడం వల్ల మొన్ననే కర్ణాటక నుండి గౌరవ ముఖ్యమంత్రిగారు చెబితే 1 టీఎంసీ నీళ్లు ఇవ్వడం జరిగింది. ఖచ్చితంగా గుడ్డందొడ్డి దగ్గర 15 టీఎంసీల రిజర్వాయర్ కట్టుకుంటే మనకు కృష్ణానది మీద ఉన్న అన్ని ప్రాజెక్టులకు నీళ్లందే అవకాశముంటుంది. గతంలో పాలమూరు అంటేనే వలసలకు నిలయమైన పరిస్థితి నుండి ఇప్పుడే స్టాండర్డ్‌గా పంటలు పండించుకునే అవకాశం వచ్చింది. గతంలో ముఖ్యమంత్రిగారిని చాలా సార్లు రిక్వెస్ట్ చేసాను. దీని విషయంలో మరొకసారి వెనుకకు పోకుండా ఖచ్చితంగా ఈ ప్రాజెక్టును చేపట్టాలని దయచేసి మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని మరొకసారి రిక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి (గౌరవ ముఖ్యమంత్రి):- హోంశాఖకు సంబంధించిన చర్చ, శాంతి భద్రతలపై చర్చ, ఆన్‌లైన్ బెట్టింగ్, బెట్టింగ్ యాప్‌లు, ఆన్‌లైన్ రమ్మీ వీటికి సంబంధించిన విషయాల మీద సభలో కంటిన్యూగా చర్చ జరగడం, బయట ఆందోళనకరమైన పరిస్థితులుండడం, సిద్ధిపేట శాసన సభ్యులు హరీష్‌రావుగారు ఆన్‌లైన్ బెట్టింగ్ మీద మరియు బెట్టింగ్ యాప్‌ల వల్ల పేదలు బలవుతున్నారని, ఆన్‌లైన్ రమ్మీ గేముల వల్ల పేదలకు తీరని నష్టం జరిగి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని రకరకాల ఆందోళనల గురించి మాట్లాడి వీటి మీద ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

గత ప్రభుత్వం 2017లో ఆన్‌లైన్ బెట్టింగ్, ఆన్‌లైన్ యాప్‌లను నిషేధం చేస్తూ, చట్టాన్ని తీసుకొనివచ్చింది కానీ, దానిని పకడ్బందీగా అమలు చేయడంలో కొంత నిర్లక్ష్యం జరిగి ఈ మధ్యకాలంలో అది వేగంగా తెలంగాణ రాష్ట్రంలో దుర్వినియోగం జరుగుతుంది. అందువల్ల పక్క రాష్ట్రాలు, దేశము, ఇతర దేశాలు.. ఒక రకంగా చెప్పాలంటే ఈ నేరం రాష్ట్రస్థాయి నుండి మొదలు పెడితే అంతర్జాతీయ స్థాయి వరకు వివిధ రకాల సంస్థలు, వ్యక్తులు రకరకాల దేశాలకు సంబంధించిన నేరగాళ్లందరూ కూడా ఇందులో పాల్గొంటున్నారు. దీనిని తాత్కాలికంగా పోలీస్ స్టేషన్‌లోనో, ఒక పరిధిలో విచారణ చేపడితే ఈ సమస్యకు సమూలమైన పరిష్కారం కనుగొనే పరిస్థితి లేదు కాబట్టి, డిజిటల్‌గా ఆన్‌లైన్ బెట్టింగ్ గానీ, ఆన్‌లైన్ యాప్‌లు గానీ, ఆన్‌లైన్ రమ్మీ లాంటి గేములు జరుగుతున్న దాని పట్ల రాష్ట్రప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని, కఠినంగా వ్యవహరించాలని నిర్ణయం తీసుకున్నది. నేను ఎవరి మీద ఆరోపణలు చేయడంగానీ వీటిని ప్రత్యక్షంగా, పరోక్షంగా అనుమతిచ్చి ప్రోత్సహించినటువంటి వివరాల జోలికి నేను వెళ్లదలుచుకోలేదు.

రాష్ట్ర ప్రభుత్వం స్పష్టంగా బెట్టింగ్ యాపులను, ఆన్‌లైన్ బెట్టింగ్‌లను, ఆన్‌లైన్ రమ్మీ గేముల పట్ల అప్రమత్తంగా ఉండడమే కాకుండా కఠినంగా వ్యవహరించాలని ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. దీనిని నిరోధించడానికి, నిషేధించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి వీలైతే సీబీసీఐడితో గానీ, అధికారులతో గానీ సమీక్ష చేసిన తరువాత ఒక స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్‌ను వేసి కఠినంగా వ్యవహరించాలని ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. దీనిలో ప్రధానంగా రెండు సంవత్సరాల కంటే మించి శిక్ష లేదు అనే విధంగా గత చట్టంలో రూపొందించారు. రాబోయే అసెంబ్లీ సమావేశాలలో ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ నిర్వాహకులకే కాదు, ఆడవాళ్లను, బాధితులను, వీటిని అడ్డగోలుగా నిర్వహిస్తున్న వారి పట్ల శిక్షను పెంచడానికి చట్టాలను కూడా సవరించుకోవలసిన అవసరమున్నది. ఎక్కువకాలం కఠినమైన శిక్షలుంటాయని తెలిసినప్పుడే నేరాలు తగ్గుతాయి. కాబట్టి, దీనికి సంబంధించి పూర్తి స్థాయిలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నిర్ణయించడంతోపాటు ఈరోజు గుట్కావంటి నిషేధిత పదార్థాలు మార్కెట్‌లో ఎక్కువగా సరఫరా జరుగుతున్నట్లు మా దృష్టికి వచ్చినందున వీటి పట్ల కూడా మేము అప్రమత్తంగా ఉండాలని ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

అందుకే ఆన్‌లైన్ బెట్టింగ్, ఆన్‌లైన్ యాపులు, ఆన్‌లైన్ రమ్మీలు చేసిన వారిపై పోలీసులు కేసులు నమోదు చేసి వాటికి ప్రచారం కల్పించిన వారిని పిలిచి పోలీస్ స్టేషన్‌లో విచారించడం జరుగుతున్నట్లు ఈరోజు నిన్న మొన్న టెలివిజన్‌లలో, వార్తా పత్రికల్లో వచ్చింది. వాటికి ప్రచారం కల్పించిన వారిని పోలీస్ స్టేషన్‌కు పిలిచి వాళ్లను విచారించడం ద్వారా ఈ సమస్యకు శాశ్వతంగా పరిష్కారం దొరకదు. వీటిని

నిర్వహించేవారిని, ప్రమోట్ చేసేవారిని చివరికి ఈ యాప్‌ల ద్వారా లబ్ధి పొందుతున్న వాళ్లని పూర్తి స్థాయిలో విచారించి, కఠినమైన చర్యలు తీసుకున్నప్పుడే సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. అందుకే దీనిని పూర్తి స్థాయిలో విచారించాలంటే ప్రక్కరాష్ట్రాలు, ప్రక్క దేశాలలో కూడా విచారణ చేయవలసిన పరిస్థితులున్నందున పూర్తి స్థాయిలో అన్ని అధికారాలను కట్టబెట్టేవిధంగా ఒక స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్‌ను ఏర్పాటు చేసి ఈ రాష్ట్రప్రభుత్వం వాళ్ల మీద పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నదని తమరి ద్వారా ఈ సభకు, సభ్యులందరికీ, తెలంగాణ సమాజానికి ఒక స్పష్టమైన ప్రభుత్వ విధానాన్ని మేము పంపించదలుచుకున్నాము. ఎవరైనా ఇందులో ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రోత్సహించినా, ప్రకటనలకు సహకరించినా, నిర్వహణలో భాగస్వాములైనా వారినెవ్వరిని కూడా రాష్ట్ర ప్రభుత్వం వదిలిపెట్టదు. ఈ రాష్ట్రంలో ఖచ్చితంగా సైబర్ నేరాల పట్ల కఠినంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడం జరుగుతుంది.

2.40 మ. రాష్ట్రప్రభుత్వం అప్రమత్తంగా ఉంటుంది. ఇలాంటి నేరగాళ్ళ పట్ల కఠినంగా వ్యవహరిస్తుంది. ఈ సభ ద్వారా సభ్యులందరికీ ఈ ప్రకటన ద్వారా ఒకటే మాట చెప్పదలచుకున్నాను. Special Investigation Team ఏర్పాటు చేస్తున్నాము. తద్వారా అందరినీ కఠినంగా అణచివేయడమే కాకుండా చర్యలు తీసుకుంటామని తమద్వారా తెలియజేస్తున్నాను.

(ఈ సందర్భంగా అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు.)

అదేవిధంగా శాంతి భద్రతలపై చాలాసార్లు, చాలా విషయాలు మాట్లాడుతున్నారు. నేను ఎక్కువ విషయాలు చెప్పదలచుకోలేదు కానీ, గత ప్రభుత్వంలో కొన్ని దారుణమైన సంఘటనలు జరిగినప్పుడు తీసుకున్న చర్యలు వాటి వివరాలన్నీ ఈ సభలో చర్చించుకుందామంటే, మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. ఎక్కడైనా చెదురుమదురు సంఘటనలు జరిగినా, అనుకోకుండా ఎవరైనా నేరానికి పాల్పడినప్పుడు.., నేరం అనేది ముందస్తు సమాచారం ఇచ్చి చేయరు. నేరం జరిగిన వెంటనే ప్రభుత్వాలు వ్యవహరించిన తీరు అత్యంత కీలకం, అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నది. అందుకే మొన్న రైల్‌లో జరిగిన సంఘటన రైల్వే పోలీసుల పరిధిలో ఉన్నప్పటికీ, మేము తక్షణమే చర్యలు తీసుకోవడానికి అన్ని రకాలుగా పోలీసులను అప్రమత్తం చేశాము. ఏ చిన్న సంఘటన జరిగినా రాష్ట్రం మొత్తం అప్రమత్తంగా ఉంటుంది. ఆనాడు ఔటర్ రింగు రోడ్డు దగ్గర వెటర్నరీ డాక్టర్‌ను.., మీకు తెలుసు అధ్యక్షా. సాయంత్రం పూట అక్కడున్న ఆ డాక్టర్ పట్ల జరిగిన పరిస్థితులు, పరిణామాలు అందరం చూశాము. అదేవిధంగా న్యాయవాదులు వామనరావు గారి దంపతులు.. మమ్మల్ని చంపుతారు, మమ్మల్ని చంపేందుకు ప్రయత్నం చేస్తున్న వాళ్ళు ప్రభుత్వంలో ఉన్నవాళ్ళు, ప్రభుత్వానికి సంబంధించిన వాళ్ళేనని, వారు మమ్మల్ని చంపడానికి ప్రయత్నం చేస్తున్నారని, మాకు సెక్యూరిటీ ఇవ్వాలని హైకోర్టులో పిటిషన్ వేయడమే కాకుండా కోర్టులో వాదించి వస్తుంటే నడిబజారులో నరికి చంపారు. నడిబజారులో హైకోర్టు న్యాయవాదులను నరికి చంపితే, ఈ నాటికి చంపిన వారిపై రకరకాలుగా.., ఆరోజు కేసులో ఉన్నవారిని తప్పించి సుప్రీంకోర్టులో రాష్ట్రప్రభుత్వమే సీబీఐ విచారణకు కేసు వేస్తే, ఈరోజు సీబీఐ విచారణ కోసం రాష్ట్ర ప్రభుత్వానికేమీ అభ్యంతరం లేదు. విచారణకు ఆదేశాలివ్వండని చెప్పే పరిస్థితి.., న్యాయవాదులను చంపితే కూడా ఆనాటి ప్రభుత్వం ఏ మాత్రం కూడా స్పందించలేదు.

అంతేకాకుండా తమరికి తెలుసు. సింగరేణి కాలనీ., అది మహేశ్వరం నియోజకవర్గంలోకి వస్తుందనుకుంటా, సంతోష్‌నగర్ అవుతల, చంపాపేట్ ప్రక్కన. 6 సంవత్సరాల బాలికను గంజాయి మత్తులో రేప్ చేసి మర్డర్ చేస్తే, ఆనాటి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదు. 2020 సంవత్సరంలో దేశంలోనే మహిళల పట్ల జరిగిన అత్యాచారంలో ఆనాటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 4వ స్థానాన్ని సాధించింది. మహిళలు, చిన్నారులపై జరిగిన అఘాయిత్యాలలో National Commission for Protection of Child Rights (NCPR) ఇచ్చిన నివేదిక ప్రకారం రాష్ట్రం 4వ స్థానంలో ఉండేది. ఈ విధంగా ఒక దగ్గర కాదు. ఎన్నో సంఘటనలు జూబ్లీహిల్స్‌లో మైనర్ బాలికను పబ్‌లో నుండి తీసుకెళ్ళి అక్కడికక్కడే రేప్ చేస్తే, రేప్ చేసిన వారిని.., టీఆర్ఎస్ నాయకుని కుమారుడే అందులో ప్రత్యక్షంగా పాల్గొని, వారిని కాపాడేందుకు ప్రయత్నం చేశారు.

అదేవిధంగా వక్ఫ్ బోర్డు ఛైర్మన్ కొడుకే కేసులో ఉన్నారని కేసు కట్ చేయడం జరిగింది. నేను ఎక్కువ దూరం వెళ్ళి ఆరోపణలు చేయదలచుకోలేదు. ఆరోజు ఉన్న మంత్రిగారి కుటుంబానికి సంబంధించిన వారిపై వచ్చిన ఆరోపణలు మీ అందరి దృష్టికి వచ్చాయి. ఈరోజు ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు మనందరం బాధితుల పట్ల సానుభూతితో ఉండి, నేరగాళ్ళ పట్ల కఠినంగా వ్యవహరించడానికి సహకరించాలి. ఆ విధంగా కాకుండా ఇదేదో ప్రభుత్వమే ప్రత్యేకంగా ఈ చర్యలు చేసేవారిని కాపాడుతుంది అన్నట్లు ప్రధాన ప్రతిపక్ష పార్టీ ఈ రకంగా ఆరోపణలు చేయడం, తద్వారా ఒక ఆందోళనకరమైన పరిస్థితి కల్పించి తెలంగాణ రాష్ట్రంలో వచ్చే పెట్టుబడులను రానివ్వకుండా.., పెట్టుబడులు ఎప్పుడు వస్తాయి అధ్యక్షా? శాంతి భద్రతలు పెట్టుబడిదారులకు రక్షణ కల్పించినప్పుడే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయి. ఈరోజు ఏ మంచి చేపడదామని అనుకున్నా ఒక దురుద్దేశాన్ని ఆపాదించి., దురుద్దేశం ద్వారా తెలంగాణ రాష్ట్రం మొత్తం కుప్ప కూలిపోయింది. ఈ రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవు, మీరు పెట్టుబడులు పెట్టకండి, ఈ రాష్ట్రం దివాళ తీస్తే మాకు సంతోషం కలగదు అన్నట్లు ఈరోజు మాట్లాడటం సమంజసం కాదు.

రాష్ట్రంలో శాంతి భద్రతలు 2004 నుండి 2014 వరకు ఏది ఎట్లు ఉన్నా, ఈరోజు హైదరాబాద్ నగరంలో ప్రధానంగా శాంతి భద్రతలు విషయంలో ప్రభుత్వం ఏ మాత్రం రాజీ పడకుండా మేము చేసిన ప్రయత్నాలు తెలంగాణ రాష్ట్రఅభివృద్ధికి ఎంతో అనుకూలించాయి. లక్షలాది, వేలాది కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చి లక్షలాది ఉద్యోగ, ఉపాధి అవకాశాలు తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ నగరంలో ఎందుకు వచ్చాయి అధ్యక్షా? ఆనాటి ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలు నేరగాళ్ళ పట్ల వ్యవహరించిన తీరు కఠినంగా వారిని అణిచివేయడంతో ఈ రాష్ట్రానికి పెట్టుబడులు, సంస్థలు వచ్చాయి. ఈ రోజు సైబరాబాద్ ప్రాంతం గానీ, హైటెక్‌సిటీ ప్రాంతం గానీ, ఓఆర్ఆర్ ప్రాంతం గానీ, ఎయిర్‌పోర్ట్ ప్రాంతం గానీ, గచ్చిబౌలి గానీ, రాయదుర్గం గానీ ఇలా చెప్పుకుంటే వెళితే, ఇవన్నీ ఎప్పుడు విస్తరించాయి అధ్యక్షా? ఎప్పుడు అభివృద్ధి చెందాయి? హైదరాబాద్ నగరంలో ఒకనాడు ఉమ్మడి రాష్ట్రంలో లేకపోతే అంతకంటే ముందు మత కల్లోలాలుంటే, అందరినీ కలుపుకొని వాటిని అణిచివేసిన తరువాత.., ఈ రాష్ట్రం అంటే శాంతి భద్రతలకు ఒక వేదిక అని తయారు చేసిన తరువాత మనకు పెట్టుబడులు వచ్చాయి. విస్తరణలో భాగంగా రోడ్లు, మెట్రో, ఫ్లైఓవర్లు, కృష్ణానది జలాలు, గోదావరి జలాలు ఈ విధంగా ప్రతిదీ హైదరాబాద్ యొక్క మౌలిక వసతులను పెంచడమే కాకుండా శాంతి భద్రతలను కాపాడడంతో మన రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చాయి. ఈ రోజు మంచి ఉద్దేశంతో చేపట్టిన చర్యలను కూడా మీ స్వార్థం కోసం ఈ ప్రభుత్వం విఫలం చెందిందని చిత్రీకరించాలనే ఆలోచనతో ప్రభుత్వంపై, కాంగ్రెస్ పార్టీపై చేసే దాడిలో భాగంగా తెలంగాణ రాష్ట్రఅభివృద్ధి మీద కూడా మీరు యాసిడ్ దాడులు చేసే పరిస్థితుల వచ్చాయి. తెలంగాణ కుప్పకూలాలనే ఒక ఆలోచనతో కుట్రపూరితంగా అన్ని రకాల వేదికలపై తప్పుడు ప్రచారం చేయడం వల్ల ఈ రోజు తెలంగాణ ప్రతిష్టను మసకబార్చే ప్రయత్నం చేస్తున్నారు. దయచేసి ఇటువంటి కుట్రలు చేయకూడదని తమద్వారా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ కుట్రలు తెలంగాణ రాష్ట్రానికి ప్రయోజనం కాదు.

భవిష్యత్తులో మీరు అధికారంలోకి రావాలనే ఆలోచన చేస్తున్నామని పదే పదే చెప్తున్నారు. చాలా దగ్గర్లో వచ్చేసారి మేము అధికారంలోకి వస్తామని అంటున్నారు. వచ్చేసారి మీరు అధికారంలోకి రావాలంటే రాష్ట్రం దివాళ తీసి రాష్ట్రం మొత్తం తగలబడిపోయి, రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా వచ్చిన పెట్టుబడులు ఇతర రాష్ట్రాలకు తరలిపోయి, ఇది జరిగితే ఈ రాష్ట్రానికి ఏమైనా ప్రయోజనం జరుగుతుందా? ఎందుకు విజ్ఞతతో 10 సంవత్సరాలు ప్రభుత్వాన్ని నడిపించారు. గతంలో కూడా 20 ఏండ్లో 30 ఏండ్లో ప్రభుత్వంలో పనిచేశాము. తెలంగాణ కోసం ఉద్యమాలు చేశామని ఏ నాయకులు చెప్పుకుంటున్నారో, మీకు social responsibility లేదా, only political responsibility, only power mongersగా మారి అధికారం మాకు ఉండాలి. అధికారం పోతే ఒక్కక్షణం కూడా మేము భరించలేము. అధికారం లేకుంటే ఒక్కక్షణం కూడా మేము ఉండలేము అనే విపరీతమైన పోకడలు ఏ విధంగా తెలంగాణ సమాజానికి మేలు చేస్తాయి. ఈ రోజు తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ చిత్ర పటం మీద పెట్టాలని చేస్తున్న

ప్రయత్నాలను మేము నిరంతరం పెట్టుబడులను ఆకర్షించి ఉగ్యోగ, ఉపాధి అవకాశలు పెంచాలని ఏదైతే ప్రయత్నం చేస్తున్నామో, శాంతి భద్రతలను కాపాడాలని మేము నిర్విరామంగా చేస్తున్న కృషి మేము వచ్చిన తర్వాత గణేష్ నిమజ్జనం కావచ్చు, మొహర్రం, బక్రీద్ ఈ విధంగా అన్ని మతాలకు సంబంధించిన పండుగల్లో ఈ 15 నెలల్లో ఎక్కడైనా చిన్న చెదురుమదురు సంఘటనలు జరిగాయా అధ్యక్షా? శాంతి భద్రతల విషయంలో మేము రాజీపడ్డామా అధ్యక్షా? ఈ రాష్ట్రాన్ని దేశానికే ఒక ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్ది అత్యధికంగా విదేశీ పెట్టుబడులను తీసుకొచ్చి, inflation విషయంలో, ధరల నియంత్రణలో దేశంలో మొదటి స్థానంలో తెలంగాణ రాష్ట్రం ఉంది.

(ఈ సందర్భంగా అధికారపక్ష పార్టీ వారు బల్లలు చరిచారు.)

1.3% inflation ఉన్న రాష్ట్రం భారతదేశంలో ఏదైనా ఉందంటే అది తెలంగాణ రాష్ట్రమే అధ్యక్షా. ధరలు నియంత్రించడంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో, నిరుద్యోగ సమస్యను తగ్గించడంలో, State owned tax collectionలో ప్రతి దానిలో దేశంలో మొదటిస్థానంలో తెలంగాణ రాష్ట్రం నిలబడింది. దేశంలోనే ఇతర రాష్ట్రాలలో రాష్ట్ర స్వంత పన్నుల వసూళ్ళలో తెలంగాణ రాష్ట్రం 88 శాతం పన్నులను వసూలు చేసి దేశంలోనే నెంబర్‌వన్ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం నిలబడింది. మహారాష్ట్ర నెంబర్ 2, మిగతా రాష్ట్రాలు ఆ విధంగా ఉంటే, ప్రధానమంత్రి గారు ప్రాతినిథ్యం వహించే గుజరాత్ ఆరు/ఏడు స్థానంలోకి వచ్చింది. ఇవన్నీ కూడా మా సహచర మంత్రులు, అధికారులు అందరూ కష్టపడి చేస్తున్న ప్రయత్నాన్ని మీరు అభినందించండి. అప్పుడే అంత ఆత్రము, తాపత్రయము, అసహనం ఎందుకని నేను అడుగుతున్నాను. కడుపు నిండా విషం పెట్టుకొని ఎందుకు ఈ మాటలు? మీరు నిజంగా మీ అనుభవాన్ని రంగరించి సూచనలు చేయండి. ఒకప్పుడు ప్రధాన ప్రతిపక్షనాయకుడిగా అక్కడే జానారెడ్డిగారు కూర్చొని, మీరు తీసుకుంటున్న నిర్ణయాలకు వారు ప్రభుత్వానికి ఏ విధంగా సలహాలు, సూచనలు ఇచ్చారో గుర్తు చేసుకొని జానారెడ్డిగారిని మీరు ఆదర్శంగా తీసుకోండి. ఆనాడు మా పార్టీ ప్రయోజనాలకంటే, రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమని పెద్దలు జానారెడ్డిగారు మొట్టమొదటి ప్రతిపక్ష నాయకుడిగా ఒక సాంప్రదాయాన్ని వారు ఏర్పాటు చేశారు. ఆ సాంప్రదాయాలను ప్రతిపక్ష నాయకుడిగా భట్టి విక్రమార్క గారు కొనసాగించారు.

2.50 మ. మీరు కక్ష కట్టి ప్రతిపక్ష హోదా తీసినా, మీరు మైకు ఇచ్చినా ఇవ్వకపోయినా, మీరిచ్చిన కొద్ది సమయంలో కూడా వారు ప్రతిపక్ష నాయకుడిగా మీకు ఎన్నో రకాలుగా సూచనలు ఇచ్చే ప్రయత్నం చేశారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలలో ఉన్న లోపాలని ఎత్తిచూపడమే కాకుండా, మీకు సహేతుకమైన సలహాలు, సూచనలు ఇచ్చే ప్రయత్నం ఆనాడు ప్రతిపక్షనాయకులుగా భట్టి విక్రమార్కగారు, జానారెడ్డిగారు చేశారు. ఈరోజు మేము కూడా మీ నుంచి ఆశిస్తున్నాము.

మీరు ఎంత చేసినా, ఎగిరెగిరి దంచినా, ఎగరకుండా దంచినా మీకు వచ్చే కూలీ అంతనే. మళ్ళీ ఎన్నికలు 2029వ సంవత్సరంలో వస్తాయి అధ్యక్షా. వాళ్ళు తాపత్రయ పడ్డంత మాత్రాన, వాళ్ళు ఆవేదన చెందినంత మాత్రాన వాళ్ళు హడావుడి పడినంత మాత్రాన, ప్రతీ సంవత్సరం ఎన్నికలు రావు అధ్యక్షా. అప్పుడే ఒకాయన అంటాడు. ఎలక్షన్లు వచ్చేశాయని, బైఎలక్షన్లు వచ్చేసినాయని అంటాడు ఒకాయన. టికెట్లు పంచుతాడు ఒకాయన. ఆయన టికెట్లు పంచాడు కదా, నేనూ పంచాలని ఇంకొకాయన వెళ్ళి ఆయనా పంచుతాడు. వాళ్ళ పోటీ మా చావుకి వస్తున్నది అధ్యక్షా. వాళ్ళకి అంతర్గతంగా ఏమన్నా ఉంటే ఉండనివ్వండి. వాళ్ళ ఇంట్లో తేల్చుకోమనండి, మాకేమీ అభ్యంతరం లేదు. ఒకాయన పొద్దున్నే ప్రెస్‌మీట్ పెడితే, మధ్యాహ్నం ఒకాయన ట్విట్టర్లో పెడతాడు. ట్విట్టర్లో పెట్టగానే ఇంకొకాయన ప్రెస్ నోట్ రిలీజ్ చేస్తాడు. వీళ్ళిద్దరూ ఇట్లా చేశారు కదా అని, పెద్దల సభలో ఉన్న వాళ్ళు వాళ్ళవైపు నుంచి అదే ప్రయత్నం చేస్తున్నారు. వాళ్ళ పోటీ రాష్ట్ర ప్రభుత్వానికి తలకాయ నొప్పిగా మారిపోయింది. ఈరోజు అందుకే నేను ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నాను అధ్యక్షా.

ఎన్నికలు.. మహేశ్వరరెడ్డిగారి పార్టీ జమిలి ఎన్నికలు అంటున్నారు. ఇవన్నీ కలిపి తీసుకువస్తామంటున్నారు. ఒకవేళ అంతా కలిసివస్తే 2028వ సంవత్సరంలో రావలసిన ఎన్నికలు 2029వ సంవత్సరానికి పొయ్యేటట్లు ఉన్నాయి. కాబట్టి,

ఉన్న అసెంబ్లీ కూడా ఇంకో ఆరు నెలలు ఎక్కువగా ఉండే పరిస్థితులు జాతీయ స్థాయిలో మనకు కనిపిస్తున్నాయి అధ్యక్షా. కాబట్టి ఈ నాలుగేళ్ళు మనం రాష్ట్రాన్ని మంచిగా అభివృద్ధి చేసుకుందాము. నా దగ్గరకు వచ్చి కలిసే వాళ్ళు కూడా అటో, ఇటో అంటుంటారు. నేను సభానాయకుడిగా, ముఖ్యమంత్రిగా ప్రతి ఎమ్మెల్యేకి నేను అందుబాటులో ఉంటాను. అది సిద్దిపేట శాసన సభ్యులు హరీష్‌రావుగారు వచ్చినా, లేకపోతే పల్లా రాజేశ్వర్‌రెడ్డి గారు వచ్చినా, లేకపోతే వెంకట రమణారెడ్డిగారు వచ్చినా నేను రాజకీయాలు చూడను అధ్యక్షా. ముఖ్యమంత్రిగా నా దగ్గరకు తీసుకువచ్చిన సమస్యలని వీలైనంత మేరకు వాటిని పరిష్కరించి.. మా భట్టిగారు..సూచన చేశారు, గజ్వేల్ శాసనసభ్యుడు వచ్చినా, ప్రతిపక్ష నాయకుడు వచ్చినా, ఆ నియోజకవర్గ సమస్యను పరిష్కారించాలని అంటున్నారు. శాసనసభ నియోజకవర్గాలకు ప్రాతినిథ్యం వహించే ఎమ్మెల్యేలను ఖచ్చితంగా ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులుగా వారిని గౌరవించే బాధ్యత నాది. Just they can come as a walk-in, జస్ట్ ఇట్లా నడుచుకుంటూ వచ్చి ముఖ్యమంత్రికి ఏదైనా రెప్రజెంటేషన్ ఇవ్వచ్చు. దానికి అనవసరమైన రాజకీయాలు ఆపాదించాల్సిన అవసరం లేదు.

(ఈ సందర్భంగా బీఆర్ఎస్ సభ్యులు డా.పల్లా రాజేశ్వర రెడ్డి.. సిడిపి నిధుల గురించి చెప్పాలని కోరారు)

ఖచ్చితంగా ఇస్తాము. ఇచ్చినప్పుడు మీకు ఇంఛార్జ్ మినిస్టర్ ఉంటాడు. మీ ఇంఛార్జ్ మినిస్టర్‌లు నిర్ణయాలు చేస్తారు. ఇందిరమ్మ ఇళ్ళల్లో ఇందిరమ్మ కమిటీలున్నాయి. అన్నీ ఉన్నాయి. డెఫినెట్‌గా ఇస్తాము. మీరిచ్చిన కాగితాలు.., నిన్న గాక మొన్న పద్మారావు గారు వచ్చారు. వారు సికింద్రాబాద్ శాసనసభ్యులు. ఆయన నియోజకవర్గానికి సంబంధించిన కాలేజీలు, ఇతర నిర్మాణాలకు సంబంధించిన నిధుల గురించి వచ్చారు. అక్కడిక్కడే నేను ఆదేశాలిచ్చి వెంటనే పనులను మొదలు పెట్టండి అని చెప్పాను.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

కృష్ణమోహన్ రెడ్డి గారు వచ్చారు. గద్వాల్ ప్రాంతం గట్టు మండలం, అత్యంత వెనకబడిన మండలం, డార్క్ మండలం. గద్వాల ఏరియాలో అది one of the backward areas, వారు వచ్చి ప్రాజెక్టులు కట్టాలని అన్నారు, ఇచ్చాను. చేవెళ్ళ నుంచి యాదయ్య గారు వచ్చారు. వారికి ఇచ్చాను. మిత్రులు ప్రభాకర్‌రెడ్డి గారి కుటుంబంలో శుభకార్యం ఉంది, రావాలని వెడ్డింగ్ కార్డ్ ఇచ్చారు. నేను అందరి దగ్గరికీ వెళ్ళాను, కలిశాను, ఆశీర్వదించి వచ్చాను. మంచిని మంచి అంటాము, చెడును చెడు అంటాము, మా మైండ్లలో చెడు లేదు. మీ మైండులో ఏదైనా ఉన్నా దాన్ని తగ్గించుకోండి. ఇన్ని సంవత్సరాల అనుభవం తరువాత ప్రజలిచ్చిన తీర్పు. మనకు కొంత కనువిప్పు కలిగించాలి. అది కాకుండా మనం ఎంతసేపున్నా ఎదురుగా ఉన్న వాళ్ళని బద్నామ్ చేయడం ద్వారా మనం మంచి వాళ్ళమవ్వుదామని అనుకుంటే కుదరదు. ప్రజలు విజ్ఞులు. మమ్మల్ని బద్నామ్ చేసినంత మాత్రాన మీరు మంచి వాళ్ళు కాలేరు. మీరు మంచిగా ఉంటే మంచి వాళ్ళవుతారు. మా మీద బురదజల్లి, మాకంటే వాళ్ళ దగ్గర ఎక్కువ బురద ఉంది చూడండని, మీ మీద ఉన్న బురద కంటే మా మీద ఎక్కువ జల్లుదామని, లేకపోతే మా డెప్యూటీ సియంగారినో, ఇంకొకరినో బద్నామ్ చేయడం ద్వారా మీరు మంచివాళ్ళు అవుదామని, మీరు ముసుగు తొడుక్కొని మీరు ప్రవర్తించడం వల్ల మీకేమి ప్రయోజనం ఉండదు. అందుకే ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం .., రాకేష్ రెడ్డి లేనట్టున్నారు. ఆయన 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్' గురించి మాట్లాడుతూ, నాకివ్వాలి, నేను ప్రతిపక్ష ఎమ్మెల్యేని కదా అంటే, వంద శాతం ఇస్తానని చెప్పాను. నాకు తెలిసి లిస్టులో కూడా పెట్టాము.

(ఈ సందర్భంలో కొందరు అధికార పక్ష సభ్యులు బల్లలు చరుస్తూ, వచ్చిందని అన్నారు)

అధ్యక్షా, మేము వివక్ష చూపించము. వివక్ష మా విధానం కాదు, వివక్షతో రాష్ట్రాన్ని నడపలేము. వివక్ష వల్ల రాష్ట్రం అభివృద్ధి చెందదు. వీలైనంత మేరకు రాష్ట్రాభివృద్ధి కోసం అందరి సహకారం తీసుకొని ప్రభుత్వం ముందుకు వెళ్ళాలనుకుంటుంది. అందుకే డాంబికాలకూ, గొప్పలకు పోలేదు. రెండుసార్లు బడ్జెట్‌ను మా భటి విక్రమార్క గారు ప్రవేశ పెట్టినప్పుడు ఉత్తుత్త బడ్జెట్ అని.. ఊదరగొట్టే బడ్జెట్‌లు పెడితే ఈపాటికి నాలుగు లక్షల కోట్ల రూపాయలు దాటి

ఉండేది. ఉత్తుత్త బడ్జెట్, ఊదరగొట్టే బడ్జెట్‌లు పెట్టదలచుకోలేదు. చేసేదే చెప్తాం, చెప్పిందే చేస్తాం అనే విధానంతో బడ్జెట్‌ను నియంత్రించడం ద్వారా రాబోయే రెండు బడ్జెట్లల్లో యాక్యురేట్ వంద శాతం.., ఈ రోజు భట్టి విక్రమార్కగారు ప్రవేశపెట్టిన బడ్జెట్ నేను అంచనా వేసిన తరువాత, నాకున్న సుదీర్ఘ కాలం ప్రతిపక్షంలో పని చేసిన అనుభవం, పదిహేను నెలలు ముఖ్యమంత్రిగా చేసిన అనుభవంలో 95% వారు ఈ రోజు ప్రవేశపెట్టిన బడ్జెట్ నిజం కాబోతోంది. మినిమం 95%. Where as 2014 to 2023 go through all the Ten Budgets, మొదటి సంవత్సరం 40% వ్యత్యాసం ఉంది. ఏరోజు కూడా 25% కంటే తక్కువ వ్యత్యాసం లేని బడ్జెట్‌ను గత ప్రభుత్వాలు పెట్టలేదు. కాగితాలకు పరిమితమైన కేటాయింపులు, కాగితాల మీదనే కేటాయింపులతోని శాఖలు నిర్వహించాలని, వెల్ఫేర్ నిర్వహించాలని ఇట్లా రకరకాల అబద్ధాలతో ప్రైవేట్ కంపెనీలు బ్యాంకుల్లో లోన్ తెచ్చుకోవడానికి ఎన్ని రకాలుగా బ్యాలెన్స్‌షీట్లను ఫ్రాడ్ చేస్తారో, రాష్ట్రప్రభుత్వం అన్ని రకాలుగా బడ్జెట్‌లను ఫ్రాడ్‌లెంట్ బడ్జెట్స్‌ను ప్రవేశపెడితే CAG time and again they have given findings, ఇంత ఫ్రాడ్‌లెంట్ బడ్జెట్ మేము చూడలేదని, కాగ్ నివేదికలు ఇచ్చిన తరువాత కూడా వాళ్ళ ఆలోచన మారడం లేదు. వాళ్ళ ఆలోచన మారకపోతే మారకపోయింది, ప్రజలు వారిని మార్చారు. మాకొక అవకాశమిచ్చారు. మాకు అవకాశమిచ్చినప్పుడు కనీసం కొంత పని చేయడానికి సహకరించి, కొంత కాలం చూసిన తరువాత, వాస్తవాల ప్రాతిపదికన ఏదైనా మాట్లాడితే బాగుంటుంది. అంతే తప్ప.., ఈ రోజు ఎక్కడ భూసేకరణ చేయడానికి పోయినా .., అంత ఎందుకు అధ్యక్షా, నిన్న, మొన్న నేను చూస్తున్నాను. గచ్చిబౌలిలో భూమి మీరేమి చేయవద్దని.. అధ్యక్షా, దాదాపుగా ఇరవై ఐదు సంవత్సరాలనుకుంటా, ఇరవైఐదు సంవత్సరాల క్రితం బిల్లీరావు అనే వ్యక్తికి, ఒక ప్రైవేట్ వ్యక్తికి, ప్రైవేట్ సంస్థకు ఆ భూమి కేటాయించారు. ఇరవై ఐదు సంవత్సరాల నుంచి ఏ రోజు కూడా సెంట్రల్ యూనివర్శిటీ దగ్గర ఆ భూమి లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2006వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ ఆ కేటాయింపును రద్దు చేసింది. అక్కడి నుంచి కోర్టు కేసులు జరిగాయి. 2014లో తెలంగాణ రాష్ట్రం వస్తే 2024 వరకు పది సంవత్సరాలు గత ప్రభుత్వం బిల్లీరావు నుంచి భూమిని గుంజుకోలేదు. నేను వచ్చిన వెంటనే సుప్రీం కోర్టు వరకు వెళ్ళి, కొట్లాడి, ఒక ప్రైవేట్‌కు ఐయంజి భారత్ అనే ఒక ఫేక్ కంపెనీకి కేటాయించారని ఆరోపణలు ఎదుర్కొంటున్న భూమిని సుప్రీం కోర్టులో కూడా కేసు గెలిచి, భూమిని వెనక్కి తీసుకొని ఆ భూమిని ఈ రోజు మన అభివృద్ధిలో భాగంగా టిజిఐఐసికి కేటాయించి అక్కడ ఐటి కంపెనీలు, పరిశ్రమలు రావడానికి లేఔట్ చేయండి అని చెప్పి ఈ రోజు ఒక అభివృద్ధి కోసం, ఒక కాంక్రీట్ ప్రపోజల్‌తో ముందుకు వస్తే, ఈ రోజు అక్కడ ఏదో రిజర్వ్ ఫారెస్ట్ ఉన్నట్టు, రిజర్వ్ ఫారెస్ట్‌లో అత్యంత జీవరాసులున్నట్టు, జింకలు, పులులు, సింహాలన్నీ అక్కడే ఉన్నవి అన్నట్టు, జింకలు, పులులు, సింహాలు లేవు అధ్యక్షా, చుట్టుముట్టూతా కొన్ని గుంట నక్కలు చేరి ఇట్లా వ్యవహరిస్తున్నాయి.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

గుంట నక్కలకు గుణపాఠం చెబుతాము. అది వంద శాతం డెవలప్డ్ ఏరియా. We are also going to utilize the developments, or otherwise, మేము ఎవరికో అర్థరాత్రి పూట కట్టబెట్టే ప్రయత్నం చేయలేదు. పర్‌ఫెక్ట్ డెవలప్‌మెంట్ చేసి ఓపెన్ ఆక్షన్ ద్వారా అంతర్జాతీయ సంస్థలను పెట్టుబడులు పెట్టడానికి భూమిని తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ ద్వారా, ఆ పెట్టుబడులను ఆకర్షించడం కోసం ఈ రోజు ప్రణాళికబద్ధమైన డెవలప్‌మెంట్ చేయడానికి మేము ముందుకు వస్తే ఇవాళ అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. నేను ఒకటే మాట అడుగుతున్నాను, గత పది సంవత్సరాలు మీరు అధికారంలో ఉన్నప్పుడు ఐయంజి భారత్ యొక్క బిల్లీరావు అనే అతని దగ్గర భూమి ఉన్నప్పుడు బాధ లేదు, దుఃఖం లేదు. ఆ భూమిని వెనక్కి తీసుకురావాలని ఆలోచన లేదు. అలాంటి వాళ్ళ నుంచి ఆ భూమిని వెనక్కి తీసుకువచ్చి పరిశ్రమల అభివృద్ధి కోసం ఎందుకు అక్కడికి పోయాం అధ్యక్షా. ఈ రోజు అమెరికన్ కాన్సులేట్ అక్కడనే ఉంది. ఈరోజు విప్రో అక్కడనే ఉంది, ఇన్ఫోసిస్ అక్కడనే ఉంది, ఐటి పరిశ్రమలన్నీ అక్కడనే ఉన్నాయి. అట్లాంటివి చాలా పరిశ్రమలున్నాయి. అది

ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్. ఆ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌ని ఇంకా కొంచెం ఎక్స్‌ప్యాండ్ చేస్తే అంతర్జాతీయ స్థాయిలో పెట్టుబడులు ఆకర్షించవచ్చని ఈరోజు దానిని విస్తరించే ప్రయత్నంలో భాగంగా అక్కడికి పోయాము.

3.00 సా. పరోక్షంగా కోర్టులో పిల్స్ వేయిస్తారు, యూనివర్సిటీ ల్యాండ్ తీసుకున్నారని పరోక్షంగా పిల్లలను రెచ్చగొడతారు, ఐఎమ్‌జి భారత్‌కు పోయినప్పుడు లేని బాధ ఈరోజు టిజిఐఐసి పరిశ్రమలను నెలకొల్పడానికి, పెట్టుబడులు పెట్టడానికి వేల, లక్షల ఉద్యోగావకాశాలు కల్పించడానికి ప్రయత్నం చేస్తుంటే ఎందుకు అభ్యంతరపెడుతున్నారని అడుగుతున్నాను. భవిష్యత్తులో ఈ ప్రతిపక్ష పార్టీలు పరిశ్రమల కోసం ఎక్కడా భూమి సేకరించరా? ఏ రోడ్లను విస్తరించడానికి వాళ్లు భూములు సేకరించరా? ఈ రాష్ట్రంలో పరిశ్రమలు రావద్దా, ఈ రాష్ట్రంలో పెట్టుబడులు ఎవరు పెట్టొద్దా, ఈ రాష్ట్రంలో చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఇవ్వొద్దా, అసలు ఆ భూమి యూనివర్సిటీకి ఏం సంబంధం అని అడుగుతున్నాను. ఆ భూమి ఐఎమ్‌జి భారత్‌కు చెందిన ఢిల్లీరావుకు కట్టబెట్టిన భూమి. 25 సంవత్సరాల తరువాత ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సుప్రీం కోర్టులో కొట్లాడి వేల కోట్ల రూపాయల విలువ చేసే భూమిని వెనక్కి తెచ్చింది నేను అని తెలియజేస్తున్నాను. సుప్రీం కోర్టులో ఉద్ధండులైన న్యాయవాదుల చేత వాదింపజేసి సుప్రీం కోర్టులో గెలిచి ఆ భూమిని వెనక్కి తీసుకొని ఈరోజు ఎవరికో అర్ధరాత్రి పూట కట్టబెట్టకుండా ఐ.టి పార్కులు చేయాలని మల్టీ జోన్, మిక్స్‌డ్ యూనిట్స్ చేయాలని ఒక మంచి ఉద్దేశంతో వస్తే దానిని కూడా అడ్డుకుంటున్నారు. లేక్‌లు, రాక్‌లను ఆక్రమించుకున్నది ఎవరు? ఎందుకు ఇవన్నీ వీళ్లు ఈరోజు ఈ రకంగా అడ్డం పడుతున్నారు ఏమిటనేది ఇంకొక సందర్భంలో పూర్తి వివరాలను చెబుతాను.

హరీష్‌రావు గారిని చూస్తే అప్పుడప్పుడు...... మళ్లీ ఆయన నాపేరు తీసుకున్నాడని అంటాడు. వారి పేరు ఎందుకు తీసుకోవాల్సి వచ్చిందంటే.. వారు నిన్న మాట్లాడిన దాని మీద ఇవ్వాళ నేను వారి పేరు తీసుకుంటున్నాను. ఆమన్‌గల్లు మా అత్తగారి ఊరు కాబట్టి నేను రోడ్డు వేయించుకుంటున్నానని అన్నారు. మా అత్తగారు వాళ్లు ఆ గ్రామాన్ని వదిలేసి అయిదు దశాబ్దాలు అయింది. ఫ్యూచర్ సిటీని వాళ్లు పరిశ్రమల కాలుష్యంతో మొత్తం రంగారెడ్డి జిల్లాను సర్వ నాశనం చేయాలని కుట్రపూరితంగా అత్యంత కలుషితమైన ఫార్మా కంపెనీలను అక్కడ పెడుతుంటే, కలుషితమైన ఫార్మా కంపెనీలన్నింటిని ఒక దగ్గర పెడితే అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు కూడా కుప్పకూలుతుందని చెప్పి దానిని జాగ్రత్తగా జెఎన్ఎన్ఎమ్ వాళ్లు డిజైన్ చేసిన వాటిని చేయడమే కాకుండా ఏ మాత్రం కలుషితం లేని పరిశ్రమలకు భూములు కేటాయించాలి, వాటికి అంతర్జాతీయ ప్రమాణాలు ఉండాలి, నెట్ జీరో సిటీ చేయాలి, ఏ.ఐ హబ్ చేయాలి, స్పోర్ట్స్ హబ్ చేయాలి, ఎడ్యుకేషనల్ హబ్ చేయాలనే ఉద్దేశంలో ఇలాంటివన్నీ మేం పెడితే వాటిని అడ్డుకోవడానికి ఆ రోడ్డు అక్కడికి తీసుకెళ్లి........ఆమనగల్లు కోసం రోడ్డు వేయలేదు. రోడ్డు అత్తగారి ఊరుకు వేయలేదు. మా అత్తగారి ఊరికి రోడ్డు కావాలంటే సొంత పైసలతోనే అంతకంటే పెద్ద రోడ్డు వేసుకునే శ్రీమంతులు వాళ్లు. వాళ్లు అంత పేదవాళ్లు కాదు. నేను రోడ్డు వేయిస్తే వాళ్లు బాగుపడేంత పరిస్థితులు లేవనే విషయం మీకు కూడా బాగా తెలుసు.

అవుటర్ రింగ్ రోడ్డు నుంచి రీజినల్ రింగ్ రోడ్డు ఎక్కడైతే వస్తుందో ఈ రెండింటి మధ్య రేడియల్ రోడ్స్ ఒక్కటి కాదు పదకొండు రోడ్లను డెవలప్ చేయాలని ఈరోజు ప్రతిపాదనలు తెచ్చాము. మేము కొంగరకలాన్ నుంచి ఎగ్జిట్ రోడ్డులో తీసుకొని ఫ్యూచర్ సిటీని టచ్ చేసుకుంటూ తొంభై డిగ్రీలు స్ట్రెయిట్‌గా తీసుకున్నాం. స్ట్రెయిట్‌గా హరీష్‌రావు గారిని నేను అడుగుతున్నదేమంటే..ఇంకొకాయనకైతే నేను మాట్లాడేది అర్థమవుతుందో, అర్థం కాదో నాకు తెలియదు గాని హరీష్‌రావు గారు ఇక్కడనే ఉన్నారు కాబట్టి వారిని అడుగుతున్నాను. ఈరోజు అభివృద్ధి వద్దా? రీజినల్ రింగ్ రోడ్డును నిర్మించాలా వద్దా? రేడియల్ రోడ్స్ వెయ్యాలా వద్దా? ఫ్యూచర్ సిటీని కట్టాలా వద్దా? మూసీ పునరుద్ధరణ ప్రాజెక్టును చేపట్టాలా వద్దా? పరిశ్రమల కోసం భూములు సేకరించి పరిశ్రమలకు కేటాయించి తద్వారా పెట్టుబడులను ఆకర్షించి తద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలా వద్దా? పది సంవత్సరాలు ప్రభుత్వాన్ని నడిపిన ఈ బీఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు తెలంగాణను ప్రపంచానికే ఒక మోడల్‌గా డెవలప్ చేశామని

చెప్పిన నీళ్లు ఎక్కడ కూడా భూమిని సేకరించకుండానే మీరు డెవలప్ చేశారా?

ఈరోజు మీరు మల్లన్నసాగర్ బాధితులకు, మల్లన్నసాగర్ భూనిర్వాసితులలకు మమ్మల్ని పేమెంటు చేయాలని చెబుతున్నారు. మల్లన్నసాగర్ భూములను ఎవరు సేకరించారు? ఎవరి ఫామ్ హౌస్ దగ్గర.....ఈరోజు వారు అడిగితే నేను విచారణను ఆదేశించడానికి సిద్ధంగా ఉన్నాను. కొండ పోచమ్మ ప్రాజెక్టు నుంచి ఫామ్ హౌస్‌లకు డైరెక్టుగా కాలువలు తీసుకున్న వాళ్లు ఎవరు? ఈరోజు కట్టుకున్న రిజర్వాయర్లు అది రంగనాయక్ సాగర్ కావచ్చు, కొండ పోచమ్మ కావచ్చు, లేదంటే మల్లన్న సాగర్ కావచ్చు... ఎవరు భూములు కొనుక్కున్నారు, ఎవరు ఫామ్ హౌస్‌లు కట్టుకున్నారు, ఎవరి ఫామ్ హౌస్‌లకు ఆ రిజర్వాయర్ల నుంచి నీళ్లు పోతున్నాయి? రోడ్లు ఎవరు వేసుకున్నారు? నేడు నాకు కానీ, నా కుటుంబసభ్యులకు కానీ నేను ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్క ఇంచు భూమి అయినా ఎక్కడైనా మేము కొనుక్కున్నామా? అది ఫ్యూచర్ సిటీ కాదు, ఫోర్ క్రోర్స్ బ్రదర్స్ అండ్ సిస్టర్స్ సిటీ. నాలుగు కోట్ల తెలంగాణ సోదరులు,సోదరీమణులు యొక్క సిటీ. That is our future.

ఆనాడు చంద్రబాబునాయుడుగారు మొదలుపెట్టిన సైబరాబాద్ డెవలప్‌మెంట్ అథారిటీని, రాజశేఖర్ రెడ్డిగారు కొనసాగించి, అభివృద్ధిలో రాజకీయ కక్ష్యపూరితమైన ఆలోచనలు చేయవద్దు, ఎవరు మొదలుపెట్టినా దాన్ని కొనసాగించాలని రాజశేఖర్ రెడ్డిగారు నిర్ణయం తీసుకొని చంద్రబాబునాయుడుగారు 200 ఫీట్లతో మొదలుపెట్టిన అవుటర్ రింగ్‌రోడ్డును 500ఫీట్లకు పెంచడమే కాదు, ఆనాడు పెద్దలు దేవేందర్ గౌడ్‌గారు శంషాబాద్‌లో మొదలుపెట్టిన అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు ప్రతిపాదనను రాజశేఖర్‌రెడ్డిగారు కొనసాగించారు. రాజశేఖర్‌రెడ్డిగారు ఆనాడు ఐ.టి, ఫార్మాకానీ .. నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డిగారు మొదలుపెట్టిన హైటెక్‌సిటీ ఫౌండేషన్.. రాజీవ్‌గాంధీగారిని ఆదర్శంగా తీసుకొని మొదలుపెట్టిన హైటెక్‌సిటీని చంద్రబాబునాయుడు గారు కొనసాగించారు. చంద్రబాబునాయుడు గారు కొనసాగించిన దానిని రాజశేఖర్‌రెడ్డిగారు విస్తరించారు. ఏరోజూ కక్షపూరితమైన ఆలోచనలతో వేయము వ్యవహరించలేదు. గత ప్రభుత్వం ఏదైనా చేసి ఉంటే మేము ఇది మంచి చేశాము, కొనసాగించండి అని మీరు అక్కడ నుంచి మాకు సూచన చేయండి. నేను ముఖ్యమంత్రి అయిన వెంటనే ఇదే సభలో చెప్పాను. అభివృద్ధి విషయంలో మాకు భిన్నాభిప్రాయాలు లేవు. గత ప్రభుత్వం ఏదైనా మంచి చేసి ఉంటే ఆ మంచిని కొనసాగిస్తామని ఇక్కడ నుంచే నేను స్పష్టంగా చెప్పాను. మీ సుదీర్ఘమైన అనుభవాన్ని ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వానికి సూచన చేయండి. ప్రతిదీ అడ్డుకునే ఆలోచన, ప్రతిదానిని ఎట్లా చెడగొట్టాలనే ఒక కుట్ర చేయడం అనేది ఏ రకంగా మంచిది. నేడు కామారెడ్డి దగ్గర ఒక రాకెట్ ధృవ అని .. అంటే గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో ఇస్రోలో జరిగే రీసెర్చ్ ప్రైవేటులో నేడు చేస్తాం, కామారెడ్డి దగ్గర మాకు ల్యాండ్ కావాలంటే దేశానికి సంబంధించి ప్రపంచంతో మనం పోటీపడే రాకెట్ సైన్స్ తయారు చేసే వాళ్లకు మేము కామారెడ్డి దగ్గర.. కామారెడ్డిలో ఎమ్మెల్యేగా ఎవరున్నారు అధ్యక్షా, ప్రతిపక్షానికి సంబంధించిన ఎమ్మెల్యేనే కదా. అంత మంచి సంస్థను అక్కడకు పంపించాలని ఎందుకు అనుకుంటున్నాము. మాకేముంటుంది? తెలంగాణ మొత్తం మాదే. నేను తెలంగాణకు ప్రాతినిధ్యం వహిస్తున్నాను. ఒక్క ప్రాంతానికి కాదు. నేను ఈ ప్రాంతం ఆ ప్రాంతం కాదు, తెలంగాణ మొత్తం మా పరిధిలోదే. మా మంత్రివర్గం, మా ప్రభుత్వం పరిధిలోదే. తెలంగాణ క్రియేట్ చేసింది మేము. ఈ తెలంగాణను కాపాడేది చేసేది మేము. ఈ తెలంగాణను అభివృద్ధి పరిచేది మేము. ఫ్యూచరిస్టిక్ తెలంగాణగా మార్చేది మేము. నేడు ఎక్కడ చూసినా అక్కడ లేక్స్, రాక్స్ లేకపోతే ఏమో ఉన్నాయి.. నిజ నిర్ధారణ కమిటీ మీరు వేసుకోండి. అధ్యక్షా, మీరు ఆదేశాలు ఇస్తే, మాకేమి అభ్యంతరం లేదు. ఎమ్మెల్యేలందరినీ ఒక ట్రిప్ తీసుకెళ్లి చూపిద్దాము. అక్కడ జరుగుతున్న అభివృద్ధి ఏమిటి, మేము చేస్తున్నదేమిటి లేకపోతే పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తమరు అనుమతిస్తే సభలో కానీ లేకపోతే కమిటీ హాల్‌లో చూపిస్తాము. అన్ని ఓపెన్ బిడ్డింగ్‌లో మేము అమ్మదల్చుకున్నాము . పెట్టుబడులను ఆకర్షించాలని నేడు అసెంబ్లీ సమావేశం జరుగుతున్నా కూడా అంతర్జాతీయ సంస్థలతో నేడు నేను మా శ్రీధర్‌బాబుగారు మీటింగ్ ఏర్పాటు చేసి ఆ మీటింగ్‌లో వాళ్లతో పెట్టుబడుల గురించి మాట్లాడి వచ్చాము.

3.10 సా. ప్రపంచంలోని పెద్ద, పెద్ద పరిశ్రమలు తెలంగాణ వైపు, హైదరాబాద్ వైపు చూస్తుంటే, మీరు చేయలేని పనులను కూడా. ఈరోజు ఎలివేటెడ్ క్యారిడార్ కంటోన్మెంట్‌లో మీరు పదేండ్లు తిప్పలు పడ్డామన్నారు, రాలేదు. అంతకంటే ముందు పదేండ్లు రాజశేఖర్ రెడ్డి గారు కూడా ప్రయత్నం చేశారు, రాలేదు. నేను వచ్చిన పదినెలల్లో కేంద్ర ప్రభుత్వం నుండి నేను సాధించాను. పూడూరులో నిర్వహించిన Low Frequency Navy Radar, అక్కడికి మీరు కూడా వచ్చారు కదా అధ్యక్షా. తొమ్మిదేండ్లు మీరు కేవలం రాజకీయ కక్షలతో ఆపి పెడితే.. దేశ భద్రతకు సంబంధించింది అధ్యక్షా అది. ఏ ప్రైవేట్ ఇండస్ట్రీ, ఏ పెట్టుబడిదారుకి అప్పజెప్పేది కాదు. సముద్రంలో దేశం మీద దాడి చేయడానికి వచ్చే శత్రువులను కనిపెట్టడానికి మన తెలంగాణలో, మన భూభాగం మీద వికారాబాద్‌లో తమరి నియోజకవర్గంలో పని మొదలుపెడతామంటే తొమ్మిదేండ్లు మీరు ఆ భూమిని, కాంపెన్‌జేషన్ తీసుకొని కేంద్ర ప్రభుత్వం నుండి నష్ట పరిహారం తీసుకొని భూసేకరణలో భాగంగా. కేవలం మీరు పర్సనల్ ఎజెండా తీసుకొని వెళితే కేంద్ర ప్రభుత్వం దానికి అనుకూలంగా వ్యవహరించలేదు అని ఒక కారణం చేత పెండింగ్ పెడితే. నేను వస్తనే నేను దానిని క్లియర్ చేశాను. RCI - అది అక్బరుద్దీన్ ఓవైసీ నియోజకవర్గంలో ఉంటుంది. దేశ భద్రత కోసం ఉండే సంస్థ. మీరు లీజ్ రెన్యువల్ చేయలేదు. .... దేశ భద్రత కోసం ఉన్న భద్రతా బలగాలకు సంబంధించిన వాటిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2,700 ఎకరాల ల్యాండ్ లీజ్ రెన్యువల్ చేయకుండ గత ప్రభుత్వం, మీరు ఆపి పెడితే. నేను ఇమ్మీడియెట్‌గా కేంద్ర ప్రభుత్వానికి లీజ్ రెన్యువల్ చేశాను అధ్యక్షా.

కేంద్రంలో ఉన్నది నరేంద్ర మోదీ గారు కాబట్టి, లేకపోతే రాజ్‌నాథ్ సింగ్ గారు కాబట్టి, రాజకీయంగా నాకు సరిపోదు కాబట్టి, నేను దేశ భద్రతతో కూడా చెలగాటం ఆడుతా అని అట్ల కుంచితమైన స్వభావంతో మేము వ్యవహరించలేదు అధ్యక్షా. అది నరేంద్ర మోదీ గారైనా, రాజ్‌నాథ్ సింగ్ గారైనా లేకపోతే చంద్రశేఖర్ రావు గారు, హరీష్‌రావు గారు, లేకపోతే తారక రామారావు గారైనా దేశ భద్రతకు సంబంధించిన విషయంలో, రాష్ట్ర అభివృద్ధి విషయంలో మేము ఎక్కడా కాంప్రమైజ్ కాలేదు అధ్యక్షా. పొలిటికల్ విల్‌తో మేము రాజకీయ ప్రేరేపితమైన నిర్ణయాల వైపు మేము ఎన్నడూ వెళ్లలేదు.

కాబట్టి, దయచేసి ఈ సభ ద్వారా నా రిక్వెస్ట్ ఒకటే. మీరు సూచనలు చేయండి. రాష్ట్రానికి ప్రయోజనం చేకూర్చే అంశాలను ప్రస్తావించండి. ఇప్పుడు నెంబర్ ప్రకారం మైక్ ఇస్తలేరు, అక్బరుద్దీన్ ఓవైసి గారికి ఎక్కువ మైకు ఇస్తున్నారని. We are welcoming it, whatever suggestion you are giving, సలహాలు, సూచనలు ఇస్తే మైకు ఇవ్వడానికి మాకు ప్రాబ్లమ్ లేదు.

(బిఆర్ఎస్ పార్టీ సభ్యులు శ్రీ టి.హరీష్‌రావు గారి నుండి అంతరాయం)

మీ కుట్రలకు, మీ కుతంత్రాలకు, మీరు తెలంగాణ మీద విషం చిమ్మడానికి ఈ మైకును వాడుకుంటామంటే మీరు చాన విజ్ఞతతోని ఇక్కడున్న వాళ్లకు మైకు ఇవ్వకుండా వారికి ఇచ్చినా కూడా మేము ఎవ్వరం అభ్యంతరం పెట్టకుండా స్పీకర్ గారి నిర్ణయమే మాకు శిరోధార్యం అని చెప్పి మేము ఏ విషయంలో కూడా అభ్యంతరం పెట్టకుండా సహకరించాం అధ్యక్షా. అందుకోసమని ఈరోజు నా సూచన ఒకటే అధ్యక్షా. బెట్టింగ్ యాప్‌ల విషయంలో గానీ, ఆన్‌లైన్ బెట్టింగ్ విషయంలో గానీ, లేకపోతే ఆన్‌లైన్ రమ్మీ విషయంలో గానీ వ్యసనాలకు తెలంగాణలో తావు లేదు. గంజాయికి, డ్రగ్స్‌కి, కూకెయిన్‌కి, కెసినోవాలకి, కోళ్లపందేలకి తెలంగాణలో తావు లేదు. అట్లాంటి వారిని మీరు ప్రోత్సహించకండి. మీరు ఎంత దగ్గరివాళ్లైనా. మళ్లీ నేనేదైనా వివరాలు మాట్లాడితే అట్లెట్ల మీరు, ఇట్లెట్ల మీరు. కేసులు అట్లెట్ల పెడుతరు. మనవాళ్లు ఉన్నప్పుడు తప్పని పరిస్థితులు వస్తాయి. మీకు బాధ ఉండవచ్చు. బాధ ఉన్నప్పుడు వాళ్లని అట్లాంటి తప్పులు చేయకుండా ఆపాలి. గతంలో మనది అధికారంలో ఉన్నప్పుడు చెల్లింది గానీ ఇప్పుడు చెల్లదురా నాయనా. ఇప్పుడు ఇట్ల చేస్తే ఊరుకోదు ఈ ప్రభుత్వం అని మీరు మంచి చెప్పుకోవాలి. తలుపుమూసి లోపలి ఇంట్లో కొంత చెప్పుకోవాలి.

సో, దయచేసి మరొక్కసారి నేను ప్రతిపక్షానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అభివృద్ధి భూసేకరణ విషయంలో మీరు అభ్యంతరం పెట్టకండి. నష్టపరిహారం ఇద్దామా, ఏమి ఇద్దామో చెప్పండి. Open debate for that. భూసేకరణ విషయంలో భూమి కోల్పోతున్న వాళ్లకు బాధ ఉంటది, దుఃఖం ఉంటుంది. ప్రత్యామ్నాయం ఏమి చేద్దామో చెప్పండి. మూసీ పరివాహక ప్రాంతంలో నష్టపోతున్న పేదలకు ఏమి ఇద్దాము. ఒక మంచి గేటెడ్ కమ్యూనిటీ కట్టి, వాళ్లకు ఇండ్లు కట్టిద్దామా. లేకపోతే వాళ్లకు నష్టపరిహారం బాగా ఇద్దామా? లేకపోతే ఫ్యూచర్ సిటీ రోడ్లో పోయేవారికి ఏవిధంగా నష్ట పరిహారం ఇద్దాము. లేకపోతే ఫ్యూచర్ సిటీలో భూసేకరణకు సంబంధించి ఎంత నష్టపరిహారం ఇద్దాము. లగచెర్లలో పేదవాళ్ల భూమి పోతే ఏమిద్దామో చెప్పండి. ఇది ప్రభుత్వ ఖజానాలోంచి ఇచ్చేది. వాళ్లు గానీ, మేము గానీ ఎవ్వరము మా ఇండ్లళ్లలోంచి తీసి ఇవ్వడం లేదు. ప్రభుత్వ ఖజానా నుండి అభివృద్ధిలో వాళ్లు సహకరించినప్పుడు వాళ్లకు ఒక రూపాయి ఎక్కువ నష్టపరిహారం ఇచ్చి వాళ్లను ఆదుకునే బాధ్యత మనది.

వాళ్లకి ఉపాధి అవకాశాలు కల్పించే అవకాశం ఉంటే, ఉపాధి అవకాశాలు కల్పిద్దాం. వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించే అవకాశం ఉంటే ఉద్యోగ అవకాశాలు కల్పిద్దాం. కానీ, భూసేకరణనే మేము అడ్డుకుంటాము, మేము ముందుకే పోనివ్వము.

శ్రీ టి. హరీష్‌రావు (మైకు లేకుండా):- మల్లన్నసాగర్‌లో ఎన్ని కేసులు వేశారు ఆరోజు.

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి:- వేసినైన మీదాంట్లోనే తీసుకున్నారు. కరెక్ట్ మంచి క్వశ్చనే అడిగారు. మల్లన్నసాగర్‌లో కేసులు వేసినైన వాళ్లదాంట్లోనే తేలిండు. పాలమూరు-రంగారెడ్డిలో కేసులు వేసినాయన వాళ్లదాంట్లోనే తేలిండు. పాలమూరు-రంగారెడ్డిలో శ్రీ భీరం హర్షవర్ధన్ రెడ్డి కేసు వేశాడు అధ్యక్షా. వెంబడే అక్కడనే పక్కకు కూర్చున్నాడు. సభ్యుడు ఇక్కడ లేడు కానీ. కేసులు వేసిన వాళ్లది మొత్తం లిస్ట్ తీద్దాం. కేసులు ఏపించింది వాళ్లే. కేసులు ఏపించింది వాళ్లే, చేర్చుకున్నది వాళ్లే.

(బీఆర్ఎస్ సభ్యులు శ్రీ టి.హరీష్‌రావు గారి నుండి అంతరాయం)

రాష్ట్రఅభివృద్ధిని అడ్డుకునే వాడు, కేసులు వేసి అడ్డుకున్న వాళ్లను మీరు ఎట్ల కండువ కప్పారు అధ్యక్షా. ఎట్ల పార్టీలో చేర్చుకున్నారు? పార్టీలో చేర్చుకుంటే చేర్చుకున్నారు. మళ్లీ బిఫాం ఎట్ల ఇచ్చారు మళ్లీ ఎలక్షన్ల. ఎట్లిచ్చారు అధ్యక్షా? అంటే, ఎట్ల మాట్లాడుతారంటే. 2014 నుండి ఒకే చట్టం ఉంది కదా అధ్యక్షా. స్పీకర్ పదవి, స్పీకర్ పదవే ఉంది. విప్ పదవి విప్ పదవే ఉంది. ప్రతిపక్షం ప్రతిపక్షమే ఉంది. ఆనాడు ఎమ్మెల్యేలు మారితే మీరు మంత్రులుగా చేశారు. కనీసం మేము అట్ల కూడా చేయలేదు. మారిండ్రా మారలేదా అంటే, మేము మారనే లేదు, అభివృద్ధిలో భాగంగా ముఖ్యమంత్రి గారిని కలిసి వచ్చామని అంటున్నారు.

జుంటుపల్లి ప్రాజెక్టు.. దాదాపు 4000 ఎకరాలు పైన పారేటటువంటిది, ఈరోజిది 2000 ఎకరాలు కూడా పారడం లేదు. దానికి పది సంవత్సరాల కాలంలో ఒక్క రూపాయి కూడా ఖర్చుపెట్టిన పాపాన పోలేదు. శివసాగర్ ప్రాజెక్టు, అప్పుడు మీరున్నారు, మేడమ్ సబితా ఇంద్రారెడ్డిగారున్నారు.. మీరందరు కూడా వచ్చి రాజశేఖర్ రెడ్డిగారి పీరియడ్‌లో ఫౌండేషన్ వేసి పోయారు. ఇప్పటి వరకు దానిని మనం కంప్లీట్ చేయలేకపోతున్నాం. మన సభ్యులు సాంబశివరావుగారు చెప్పిన విధంగా చిన్న చిన్నవి కూడా కొద్దిగ ఇబ్బందికరంగానే ఉన్నాయి. చెక్‌డ్యాంలు వంటివి చిన్న చిన్న ట్యాపులు లీకేజస్ ఉన్నాయి, వర్షానికి దెబ్బతిన్నాయి. వీటన్నింటిని కూడా మరమ్మతు చేసి, దయచేసి ఈ ప్రాజెక్టులకు టెండర్లు పెట్టించాలి, దినిపై ఇప్పుడు సమాధానంలో కూడా మంత్రిగారు చెబితే బాగుంటుందని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. గౌరవ డెప్యూటీ సీయంగారు, మంత్రిగారు, గౌరవ ముఖ్యమంత్రిగారు కానివ్వండి లక్ష్మీదేవిపల్లిలో పాలమూరు రంగారెడ్డి, వికారాబాదు కానీ తాండూరు కానీ, పరిగి గానీ చేవెల్లగానీ ఒక నిండు కుండలాగా ఉంటుందని, తెలంగాణ రాకముందు లక్ష్మీదేవిపల్లిని ఎప్పుడూ భుజాలపైన పెట్టుకొని మోసినాం. తెలంగాణ వచ్చి పది సంవత్సరాలైన తరువాత లక్ష్మీదేవిపల్లి అన్న ఊసే మరిచిపోయినాం. మళ్ళీ మొన్న కొత్త బడ్జెట్‌లో పెట్టడం, మన ఆర్థికమంత్రిగారు, మన ఉత్తమ్ కుమార్ గారు, ఇరిగేషన్ మినిష్టర్ చెప్పడం జరిగింది. ఖచ్చితంగా దీనిని స్టార్ట్ చేద్దాం, ల్యాండ్ అక్విజిషన్ కూడా స్టార్ట్ చేస్తామని చెప్పడం చాలా శుభపరిణామం. ఈ సభ ద్వారా మన నియోజకవర్గ ప్రజల తరఫున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. నాకీ అవకాశం ఇచ్చినందుకు thank you Sir.

5.10 సా. **MR.SPEAKER**:- Discussion is over on Demands for Grants. Now, I request the Minister for Legislative Affairs on behalf of the Chief Minister to give reply to the following Demands for Grants:

Demand No.II (2) - Governor and Council of Ministers.

Demand No.IV (4) - General Administration and Elections and

Demand No.III (3) - Administration of Justice.

Now, I request the Minister for Legislative Affairs to give reply to the Demands for Grants - State Legislature.

శ్రీ డి. శ్రీధర్ బాబు(గౌరవ సాంకేతిక సమాచార, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, పరిశ్రమలు & వాణిజ్యం మరియు శాసనసభ వ్యవహారాల శాఖామాత్యులు):- అధ్యక్షా, మీద్వారా ఈ రోజు ప్రవేశ పెట్టిన స్టేట్ లెజిస్లేచర్‌తో పాటూ మిగతా డిమాండ్లపై మీ అనుమతితో.. జనరల్ కౌన్సిల్ ఆఫ్ మినిస్టీస్ సంబంధించి గానీ, గవర్నర్‌కు సంబంధించిన డిమాండ్లు కానీ, అన్నీ కూడా ఒకటేసారి సమాధానం చెప్పాలని.. మీరు అనుమతినిస్తే లెజిస్లేచర్ అంశంతోపాటూ అన్నీ కూడా చెప్పడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. డా. సంజీవ్ రెడ్డిగారు, గౌరవనీయులు పల్లా రాజేశ్వర రెడ్డి గారు, పాల్వాయి హరీష్‌బాబు గారు, కూనంనేని సాంబశివరావు గారు, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గారు, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి గారు, అక్బరుద్దీన్ గారు మనోహర్ రెడ్డిగారు ఈ డిమాండ్లకు సంబంధించిన చర్చలో పాల్గొనడం

జరిగింది. ప్రధానంగా వారిచ్చిన సూచనలు గానీ, వారు చెప్పిన అనేక అంశాలను దృష్టిలో పెట్టుకుని రాబోయే కాలంలో పరిపాలనా యంత్రాంగానికి సంబంధించిన మంచి సూచనలు, బెస్ట్ ప్రాక్టీసెస్ పరంగా మేము ముందుకు నడుస్తున్నాము. ఆ తరుణంలోనే కొన్ని వాస్తవిక విషయాలను కూడా గౌరవ సభ్యులు, రాష్ట్ర ప్రజలకు కూడా తెలియజేసే కార్యక్రమం చేస్తామని నేను మీ అందరికీ మనవిచేస్తున్నాను.

ప్రధానంగా లెజిస్లేచర్‌కి సంబంధించి., రాజ్యాంగంలో ఉన్న మన హక్కులు, మనకున్న శాంక్టిటీని దృష్టిలో పెట్టుకుని గౌరవనీయులు చాలా మంది శాసనసభ్యులందరూ ఆనాడు లెజిస్లేటివ్ కమిటీలు, డిపార్టుమెంటల్ స్టాండింగ్ కమిటీలతోపాటూ, ఉమ్మడి రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశాలు ఏ విధంగా అయితే 50 నుంచి 60 రోజులు జరిపించేవారో, అదేవిధంగా కొనసాగించాలని పాల్వాయి హరీష్‌బాబు గారు ఇచ్చిన సూచనలు పరిగణనలోనికి తీసుకుని రాబోయే కాలంలో సమావేశ పనిదినాలను పెంచాలని ఒక ప్రతిపాదన చేసుకుంటున్నాము. లెజిస్లేచర్ కమిటీలు., అక్బరుద్దీన్ గారు, హరీష్ గారు కోరినట్లు ఆ కమిటీలను కూడా తొందరలోనే కానిస్టిట్యూట్ చేసి., ఎందుకంటే ఇప్పటివరకు మనం మూడు ప్రధానమైన కమిటీలకు సంబంధించిన ఎలెక్టెడ్ కమిటీలను we have constituted Sir. మిగతా కమిటీలను కూడా అతి త్వరలో కానిస్టిట్యూట్ చేస్తామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

చాలా మందికి తెలుసు. ఇక్కడ చాలా సీనియర్ శాసనసభ్యులు కూడా ఉన్నారు. ఈరోజు ఏ సబ్జెక్టు అయినా ఇమ్యూనిటీకి సంబంధించి ఇంతకుముందు పెద్దలు ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారు చెప్పినట్లు we all know that the Legislature is the Supreme body than the Judiciary or the Executive. On this premise, we all go by the Law. We all make Laws. The Laws which are above the Constitution will be challenged in the Court of Law. But, మనకు చట్టాలు ఏ విధంగా చేయాలి, రాజ్యాంగ పరిధిలో మనకు హక్కులు ఉన్నా గానీ చట్టాలు ఏ విధంగా చేయకూడదని ఏ జుడీషియరీకి కూడా చెప్పే రైట్ లేదు. కానిస్టిట్యూషన్‌లో లెజిస్లేచర్ ఈజ్ ద సుప్రీం. సార్ ఇంకొకటి కూడా మనవిచేస్తున్నాను. I dont' want to mention. Buit I would like to mention here that "No errata to mention the prevailing situation pertaining to any subject favouring or not favouring anybody will also be mentioned on the Floor of this Assembly" Sri. "This is the privilege of our House Sir. That is the reason why, we have been respected." We are the policy makers and we are here to make policies within the Constitutional jurisdication.

అధ్యక్షా, నేను ఈరోజు లెజిస్లేచర్‌కి సంబంధించి గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచన, గౌరవ లెజిస్లేటివ్ కౌన్సిల్ ఛైర్మన్‌గారి ఆలోచన, మీరు శాసనసభ స్పీకరుగా .. రెండు హౌసెస్‌కు సంబంధించి.. ఈరోజు ఇక్కడ శాసన సభ, ఆ ప్రక్కన పబ్లిక్ గార్డెన్‌లో నడుస్తున్న శాసనమండలి కూడా ఒకటే ప్రాంగణంలో, ఒకటే దగ్గర ఉంటే ప్రభుత్వంలో ఉన్న మంత్రులు కానీ, ముఖ్యమంత్రి గారు కానీ అధికారులకు కూడా సులభంగా ఉంటుంది. వారికి యాక్సెస్ ఉండాలి. ఏ విధంగానైతే పార్లమెంటు ఉభయసభలు లోక్‌సభ, రాజ్యసభ ఒకటే ప్రాంగణంలో ఉండి నడుపుతున్నారో, అదేవిధంగా ఇక్కడ కూడా చేయండని గౌరవ సభ్యులందరూ చెప్పడం జరిగింది. దాని పరంగా ప్రతిపాదనలు తీసుకుని, ప్లానింగ్ చేసి అతి త్వరలో ఇదే ప్రాంగణంలో కౌన్సిల్ బిల్డింగ్ కూడా నిర్మాణం జరుగుతోంది. రాబోయే రెండు మూడు నెలల్లో కౌన్సిల్, అసెంబ్లీ ఒకటే దగ్గర సమావేశాలు నిర్వహించే విధంగా మొదటిసారి చేస్తున్నాము అధ్యక్షా. First of its kind మేము ఈ ప్రయత్నం చేస్తున్నాము. మేము చేస్తున్న ప్రయత్నానికి వారు కూడా సహకారం అందిస్తున్నారు. ఎక్కడా కూడా అడ్డుపుల్ల పెట్టలేదు. ఎక్కడైనా పెడితే ప్రాబ్లం అవుతుండే. ఎక్కడా ప్రాబ్లం పెట్టకుండా నడిపిస్తున్నారు. వారికి కూడా థాంక్యు.

Demand No.II (2) – Governor and Council of Ministers – This privilege దీన్ని మనం చార్జ్ చేసే అవకాశం ఉండదు. దానికి సంబంధించి మిగతా ఏవైతే Telangana State Public Service Commission, the Chief Electoral Officer, Telangana, the Institution of Lokayukta, Telangana, the Institution of Upa-

Lokayukta, Telangana, the Director General, Anti-Corruption Bureau, Telangana, Dr.MCR-HRD Institute, Jubilee Hills, Telangana, the Director-General, Vigilance & Enforcement, Telangana, the Vigilance Commission, Telangana, the Human Rights Commission, Telangana. the Resident Commissioner at New Delhi, the Director of Protocol, Telangana, the Director of Translation, Telangana, the Tribunal for Disciplinary Proceedings, Telangana and also the Estate Officer, Hyderabad, Telangana, వీటన్నిటినీ కూడా జి.ఏ.డిలో, వారి పరిధిలో నడిచే అంశాలకు సంబంధించి ప్రధానంగా అందరికీ తెలుసు most of it are based on the salary expenditure and also Office expenditure. అంటే ఎక్స్‌పెండిచర్.. ఇదంతా కూడా మన స్టేట్ ఫంక్షన్స్‌కి సంబంధించిన ప్రధానమైన విభాగాలు అధ్యక్షా. ఈ విభాగాలకు మనం ఖర్చు పెట్టే అవౌంటు its mandatory and we have to do it Sir. అందుకే ఆ డిమాండ్ల పరంగా మీరందరూ సహకరించాలని కోరుతున్నాను.

5.20 సా. అదే విధంగా సోదరులు అక్బరుద్దీన్‌గారు ఉర్దూ భాషకి సంబంధించి రిక్రూట్‌మెంట్ గురించి వారు చెప్పడం జరిగింది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా రిక్రూట్‌మెంట్‌కి సంబంధించి పరీక్షలు ఏవైతే ఉన్నాయో గ్రూప్-1, 2, మరియు గ్రూప్- 4 కి సంబంధించి మూడు భాషల్లో, తెలుగు, ఇంగ్లీషు మరియు ఉర్దూ భాషల్లో ఈ రిక్రూట్‌మెంట్ ప్రాసెస్ జరుగుతా ఉంది. అదే విధంగా శాంతి భద్రతలకి సంబంధించి అనేక మంది సభ్యులు చాలా విషయాలు మాట్లాడటం జరిగింది. ఈ రోజు రాష్ట్రంలోనే శాంతి భద్రతల విషయంలో ఇంతకుముందు సీతక్కగారు చెప్పారు. ఇది మన రాష్ట్రం అధ్యక్షా. ఈరోజు మేమున్నాం, మొన్న మీరున్నారు. ప్రభుత్వంలో ఎవరున్నా గాని, ఒక బాధ్యతగా, అటు బీజేపిగాని, ఇటు ఎంఐఎంగాని, అటు సిపిఐకి సంబంధించిన గౌరవ శాసన సభ్యులున్నారు. మనం ఏ ప్రస్తావన చేసినా గాని, ఇంతకుముందు సీతక్కగారు మాట్లాడారు. వారి నైతికను ప్రశ్నించే విధంగా, You can't generalise. ఆ రకంగా జనరలైజ్ చేస్తే, morale of the department will go down. That is the main intention సీతక్కగారు చెప్పింది. చాలామంది నీతితో, నియమాలతో పట్టుదలతో ఈ రోజు ఈ రాష్ట్రానికి సంబంధించి శాంతి భద్రతలు ఉండాలని, ఆ భద్రతలని కాపాడుతూ, చాలామంది పోలీసు సోదరులు ప్రాణాలు కోల్పోయారు. వారి గురించి మనకు గౌరవం ఉండాల్సిన అవసరం, బాధ్యత మన పైన ఉంది. ఎక్కడో ఒక చోట పొరపాట్లు జరిగితే, వాటిని ఏ విధంగా సవరణ చేసుకొవలసిన బాధ్యత ఈ రోజు ప్రభుత్వం పైన ఉంటుంది. ఈ రోజు మన రాష్ట్రంలో ఉన్న పోలీస్ సిబ్బంది శాంతి భద్రతలకి సంబంధించి, పూర్తి స్థాయిలో, సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. చిన్న చిన్న సంఘటనలు మినహా చెప్పుకోదగిన సంఘటనలు జరగలేదు. మతపరమైన ఉద్రేక పరిస్థితులకు ఏ మాత్రం తావు లేకుండా, ప్రశాంతంగా మన ప్రాంత ప్రజలు, మన రాష్ట్ర ప్రజలు జీవిస్తున్నారంటె, వారు చేస్తున్న కృషిలో భాగమే. ప్రభుత్వంలో ఉన్న వారు have to give a Report at any cost. మీరు దాచుకున్నారు కనుకనే, లెక్కలు తక్కువ పడ్డాయని అంటున్నారు. హైదరాబాద్‌లో హత్యల పెరుగుదల అంశాన్ని ప్రతిపక్షాలు పలుమార్లు లేవనెత్తాయి. గణాంకాలు పరిశీలిస్తే, హైదరాబాద్‌లో 2021లో 89 కేసులు, 2023లో 86 కేసులు నమోదు కాగా, 2024 లో 83 కేసులు, నగరానికి వచ్చే పర్యాటకుల సంఖ్య నానాటికి పెరుగుతున్నప్పటికీ, కేసులు ఆ నిష్పత్తిలో పెరగడం జరిగిందని మీరు చేసే ఆరోపణలు సత్యదూరమైనవని చెప్పదలచుకున్నాను. ఫిర్యాదుల ఆధారంగా కేసులను, సైబర్ క్రైం కేసులను స్వేచ్ఛగా నమోదు చేయడం జరుగుతా ఉంది. గత సంవత్సరం 2024 తెలంగాణ రాష్ట్రసైబర్ క్రైం పోలీసులు రూ.185 కోట్లను బాధితులకు వాపస్ చెయించడం జరిగింది. గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 2023లో ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ కూడా చెల్లింపు కాలేదు. బాధితులకు సహాయం చేయడానికి, స్వేచ్ఛగా కేసులను నమోదు చేయడం వల్ల అంటే ఆనాటి ప్రభుత్వం బాధితులను కూడా భయభ్రాంతులకు గురి చేసి, కేసులను నమోదు చేయకుండా ఉండే ప్రక్రియను చెపట్టారు గనుక పోలీసులు ఇచ్చే నివేదిక ప్రతి సంవత్సరంలో తక్కువగా కనబడి ఉండొచ్చు. అందువల్లనే Crime rate పెరిగినట్లు కనబడి ఉండొచ్చు. మా పోలీసులకు స్పష్టంగా ఆదేశాలిచ్చాము. కేసులను స్వేచ్ఛగా నమోదు

చేస్తున్నాము. మీరు ప్రజలను భయ భ్రాంతులను చేసి, కేసులు నమోదు కాకుండా చూశారు. కాని మేము స్పష్టంగా, వైట్ పేపర్‌లాగా ఇవ్వడం జరిగింది కనుకనే, కేసుల నమోదు విషయంలో మేము పారదర్శకంగా ఉన్నాము. పెరుగుతూ ఉన్న జనాభా, పెరుగుతున్న టెక్నాలజీకి సంబంధించిన అంశంలో ఏ విధంగా నైతే crime rate పెరుగుతున్నదో అది కూడా జరగలేదు. ఒక ఉదాహరణ చెబుతాను అధ్యక్షా. మొబైల్ ఫోన్ దొంగతనాలు మరియు స్నాచింగ్ కేసులను నమోదు చేయడం వలన బాధితులు ఫిర్యాదు చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. ఈ రోజు శాంతి భద్రతల విషయంలో హోం గార్డు నుండి డిజిపి స్థాయి అధికారి వరకు, ఎక్కడైనా, ఎవరైనా ఆపదలో ఉన్న బాధితుడికి అండగా నిలబడాలని ప్రభుత్వపరంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. మాటల వరకే friendly police కావద్దు, చేతలలో friendly police గా నిలబడండి, మార్పు తీసుకురండి అని చెప్పాము. హోం గార్డు నుండి డిజిపి వరకు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారికి ధైర్యం చెబుతున్నారు. అలాగే సంక్షేమం కూడా మాకు ముఖ్యమే. హోంగార్డు నుండి డిజిపి పిల్లల కొరకు Young India Police School అనే ఒక స్కూల్‌ను ఏర్పాటు చెసి, నాణ్యతతో కూడిన విద్యను వారికి అందించాలి అని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రంగారెడ్డి జిల్లా మంచిరేవుల దగ్గర ఈ Young India Police School నిర్మాణానికి గౌరవ ముఖ్యమంత్రిగా అక్టోబర్ 2024లో శంకుస్థాపన చేశారు. 1వ క్లాసు నుండి 5వ క్లాసు వరకు దాదాపు 200 మంది విద్యార్థులతో కూడిన కొత్త బ్యాచ్‌కి సంబంధించి విద్యా సంవత్సరం ఏప్రిల్ 1, 2025 నుండి ప్రారంభం అవుతాయి. ఈ డిమాండ్స్‌లో హోం గార్డుల పిల్లలకు కూడా ప్రవేశం కల్పించాలని కోరారు. ఇప్పటికే ఈ విషయాన్ని ఇందులో చేర్చాము, దాని ప్రకారం వారి పిల్లలకు కూడా ప్రవేశం ఉంటుంది. అలాగే మహిళా భద్రత కొరకు తెలంగాణ ప్రభుత్వం అనేక కొత్త కార్యక్రమాలను చేపట్టింది. మహిళల భద్రత కోసం T-Safe affiliation, అలాగే మహిళలు మరియు పిల్లలకు సహాయం చెయడానికి She Teams మరియు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. వాటిని మరింత మెరుగు పరచి, పటిష్టంగా ముందుకు వెళ్లే మా ప్రయత్నాలు జరుగుతున్నాయి. 98 శాతం అత్యాచార కేసుల్లో అరెస్టులు చేయబడిన నిందితులు, అనుమానితులు, ఫిర్యాదుదారులకి తెలిసిన వారె. కేసులు అన్నీ చట్టం ప్రకారం పరిష్కరించబడుతున్నాయి. తెలంగాణ పోలీసులు కేసులు స్వేచ్ఛగా నమోదు చేస్తున్నారు. ఇంతకుపూర్వం ఎలా ఉండెది అధ్యక్షా? వారు చెబితేనే కేసులు నమోదు కావాలి. వారు చెబితేనే పోలీస్ స్టేషన్‌కి రావాలి. వారు చెబితేనే దానికి సంబంధించి చార్జిషీట్ కావాలి. వారు చెబితెనే మర్డర్ చెసినవాళ్లని కూచోబెట్టి పూజలు చేసేవారు. మా నియోజకవర్గంలో అడ్వకేట్ హత్య జరిగితే, ఆ రోజు పోలీసులు చేసిన ఘనత స్పష్టంగా కనబడుతుంది. చెప్పాలంటే అనేకంగా ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా SHOల పనితీరుపై పోలీస్ స్టేషన్‌కి వచ్చే బాధితుల అభిప్రాయాన్ని తెలుసుకునేందుకు అన్ని పోలిస్ స్టెషన్లలో ఒక ప్రత్యేక QR Code వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగింది.

5.30 సా. థర్డ్‌పార్టీ కాల్ సెంటర్ ద్వారా సమాచారాన్ని సేకరించి ఏమైనా పొరపాట్లు జరిగితే సరిదిద్దుకునే ఆస్కారం కల్పించడం జరిగింది. ఈరోజు మా ప్రభుత్వం ఏర్పడిన తరువాత టీజీ యాంటీ నార్కొటిక్స్ బ్యూరోని ఏర్పాటు చేయడం జరిగింది. సైకోట్రాపిక్ పదార్థాలు, మాదక ద్రవ్యాల సాగు, ఉత్పత్తి, రవాణా, అక్రమ రవాణా, అమ్మకం, కొనుగోలు స్వాధీనం లేదా వినియోగం వంటి మాదకద్రవ్యాల ముప్పును అరికట్టే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం టీజీ న్యాబ్‌ను ఏర్పాటు చేసింది. తెలంగాణ ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా "all out work" చేయాలని పిలుపునిచ్చారు. దీని విషయంలో వారి సహకారం ఉంటుందని భావిస్తున్నాము.

4 నార్కోటిక్ పోలీస్‌స్టేషన్లు, 7 రీజనల్ నార్కోటిక్ కంట్రోల్ సెల్స్‌ను రాష్ట్రటాస్క్‌ఫోర్సు మరియు 26 నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్స్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసి, గౌరవ తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి సైబర్ సెక్యూరిటీ వింగ్ భవనాన్ని వర్చువల్‌గా ప్రారంభోత్సవం చేయడం జరిగింది. టీజీన్యాబ్‌ను బలోపేతం చేయడానికి ప్రభుత్వం వివిధ ర్యాంకులకు సంబంధించి 429 పోస్టులను మంజూరు చేసిన వాటిలో ఇప్పటివరకు 224 మందిని భర్తీ చేశారు. తెలంగాణలో 2023-2025 వరకు స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాల

విషయంలో కృతనిశ్చయంతో ఒక political willతో దాదాపు 4,191 కేసులు నమోదు చేయడం, 9,426 మందిని అరెస్ట్ చేయడం, రూ. 251 కోట్ల 62 లక్షల రూపాయల విలువైన డ్రగ్స్ సీజ్ చేయడం జరిగింది. యన్‌డీపీఎస్ కేసుల శిక్షల ఖరారు రేటును మెరుగుపరచడానికి దర్యాప్తు నైపుణ్యాలను పెంపొందించడానికి రాష్ట్రంలో దర్యాప్తు అధికారులు పి అండ్ డి ప్రాసిక్యూషన్ న్యాయవ్యవస్థ విభాగాలకు మరియు వైద్యం, ఆరోగ్యం, విద్య శాఖ మొదలైన వివిధ స్టేక్‌హోల్డర్ వాటాదారులకు శిక్షణా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నాము. వివిధ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో 20,989 పహారీ క్లబ్‌ల ఏర్పాటు, 4,729 ఉన్నత పాఠశాలల్లో మాదక ద్రవ్యాల వ్యతిరేక కమిటీలను సొసైటీల ద్వారా ఏర్పాటు చేశాము. పిల్లలను, విద్యార్థులను మాదకద్రవ్యాల నుండి దూరం చేయడానికి, వాటి మీద అవగాహన కల్పించడానికి ఇప్పటి వరకు 602 ప్రచార కార్యక్రమాలను నిర్వహించగా దానిలో 2,31,209 మంది విద్యార్థులు పాల్గొన్నారు. This is a Sensitization Programme, this is an Educative Programme 10,200 మంది సభ్యులు మాదక ద్రవ్యాల వ్యతిరేక సైనికులుగా తమ పేర్లను కూడా నమోదు చేసుకోవడం ఇది పాజిటీవ్ ఇంపాక్ట్ అని చెప్పవచ్చు. 2023లో 15 మందిని, 2024లో 17 మందిని, 2025లో 6 మంది విదేశీయులను అరెస్ట్ చేయడం జరిగింది.

తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మరియు వికలాంగుల సాధికారత విభాగం సహకారంతో టీజీ న్యాబ్ మాదకద్రవ్యాల బానిసలు కోలుకోవడానికి, డీ ఎడిక్షన్ కేంద్రాలకు మరియు పునరావాస కేంద్రాలకు పంపడం జరుగుతోంది.

నషాముక్త్ భారత్ అభియాన్ పథకంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం 26 డీ-అడిక్షన్ సెంటర్లను మరియు కేంద్ర ప్రభుత్వ నియంత్రణలో ఉన్న ఎన్‌జీఓలచే 12 డీ-అడిక్షన్ మరియు పునరావాస కేంద్రాలను నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం ఆర్థిక హెచ్‌ఆర్‌ఎం శాఖ ద్వారా 9.8.2024న వివిధ వర్గాలలో 124 అదనపు పోస్టులను కూడా మంజూరు చేయడం జరిగింది.

అనేక రాష్ట్రాలు తెలంగాణ రాష్ట్రపోలీసులు అనుసరిస్తున్న విధానాలను ఉదాహరణలుగా తీసుకొని ముందుకు వెళుతున్న తరుణంలో దేశ వ్యాప్తంగా వారు చేసిన మంచి పనులను అభినందిస్తూ, తెలంగాణ రాష్ట్ర పోలీస్‌ల పట్ల సభ్యులందరి తరఫున ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేస్తున్నాము.

సైబర్ నేరాలు, సైబర్ భద్రతకు సంబంధించిన అంశానికి వస్తే, నేరాలకు ఏ విధంగా పాల్పడుతున్నాడు, నేరాలకు పాల్పడే వాళ్ల టెక్నాలజీని ఉపయోగించి తప్పించుకుంటున్న సందర్భంలో నేరస్తులను కనుగొనడం అనేది ఒక పెద్ద ప్రశ్నగా చెప్పవచ్చు. ఇది చాలా కష్టమైన సవాళ్లతో నిండిన ఉద్యోగమది. నేరాల సమస్యల పెరుగుదల కారణంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదులో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ ప్రధాన కార్యలయాన్ని స్థాపించినందుకు మెచ్చుకోవడంలో మాకు ఎటువంటి భేషజాలు లేవని తెలియజేస్తూ, మారుతున్న టెక్నాలజీని ఉపయోగించుకొని నేరస్తులు అనేక మందిని మోసం చేస్తున్న దానికి తగినట్లుగా, కేసుల దర్యాప్తును పటిష్టం చేయడానికి వారికి టెక్నాలజీలో శిక్షణ ఇచ్చి, వారికి up-skilling ఇచ్చే కార్యక్రమాలను చేస్తూ, మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అనేక ప్రయత్నాలను చేస్తూ, 1930 సైబర్ సెల్, క్రైమ్స్, కాల్ సెంటర్, సైబర్ విజన్ సెంటర్లను ఏర్పాటు చేసింది.

ఇటీవల టీజీసీఎస్‌బీ Shield - 2025 సైబర్ భద్రతా సదస్సును ఈ మధ్యలో నిర్వహించగా దానిలో యావత్ భారతదేశానికి సంబంధించిన సైబర్ సెక్యూరిటీ అధికారులు, దేశవ్యాప్తంగా పేరు గాంచిన పోలీస్ అధికారులు, ప్రధానంగా చట్టం అమలు, పరిశ్రమల విద్యా సంస్థల అనుభవజ్ఞులు, ప్రతినిధులు పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ మరియు సెక్యూరిటీ ఆపరేషన్ సెంటర్ (సాక్) వంటి కొత్త సౌకర్యాలను కూడా ఆవిష్కరించడం జరిగింది. దాదాపు 20 వేల మంది బాధితులకు రూ. 183 కోట్లను తిరిగి చెల్లించడం, అవగాహన కార్యక్రమాలను ప్రచారాలు చేయడం, టీజీసిఎస్‌బీలో రాజస్థాన్‌లోని జైపూర్, జోథ్‌పూర్ మరియు నాగోర్‌లో మొట్టమొదటి అంతరాష్ట్రీయ ఆపరేషన్‌ను నిర్వహించడం జరిగింది. తెలంగాణలోని 189 కేసుల్లో, దేశవ్యాప్తంగా 2,223 కేసుల్లో పాల్గొన్న మొత్తం 27 మంది సైబర్ నేరస్తులను ఇంటర్నేషన్ ఆపరేషన్ ద్వారా పట్టుకొని అరెస్ట్ చేయడం జరిగింది. సైబర్ నేరస్తులను

పట్టుకోవడం కోసం అన్ని రాష్ట్రాలను అనుసంధానం చేసి కేంద్రీకృత పోర్టల్‌ను అభివృద్ధి చేయడానికి న్యూఢిల్లీలోని Ministry of Home Affairs, 14(C) సహాయం చేయడంతో ఈ Bureau కీలకపాత్ర పోషించింది. దీనికి గుర్తింపుగా కేంద్ర మంత్రి అమిత్‌షాగారు తెలంగాణ రాష్ట్రానికి ప్రశంసలను అందజేసారు.

ట్రాఫిక్ సంబంధించిన అంశం విషయానికి వస్తే, definitely it is the biggest challenge. పెరుగుతున్న ట్రాఫిక్ మొబిలిటీకి సంబంధించి ప్రతిరోజు పెరుగుతున్న వాహన సంఖ్య వల్ల, వాహనాల రాకపోకలు మరియు ప్రజల సౌకర్యంగా, సజావుగా ప్రయాణం కొనసాగించే విధంగా ఒక సమగ్ర వ్యూహాన్ని అమలు చేయడానికి ప్రణాళికను సిద్ధం చేసుకొని నగరమంతా ట్రాఫిక్ సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనడానికి చర్యలు తీసుకుంటున్నాము. గూగుల్ సంస్థ యొక్క ప్రత్యేక పర్యవేక్షణలో హైరైజ్ కెమెరాలు, ట్రాఫిక్ హెల్ప్‌లైన్ మరియు డయల్ 100 ద్వారా ట్రాఫిక్ రద్దీ వంటి సంఘటనలను గుర్తిస్తున్నాము. సోషల్ మీడియా, ఎస్‌సిఎంసి హెచ్చరికలు మరియు ఐసిసి కమాండ్ కంట్రోల్ ద్వారా రియల్ టైమ్ ప్రాతిపదికన హెచ్చరికలు ఇవ్వబడుతున్నాయి. Signal automization and synchronizationకి సంబంధించి వాహనాలు సమీపించేటప్పుడు ఆకుపచ్చగా మారడానికి నాలుగు నుండి ఐదు జంక్షన్లలతో కూడిన stretchలో ట్రాఫిక్‌సిగ్నల్స్‌ను కూడా అనుసంధానం చేశాము. ఇది నిరంతర ప్రవాహాన్ని అనుమతిస్తుంది. ఇది సిగ్నల్స్ వద్ద స్టాప్‌లను, రద్దీని తగ్గించి సజావుగా ట్రాఫిక్ కదలికలను నిర్థారించి మొన్ననే గౌరవ ముఖ్యమంత్రిగారు Emerging Technology'ని ఉపయోగించుకొని.., ఉదాహరణకు AI అనే కొత్త టెక్నాలజీని ఉపయోగించుకొని ట్రాఫిక్ మెనేజ్‌మెంట్‌లో కూడా ఉపయోగించాలని ఆలోచన చేయమంటే మేము పెద్ద ఎత్తున AI Based Traffic Monitoring System'ని చేయాలనే ఆలోచనను చేస్తున్నాము.

5.40 సా. అధ్యక్షా, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్‌లో ఉపయోగించాలని ఆలోచన చేయమన్నారు. పెద్ద ఎత్తున ఏఐ బేస్డ్ ట్రాఫిక్ మానిటరింగ్‌సిస్టమ్ చేయాలనే ఆలోచన చేస్తున్నాము. దాని పరంగా ట్రాఫింగ్‌ను ease చేసే ప్రయత్నంలో అది ఉపయోగపడుతుందని ముందుకు వెళుతున్నాము. ట్రాఫిక్‌కు సంబంధించి అదనపు కేటాయింపుతోపాటు ముఖ్యంగా రద్దీ సమయంలో అదనపు సిబ్బందిని కూడా పెడుతూ, వీలైనంత వరకు ట్రాఫిక్ congestion లేకుండా చేసే ప్రయత్నం చేస్తున్నాము. ఎక్కడైతే ఫ్రీ లెఫ్ట్ మలుపులుంటాయో, దానిని కూడా ఇక్కడున్న మా గ్రేటర్ హైదరాబాద్‌కు సంబంధించిన మా డిపార్ట్‌మెంట్ హెచ్‌ఎండీఏ పరంగా ఉన్నవారు వారిని కూడా సంప్రదించి ఫ్రీ లెఫ్ట్ మలుపులకు అభివృద్ధి చేయడం, లేన్లను రూపొందించడానికి బోల్ట్ కోన్లు మరియు barricadeలను పెట్టడం, ట్రాఫిక్‌పై సమాచారం ఇవ్వడం, తద్వారా ప్యాసెంజర్స్‌కు ట్రావెలర్స్‌కు ఉపయోగపడే విధంగా చేసే ప్రయత్నంలో ట్రాఫిక్ నమూన విశ్లేషణ మరియు ఇంజనింగ్‌పరిష్కారాల గురించి ఇప్పుడే చెప్పాము. టెక్నాలజీని ఉపయోగించుకొని ఎప్పటికప్పుడు రీ-రూటింగ్ చేయడం, నెల రోజుల క్రితం గూగుల్ సహకారంతో మొత్తం ఈ పట్టణానికి సంబంధించి ప్రధానంగా హైదరాబాద్ సిటీకి సంబంధించి గూగుల్ మ్యాప్స్‌ను ఉపయోగించుకొని వారి టెక్నాలజీ ద్వారా కూడా ట్రాఫిక్‌కార్యక్రమాన్ని ఇంకా మెరుగుపరిచే కార్యక్రమాన్ని చేయబోతున్నాము.

నగర వ్యాప్తంగా ఉన్న ఇంటిగ్రేటెడ్ ఇంటలిజెన్స్ అండ్ ట్రాఫిక్‌మేనేజ్‌మెంట్ సిస్టమ్ ట్రాపిక్‌సిగ్నల్స్‌ను కూడా ఆప్టిమైజ్ చేసి ఉత్తమ మార్గాలను చేయడానికి మరియు జంక్షన్‌లో వేచి ఉండే సమయాన్ని తగ్గించడానికి రియల్‌టైం డేటాను ఉపయోగించి ట్రాఫిక్ ప్రవాహన్ని మెరుగుపరచడం ద్వారా కంప్యూటర్స్‌కు ఉపయోగపడే విధంగా ఆలోచన చేస్తున్నాము. ఈ రోజు భారీ వాహనాలను సిటీలో నియంత్రించడంపై కఠినమైన చట్టం ఉన్నప్పటికీ, దాని అమలు విషయంలో ఇప్పటివరకు స్పష్టంగా లేనందున దీనిని ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతోందని మనవిచేస్తున్నాను. ఈ రోజు నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించి సిబ్బందిని కూడా పెంచడం జరిగింది.

ఏఆర్ పోలీస్ కానిస్టేబుల్‌కి సంబంధించి హోంగార్డులను, హైడ్రా వాలంటీర్లను, ట్రాఫిక్ అసిస్టెంట్లను, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లను దాదాపు 3,300 మందిని కూడా

నియమించడం జరిగింది. ఇంతకుముందు చెప్పినట్లు వాహనాల సగటు వేగం పెరుగుదల విషయంలో దీని నివారణ చర్యలు సమర్థవంతంగా అమలుచేయడం కోసం నగర ప్రయాణ సమయం ఇతర మెట్రో నగరాలకంటే చాలా మెరుగ్గా ఉంది. కోల్‌కత్తాలో గంటకు 16 కి.మీ.లు పడితే, ఢిల్లీలో గంటకు 17.37 కి.మీ.లు పడుతుంది. ముంబాయిలో గంటకు 18.07 కి.మీ.లు పడుతుంది. బెంగుళూరులో గంటకు 17.47 కి.మీ.లు పడుతుంది. చెన్నైలో గంటకు 20 కి.మీ.లు పడుతుంది. హైదరాబాద్‌లో గంటకు 23.40 కి.మీ.లు వేగంతో వాహనాలు నడుస్తుంటాయి. అనేక సందర్భాల్లో మన మెట్రో పాలసీతో కంపారీజన్ చేసినప్పుడు మన ట్రాఫిక్ నియంత్రణ బాగా జరుగుతోందని చెప్పడానికి ఈ Comparative table చెప్పాను కానీ, ఇంకా చేసేది చాలా ఉంది. ఇంకా చేసే ప్రయత్నంలో అన్నింటిని ముందుకు తీసుకెళ్ళే ప్రయత్నం చేస్తున్నాము. కొంత సమయం పడుతుంది. హోంగార్డుల వేతనాల పెంపుకు సంబంధించి జీఓఎంఎస్. 2 ద్వారా జనవరి 2, 2025 ప్రకారం హోంగార్డుల వేతనాలు రోజుకి రూ. 921/- నుండి రూ. 1000/- మరియు Parade Allowance రూ. 100/- నుండి రూ. 200/- వరకు మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెంచడం జరిగింది.

(ఈ సందర్భంగా అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు.)

ప్రభుత్వం హోంగార్డులకు అదనంగా రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియ చెల్లింపుకు కూడా మంజూరు చేసింది. సర్వీస్‌లో ఉన్నప్పుడు....

(ఈ సందర్భంగా కొంతమంది బీఆర్ఎస్ సభ్యులు మేము ఉన్నప్పుడు కూడా ఉందన్నారు.)

మీరున్నప్పుడు ఉంటే, మేము పెంచాము. పెంచినం సార్. ఈ జీఓ ఎందుకు ఉంది సార్? ఈ జీఓ ద్వారానే పెంచామని చెబుతున్నాము. మీరు ఉన్నప్పుడు రూ.91/- ఇచ్చారు. రూ.221/- ఇచ్చిన దాన్ని మేము రూ.1000/-కి పెంచడం జరిగింది. Parade Allowance Rs.100/- ఇస్తే, మేము రూ.200/-కు పెంచాము. మేము హోంగార్డ్ సిస్టమ్ తీసుకొచ్చి స్ట్రీమ్ లైన్ చేశాము.

(ఈ సందర్భంగా అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు.)

మేమే చేయాలి సార్. ఏ సిస్టమ్‌ను మొదలు పెట్టామో దానిని మంచిగా తీసుకెళ్ళే ప్రయత్నం మేమే చేయాలి. మాపైనే బాధ్యత ఉంది. 10 సంవత్సరాల నుండి వారికి బాధ్యత లేదని వారు చెబుతున్నారు సార్. ఈ రోజు తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (టీఎస్ఎల్‌పీఆర్‌బి) ద్వారా 17,516 ఎస్ఐ, పీసీ మరియు వివిధ ర్యాంకుల పోస్టులకు ప్రత్యక్ష నియామకం ద్వారా భర్తీ చేసింది. ఎంపికైన అభ్యర్థులకు 2024లో ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి. దాదాపు 13,599 మంది పోలీస్ సిబ్బంది శిక్షణ పూర్తి చేసుకొని వారి వారి విభాగాల్లో చేరడం జరిగింది. తెలంగాణ పోలీస్ శాఖకు సంబంధించి పోలీస్ క్వార్టర్ల నిర్మాణం కోసం రూ.232.5 కోట్లను మంజూరు చేసి పనులను ప్రారభించడం జరిగింది. క్వార్టర్లు మంజూరు చేయబడిన 36 వేరు వేరు ప్రదేశాల్లో 31 వివిధ ప్రదేశాల్లో పనులు కూడా మొదలుపెట్టడం జరిగింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలోనే వీటిని పూర్తి చేయాలని ప్రతిపాదించాము. సురక్షితమైన స్మార్ట్ సిటీల దార్శనికతను ముందుకు తీసుకెళ్ళడానికి తెలంగాణ సైబర్ సెక్యూరిటీ 69 వాహనాలు మరియు Anti Narcotic crew కి సంబంధించి 172 వాహనాలను కేటాయించడం జరిగింది. ఇవి వాటి మొబిలిటీ మరియు కార్యాచరణ పరిధికి మెరుగుపరుస్తాయి. ఈ జోక్యం ద్వారా తెలంగాణ భద్రత మరియు పాలన చట్టంలో ఒక కీలకమైన మైలు రాయిని సూచిస్తున్నది. ఇది ఆధునిక సమర్థవంతమైన మరియు పర్యావరణ బాధ్యత పోలీస్ వ్యవస్థను నిర్ధారిస్తున్నది. ఆర్థిక నేరాల కేసులను చేయడానికి మరియు దర్యాప్తు చేయడానికి ఈ ప్రభుత్వం సైబరాబాద్‌లోని ఆర్థిక నేరాల విభాగాన్ని, ఆర్థిక నేరాల విభాగ పోలీస్ స్టేషన్ సైబరాబాద్‌గా నియమించాలని ఆదేశాలు జారీ చేసింది. TGNAP ద్వారా వివిధ వర్గాలకు చెందిన 124 అదనపు పోస్టులను సృష్టించడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 16 పోస్టులను సరెండర్ చేయడం జరిగిందని తమద్వారా గౌరవసభ్యులకు తెలుపుతున్నాను.

పెద్దపల్లి జిల్లాలోని పెద్దపల్లి గ్రామీణ పీఎస్, పెద్దపల్లి ట్రాఫిక్ పీఎస్ మరియు మహిళా పీఎస్, ఎలిగేడు వంటి పోలీస్ స్టేషన్లలో కొత్తవి ఏర్పాటు చేయడానికి ఈ ప్రభుత్వం ఆదేశాలను జారీ చేయడం జరిగింది. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ

లీగల్ అడ్వైజరీల వేతనాన్ని ప్రభుత్వం రూ.48 వేల నుండి రూ.68 వేలకు పెంచడం జరిగిందని తద్వారా గౌరవసభ్యులకు తెలుపుతున్నాను. మేము అధికారంలోకి వచ్చిన 6 నెలల్లో హైదరాబాద్ కమిషనరేట్‌లో పైలెట్ ప్రాతిపదికన 50 మంది ట్రాన్స్‌జెండర్లను Inclusive Governance... నియమించిన మొట్టమొదటి రాష్ట్రం కొత్త ఆలోచనతో ఈ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

(ఈ సందర్భంగా అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు.)

(ఈ సందర్భంగా కొంతమంది ప్రతిపక్ష పార్టీ సభ్యులు నవ్వడం జరిగింది.)

అట్ల నవుతున్నారెందుకు సార్? నవ్వితే మేము తెలియజేయడం జరుగుతుంది. ఈ రోజు వారిని కించపరిచే విధంగా ఎవరు మాట్లాడకూడదు అధ్యక్షా.

(ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సభ్యులచే అంతరాయం ఏర్పడింది.)

We are all equal. ఎందుకు నవ్వుతున్నారు సార్? ఎందుకు నవ్వడం సార్? నవ్వితే.., సార్, ఈ రోజు నేను గౌరవనీయులు సీనియర్ సభ్యులైన ప్రశాంత్ రెడ్డి గారిని, హరీష్ రావు గారిని కోరుతున్నాను. ట్రాన్స్‌జెండర్లు అని అనగానే నవ్వడం సరికాదు, మీరందరూ కూడా చదువుకున్నవారు అధ్యక్షా. They have equal rights as we have. How can they laugh? How can they do that Sir? This is objectionable.

శ్రీ టి.హరీష్ రావు (మైకు లేకుండా):- స్పీకర్ సార్, మంత్రి గారే ఛాన్స్ ఇచ్చారు. సార్, సార్, సార్.

MR. SPEAKER- I request the Minister for Transport and BCs Welfare on behalf of the Chief Minister to give reply to the ......

శ్రీ డి. శ్రీధర్ బాబు:- రాజేశ్వర్ రెడ్డి గారు కౌన్సిల్‌లో కూడా చేశారు. ఇక్కడికి కూడా వచ్చారు. నేను వారిని ఏమి అనట్లేదు. When we are speaking of Inclusive Governance, then you should have told. We welcome it అని ఈ విధంగా వ్యంగ్యంగా నవ్వితే ఇబ్బంది అవుతుంది. మీరు దేని గురించి నవ్వారో నాకు it will reflect Sir. రాష్ట్ర ప్రజలందరూ చూస్తున్నారు. ఈరోజు ఇటీవల జార్ఖండ్ రాష్ట్రంలో రాంచీలో నిర్వహించిన All India Police Duty Meet-2025 లో skills పోటీలో తెలంగాణ పోలీసులకు 18 పథకాలు వచ్చాయి.

(ఈ సందర్భంగా అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు.)

దేశంలోనే అగ్రస్థానంలో నిలిచారు. వారందరికీ మనం శుభాకాంక్షలు తెలపాలి. భారతదేశంలో టాప్-10 పోలీస్ డిపార్ట్‌మెంట్ సర్వేలో తెలంగాణ నెంబర్-1, కర్ణాటక నెంబర్-2, ఆంధ్రప్రదేశ్ నెంబర్-6 స్థానంలో నిలిచాయి. మీ ప్రభుత్వంలో స్థానం వేరే వచ్చింది. మా ప్రభుత్వంలో మొదటి స్థానంలో వచ్చింది. 2024-25 సంవత్సరంలో Telangana Integrated Command and Control Centre సాధించిన విజయాలు కూడా మీరు కమాండ్ కంట్రోల్ గురించి పెట్టి ఉంటారు. దానికి సంబంధించి కూడా మేము చెబుతున్నాము.

5.50 సా. సీసీటీవీ కెమెరాల అనుసంధానం, నిఘాను మెరుగుపరచడానికి tri-commissionerate లో సిసిటీవి కెమెరాల ఏకీకరణ కోసం ఇప్పటికే పది వేల సీసీటీవీల కెమెరాలను అదనంగా కొనడం జరిగింది. దశల వారీగా సీసీటీవీల కెమెరాలను ఏర్పాటు చేయడం, ఇతర కమీషనరేట్లకు జిల్లాల కమాండ్ కంట్రోల్‌ను ఏర్పాటు చేయడం సిసిటీవీలు ప్రత్యేకంగా టిజిఐసి ద్వారా అనుసంధానం చేయడం జరిగింది. విపత్తు నిర్వహణకు సంబంధించి డయల్.,

(ఈ సమయంలో బీఆర్ఎస్ సభ్యులు .. డా. పల్లా రాజేశ్వర రెడ్డి గారు ఉన్నవి పని చేయడం లేదు, మెయింటెనెన్స్‌కు డబులివ్వండి అని అన్నారు.)

సార్, ఎక్కడైతే పని చేయడం లేదో మీ దృష్టికి ఫలానా వాడలో పని చేయడం లేదు, ఫలానా పోలీస్ స్టేషన్ పని చేయడం లేదు అని మీ దృష్టికి వస్తే చెప్పండి సార్, మేము దాన్ని సరిదిద్దుకోవడానికి ప్రయత్నం చేస్తామని నేను గౌరవ సభ్యులను తెలియజేస్తున్నాను. This is a mechanical device. మీ అందరికీ కూడా తెలుసు, వారూ ఇంజనీరే, మా ప్రశాంత్ రెడ్డి గారు కూడా ఇంజనీరే, Any mechanical device, can he guarantee even though they have the guarantee card. Any mechanical device

చిన్నగనో, పొరపాటునో, సాంకేతిక పరమైన ఇబ్బంది కానేకాదు అని గ్యారెంటీ ఇస్తారా. సీసీటీవి కెమెరా ఎవరూ పెట్టారు, వారే పెట్టామంటున్నారు, గ్యారెంటీ ఇవ్వాలి కదా అధ్యక్షా,

(బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన చేయసాగారు)

సీసీటీవికి గ్యారెంటీ ఐదు సంవత్సరాలు, వారెంటీ ఏడు సంవత్సరాలు ఉంటుంది. అది మెకానికల్ డివైజ్, మనమే అర్థం చేసుకోవాలి. మెకానికల్ డివైజ్‌లో మానవ లోపం లేకుండానే అప్పుడప్పుడు ఇబ్బంది జరుగుతుంది. ఆ ఇబ్బంది జరుగుతున్నప్పుడు పని చేయడం లేదు, మొత్తం రాష్ట్రమంతా చీకటి మయంలో ఉన్నట్లు మాట్లాడుతున్నారు. ఈ రోజు సీసీటీవి కెమెరాకి సంబంధించి మా ప్రశాంత్ రెడ్డి గారిని, మా రాజేశ్వర రెడ్డి గారిని ఏ ప్రాంతంలో పని చేయడం లేదో చెప్పాలని కోరుతున్నాను. ఈ రోజు సాయంత్రం మీరు వెళ్ళే లోపు ఆ సీసీటీవిలకు సంబంధించిన సమాచారాన్ని కూడా ఇస్తాం, మీరు చెప్పేది కరెక్టో కాదో ప్రజలకు కూడా చెప్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, డయల్ 112 ఏర్పాటుకి సంబంధించి, అత్యవసర పరిస్థితుల్లో, విపత్తులకు త్వరగా స్పందించడానికి టిజిఐసిసి మరి అత్యవసర ఆపరేషన్ల సెంటర్ డయల్ 100, 112 ద్వారా పని చేస్తున్నారు. ఈ రోజు ఈ విధంగా పోలీస్ యంత్రాంగానికి సంబంధించి reasons for increase of crime ను ఇప్పుడే చెప్పాము. I will conclude on this Law and Order Sir. Free registration of FIR గత ప్రభుత్వంలో అది లేదు. Creating public awareness సామాజికపరంగా, బాధ్యతలో భాగంగా creating public awareness on laws తద్వారా పోలీస్ స్టేషన్‌కు అనేక మంది వస్తారు. Increasing property disputes among family members అదే విధంగా పట్టణీకరణ కూడా దీనిలో భాగం. మేము ఈ రోజు ఈ విధంగా చేస్తున్నాము.

అధ్యక్షా, ఇప్పుడే ముఖ్యమంత్రి గారు ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ గురించి చెప్పారు. వాటికి సంబంధించి ఒక అవగాహన కల్పించాలని ప్రయత్నం చేస్తున్నాము. అదే విధంగా, ఫైర్ డిపార్టుమెంట్‌కు సంబంధించి మా సోదరులు, పెద్దలందరూ చెప్పారు. ఈ రోజు స్టాఫ్ ఎక్విప్‌మెంట్ ఫైర్ స్టేషన్‌కు సంబంధించి ప్రభుత్వ పాలసీ ప్రకారం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఫైర్ స్టేషన్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుంది.

హైదరాబాద్, ఓఆర్ఆర్ లోపల కొన్ని సాంకేతిక అంశాలను మీరు చెప్పారు. దాన్ని మేము దృష్టిలో పెట్టుకుంటాము. పెరుగుతున్న ఇబ్బందుల దృష్ట్యా ఈ రోజు ఇంకా ఫైర్ స్టేషన్లు కావాలి. సైబరాబాద్ ప్రాంతంలో గానీ, పెరుగుతున్న పట్టణానికి సంబంధించిన అంశంలో అదనంగా కొన్ని ఫైర్ స్టేషన్లు కావాలని చెప్పారు. వాటిని ఏర్పాటు చేయాలని మేము కూడా ప్రతిపాదనలు చేశాము. హైదరాబాద్, ఓఆర్ఆర్‌లో మొత్తం 29 ఫైర్ స్టేషన్లు ఉన్నాయి. అవసరాన్ని బట్టి కొత్త ఫైర్ స్టేషన్లను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఎక్విప్‌మెంట్‌కు సంబంధించి రెగ్యులర్ ఫైర్ ఇంజన్స్ సరిపడ ఉన్నాయి. పాత వాటిని కూడా ఫేజ్ వైజ్ రిప్లేస్ చేయడం జరుగుతుంది. హైరైజ్ ల్యాడర్స్ కానీ, లిఫ్ట్ కానీ ఇంకా మేము కొంటున్నాం. బిల్డింగ్ ఫైర్ సేఫ్టీ విషయంలో మన రాష్ట్రంలో నేషనల్ బిల్డింగ్ కోడ్ చాప్టర్ - 4 ప్రకారం Fire and Life Statutory System ని పెట్టిస్తున్నాము. దేశంలో ఇవే స్టాండర్డ్స్‌ను అనుసరిస్తాము.

గౌరవ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ గారు కొన్ని బిల్డింగ్స్ సంబంధించి చెప్పిన సెట్ బ్యాక్స్ కొన్ని లేకపోవడంతో ఆ ఫైర్ NOC ఇవ్వకపోవడం జరిగిందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. వారు హైరైజ్ బిల్డింగ్స్ గురించి చెప్పారు. మనకు ఇప్పటి వరకు 54 మీటర్ల స్కైహైకి సంబంధించి రెండు ఉన్నాయి. స్కైలిఫ్ట్‌లు రెండు ఉన్నాయి. మనం 104 ల్యాడర్‌ను కూడా కొనబోతున్నాము. ప్రపంచంలో 110 మీటర్లకు పైబడి బయట నుండి పని చేసే ల్యాడర్స్ లేవు. ప్రతి బిల్డింగ్‌లో ఎన్‌బిసి ప్రకారం ఫైర్ సేఫ్టీ సిస్టంను పెట్టిస్తాము. ఇవన్నీ గౌరవ సభ్యులకు మీ ద్వారా తెలియజేస్తూ, ఈ రోజు వారి అడిగిన ప్రతి సమస్య పెద్దలు సాంబశివరావు గారు, గౌరవ సభ్యులందరూ కూడా అడిగిన సమస్యలన్నింటినీ ఒకటి తరువాత ఒకటి చెప్పడం జరిగింది.

ఇంకా క్లారిఫికేషన్ సమయంలో ఏదైనా మంచి సలహాలిస్తే స్వీకరించి, తప్పకుండా ఈ రాష్ట్ర ప్రగతిలో మీ భాగస్వామ్యం కూడా మేము తీసుకొని ముందుకు నడిచే ప్రయత్నం చేస్తామని, గౌరవసభ్యులందరూ కూడా మేము చేసే కృషిలో మీరు పాల్గొన్నా పాల్గొనకపోయినా, అడ్డంకులు వెయ్యకుండా లా అండ్ ఆర్డర్ని నిరంతరం కాపాడే పోలీస్ యంత్రాంగం విషయంలో మంచి మాటలు చెప్పలేకపోయినా, ఆ హృదయం లేకపోయినా, ఆటంకం కల్పించకుండా ముందుకు నడిపించాలని మీ అందరినీ కూడా కోరుకుంటూ, ఇచ్చిన కట్ మోషన్స్ను విత్డ్రా చేసుకోమ్మని మీ ద్వారా గౌరవ సభ్యులను కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(ఈ సందర్భంలో తమకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వవల్సిందిగా బీఆర్ఎస్ మరియు బీజేపి సభ్యులు కోరారు)

MR.SPEAKER:- I request the Minister for Transport and BC Welfare on behalf of the Chief Minister to give reply to the Demand for Grants on Home Administration.

శ్రీ పొన్నం ప్రభాకర్:- అధ్యక్షా, శాంతి భద్రతలకు సంబంధించి..,

MR.SPEAKER:- One Minute.

శ్రీ గంగుల కమలాకర్:- అధ్యక్షా, తమరు మాట్లాడడానికి అవకాశమిచ్చారు సార్, గౌరవనీయులు ఉత్తమ్కుమార్ రెడ్డి గారు సివిల్ సప్లై గురించి రెండు విషయాలను మాట్లాడారు. (మైక్ కట్ చేయబడింది)

(ఈ సందర్భంలో వారికి మైక్ ఇవ్వవలసిందిగా బీఆర్ఎస్ సభ్యులు కోరారు)

శ్రీ డి. శ్రీధర్ బాబు:- స్పీకర్ సార్, నేను గౌరవ శాసనసభ్యులు గంగుల కమలాకర్ గారిని కోరుతున్నాను. అన్ని డిమాండ్స్ పూర్తైన తరువాత కాంప్రెహెన్సివ్గా...,

(ఈ సందర్భంలో తమకు మాట్లాడడానికి మైక్ ఇవ్వవల్సిందిగా బీఆర్ఎస్ మరియు బీజేపి సభ్యులు కోరారు)

అధ్యక్షా, ఇప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారి తరపున ఈ డిమాండ్స్కు సంబంధించిన అంశాల విషయంలో క్లారిఫికేషన్కు ఇవ్వండి. దాని తదుపరి ముందుకు వెళ్దాం.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి:- అధ్యక్షా, మేము క్రైమ్ రేట్ గానీ, మిగతా అంశాల మీద వారు నేరాలనేవి పెరగడం అనేది ఇంతకు ముందు కూడా ఉన్నది అన్నారు. ఇంతకు ముందు నేరాలు రిజిస్టర్ కాలేదు. ఇప్పుడు మేము ఫ్రీగా రిజిస్టర్ చేయిస్తున్నాము కాబట్టి రిజిస్టర్ అవుతున్నాయని వారు సత్యదూరమైన మాట చెప్పారు. గత సంవత్సరానికి, ఈ సంవత్సరానికి పెరిగాయి. 31,000 నేరాలు పెరిగినప్పుడు దాన్ని ఎలా తగ్గించుకోవాలనేది ఆలోచించుకోవాలి. దానికి మేము సహకరిస్తామని చెప్పాము. దానికి ఒక్క సూచన కూడా వారు చెప్పలేదు. మేము కొన్ని చెప్పాము.

అదే విధంగా 2023లో ఏవైతే కేసులు నమోదయ్యాయో ఆ కేసులకు సంబంధించి ఛార్జ్షీట్ వేస్తున్నప్పుడు సరిగ్గా చేసినట్లైతే ఖచ్చితంగా దానికి శిక్షలు పడతాయి. ఇవాళ ఛార్జ్ షీట్ సరిగ్గా ఫైల్ చేయకపోవడం వల్ల దాదాపుగా 2023లో 39,371 కేసులకు శిక్షపడితే 2024లో ఇది 28,477 కేసులకు మాత్రమే పడ్డాయి.

6.00 సా. దాని గురించి.. మనం ఎట్లా తగ్గించుకోవాలని ఆలోచించుకోవాలి, దానికి మేము సహకరిస్తామని చెప్పాము, దానికి వారు ఒక్క సూచన కూడా వారు చెప్పలేదు, మేము కొన్ని చెప్పాము. అదేవిధంగా లాస్ట్ టైమ్ 2023 లో నమోదైన కేసులు ఏవైతే ఉన్నాయో, ఆ కేసుల గురించి చార్జ్షీట్ వేస్తున్నప్పుడు.. సరిగ్గా వేసినట్లయితే దానికి కరెక్టు శిక్షలు పడుతాయి. ఇవాళ చార్జ్షీట్ సరిగ్గా ఫైల్ చేయకపోవడం వల్ల 2023లో దాదాపు 39,371 కేసులకు శిక్ష పడితే, 2024లో 28,477 కేసులకు మాత్రమే శిక్ష పడింది. అంటే దాదాపు 27.67శాతం కేసులు ఉన్న దాంట్లో తగ్గాయి, ఈ విధంగా ఎందుకు తగ్గాయి? ఇది దయచేసి మనం ఆలోచించి రెవ్యూ చేస్తే సరియైన సమాధానం దొరుకుతుంది.

అదేవిధంగా నేను కొన్ని విషయాలు చెప్పడం జరిగింది. బ్రహ్మాండమైన పోలీస్ డిపార్ట్మెంట్ .. ఇవాళ నక్సల్స్ను కంట్రోల్ చేయడంలో గానీ, టెర్రరిస్టులను కంట్రోల్ చేయడంలో, శాంతి భద్రతలు చూడడంలో గానీ బ్రహ్మాండంగా ఉంది. కానీ సంవత్సర కాలంలో ఈ విషయాలలో ఫోకస్ అనేది తగ్గిపోయింది. మూడు అంశాలలో తగ్గిపోయింది.

ఒకటి-వెంజియయంట్ పాలిటిక్స్ మీద ఎక్కువ ఫోకస్ చేస్తున్నాము, రెండవది- రిపీటెడ్‌గా ఒక మ్యూజికల్ ఛైర్‌లాగా వాళ్లను ట్రాన్స్‌ఫర్ చేస్తున్నాము కాబట్టి ఈవిధంగా లేకుండా చూడాలి. మూడవది- పోలీస్ సిబ్బందికి ఇవ్వాల్సిన ఏ బెనిఫిట్ కూడా ఇవ్వడం లేదు, దాని గురించి మంత్రి గారు అసలు చెప్పలేదు. ప్రత్యేకంగా వీటన్నింటి గురించి మేము మంత్రి గారిని రిక్వెస్ట్ చేశాము. ఈ పదిహేను నెలల కాలంలో అదనపు సరెండర్ లీవ్‌లు, జీపీఎఫ్ లోన్‌లు గానీ టీఎస్‌జీఎల్ఐ లోన్ లు, ఆరోగ్య భద్రత పేమెంట్ లు, మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు గానీ, పీఎస్ మెయింటెనెన్స్ గానీ ట్రావెల్ అలవెన్స్ గానీ, ఇంక్రిమెంట్‌కు సంబంధించి సప్లిమెంటరీ బిల్స్‌లో ఒక్క రూపాయి కూడా పదిహేను నెలలుగా రాలేదు, డీ-మోరలైజ్ అయి ఉన్నారు. దయచేసి ఆ పేమెంట్‌లు ఇవ్వాలని నేను కోరుతున్నాను. దానితోబాటు పోలీస్ స్టేషన్‌కు ఇవ్వాల్సిన మెయింటెనెన్స్ అయిదారు నెలలు ఇవ్వకపోతే వచ్చిన కంప్లయింట్స్.. ఎవరైతే ఉన్నారో వారి దగ్గర బాదుతున్నారు. రెండవది వెహికల్స్ మా ప్రభుత్వం ఇచ్చింది, ఆ వాహనాలకు కావలసిన ఇంధనం ఇవ్వాలి కదా? ఆ ఇంధనం ఇవ్వాల్సిన విషయం గురించి మంత్రిగారు ఒక్క మాట మాట్లడలేదు. సిసి కెమెరాలు రిపేర్‌లున్నవి వాటికి డబ్బులు రిలీజ్ చేయాలంటే ఏమి చెప్పలేదు. అంతకుముందు ఉన్న బడ్జెట్‌లో 20 కోట్ల రూపాయలు పెట్టారు , దాన్ని ఏవిధంగా పెంచుతారని అడిగితే దాన్ని గురించి చెప్పలేదు. ఇవన్నీ మాట్లాడకుండా మంత్రిగారు రాజకీయ ఉపన్యాసం చాలా చక్కగా మాట్లాడుతున్నారు.

వారు సెంట్రల్ యూనివర్సిటీలో చదువుకున్న వారు చాలా అనుభవజ్ఞులు, వారు అడిగినవి తప్ప అన్ని విషయాలు చెప్పారు. వీటితో బాటు మేము రెండు ముఖ్యమైన విషయాలు అడిగాము. జనగాం జిల్లాలో ఒక ఉమెన్ పోలీస్ స్టేషన్, ఒక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ అడిగాము, అదేవిధంగా మా చేర్యాల డివిజన్‌లో ఉండాల్సిన నాలుగు గ్రామాలు కొమురవెల్లి మండలానికి పోయినవి కాబట్టి ఆ నాలుగు గ్రామాలు ఏవైతే ఉన్నాయో నాగపురి, షేబాష్‌గూడెం, వేచూర్ అనే గ్రామాలను ఆ కొమురవెల్లి పీఎస్ నుండి చేర్యాల పీఎస్‌కు చేర్చాలని కోరుతున్నాను. మీరు పైన పైన చెప్పడం కాకుండా మీయొక్క ఇంటలిజెన్స్..... ఎక్కడెక్కడయితే నిఘా వైఫల్యం చెందిందో అక్కడ ఆలోచించి మా విపక్షాల మీద ప్రతిరోజూ అరెస్టులు, కేసులు ఎలా పెట్టాలని కాకుండా, స్వపక్షంలో ఉన్న అసమ్మతులను ఎట్లా తగ్గించాలని చూడకుండా, కనీసం వీటి మీద దృష్టిపెట్టి బ్రహ్మాండమైన పోలీస్ వ్యవస్థ, బ్రహ్మాండమైన టెక్నాలజీ, బ్రహ్మాండమైన సిసి కెమెరాలున్నాయి, వాటికి కావలసిన నిధులు ఇచ్చి, వాటి మీద రాజకీయ ప్రమేయం లేకున్నట్లయితే.. ఈ కేసులు తగ్గుతాయి శిక్షలు పెరుగుతాయి,అద్భుతమైన శాంతిభద్రతలు ఉంటాయి, అవి లోపించించినందున, వాటిని సక్రమమైన పద్ధతిలో చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పాడి కౌశిక్‌రెడ్డి (హుజూరాబాద్):- అధ్యక్షా, మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. సార్ నేను ఎవరిని కూడా విమర్శించడం లేదు, ప్రభుత్వాన్ని కూడా విమర్శించడం లేదు. దయచేసి గౌరవ మంత్రి శ్రీధర్‌బాబు గారు ఈ విషయాన్ని నోట్ చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. నా రిక్వెస్ట్ ఏమంటే, నా ఇంటి మీద దాడి జరిగిన రోజు సైబరాబాద్ డీసీపీ గారు, మాదాపూర్ ఏసిపి గారు, గచ్చిబౌలి సిఐ గారు, పైలట్‌లను, ఎస్కార్ట్‌లను ఇచ్చి గుండాలను మా ఇంటి మీదకు తీసుకొచ్చి దాడిచేయించారు. నేను ఒక బాధ్యత గల శాసనసభ్యుడిని.. నామీదనే ఈవిధంగా దాడి చేపిస్తే ఇది ఎంతవరకు కరెక్ట్ అని అడుగుతున్నాను. నా మీద దాడి చేసిన వారిని ఇప్పటివరకు ఎవరిని అరెస్ట్ చేయలేదు. నేను ఎవరిని విమర్శించడం లేదు.. దయచేసి వినండి.. హౌస్ మొత్తం.. ఈరోజు నా మీద జరిగింది, రేపు మీ మీద కూడా జరుగవచ్చు. పోలీస్ వాళ్లు కచ్చితంగా వాళ్లను అరెస్టు చేయాలి. రెండవది...

మిస్టర్ స్పీకర్:- క్లారిఫికేషన్ అడగమంటే ఈ విషయాలన్నీ చెబితే ఎలా?

శ్రీ మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ :- అధ్యక్షా, సమయం ఇచ్చినందుకు ధన్యవాదాలు,మీద్వారా రాష్ట్రముఖ్యమంత్రిగారికి, భట్టి విక్రమార్క గారికి, శ్రీధరన్న గారికి ధన్యవాదాలు. ఎందుకంటే విద్యుత్‌పై అనేక సంస్కరణలు తీసుకువచ్చే కార్యక్రమాలు చేస్తున్నారు. ఇది నా ప్రధానమైన సమస్య. రాష్ట్రంలో కొత్త కొత్త పవర్‌ప్లాంట్స్ తెచ్చి......

(ఈ దశలో కొంత మంది బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- రాజ్‌ఠాకూర్‌గారూ, ఒక్క నిమిషం ఆగండి.

శ్రీ పాడి కౌశిక్ రెడ్డి:- అధ్యక్షా నేను ఒక ఎమ్మెల్యేను, రౌడీషీటర్ కాదు, నక్సలైట్‌ను కాదు, నాకు ఎలాంటి క్రిమినల్ బ్యాగ్రౌండ్ లేదు, నేను క్రికెట్ ఆటను ఆడి భారతదేశానికి జెండా మోసిన వ్యక్తిని..ఆ తరువాత ఎమ్మెల్యే అయిన వ్యక్తిని నేను. నా ఇంటి డోర్‌లు పగలకొట్టి నా బెడ్‌రూమ్ దగ్గరకు వచ్చి నన్ను అరెస్టు చేసి, ఉల్టా నామీద కేసు పెట్టి నన్ను పోలీస్ స్టేషన్‌కు తీసుకుపోయారు. ఇది ఎంత వరకు కరెక్టు అనేది మీరు చెప్పండి, దయచేసి మీరు దీన్ని కన్‌సిడర్ చేయాలని కోరుతున్నాను.

ఇంకొక విషయం కరీంనగర్‌లో రెవ్యూ మీటింగ్ పెట్టారు, మా ఇన్‌చార్జ్ మంత్రి గారు , ముగ్గురు మంత్రులు ఉన్నారు, అది నేను అంగీకరిస్తాను అది ఓకే. ఒక ఎమ్మెల్యే గారితో నాకు ఘర్షణ అయ్యింది, అది కూడా ఓకే. కానీ అన్యాయంగా ఆర్డీవో గారితో కంప్లయింట్ ఇప్పించి వారి విధులకు నేను భంగం కలిగించానని దొంగ కంప్లయింట్ ఇప్పించి , దొంగ కేసు పెట్టి పండుగ రోజు రాత్రి నన్ను పోలీస్ స్టేషన్‌లో పడుకోబెట్టడం ఎంతవరకు కరెక్టు? ఈ రోజు పోలీసు అధికారులు ఎలా ఉన్నారంటే, మీరు అధికారంలో ఉంటే మీకు జిందాబాద్ అంటున్నారు, మాకు అధికారం ఉంటే మాకు జిందాబాద్ అంటున్నారు. మధ్యలో వారు ఎంజాయ్ చేస్తున్నారు. దయచేసి లా అండ్ ఆర్డర్‌ను కచ్చితంగా కంట్రోల్ పెట్టాలి. ఆరోజు నా ఇంటి మీద దాడి చేసిన వారి మీద డీజిపి గారు అక్షన్ తీసుకుంటామన్నారు ,ఇప్పటివరకు తీసుకోలేదు. మాఅన్న గారు మంత్రిగా ఉన్నారు, మా అన్న గారు కాపాడుతారు అనుకుంటే మా అన్న ఇప్పటివరకు ఒక ఫోన్ కూడా చేయలేదని తెలియజేస్తూ.. నాకు ఈ సమయం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

6.10 సా. **శ్రీమతి వాకిటి సునీతా లక్ష్మారెడ్డి :-** అధ్యక్షా, నేను పిల్లలతో హైదరాబాద్‌లో ఉన్నప్పుడు, నర్సాపూర్‌లోని, బొమ్మారం గ్రామంలో ఒకరోజు మా ఇంటి ముందు నుండి వినాయక చవితి సమయంలో ర్యాలీ తీయడం జరిగింది. మామూలుగా ఆ ర్యాలీ ఎప్పుడు మా ఇంటి వైపు నుండి రాదు. కానీ, ఆరోజు మా ఇంటివైపు నుండి ర్యాలీ తీసి అక్కడంతా పటాకులు కాల్చి, వెళ్తూ, వెళ్తూ కొందరు వ్యక్తులు మా ఇంటి గేటును తన్ని లోపలికి వచ్చి, ఇంటి డోర్ కొట్టి, డోర్ తీయగానే ఇంటిలోపలికి వచ్చి, ఇంట్లో పడుకున్నటువంటి వాళ్లను కొట్టిపోవడం జరిగింది. ఆ విషయం తెలుసుకొని వెంటనే నేను అక్కడికి వెళ్లడంతో, మా గౌరవ సభ్యులు హరీష్ రావు గారు కూడా అక్కడికి రావడం జరిగింది. ఆ సంఘటన మీద నేను పోలీస్ వారితో మాట్లాడి పిటిషన్ ఇచ్చినా కూడా పోలీసులు సాయంత్రం వరకు నా పిటిషన్ కూడా తీసుకోలేదు. ఒక మహిళా ఎమ్మెల్యే ఇంటిపైన దాడి చేశారని చెప్పి, దాడి చేసిన వారి పేర్లతో సహా పిటిషన్ ఇచ్చినా కూడా ఎందుకు తీసుకోవడం లేదని పోలీస్ అధికారులను అడిగినా కూడా తీసుకోకపోవడంతో, తరువాత హరీష్‌రావు గారు వచ్చి గట్టిగా అడగడంతో పిటిషన్ తీసుకోవడం జరిగింది. మేము కేసు నమోదు చేయాలని కోరగా, పిటిషన్ తీసుకొని కూడా ఎంక్వైరీ చేసిన తరువాత కేసు నమోదు చేయడం జరుగుతుందని పోలీస్ అధికారులు తెలియజేయడం జరిగింది.

వాళ్లు కొట్టినటువంటి సిసి ఫుటేజీలు కూడా ఉన్నాయి. అన్ని ఫుటేజీలు తీసుకున్నప్పటికీ ఎంక్వైరీ చేసిన తరువాత కేసు నమోదు చేస్తామని పోలీసులు చెప్పడం జరిగింది. వాళ్లని తీసుకువెళ్లి సాయంత్రం స్టేషన్ బెయిల్ ఇచ్చి మంచిగా పంపిస్తారు. ఒక మహిళా ఇంటిపైన అటాక్ జరిగితే కూడా మాకు రక్షణ లేకుండా, మా ఇంటిపైన అటాక్ చేసిన వాళ్లను పోలీస్ స్టేషన్‌లో పెళ్లి కొడుకుల్లాగా కూర్చోబెట్టి, కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వాళ్లందరు కూడా అక్కడ కూర్చోని వాళ్లకి స్టేషన్ బెయిల్ ఇప్పించి వాళ్లని తీసుకువెళ్లడం జరిగింది. దీనిపైన యాక్షన్ తీసుకోవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- మంత్రిగారు, రిప్లై ఇవ్వండి.

శ్రీ కె.ఆర్. నాగరాజు కె.(మైక్ లేకుండా) :- సార్, ఒక్క నిమిషం సమయం ఇవ్వండి. సార్.... సార్

మిస్టర్ స్పీకర్:- నాగరాజు గారు ఒక్క నిమిషమే మాట్లాడాలి.

శ్రీ కె. ఆర్. నాగరాజు కె. :- ధన్యవాదాలు అధ్యక్షా, పోలీస్ అనంగానే ఇలాంటి సంఘటనలు ఎదురవుతుంటాయి. పోలీస్ వాళ్లు ఎప్పుడు కూడా తమ పరిధి దాటి ఏ పని చేయరు. ఎంతసేపు పోలీస్ వాళ్లమీద బురద జల్లడం తప్ప, ఒకసారి వారు కూడా గతాన్ని గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. చాలా ఉన్నాయి, చెప్పాలంటే సమయం సరిపోదు. ముందుగా మా ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇంతకుముందు ఎన్నడూ పోలీసు కుటుంబాల గురించి ఆలోచించిన వారు ఎవరూ లేరు. ముఖ్యమంత్రి గారు పోలీస్ కుటుంబాల కొరకు యాభై ఎకరాల స్థలం ఇచ్చి Home Guard to IPS అధికారుల పిల్లల కొరకు పాఠశాల తీసుకురావడం చాలా అభినందనీయం. నేను 35 సంవత్సరాలు సర్వీస్ చేయడం జరిగింది. పోలీస్ కుటుంబాల తరఫున ముఖ్యమంత్రి గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అలాగే ట్రాన్స్‌జెండర్స్ కోసం ఇప్పటివరకు ఎవరూ ఆలోచించలేదు. ట్రాన్స్‌జెండర్స్ ఎప్పుడూ రోడ్లమీద లేకపోతే కొత్త షాపుల వద్దకు వచ్చి చాలా బీభత్సాలు సృష్టించి డబ్బులు వసూలు చేస్తుంటారు. అలాంటి వారిని గుర్తించి ట్రాఫిక్‌పైన అవగాహన కల్పించి వారికి గౌరవ ముఖ్యమంత్రి గారు ఉద్యోగాలు కల్పించడం చాలా గొప్ప విషయం.

ఇలాంటి సృజనాత్మకమైన ఐడియాలు ఇవ్వమనండి అధ్యక్షా. వాళ్లు పవర్‌లో ఉన్నప్పుడు పోలీస్ వాళ్లను ఎట్ల వాడుకున్నారో చెప్పాలంటే అది భారతం. ఎందుకంటే preventive arrest అనేది కంపల్సరీ. preventive arrest అనేది ఆ సెక్షన్‌లోనే ఉంది. ఎవరైనా మంత్రులు వస్తున్నారంటే preventive arrest చేయండని, హౌజ్ అరెస్ట్ చేయండని మాకు పైనుండి ఆదేశాలు వచ్చేది. అది కామన్ అధ్యక్షా. దానిపైన వివాదానికి వెళ్లవద్దని కోరుతున్నాను. ముట్టడిస్తాం, ధర్నాలు చేస్తాం, బాయ్‌కాట్ చేస్తామన్నప్పుడు నాచురల్‌గా పోలీస్ వ్యవస్థ తన డ్యూటీ తను చేస్తుంది. పోలీసులు preventive arrest చేస్తారు. దానిపైన వివాదం అవసరం లేదు.

నేను ఎస్ఐగా ఉన్నప్పుడు, భీమ్‌సింగ్ అనే ఒక కానిస్టేబుల్ నక్సలైట్ అటాక్‌లో చనిపోవడం జరిగింది. ఆయన చనిపోయినప్పుడు వాళ్ల అమ్మాయి minor girl. తరువాత ఆమె మేజర్ అయింది. తెలంగాణ వచ్చిన తరువాత తాను ఉద్యోగం కొరకు చాలా తిరిగింది. కానీ, జి.ఓ.లు దానికి తగినట్లుగా లేవని ఆ అమ్మాయికి ఉద్యోగం ఇవ్వలేదు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక సంబంధిత అంశాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి ఆ అమ్మాయికి ఉద్యోగం కల్పించాలని కోరడం జరిగింది. ముఖ్యమంత్రి గారు తక్షణమే స్పందించి, సదరు జి.ఓ.ను సడలించి ఆ అమ్మాయికి ఉద్యోగం కల్పించి ఆ కుటుంబాన్ని ఆదుకోవడం జరిగింది. నేను ఎమ్మెల్యే కాకముందు ఇదే సభకు బందోబస్తు డ్యూటీ కూడా చేయడం జరిగింది. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ లాంటి మంచి ఆలోచనలు చేయాలని కోరుతున్నాను. ఇంతకుముందు గంజాయి అనేది ఇతర రాష్ట్రాల నుండి వచ్చేది. ఇప్పుడు మనం చాలా కట్టడి చేయడం జరిగింది. మహిళా భద్రత కొరకు మహిళా పోలీస్ స్టేషన్స్ పెంచాల్సిన అవసరం ఉందని గౌరవ ముఖ్యమంత్రి గారిని మరియు ఎల్.ఏ. మినిస్టర్ గారికి రెక్వెస్ట్ చేస్తున్నాను.

పెద్దలు హరీష్‌రావు గారు మాట్లాడుతూ, ప్రస్తుతం చాలా రేప్ కేసులు అవుతున్నాయని అంటున్నారు. ప్రస్తుత పరిస్థితులను పరిశీలిస్తే, మనం తీసుకునే డైట్ కావచ్చు, అక్కడి పరిస్థితులు గానీ లేదా సోషల్ మీడియా ద్వారా వస్తున్నటువంటి అశ్లీలమైన వీడియోలకు పిల్లలు అట్రాక్ట్ అయి, దానివల్ల పిల్లలు చెడిపోతున్నారు. పోలీస్ డ్యూటే ప్రివెన్షన్. Prevention and Detection. ప్రివెన్షన్ అంటే, జరగబోయే సంఘటనలను గుర్తించగలగాలి, కంట్రోల్ చేయగలగాలి, అరెస్ట్ చేయాలి. అరెస్ట్ చేయకుంటే అతను ఇన్‌ఎఫిషియంట్. మొన్న కూడా సిటీ ట్రెయిన్‌లో ఏదో అఫెన్స్ అయిందని అన్నారు. అమ్మాయి మీద దాడి జరిగిందని అన్నారు. వెంటనే పోలీస్ రెస్పాండ్ అవుతారు. లేదంటే వారిపైన చర్యలు తీసుకుంటారు, సస్పెండ్ చేస్తారు. వేరే డిపార్ట్‌మెంట్‌లో ఇలా ఎక్కడ కూడా జరగదు, కేవలం పోలీస్ డిపార్ట్‌మెంట్‌లోనే జరుగుతుంది. అలాంటి వాటికి మా ముఖ్యమంత్రి గారు కట్టుబడి ఉన్నారు. టి.జి. న్యాబ్ తీసుకొని వచ్చి అత్యధికంగా ప్రోత్సాహకాలు కూడా ఇస్తున్నారు. Auxiliary promotions కూడా ఇస్తామన్నారు. ఈయొక్క మాదక ద్రవ్యాలను కట్టడి చేయాలనే ఉద్దేశంగా

ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నది. వీలైతే పోలీస్‌ను ఎంకరేజ్ చేయండి. ట్రాఫిక్ పైన వాళ్లు పాపం 24 గంటలు ఉంటారు. వాళ్లకు లంగ్ క్యాన్సర్స్ వచ్చి చనిపోతుంటారు. అటువంటి వాళ్లను మనం అవమానపరచినట్లు మాట్లాడితే బాగుండదు. మీ కోసం 24/7 గన్‌మెన్‌లుగా కూడా చేస్తుంటారు. వీలైతే వారికి ఇన్‌సెంటివ్స్ పెంచండి. వీలైతే వారికి సహాయం చేయాలని కోరుతూ, ధన్యవాదాలు.

శ్రీ పాయల్ శంకర్ :- శాసనసభ సమావేశాలు జరుగుతున్నటువంటి సమయంలో శాసనసభ ఆవరణలో ఒక ధర్నా జరిగితే, అక్కడ జరుగుతున్న విషయం ఏమిటనేది కనుక్కునే సమయంలో మా ఎల్.పి. నాయకులు అయినటువంటి మహేశ్వర్ రెడ్డి గారిని ఆరోజు పోలీసులు జబర్దస్తీగా పోలీస్ జీపులో తీసుకొనిపోయి వారు చేసిన వ్యవహారం మాకు చాలా బాధ అనిపించింది. ఏ పోలీసులు అయితే ఆరోజు ఆ రకంగా వ్యవహారం చేశారో వారిమీద చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఎందుకంటే, సభాపతిగా మీరు మా హక్కులను కాపాడుతారని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

అలాగే, ఇంకొక విషయం అధ్యక్షా. హోంగార్డులను ఉమ్మడి జిల్లా అంతా తిప్పుతున్నారు. వారివి చిన్న జీతాలు, చాలీచాలని జీతాలతో వారి జీవనం కొనసాగాలంటేనే కష్టంగా ఉంటుంది. ఎక్కడైతే హోంగార్డులను రిక్రూట్‌మెంట్ చేశారో, అక్కడనే స్థానికంగా వారికి డ్యూటీ ఇచ్చే ప్రయత్నం చేయాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి :- అధ్యక్షా, ఎవరైనా పోలీసు డిపార్ట్‌మెంట్ మీద మాట్లాడుతున్న సందర్భంలో, ప్రభుత్వం ఏది చెబితే వారు అదే చేస్తారని గౌరవ మంత్రి గారు చెప్పడం జరిగింది. ప్రొటోకాల్ పాటించాలని అన్నప్పుడు, ఓడిపోయిన క్యాండిడేట్స్‌కి ఎస్కార్ట్ ఇచ్చి పంపిస్తున్నారు. అలా ప్రభుత్వం డైరెక్షన్ ఇచ్చిందా అధ్యక్షా? ఒక్క దగ్గర కాదండి, మంత్రి గారు అంతటా జరుగుతోంది. గౌరవ శాసనసభ్యులు మాట్లాడుతూ, ట్రాఫిక్ వాళ్ల గురించి చెప్పారు, అది వాస్తవం అధ్యక్షా. వాళ్ల ఆరోగ్యాలన్నీ పాడైపోతాయి. నిజంగా వారి ఆరోగ్యాలు ఎఫెక్ట్ అవుతాయి కాబట్టి, బేసిక్‌లో 30శాతం అడిషనల్‌గా గతంలో ఇవ్వడం జరిగింది. వీలైతే ఇంకా కొంచెం పెంచినా అభ్యంతరం లేదని తెలియజేస్తున్నాను.

6.20 సా. అధ్యక్షా, ఇంకొకటి, 2012 బ్యాచ్‌కు సంబంధించిన ఎస్.ఐ.ల ప్రమోషన్ విషయం, మల్టీజోన్‌లో కొంచెం ప్రాబ్లమ్ ఉంది. ఇంకొంత మందికి ఇంకా ప్రమోషన్స్ ఇవ్వాలి. మీరెట్లాగూ కొత్తగా పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేస్తామంటున్నారు కాబట్టి, దీన్ని ప్రత్యేకంగా దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను.

అధ్యక్షా, ఏదైనా సమస్యల గురించి మాట్లాడితే, సిస్టమ్‌లో ఉన్నటువంటి లోపాల గురించి మాట్లాడుతామే గానీ, డిపార్ట్‌మెంటును డీమోరలైజ్ చేయాలనే ఆలోచన ఎవ్వరికీ ఉండదు. దయచేసి, దాన్ని అర్థం చేసుకోవాలి. అది ఎత్తి చూపిస్తున్నామంటే ఖచ్చితంగా ప్రభుత్వ వైఫల్యంగానే ఎత్తిచూపిస్తాం, తప్పితే, డిపార్ట్‌మెంట్‌ది కానేకాదు.

అధ్యక్షా, మొన్న గచ్చిబౌలీలో... ఒక సాఫ్ట్‌వేర్ ఇంజనీరు మీద.... ఆటోలో... ఇంతకుముందు పోలీసు డిపార్ట్‌మెంట్ వాళ్ళే, 'మై ఆటో ఈజ్ సేఫ్' అని ఒకటి పెట్టారు. మరి ఇది ఏమయ్యిందో ఒకసారి చూసుకోవాలి. అన్నింటికన్నా ఎక్కువగా వీళ్ళ వెల్ఫేర్ గురించి కూడా ఆలోచించాలి. 14 నెలల్లో 22 మంది డిపార్ట్‌మెంట్ వాళ్ళు ఆత్మహత్య చేసుకున్నారు. సో, 14 మంది కానిస్టేబుల్స్, సీఐలు, ఎస్ఐలు... నంబరు ఉంది అధ్యక్షా, వారి పేర్లతో సహా. ఎందుకు జరుగుతుంది? ఇలా జరగకుండా ఉండాలంటే కౌన్సిలింగ్ ఇవ్వడం, వాళ్ళకున్న ఒత్తిడి ఏమిటనేది తెలుసుకోవడం, వాళ్ళకి కొంత రిలీఫ్ కల్పించడం..., ప్రభుత్వం నుండి ఈ దిశగా కూడా ఆలోచించాలని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- పాయల్ శంకర్ గారూ, మీరు మాట్లాడినప్పుడు చెప్పింది..., సభా ప్రాంగణంలో జరగలేదు. గేట్ నెంబరు-3 అవతల జరిగింది. దానికి బాధ్యులం మేము కాదు. జరిగిన దానికి ఏదైనా రిప్లై ఉంటే, మంత్రిగారిస్తారు. సాంబశివరావు గారూ...

శ్రీ కూనంనేని సాంబశివ రావు:- సార్, నేను ఎక్కువ టైమ్ తీసుకోను. భట్టి గారికి మళ్ళీ వేరే ప్రోగ్రామ్ ఉంది. క్లారిఫికేషన్స్‌కి సంబంధించి...

ఒకటి, పోలీసులకి షిఫ్ట్ సిస్టమ్ అవకాశం ఉంటుందేమో, అలాగే సెలవులు ఇచ్చే అవకాశం ఉంటుందేమో ఆలోచన చేయమని కోరుతున్నాను.

రెండు, ట్రాఫిక్ పోలీసులకు నిరంతరం నిలబడే ఉండడం వలన ఇబ్బంది అవుతోంది. అంతకుముందు సీఎం గారు కూడా దాన్ని మారుస్తామని చెప్పారు. అటువంటి ఆలోచన చేయమని కోరుతున్నాను.

అలాగే, పోడు భూములు, వాటిపైన కేసులు, తెలంగాణ ఉద్యమకారులపైన కేసులు ఎత్తివేసే ఆలోచన ఏమైనా ఉందా? ఆలోచన చేయమని కోరుతున్నాను.

పోలీసులకి కొన్ని జిల్లాలో పీఆర్సీలు, సరెండర్ లీవులు పెండింగులో ఉన్నాయి. వాటిని ఇవ్వడానికి కృషిచేయాలని కోరుతున్నాను.

అలాగే, హోం గార్డులకు పోలీసులకి ఇచ్చిన సౌకర్యాలు కల్పిస్తూ, అర్హత కలిగిన వాళ్ళకి రిక్రూట్‌మెంట్స్‌లో అవకాశమివ్వాలని కోరుతున్నాను. ప్రివెంటివ్ అరెస్టులు వంటి వాటి జోలికి మాత్రం వెళ్ళకుండా ఉంటే, ప్రభుత్వానికి మంచిదని మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, రాజేశ్వర్‌రెడ్డి గారు మాట్లాడుతూ, నేరాలు ఎందుకు తక్కువ కావడం లేదు? ఛార్జ్‌షీట్ సంబంధించి... సరిగ్గా వేయడం లేదనే విషయాలను మా దృష్టికి తీసుకొచ్చారు. తప్పకుండా ఈ విషయంలో రివ్యూ చేయడం జరుగుతుంది. డెఫినెట్లీ.... ఎందుకు ఛార్జ్‌షీట్‌లు సరిగ్గా.... అంటే, ప్రొసీజరల్ వైజా...? లేకుంటే, ఏదైనా ఫేవర్ చేయడానికా...? మీ ప్రస్తావనలో మీరు తీసుకొచ్చారు గనుక, తప్పకుండా రివ్యూ చేయడం జరుగుతుంది.

అధ్యక్షా, ట్రాన్స్‌ఫర్‌లకు సంబంధించి..., ఈరోజు మ్యూజికల్ ఛైర్‌లాగా ట్రాన్స్‌ఫర్‌లు చేస్తున్నారని... సార్, మా ప్రభుత్వం వచ్చిన తరువాత రెండుసార్లు ఎలక్షన్‌ల సందర్భంలో ట్రాన్స్‌ఫర్‌లు చేయడం జరిగింది. ఒకసారి వారి దృష్టికి తీసుకొస్తున్నాను. ఎందుకంటే, వారు కూడా అప్పుడు అధికారంలో ఉన్నారు. బీఆర్ఎస్, వారి ప్రభుత్వ హయాములో 2016 నుంచి 2021 బ్యాచ్ ఐపిఎస్ ఆఫీసర్లకు కూడా ఐదు సంవత్సరాల కాలంపాటు పోస్టింగ్ ఇవ్వకుండా, స్థానికంగా, ఇష్టారాజ్యంగా, అఫీషియల్‌గా, అక్కడున్న స్థానిక ప్రజాప్రతినిధులు రికమెండ్ చేసిన వ్యక్తులను నేరుగా..., ఎప్పుడూ జరుగదు అధ్యక్షా, లెటర్లద్వారా ఐ.జి.లకు పంపిస్తే, వారినే ఆఫీసర్లుగా నియామకం చేయడం అనేక సందర్భాలలో జరిగింది అధ్యక్షా.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ నుంచి అంతరాయం)

ఆ రోజు ఆవిధంగా జరిగింది. పోలీసులకు సంబంధించి వారు చెప్పారు. తప్పకుండా, సరెండర్ లీవ్స్ విషయంలో, జీపీఎఫ్ విషయంలో, ఆరోగ్య భద్రత విషయంలో మేము పరిశీలన చేస్తున్నాం. మెయింటెనెన్స్ విషయం కూడా చెప్పారు. పోలీసు స్టేషన్ల మెంయింటెనెన్స్‌కు సంబంధించి..., ఇంతకుముందు చెప్పినట్లు..., ఏవిధంగానైతే ఏదైతే ఆర్థికపరంగా ఒక స్పష్టత తీసుకొచ్చి, నియంత్రణ చేసి ముందుకెళ్తున్నామో..., దానిపరంగా కూడా చేస్తూ, మెయింటెనెన్స్ కూడా ఇస్తున్నాం.

అదేవిధంగా సి.సి.టి.వి. రిపేర్లు, రీప్లేస్‌మెంట్స్‌కు సంబంధించి ఏదైతే చెప్పారో..., నేను మరలా వారికొకసారి తెలియజేస్తున్నాను. మీరు మా దృష్టికి తీసుకురండి, మరలా మరొక్కసారి రివ్యూ చేసి...,

(ప్రతిపక్ష బీఆర్ఎస్ నుంచి అంతరాయం)

మేము రివ్యూ చేస్తామని చెప్తున్నాం కదా! మేము రివ్యూ చేసి, ఆవిధంగా మీరు ఎక్కడైతే చెప్తున్నారో... చేయడం కూడా జరుగుతుంది. జనగామ నియోజకవర్గానికి సంబంధించి మీరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, అదేవిధంగా నరకుడి..., నాలుగు విలేజెస్‌కు సంబంధించి చెప్పారు. ఈ మహిళ పోలీస్ స్టేషన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కొత్తగా కావాలని చెప్పారు. తప్పకుండా, ప్రభుత్వం పరిశీలనలోకి తీసుకొని, సాధ్యాసాధ్యాల గురించి ఆలోచన చేసి, మీతో మరొక్కసారి సంప్రదింపులు జరిపి తప్పకుండా నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

సోదరులు, కౌశిక్ రెడ్డి గారి విషయంలో...., అందరికీ కూడా బాహాటంగానే కనబడ్డది అధ్యక్షా. తప్పకుండా, వారికేమైనా ఇంకా అనుమానాలుంటే, ఎవరైనా అధికారులు నిజంగనే...., ఎబవ్ లా ప్రవర్తిస్తే, అది మరొక్కసారి పరిశీలన చేస్తాం.

శ్రీ పాడి కౌశిక్ రెడ్డి:- (మైకు లేకుండా) తప్పుడు కేసులు పెట్టారు సార్.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- సార్, కౌశిక్ రెడ్డి గారు యువ శాసనసభ్యుడు. ప్రభుత్వంలో కీలక బాధ్యతలు వహించిన ఒకటి, రెండు, మూడు, నాలుగు... మంత్రులుగా చేసినవారు నలుగురు పెద్దలు అక్కడున్నారు. నేనొక్కమాట చెప్తున్నాను అధ్యక్షా. ప్రభుత్వపరంగా జరుగుతున్న కార్యక్రమభాగంలో ఒక సహచర శాసనసభ్యుడిపై ఫిజికల్‌గా అబ్యూస్ చేస్తే, అదీ ప్రభుత్వ యంత్రాంగానికి సంబంధించి ఆర్డీవో నిర్వహిస్తోన్న సభాకార్యక్రమంలో..., జరిగిన మైనాన్ని, బాధ్యతగా ఆర్డీవో గారు కంప్లైంట్ ఇవ్వడం జరిగింది.

శ్రీ పాడి కౌశిక్ రెడ్డి:- (మైకు లేకుండా) సార్, నేను తప్పు చేస్తే, నామీద కేసు పెట్టండి.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- ప్రభుత్వ విధులను, ప్రభుత్వ యంత్రాంగానికి సంబంధించిన విధులను... ఆరకంగా చేస్తే చూస్తూ ఊరుకోదు అధ్యక్షా, లా అండ్ ఆర్డర్. నో బడీ ఈజ్ ఎబవ్ లా... నో బడీ ఈజ్ ఎబవ్ లా...

మేము ఈరోజు కౌశిక్ రెడ్డికి చెప్తున్నాం. ఆనాడు మేము రాజకీయకోణంలో కూడా ఆలోచన చేయలేదు. ప్రభుత్వపరంగా నేను, పెద్దలు ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారు, మా సహచరులు పొన్నం ప్రభాకర్ గారు... ముగ్గురం, ఇతర గౌరవ శాసనసభ్యులందరూ..., ఇతర గౌరవ శాసనసభ్యుడిపై, జగిత్యాలకు సంబంధించిన శాసనసభ్యుడిపై దాడి చేస్తే..., దాడి చేసి ఫంక్షన్‌ని అడ్డుకుంటే, నడి ఫంక్షన్‌లో... ఎవరిది బాధ్యత? అధ్యక్షా. ఏమి జరిగిందో, ఆ సంఘటనకు సంబంధించిన వివరాలను ఆర్డీవో గారు పోలీస్‌స్టేషన్‌లో పెట్టారు. అంటే, మేము కొడతాం..., తిడతాం..., మర్డర్లు చేస్తాం..., అరాచకత్వం సృష్టిస్తాం... ఏదిబడితే అది చేస్తాం, కేసులు పెట్టొద్దంటే...., ఊరుకుంటారా....? ఏంటి? సార్ ఇది.

(మర్డర్ అనే పదం ఉపయోగించడంపై ప్రతిపక్ష బీఆర్ఎస్ నుంచి తీవ్రమైన అభ్యంతరం వ్యక్తపరచబడడంతో సభకు అంతరాయం కలుగసాగింది)

అంటే, మీరు కొడ్తారు, తిడ్తారు, అన్ని తీరులా అన్ని చర్యలు తీసుకుంటారు... మీరు మాత్రం నోరు మూసుకొని కూర్చోండి..... మాకు సంబంధించిన...

(ప్రతిపక్ష బీఆర్ఎస్ నుంచి అంతరాయం కలుగసాగింది)

రాజకీయానికి సంబంధించిన.... మా సోదరుడు, కౌశిక్ రెడ్డి బాధ పడ్డా..., నేను కూడా బాధ పడతాను అధ్యక్షా. వారు వారి సోదరుడి గురించి మాట్లాడారు. సోదరుడు ఏమి చేస్తాడు? సోదరుడిపై గౌరవముంటే..., సోదరుడు నిర్వహించే పబ్లిక్ మీటింగులో... పబ్లిక్ కార్యక్రమంలో నేరుగా సహచర శాసనసభ్యుడిపై మీరు ఫిజికల్‌గా అబ్యూస్ చేయడం జరుగుతుందా? మీరు చేసింది కరెక్టేనా?

(ప్రతిపక్ష బీఆర్ఎస్ నుంచి అంతరాయం కలుగసాగింది)

మీరు చేసింది కరెక్టేనా? మీకు సంబంధించి ఎక్కడైనా అన్యాయం జరిగితే....

శ్రీ టి. హరీశ్‌రావు:- (మైకు లేకుండా) సార్, పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్...

శ్రీ డి. శ్రీధర్ బాబు:- ఇప్పుడు కూడా చెప్తున్నాను. నేను ఇంతకుముందు చెప్పాను. వాళ్ళ ఇంటిపై దాడి విషయంలో.... ఎవరైతే పాల్గొన్నారో వారిపైన, నిజంగనే జరిగితే, వారిపైన చర్యలు తీసుకుంటాం. సాటి సహచర శాసనసభ్యుడికి సంబంధించి జరిగితే.... మళ్ళా అదే విషయం మాట్లాడుతారు. మీరు... మైకిచ్చారని మా ప్రభుత్వంపై నిందలు మోపే కార్యక్రమం చేస్తూ ఉంటే, చూస్తూ ఊరుకోమంటారా? చెప్పండి. ఇది కరెక్టా అధ్యక్షా. ఈరోజు మేము కూడా చెప్తున్నాం...

శ్రీ టి. హరీష్ రావు :- (మైకు లేకుండా) సార్, పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్...

శ్రీ డి. శ్రీధర్ బాబు:- ఈరోజు సునీతా లక్ష్మారెడ్డి గారు చెప్పారు. తప్పకుండా ఎంక్వైరీ చేయిస్తాం. నాగరాజు గారు, స్వతహాగా ఒక ఆఫీసరుగా వారికున్న అనుభవాన్ని మా దృష్టికి తీసుకొచ్చారు. తప్పకుండా, పరిశీలిస్తాం. అదేవిధంగా సాంబశివరావు గారు రెండు, మూడు అంశాలు చెప్పారు. వారికి సంబంధించి పోలీస్ స్టేషన్ల షిఫ్ట్‌కు సంబంధించి గానీ, పోడు భూములకు సంబంధించి గానీ, పాత పోలీసు కేసుల ఎత్తివేత గానీ, పోలీసులకు ఇచ్చే సౌకర్యాలు హోంగార్డులకు గానీ, ప్రివెంటివ్ అరెస్టుల విషయానికి సంబంధించిన విషయంలో డెమోక్రటివ్ వే గా... ప్రివెంటివ్ అరెస్టులు, డెమోక్రటివ్ వే గా...ఏదైతే,

6.30 సా. Law & Orderకు సంబంధించి అనవసరంగా గత ప్రభుత్వం లాగా...పోకముంగటే వారేదైనా ప్రోగ్రాం పెడ్తే అరెస్ట్ చేసే కార్యక్రమం చేయకుండా, స్వేచ్ఛగా ప్రభుత్వ ఫంక్షన్‌కు రావడానికి నిరసన తెలియజేయడానికి మేము పూర్తి స్థాయిలో స్వేచ్ఛ ఇస్తా ఉన్నాం. దాని విషయంలో ఒక స్పష్టతతో పోతా ఉన్నాం. ఇవన్నీ కూడా చెప్పడం జరిగింది. అదే విధంగా పాయల్ శంకర్‌గారు లేవనెత్తిన విషయంలో గేట్ నెం.3 నుండి లిఫ్ట్ చేశారన్నారు, ప్రాంగణం అవతల నుంచి చీఫ్ మార్షల్‌గారు లిఫ్ట్ చేయలేదు, premises లోపల లిఫ్ట్ చేయలేదు అన్నారు, దానికి ప్రత్యేకంగా గౌరవ మహేశ్వర్ రెడ్డిగారికి కూడా చెబుతా ఉన్నా, ఈరోజు ఇచ్చిన నివేదిక ప్రకారం, మాకొచ్చిన నివేదిక ప్రకారం నేను తెలియజేస్తున్నాను, నేనైతే ప్రత్యక్షంగా చూడలేదు. ఆ నివేదిక ఆధారంగా మీకు కూడా ఎప్పుడైనా, ఎవరినైనా అరెస్టు చేస్తే ఈ రాష్ట్రంలో వెంటనే సమాచారం గౌరవ స్పీకర్‌గారికి వెళుతుంది. అసెంబ్లీ ప్రాంగణం అవతల ఈ విధంగా జరిగిందని స్పీకర్‌గారికి సమాచారం అందచేయడం జరిగింది. వారు నిరసన తెలిపిన సందర్భంలో ఈ విధంగా చేయడం జరిగింది. ఈరోజు వ్యక్తిగతంగా పోకుండా, మేము చెబుతున్నాం.. సంఘటనలు తీయమంటే వంద సంఘటనలున్నాయి. నేను కూడా నా పరంగా ఇన్ని రోజులు నేను ఎవరిపైన కూడా కక్షకు పూనుకుంటలేను. ఆరోజు ఆ వ్యవస్థలో భాగంగా ఈరోజున్న పెద్దపల్లికి సంబంధించి నేను, మా సభ్యులు లక్ష్మణ్‌కుమార్ ఎన్నో సంఘటనలు ఎదుర్కొన్నాం. వ్యవస్థలో భాగంగా ఆరోజు జరిగింది దానిని మేము న్యాయపరంగా కొట్లాడుతున్నాము.

(అంతరాయం)

సార్ మా మీద కేసుంది. మీకు తెలువదు ఎందుకు మాట్లాడుతున్నారు? వ్యక్తిగతంగా తీసుకుంటే అన్నీ వ్యక్తిగతం అవుతాయి. ఈరోజు రాష్ట్రానికి సంబంధించి పెట్టాలని అనుకున్నారు, కానీ మేమా విధంగా చేయలేదు కౌశిక్ రెడ్డిగారి మీద. ఈరోజు ఎక్కడైనా తప్పు, ఒప్పులు జరిగినా.. సిస్టం స్పష్టంగా పోవాలి.

(ఇంటి మీద దాడి చేస్తే ఎలా అంటూ బీఆర్ఎస్ సభ్యుల అంతరాయం)

దానిపైన విచారణ చేయిస్తావమని చెప్తా ఉన్నాం కదా..definitely జరిపిస్తాము.. ఈరోజు మరొక్కసారి చెబుతా ఉన్నాం, definitely దాని మీద విచారణ జరిపిస్తాం. ఇవాళ నేను కాదు, ఇంకొకరు కాదు nobody is above the law Sir, we will fight. వాళ్ళకు కూడా అవకాశముంటుంది. We will safeguard the interests and the rights of our young colleague M.L.A., Koushik Reddy garu. నేను చెబుతా ఉన్నాను.. మేము భేషజాలకు పోము, దయచేసి గౌరవ సభ్యులందరూ ఆలోచన చేసుకొని, ఈరోజు మీరు ఏమి చెప్పినాగానీ మేము స్పష్టంగా జవాబు చెబుతాం. ఈ demands పాస్ చేయాల్సిందిగా కోరుతున్నాం.

(Point of order అంటూ బీఆర్ఎస్ సభ్యుల తీవ్ర అంతరాయం)

MR. SPEAKER:- No point of order.

శ్రీ పొన్నం ప్రభాకర్:- ఇప్పుడు జరిగిన చర్చలో భాగంగా పోలీసులు శాంతి భద్రతలకు సంబంధించి ఎక్కడా కూడా భంగం కలుగకుండా చేసే ప్రయత్నంలో భాగంగా ఆత్మస్థైర్యం కోల్పోకుండా రాజకీయాలకు అతీతంగా వారు తెలంగాణ రాష్ట్రం యొక్క శాంతిభద్రతలు కాపాడుతూ దేశంలోని అనేకమైన అంశాల పట్ల రాష్ట్రం మీద ప్రభావం పడే సందర్భంలో శాంతి భద్రతలు కాపాడుతూ మన హైదరాబాదు అనేinternational కాస్మోపాలిటన్ సిటీలోపల international crime కూడా ఇక్కడ జరిగేటటువంటి సందర్భంలో పోలీసులు నూటికి నూరు శాతం అప్రమత్తంగా ఉండి, ఆత్మస్థైర్యం కోల్పోకుండా ఉండే విధంగా రాజకీయాలకతీతంగా ఈ శాఖ చర్చ జరగాలని ఆకాంక్షిస్తున్నాం. అందుకే, నేను ముందు మాట్లాడినప్పుడు కూడా పల్లాగారు వారూ, వీరు మాట్లాడితే కూడా ప్రభుత్వానికి సంబంధించిన వైఫల్యాలు, సలహాలు చెప్పండన్నాను. కానీ, పోలీసులకు సంబంధించి వారి ఆత్మస్థైర్యం దెబ్బతినకుండా ఉండాలి. ఎందుకంటే, ఈరోజు శాంతి భద్రతలకు సంబంధించి తెలంగాణ రాష్ట్రానికి ఇంటర్నల్‌గా మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా జరిగే అనేక అంశాలతో ప్రభావితమయ్యేటటు వంటి ఈ హైదరాబాదులో సున్నితమైన ప్రాంతంగా పరిగణించాలి. ఇక్కడ అనేకమైన international crimes

జరిగే సందర్భంలో, పోలీసులు సమర్థవంతంగా పని చేస్తున్నారు. రాజకీయాలప్పుడప్పుడు కొంత, గతంలో కూడా ఏవైనా పొరపాట్లు జరిగితే సరిదిద్దుకునే విధంగా పని చేస్తూ, పోలీసులకు ఆత్మస్థైర్యం కలిగేటటువంటి కార్యక్రమం జరగాలని కోరుతున్నాను. నేను గౌరవ సభ్యులనందరిని కూడా ఈ హోంమంత్రిత్వ శాఖకు సంబంధించిన గౌరవ శాసన సభ్యులు ఇచ్చిన కోత తీర్మానాలు- cut motions ను ఉపసంహరించుకొని ప్రతిపాదించిన పద్దును డిమాండ్‌ను ఏకగ్రీవంగా ఆమోదించడానికి సహకరించవలసిందిగా కోరుతున్నాను.

Mr.Speaker:- I request the Deputy Chief Minister to give reply to the Demands for Grants - Fiscal Administration, Planning, Surveys and Statistics and also the Demand - Energy.

(ప్రజాపాలన కదా... కట్ మోషన్స్ ఇవ్వండి అంటూ పలువురు బీఆర్ఎస్ సభ్యుల అంతరాయం)

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (గౌరవ ఉప ముఖ్యమంత్రి – ఆర్థిక మరియు ప్రణాళిక, ఇంధన శాఖామాత్యులు):- ధన్యవాదాలు అధ్యక్షా. సభలో డిమాండ్స్‌పైన అర్థవంతంగా అనేకమంది సభ్యులు చెప్పిన సూచనల్ని, ఆలోచనల్ని సంపూర్ణంగా ఈ ప్రభుత్వం అర్థం చేసుకుంటుంది. పల్లా రాజేశ్వర్ రెడ్డిగారు, పాల్వాయి హరీష్‌బాబు గారు, కూనంనేని సాంబశివరావుగారు, అక్బరుద్దీన్ ఓవైసీ గారు, రాజగోపాల్ రెడ్డిగారు.. ఇంకా ఇతర శాసన సభ్యులు చాలామంది కూడా ఈ డిమాండ్స్‌పైన చక్కగా మాట్లాడారు. కొన్ని సూచనలు కూడా చేశారు.

విద్యుత్‌కు సంబంధించి కొన్ని విషయాలు తప్పనిసరిగా సభ ద్వారా ఈ రాష్ట్రానికి తెలియాల్సినటువంటి అవసరముంది. ఎందుకంటే, చాలా అత్యవసరమైనటువంటి శాఖ, అవసరమైనటువంటి పరిస్థితి కూడా ఉంది. ఉదాహరణకి, రోజురోజుకి రాష్ట్రంలో విద్యుత్ అవసరాల్లో ఆ డిమాండ్ పెరిగిపోతా ఉంది. అది ఏ స్థాయిలో పోతా ఉందంటే ఊహించనంత పెద్దయెత్తున వెళ్తా ఉంది. ఉదాహరణకి, 2020-21 నాడు కేవలం 13,688 MWల పీక్ డిమాండ్ ఉంటే, అది 2021-22 కల్లా 14,160 MWల డిమాండ్ పెరిగింది. 2022-23కు వచ్చే వరకి 15,497 MWల వరకు పీక్ డిమాండ్ వచ్చింది. ఆ 15,497MWలకు వచ్చేవరకే రాష్ట్రంలో అనేక సందర్భాల్లో రకరకాలైనటువంటి transmissionలో, supplyలో, interruptionలో కానీ పెద్దయెత్తున ఇబ్బందులు చూశాం. అటువంటి పరిస్థితుల్లో 2023-24 డిసెంబరులో మేము బాధ్యతలు చేపట్టిన దగ్గర నుంచి రాబోయే రోజుల్లో కూడా దీనికి డిమాండ్ విపరీతంగా పెరిగిపోతా ఉంటుంది కాబట్టి, దీనిపైన సంపూర్ణంగా ఒక అధ్యయనం చేసి తీసుకోవాల్సిన చర్యలు మనం ముందుగానే తీసుకోకపోతే, పెరిగే డిమాండ్‌కి అనుగుణంగా ట్రాన్స్‌మిషన్‌కు కావల్సిన రిఫామ్స్ కూడా తీసుకోకపోతే మనమెంత పవర్ సప్లై చేసినప్పటికీ కూడా transmissionలో పీక్ డిమాండ్ పెరిగి ట్రిప్ అయేటటువంటి ప్రమాదముంటుందని చెప్పి చాలా రకాలైన రిఫామ్స్ కూడా తీసుకున్నాం. అందుకే, 2023-24లో 15,623 MWల డిమాండ్ నుంచి ఈరోజు 2024-25 మార్చి నెలలో 17,162 MWల పీక్ డిమాండ్‌కి ఈరోజు రాష్ట్రం చవిచూసింది. గత పది సంవత్సరాలలో ఎప్పుడూ కూడా ఇంత పెద్దయెత్తున పీక్ డిమాండ్ పవర్‌కు సంబంధించి రాలేదు. ఇంత పెద్దయెత్తున కేవలం 2020-21లో 13,688 MWల పీక్ డిమాండ్, 2024-25కి 17,162 MWల పవర్ పీక్ డిమాండ్ వస్తే కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా, ట్రిప్స్ లేకుండా, కట్ లేకుండా, రాష్ట్ర వ్యాప్తంగా నిరంతరంగా పవర్‌ని మనం అందించగలిగాం. ఈ రాష్ట్రంలో మనం తీసుకున్నటువంటి అనేక చర్యల వల్లనే ఈ విజయాన్ని సాధించగలిగాం. ఈ విద్యుత్ శాఖలో 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి పని చేస్తున్నటువంటి సిబ్బందికి కూడా మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం తరఫు నుంచి వారికి అభినందనలు తెలియజేసుకుంటున్నాను.

ఈ రకంగా పెరుగుతున్న డిమాండ్‌ని భవిష్యత్తులో కూడా రాష్ట్రంలో హైదరాబాదు నగరంలో జరుగుతున్నటువంటి అభివృద్ధి కానీ, ఔటర్ రింగ్ రోడ్డు దాటిన తరువాత RRR చేసుకుంటునటువంటి కార్యక్రమాలు కానీ, ఆ రెండింటి మధ్యలో వచ్చే క్లస్టర్స్ వల్ల, ఫ్యూచర్ సిటీ వల్ల కానీ, లేకపోతే ఇక్కడ హైటెక్ సిటీలో వస్తునటువంటి ఇతర సాఫ్ట్‌వేర్

ఇండస్ట్రీస్‌కానీ, డాటా సెంటర్స్ కానీ, వీటన్నింటి వల్ల కూడా భవిష్యత్తులో పెద్దయెత్తున విద్యుత్ అవసరాలు ఈ రాష్ట్రంలో పెరుగుతాయనే అంచనాలు కూడా ఈరోజు మనకు అందుబాటులోకి వచ్చాయి. ఉదాహరణకి, 2029-30 నాటికి గరిష్టడిమాండ్ 24,215 MWలకు పెరిగేటటువంటి అవకాశముందని చెప్పి, 2034-35 నాటికి 31,809 MWలకు పెరుగుతుందని కేంద్ర ప్రభుత్వ శాఖల ద్వారా అంచనాలు మనకందుతా ఉన్నాయి.

6.40 సా. ఈ రకంగా పెరిగేటువంటి అంచనాలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను తీసుకుని ముందుకుపోతావుంది. దాంట్లో భాగంగానే న్యూ ఎనర్జీ పాలసీ అనౌన్స్ చేయడం, అలాగే ఈ రాష్ట్రప్రభుత్వం వివిధ ప్రాంతాల నుంచి విద్యుత్‌ని తెచ్చుకునే అంశం గురించి ఎం.ఒ.యులు చేసుకోవడం జరిగింది అధ్యక్షా. ఈ మధ్యనే ఈ రాష్ట్రప్రభుత్వం రాజస్తాన్ గవర్నమెంట్ సింగరేణి కాలరీస్ ద్వారా ఒక థర్మల్ పవర్ ప్రాజెక్టు పెట్టడానికి, అలాగే సోలార్ పవర్ ప్రాజెక్టులని తెచ్చుకోవడానికి కూడా ఒక ఎం.ఒ.యు చేసుకుని వచ్చాము. అలాగే ప్రక్కన ఉన్న రాష్ట్రంలో హైడల్ పవర్ ప్రాజెక్టులకి అవకాశం ఉందని వారు దేశ వ్యాప్తంగా గవర్నమెంట్ టు గవర్నమెంట్ టెండర్లకు పిలిస్తే, ఆ రాష్ట్ర ప్రభుత్వంతో కూడా మాట్లాడి అవకాశాలన్నిటినీ వెసులుబాటలోకి తీసుకునివచ్చి వారితో కూడా ఎం.ఒ.యు చేసుకుని భవిష్యత్తులో అక్కడ హైడల్ పవర్ ప్రాజెక్టు ద్వారా కూడా కొంత విద్యుత్‌ని ఇక్కడకు తెచ్చుకోవడం కోసం ప్రయత్నం చేస్తున్నాము.

ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి గత ప్రభుత్వం పెట్టినటువంటి యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు పూర్తిగా ఆగిపోయింది. దానికి సంబంధించిన కారణాలను కూడా నేను గతంలో చెప్పాను. దానికి సంబంధించిన కారణాలు, కావలసిన పర్మిషన్లు అన్నీ మధ్యలో ఆగిపోవడం, ఆగిపోయిన పర్మిషన్ల గురించి పూర్తిగా వదిలేయడం వలన దానిలో రావలసిన ప్రొడక్షన్ 2021 సంవత్సరం కల్లా మనం అనుకున్న ప్రొడక్షన్‌లోకి తెచ్చుకోలేకపోయారు. దానివల్ల విపరీతంగా ధరలు పెరిగిపోతావున్నాయి, ప్రొడక్షన్ రావడం లేదు, ఇక్కడ డిమాండ్ పెరుగుతావుంది. దాన్ని దృష్టిలో పెట్టుకుని వెంటనే ఈ ప్రభుత్వం అక్కడ కలెక్టరు గారి ద్వారా సమావేశాలు ఏర్పాటు చేసి, పబ్లిక్ హియరింగ్ తీసుకుని వెంటనే పర్మిషన్ల కోసం పంపించి, పర్మిషన్లు తెచ్చుకుని దానికి సంబంధించినటువంటి లెటర్ ఆఫ్ ఇండెంట్ క్లియరెన్సు తెచ్చుకుని ఆ ప్రాజెక్టు పర్యావరణ అనుమతులు తీసుకుని వెంటనే మొదలుపెట్టాము అధ్యక్షా.

ఆ మొదలుపెట్టడం వల్ల యూనిట్-2 ఈరోజు ప్రొడక్షన్‌లోకి కూడా వచ్చింది. ఈ ప్రొడక్షన్‌ని మనం పూర్తి స్థాయిలో అక్కడ ఉన్నటువంటి 5 x 800 మెగావాట్లకు సంబంధించిన దాన్ని పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావడానికి కావలసినటువంటి కార్యక్రమాలని ఏర్పాటు చేసుకున్నాము. సింగరేణి కాలరీస్ నుంచి బొగ్గును సరఫరా చేయడానికి కావలసిన వ్యవస్థని ఆనాటివరకు కూడా ఏమీ ఏర్పాటు చేసుకోలేదు అధ్యక్షా. మేము అధికారంలోకి వచ్చిన తరువాత వెంటనే కావలసిన చర్యల కోసం ఆ రైల్వే స్లైడింగ్ కోసం సమావేశాలు పెట్టడం, వెంటనే రైల్వే స్లైడింగ్ క్యాలెండరు ఫిక్స్ చేసి కంప్లీట్ చేసేటట్టుగా చేయడం, మొదటి రైలుని 03.11.2024 నాడు ప్రారంభించి బొగ్గును సరఫరా చేపించే కార్యక్రమాన్ని కూడా తీసుకున్నాము. దీనివల్ల అక్కడ నుంచి కూడా ప్రొడక్షన్ తీసుకువచ్చే కార్యక్రమం జరుగుతావుంది. అట్లాగే పీక్ అవర్స్‌లో జలవిద్యుత్ ఉత్పత్తిని కూడా పెంచుకోడానికి శ్రీశైలం మరియు నాగార్జున సాగర్ రెండింటిలో కూడా రివర్స్ పంపింగ్ ద్వారా.. ఇప్పుడు అందరూ మాట్లాడుతున్నారు పంప్ స్టోరేజ్ అని. ఆనాడే గతంలోనే ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వాలు నాగార్జున సాగర్‌లో కానీ లేకపోతే శ్రీశైలంలో కానీ పంప్ స్టోరేజీ అనేది చేయకుండానే రివర్స్ పంపింగ్ ద్వారా టెక్నాలజీని ఆరోజే వాడి ఈ రాష్ట్రానికి అందించారు. దాన్ని పెద్దఎత్తున వాడుకుంటూ ఈ రాష్ట్రానికి కావలసినటువంటి విద్యుత్ అవసరాలను తీర్చుకోవడం ద్వారా ముందుకు పోతున్నాము.

దాంతోపాటూ ఈ పీక్ డిమాండ్ పెరుగుతున్న క్రమంలో, ఆ పెరిగినటువంటి డిమాండ్‌ని సంతృప్తి స్థాయిలో మనకి ఇక్కడ కావలసిన విధంగా అటు సోలార్ నుంచి తెచ్చుకున్నా, లేకపోతే ఇంకోదగ్గర నుంచి తెచ్చుకున్నా గానీ బ్యాటరీ స్టోరేజీకూడా తెచ్చుకోవాలనే ఆలోచనతో 250 మెగావాట్లకి సంబంధించి

బ్యాటరీ విద్యుత్ నిలువ వసతిని ఏర్పాటు చేయడానికి టెండర్లు కూడా పిలుచుకున్నాము.

అధ్యక్షా, శంకర్‌పల్లి దగ్గర ఉన్నటువంటి స్థలంలో అక్కడ విద్యుత్ శాఖకు సంబంధించి బ్యాటరీ స్టోరేజీ కొరకు టెండర్లు పిలిచి దానికి కావలసిన ఏర్పాట్లు కూడా చేసుకుంటున్నాము. అలాగే పవర్‌ని ఉత్పత్తి చేసుకోవడం ఒక్కటే కాకుండా బయట ప్రాంతాల నుంచి పవర్ తెచ్చుకుంటే కూడా ఈ పెద్దఎత్తున పెరుగుతున్నటువంటి ఈ డిమాండ్‌ని తట్టుకుని నిలబడేటువంటి సబ్‌స్టేషన్లని, ట్రాన్స్‌మిషన్ వ్యవస్థని కూడా మనం ముందుగానే ఐడెంటిఫై చేసి అప్‌గ్రేడ్ చేసుకోలేకపోతే ఈ పెరిగే డిమాండ్ తట్టుకోలేక ట్రిప్ అవుతూ ఎప్పుడూ ఇబ్బందిపడుతూ ఉండేవాళ్లం. అందుకని ముందుగానే 100 పర్సెంట్ కాకుండా 60-70 పర్సెంట్ డిమాండ్ దాటగానే వెంటనే అటువంటి వాటన్నిటినీ ఐడెంటిఫై చేసి వాటిని అప్‌గ్రేడ్ చేసుకుంటూ ముందుకు తీసుకువెళ్ళే కార్యక్రమాన్ని ఒక యాక్షన్ ప్లాన్‌ని మేము అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి మొదలుపెట్టి ఆరునెలల నుంచి పూర్తిచేసుకుంటూ వస్తున్నాము. అలా పూర్తి చేసుకోవడం వలనే ఈ ట్రాన్స్‌మిషన్ మరియు డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ అభివృద్ధి చేసుకోవడం వల్లనే ఈరోజు ఇంత డిమాండ్ వచ్చినప్పటికీ కూడా ఎటువంటి ట్రిప్ లేకుండా ఈ రాష్ట్రంలో మనం పవర్‌ని సప్లై చేయగలుగుతున్నాం అధ్యక్షా.

ఉదాహరణకి ట్రాన్స్‌కో నుంచి డిసెంబరు, 23 నుంచి ఫిబ్రవరి 25 వరకు నాలుగు కొత్త సబ్‌స్టేషన్లని, 620 సర్క్యూట్ కె.ఎం కొత్త లైన్లని 31 ఉపకేంద్రాల సామర్థ్యం పెంచడం జరిగింది అధ్యక్షా. ఇవి కాకుండా ఇంకా ఫీచల, కౌటాల, సీతారం మరో మూడు 132 కెవి ఉపకేంద్రాలు అలాగే 31.03.2020 నాటికి ప్రారంభించబడ్డాయి అధ్యక్షా. అలాగే డిస్కంలకి సంబంధించి కూడా డిశంబరు 23వ తేదీ నుంచి 2005 వరకు 104 కొత్త సబ్‌స్టేషన్లని, 521 పిటిఆర్‌లని, 229 33 కెవి ఫీడర్లని, 1184 కొత్త లెవెల్ కెవి ఫీడర్లని, 39,545 కొత్త పిటిఆర్‌లని వీటన్నిటినీ ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పూర్తి చేశాము అధ్యక్షా.

దీనితోపాటూ కొత్తగా 15 రోజులకి ఒకసారి జరగబోయే అవసరాలను దృష్టిలో పెట్టుకుని అటు ఎస్.పి.డి.సి.ఎల్ కానీ ఎస్.పి.డి.సి.ఎల్ కానీ లేకపోతే ట్రాన్స్‌కో, జెన్‌కో అందరినీ కలిపి రెగ్యులర్‌గా రెవ్యూ చేసుకుంటూ ఎక్కడెక్కడఏ అవసరాలు ఉన్నాయో వాటన్నిటినీ సమన్వయం చేసుకుంటూ పోవడం వల్ల ఇవన్నీ సాధ్యమయ్యాయి అధ్యక్షా.

దీనిద్వారా మేము సమ్మర్ యాక్షన్ ప్లాన్‌ని కూడా తయారుచేసుకుని ముందుకు పోగలిగాము కాబట్టే ఇంత పీక్ డిమాండ్ మార్చినెలలో వస్తే కూడా తట్టుకోగలిగాము. ఉదాహరణకి 96 33/11 కెవి ఉపకేంద్రాలను పూర్తి చేశాము. 415 పి.టి.ఆర్‌ల సామర్థ్యం పెంచాము. అట్లాగే 214, 33 కెవి ఫీడర్లు, 1184, 11 కెవి ఫీడర్లు, 27,891 పి.టి.ఆర్ పనులు కూడా పూర్తి చేయడం జరిగింది. ఇవన్నీ చేస్తూ పెద్ద ఎత్తున రాష్ట్రంలో విద్యుత్ అవసరాలు పెరుగుతున్నప్పటికీ కూడా ఇంటి అవసరాలకు గానీ లేకపోతే వ్యవసాయ కనెక్షన్లకి గానీ లేకపోతే మనం ఉచితంగా ఇస్తున్నటువంటి 200 యూనిట్ల జీరో బిల్లుకు సంబంధించి కానీ, లేకపోతే ప్రభుత్వానికి సంబంధించిన విద్యావ్యవస్థలకు ఉచితంగా ఇస్తున్నటువంటి కరెంటుకి సంబంధించి కానీ వీటన్నిటినీ కూడా ఈ సబ్సిడీ అమౌంటు ఎప్పుడూ ప్రభుత్వం నుంచి ఆపకుండా పూర్తి స్థాయిలో డిస్కంలకు చెల్లిస్తూ అంటే ఎనర్జీ శాఖకు చెల్లిస్తూ ఈ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోగలిగింది కాబట్టే ఈరోజు వీటన్నిటినీ సాధించగలిగాము అధ్యక్షా.

ఉదాహరణకి రాష్ట్రంలో 1 కోటి 90 లక్షల 61 వేల 511 విద్యుత్ కనెక్షన్లు ఉంటే దాంట్లో 29 లక్షల 14 వేల 692 వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి. ఈ వ్యవసాయ కనెక్షన్లకు సంబంధించి ఈ సంవత్సరం 11 వేల 500 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం, ఈ వ్యవసాయ పంపుసెట్ల కోసం రిలీజ్ చేసినటువంటి అమౌంటు అధ్యక్షా. ఏమీ బకాయిలు పెట్టలేదు. ప్రతీ నెలా వాళ్ళకి జాగ్రత్తగా డబ్బులు కట్టుకుంటూ వచ్చాము.

అలాగే మనందరికీ తెలిసిందే. మార్చి నెలలో ఈ జీరో బిల్లుకి సంబంధించి 200 యూనిట్ల వరకు ఉచితంగా ఇస్తామని చెప్పాము. ఆ ఇస్తామని చెప్పిన దానికి మేము సంపూర్ణంగా పూర్తి స్థాయిలో అమలుచేస్తూ, వీళ్ళందరికీ అంటే దాదాపు జీరో బిల్లుకు సంబంధించినటువంటి

లబ్ధిదారులు 50 లక్షల కుటుంబాలు ఉన్నారు. అంటే 50 లక్షల మీటర్లు ఉన్నటువంటి కుటుంబాలు దీనిద్వారా లబ్ధి పొందుతున్నారు. దీనికి సంబంధించి రూ.1922.31 కోట్లు అంటే ఇంత పెద్ద స్థాయిలో నిధులు.. దీనికి కూడా ఆపలేదు అధ్యక్షా. వాళ్లకి కూడా ప్రతీ నెలా బిల్లు చెల్లిస్తూ ఈ గృహజ్యోతి, వ్యవసాయానికి సంబంధించి చెల్లించాము. వీటితోపాటూ పాఠశాలలకి సంబంధించి కూడా పూర్తి స్థాయిలో వాళ్ళకి నిధులు కేటాయిస్తూ ప్రతి నెలా డబ్బులు కట్టుకుంటూ వచ్చాము. అది కూడా ఎక్కడా పెండింగు పెట్టలేదు.

6.50 సా. ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద New Energy Policy లో రాష్ట్రవ్యాప్తంగా 2029-30 కల్లా 20 వేల మెగావాట్లని ఈ రాష్ట్రంలో ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుని, ముందుకుపోతున్నాము. అలాగే 2035 కల్లా 40 వేల మెగావాట్ల renewable energy ని మన రాష్ట్రంలో ఉత్పత్తి చేసుకోవాలనేది లక్ష్యంగా పెట్టుకుని, పెద్ద ఎత్తున ఈ రోజు ముందుకు పోతున్నాం, దానిలో భాగంగానే గౌరవ ముఖ్యమంత్రిగారు, మరియు శ్రీధర్‌బాబు గారు దావోస్ వెళ్లినప్పుడు తెలంగాణ రాష్ట్రంలో renewable energy పెట్టుబడులు లక్ష కోట్ల వరకు MoUలు చేసుకున్న సంగతి గతంలో కూడా నేను సభ దృష్టికి తిసుకువచ్చాను. ఇప్పుడు మరొకసారి తీసుకువస్తున్నాను. వాటితో పాటు, ప్రైవేట్ వ్యక్తులు పెట్టుబడులు పెట్టడమే కాకుండా, రాష్ట్రంలో ఉన్న మహిళా శక్తిని ఇందిరా క్రాంతి పథకం ద్వారా రాష్ట్రంలో ఉన్న డ్వాక్రా సంఘాలకి ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తిసుకుని, దాదాపు 20 వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని ఆలోచన చేసి, ఆ 20 వేల టార్గెట్‌ను కూడా దాటి 21 వెలకి పై బడి, వడ్డీ లేని రుణాలు ఇచ్చిన సంగతి మీ అందరికి గుర్తు చేస్తున్నాను. ఆ రకంగా వడ్డీ లేని రుణాలు ఇచ్చిన సందర్భంలో ఆ రుణాల ద్వారా వాళ్లు వ్యాపారాలు చేసుకోవడానికి కావలసిన పరిస్థితిని కల్పించడానికి, ఈ renewable energy policy ద్వారా అందుబాటులోకి వచ్చిన అనేకపథకాలని వాళ్లకి అందించాలనే ఆలోచనతో Energy Department, అలాగే సెర్ప్ వారు కలిసి ఒక MoU చేయడం జరిగింది. ఒక వెయ్యి మెగావాట్ల పవర్‌కి సంబంధించి ఈ సోలార్ ఎనర్జిని SHG లకు ఇచ్చి, వారికి కావలసిన రుణం ఇప్పించడం, వారితో పరిశ్రమలు పెట్టించడం, ఆ పరిశ్రమల ద్వారా ఉత్పత్తి అయ్యే పవర్‌ని తిరిగి రాష్ట్రప్రభుత్వం కొనడం, రాష్ట్రప్రభుత్వం వారికి బిల్లులు చెల్లిస్తుంటే ఈ ప్రక్రియ ద్వారా వారికి వచ్చే లాభాలతో వారు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. అటువంటి వ్యవస్థను మనం ఏర్పాటు చేసుకున్నాము. దానితోపాటు రాష్ట్రంలో ఉన్న రైతాంగ సోదరులందరికి కూడా పెద్ద ఎత్తున పంటతో పాటు ఈ సోలార్ పవర్ ద్వారా వాళ్ల పంప్‌సెట్లు పెట్టుకోవడానికి , కొంత ఆదాయం సంపాధించుకునే ఒక వ్యవస్థను కూడా ఏర్పాటు చేసి, ముందుకు పోతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం వారికి నిధులు కేటాయించడమే కాకుండా, కేంద్ర ప్రభుత్వం నుండి వస్తున్న కుసుం A,B,C లను కూడా పెద్ద ఎత్తున వాడుకోవాలనే ఆలోచనతో ముందుకుపోతున్నాం, దురదృష్టం ఆ నాటి ప్రభుత్వ హయాంలో వాళ్ళు ఆ అవకాశాన్ని వాడుకోకపోవడం వలన కొంత కేంద్రం కేన్సిల్ చేస్తే, మళ్లీ మేము వచ్చిన తరువాత కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసి, పర్మిషన్ తీసుకుని, వాటిని తెచ్చుకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. అలాగే ఈ సోలార్ పవర్‌కి సంబంధించి ఇంకా చాలా ఖాళీ స్థలాల్లో సోలార్ పవర్‌ని పెట్టాలని, water bodies ఉంటే వాటిలో floating solar bodies పెట్టాలని ఆలోచన చేస్తున్నాము. అలాగే సింగరేణి కాలరిస్‌కి సంబంధించి బొగ్గు గనులు తవ్వి, ఖాళీగా ఉన్న చోట, గుట్టలుగా పోసిన ప్రాంతాన్ని, తవ్విన లోయని, ఈ రెండిటిని అనుసంధానం చేస్తూ, Pump Storage కార్యక్రమాన్ని కూడా పెద్ద ఎత్తున చెపట్టడం జరుగుతుంది. అది కాకుండానే తెలంగాణ రాష్ట్రంలో సహజ సిద్ధంగా ఉన్న భౌగోళిక పరిస్థితులను ఆధారంగా చెసుకుని, పారిశ్రామికవేత్తలను పిలిచి, తక్కువ ధరలకు అందుబాటులోకి వచ్చే విధంగా ఈ Pump storage కూడా తిసుకురావాలనే ఆలోచనతో ఈ New Energy Policy లో వారికి వెసులుబాటు కల్పించి Single window ద్వారా క్లియరెన్సు చేసే కార్యక్రమం కూడా ఏర్పాటు చేశాము.

అంతేకాదు, రాష్ట్రంలో ఉన్నటువంటి RoFR ద్వారా గిరిజన సోదరులకి భూములు పంచినటువంటి ఆ నాటి

కాంగ్రెస్ ప్రభుత్వం అక్కడ కరెంటు వైర్లు లేకపోవడం వలన డ్రిప్ పెట్టుకోలేని పరిస్థితుల్లో లేక బోర్లు వేసుకోలేని పరిస్థితుల్లో ఉంటే, రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేసి, ఇందిరా గిరి వికాసం అనే పథకం ద్వారా రూ.12,500 కోట్లతో గిరిజనుల కొరకు సోలార్ పంప్‌సెట్లు పెట్టి, drip irrigation and sprinklers ఇచ్చి, వారికి హార్టికల్చర్ ద్వారా పంటలు పండించే కార్యక్రమాన్ని కూడా చేస్తున్నాము. ఈ Renewable Energy ద్వారా రాష్ట్రవ్యవసాయ ఉత్పత్తులను పెంచడానికి, రైతుల ఆదాయం పెంచడానికి ప్రయత్నం చెస్తున్నాము. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడెక్కడ ఎండోమెంట్ భూములున్నా, ప్రభుత్వ భూములున్నా కూడా ఇంకొక ఆలోచన చెశాము. ఈ మహానగరంలో ఆక్రమణలకి గురవుతున్న ఈ footpath లను కూడా తీసుకుని, feasibility study చేసి, ఆ ప్రాంతాల్లో కూడా roof solar లను పెట్టించి, దాని వలన ఆ footpath లను కాపాడటమే గాకుండా, అక్కడ సోలార్ ఉత్పత్తి జరుగుతుంది, కింద నడిచే వారికి shed కూడా ఉంటుంది. ఒక కార్యాచరణ ప్రణాళికను తయారు చేస్తునానమని మీ ద్వారా తెలియ చేస్తున్నాను.

జనవరి 11, 2025నాడు మేము ప్రకటించిన Clean and Green Energy Policy పెద్దఎత్తునఫలితాలను ఇస్తూ, పెట్టుబడులు పెట్టడానికి ముందుకువస్తున్న పరిస్థితిని చూస్తున్నాము. అలాగే అకాల వర్షాల వల్ల, పిడుగులు పడటం వల్లనో, గాలి దుమారం వల్లనో కరెంటు వైర్లు ట్రిప్ అవుతాయి. అటువంటి పరిస్థితుల్లో కరెంటును వెంటనే restore చేయడం కోసం కావలసిన Electricity Ambulance కూడా ఏర్పాటు చెశాము. 1912 నెంబర్‌కి ఫోన్ చేసినట్లయితే ఆ అంబులెన్స్ వెంటనే పరిసర ప్రాంతాలకు పోయి, వెంటనే విద్యుత్తును అందుబాటులోకి తీసుకువస్తుంది. ఇందులో అవసరమైన పనిముట్లు, సిబ్బంది అంతా అందుబాటులో ఉంటాయి. ఇప్పటికే దీనిని మన నగరంలో అన్ని డివిజన్లలో ప్రవేశపెట్టాము. రాష్ట్రవ్యాప్తంగా అమలుచెయబోతున్నాము. ఇప్పటికే 132 అంబులెన్సులను introduce చేశామని తెలియజేస్తున్నాను.

ఇంకా కావలసిన వ్యవస్థలను ఏర్పాటుచేసుకుంటూ ముందుకుపోతున్నాము. అలాగే ఒక Consumer Mobile Website ని కూడా ఏర్పాటు చేశాము. దీని ద్వారా కావలసిన సమాచారం ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నాము. ఈ రకంగా విద్యుత్తు శాఖలో ఇటువంటివి అన్నీ కూడా చెస్తూ, కావలసిన human resources ని కూడా ఏర్పాటు చేస్తున్నాము. ఈ శాఖలో వివిధ స్థాయిల్లో దాదాపు 5100 మంది ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాము. అలాగే డిసెంబర్ 2023 నుండి ఫిబ్రవరి 2025 వరకు 673 మంది ఉద్యోగులను కొత్తగా నియమించాము. రాష్ట్ర అవసరాలని దృష్టిలో పెట్టుకుని. ఈ రకమైన చర్యల వలన మన రాష్ట్రానికి మంచి గుర్తింపు కూడా వస్తున్నది. ఈ రోజు దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా I.T. Companies, Software Industries, Data Centres గాని, లేదా Artificial Intelligence కి సంబంధించి వ్యవస్థలను ఇక్కడికి తీసుకువస్తున్నాము. మన నగరం ప్రపంచానికి ఒక model గా గుర్తింపు పొందిన విషయం మీ అందరికీ తెలిసిన విషయమే. దీనంతటికి కారణం ఇక్కడ నిరంతరం పవర్ సప్లై చెయడమే. ఎవరికీ ఇబ్బందులు లేకుండా చూడటం. Renewable Energy Percentage ని కూడా అందుబాటులోకి తిసుకురావడం. కాబట్టేవాళ్లంతా ఈ రోజు ముందుకు వస్తున్నారు. ఈ రకంగా విద్యుత్తు శాఖకి సంబంధించిన కార్యక్రమాలను చేస్తూ, ముందుకు వెళుతున్నాము.

7.00 రా.

విద్యుత్తు శాఖకు సంబంధించిన అన్ని కార్యక్రమాలను చేస్తూ, గ్రామీణ ప్రాంతాలలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను పూర్తి, సంతృప్త స్థాయిలో ఖర్చు పెడుతున్నాము. ఇంకా అక్కడక్కడా ఇండ్ల మీద నుండి కరెంట్ వైర్లు పోవడం వల్ల, బట్టలు ఆరేసుకోవడానికి పైకి వెళినప్పుడు కరెంట్ తీగల వల్ల షాక్ తగిలి చనిపోతున్నారని వీకర్ సెక్షన్ కాలనీల ప్రజలు స్థంభాలు మరియు లైన్లను మార్చమని కొన్ని సంవత్సరాలుగా పిటిషన్లను ఇస్తున్నప్పటికీ, వీటి కోసం ఏ ప్రభుత్వం కూడా ఒక్క రూపాయి కూడా కేటాయించేది కాదు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఒకటేసారి వేయడం సాధ్యం కాదు కాబట్టి, అటువంటి ఇబ్బందులున్న కొన్ని ప్రాంతాలలో కొన్ని లైన్లు మార్చడానికి ఈ సంవత్సరం

నిధులను వెచ్చిస్తున్నాము. ఇంత పెద్ద ఎత్తున సామాజిక సేవ చేస్తూ, ప్రభుత్వం సబ్సిడీ పేరు మీద విద్యుత్తు శాఖ వాడుకుంటున్నదన్న భ్రమల్లో నుంచి బయటికి తీసుకొని వచ్చి, సబ్సిడీ పేరుతో ఇచ్చే ప్రతిదానికి లెక్క గట్టి చెల్లించాలనే నిర్ణయాన్ని ఈ ప్రభుత్వం తీసుకోవడం వల్ల డిస్కమ్, ట్రాన్స్‌కో సంస్థలు మనుగడ సాగిస్తున్నాయి. గతంలోలా వదిలేసి ఉంటే కొన్ని వేల కోట్ల రూపాయల అప్పుల భారంతో ఆ సంస్థలు ఇబ్బందులు పడేవి. దీనికి సంబంధించిన వివరాలను సభకు స్పష్టంగా ఇవ్వదలుచుకున్నాను.

వివిధ పథకాల ద్వారా ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ వివరాలు ఉచితంగా 200 యూనిట్లు ఇస్తున్నారంటే విద్యుత్తు శాఖ ఉచితంగా ఇస్తున్నట్లు కాదు, 200 యూనిట్ల వరకు ప్రజలు కట్టవలసిన బిల్లులను ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికశాఖ నుండి విద్యుత్తు శాఖకు చెల్లిస్తుందని అర్థం. దీనికి సంబంధించి వ్యవసాయ సబ్సిడి, గృహజ్యోతి పథకానికి రూ.50 లక్షలు, రూ. 1933.73 కోట్లను, స్పిన్నింగ్ మిల్స్‌కు 2024-25 ఫిబ్రవరి 25 వరకు దాదాపు రూ. 85 కోట్లు, పౌల్ట్రీ ఫామ్‌కు రూ. 9 కోట్లు, హెయిర్ కటింగ్ సెలూన్లకు రూ. 21 కోట్లు, లాండ్రీ షాపులకు రూ. 64 కోట్లు, విద్యా సంస్థలకు రూ. 198 కోట్లు, గణేష్ మండపాలకు రూ. 16 కోట్లు, మొత్తం రూ. 13,832 కోట్లను వివిధ సబ్సిడీల క్రింద విద్యుత్తు శాఖకు చెల్లించి ఆ శాఖలను బ్రతికించడమే కాకుండా ప్రజలకు సబ్సిడీని, వ్యవసాయదారులకు పంపుసెట్లను నడపడానికి కావలసిన సహాయ సహకారాలను అందిస్తున్నాము.

సప్లిమెంటరీ ఎస్టిమేట్స్‌కు సంబంధించిన విషయానికి వస్తే, 2024-25లో రూ. 1 లక్షా, 56 వేల 9 కోట్లకు సప్లిమెంటరీ ఎస్టిమేట్స్‌ను సభలో పెట్టడం జరిగింది. దీనిలో ఎక్కువగా టెక్నికల్ విషయాలకు సంబంధించి ఆర్‌బిఐ నుండి వచ్చే ways and means అడ్వాన్స్ రూ. 1 లక్షా 5 వేల కోట్లు.., ఉదాహరణకు ఈ సప్లిమెంటరీ ఎస్టిమేట్స్‌కు సంబంధించి గిరీష్ చంద్ర ముర్ముగారు, Comptroller & Auditor General of India, న్యూఢిల్లీ నుండి రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రిగారికి ఒక లేఖ రాసారు. Excess expenditure of Rs. 3,94,679 crore from 2014-15 to 2022-23 వరకు సభ ఆమోదం లేకుండా ఖర్చు పెట్టారు. దీనిని సభ ఆమోదానికి పెట్టి రెగ్యులేట్ చేసుకోవలసిన అవసరం ఉందని చెబితే, మేము అటువంటి పొరపాటు జరగకుండా ఉండాలని ఇప్పటి నుండే ways and means'కి సంబంధించి, అట్లాగే shifting of expenditure from loans to capital కి సంబంధించి, అట్లాగే post and pre bifurcation service, family pensionకి సంబంధించి, allocation between the successor States of Andhra Pradesh and Telangana in the ratio of 58:32 and 41:68 అట్లాగే Centrally Sponsored Schemes'కి సంబంధించి, అట్లాగే Discoms'కి సంబంధించి, సన్నరకాల ప్యాడీకి సంబంధించి, రూ.500 బోనస్‌కు సంబంధించి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు సంబంధించి రూ. 1925 కోట్లను, మొత్తం రూ. 1,34,104 కోట్లను ఈ రెండింటిలో ఇది టెక్నికల్‌గా మరియు వ్యవసాయానికి సంబంధించిన సమాచారాన్ని పూర్తిగా పొందుపరిచి సభ్యులు అడిగినవాటన్నింటికి కూడా సంపూర్ణంగా సాధ్యమైనంత మేరకు తృప్తికరంగా సమాధానం చెప్పాననే భావిస్తూ, మా మంత్రిత్వ శాఖకు సంబంధించిన గౌరవ శాసన సభ్యులు ఇచ్చిన కోత తీర్మానాలను ఉపసంహరించుకొని ప్రతిపాదించిన పద్దులను ఏకగ్రీవంగా ఆమోదించడానికి సహకరించాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- డిప్యూటీ సి.ఎం.గారు Customary and Official dinner ఇస్తున్నందున త్వరగా వెళ్లాలి కావున క్లారిఫికేషన్స్ వద్దు అంటున్నాను. Supplementary Estimates of Expenditure for 2024-25. I request the Dy.Chief Minister to move the motion for the Supplementary Estimates of Expenditure for 2024-25.

SUPPLEMENTARY ESTIMATES OF EXPENDITURE FOR 2024-25

SRI BHATTI VIKRAMARKA MALLU, (DY.CHIEF MINSITER, FINANCE & PLANNING AND ENERGY):- Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 50471,16,27,000/- for further expenditure during the year 2024-25 as per the Heads of Demands shown in the Notice dated 25th March, 2025".

MR.SPEAKER:- Motion moved. I shall now put the Supplementary Estimates of Expenditure moved by the Dy. Chief Minister for voting.

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes have it, 'Ayes' have it,

The Motion is carried and the Supplementary Estimates of Expenditure for 2024-25 are granted.

(వన్ మినిటన్నా సమయం ఇవ్వమని హరీష్‌రావుగారు స్పీకర్‌గారిని అడిగారు.)

శ్రీ టి. హరీష్‌రావు:- విద్యుత్తు శాఖకు సంబంధించిన క్లారిఫికేషన్స్ వద్దు అంటే మీ మాటను గౌరవిస్తూ సహకరించాము, మళ్లీ అడుగుతాము. ఒక్కటే చిన్న పాయింట్ అధ్యక్షా. సప్లిమెంటరీ బడ్జెట్‌ను వారు ప్రవేశపెట్టిన దానికి Okay Sir, we are agreeing and supporting it. My clarification is.. గతంలో ఎప్పుడైనా రాష్ట్రంలో చిన్న కాంట్రాక్టర్ల బిల్లులు ఒకకోటి రూపాయల లోపు ఉన్నటువంటి వాటిని మార్చి 31లోపు క్లియర్ చేసేవాళ్లము. వాళ్లకి చెల్లించే డబ్బు తక్కువ, నెంబర్ ఎక్కువ కాబట్టి, భట్టిగారిని నేను కోరేదేమంటే ఈ సంవత్సరం మార్చి 31 రావడానికి ఇంక 4 రోజుల సమయమే ఉంది కనుక, ఒక కోటి రూపాయల లోపు ఉన్న చిన్న కాంట్రాక్టర్ల బిల్లులు మొత్తం క్లియర్ చేసి.., ఇలా ఉన్నవారు చాలామంది అప్పుల్లో, ఆవేదనలో ఉండి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉంది కనుక, దయచేసి భట్టిగారు స్పష్టంగా చెప్పాలని కోరుకుంటున్నాను. మా ప్రభుత్వ హయాంలో రూ. 10 కోట్ల లోపు ఉన్న బిల్లులను మార్చి 31 లోపు క్లియర్ చేసేవాళ్లము. మీరు కూడా ఈ మార్చి 31 లోపు వీరి బిల్లులను క్లియర్ చేస్తారా? చేయరా?..,

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- హరీష్‌రావు గారు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాను. రేపు అప్రాప్రియేషన్ బిల్లు ఉన్నందున సుదీర్ఘంగా అందరికీ న్యాయం జరిగేటట్లుగా వారు చెప్పిన విషయాన్ని కూడా దానిలో పొందుపరిచి స్పష్టంగా రేపు మాట్లాడుతాను.

ఈ రాష్ట్రంలో రూ.40 వేల కోట్లకు పైబడి పెండింగ్‌లో ఉన్న బిల్లులున్న వాటిని చేయాల్సిందే, వాటిని ఏ ఆర్డర్‌లో చేయాలనేది రేపు ఉదయం తప్పని సరిగా చెబుతాను.

MR.SPEAKER:- I request the Minister for Revenue to give reply to the Demands for Grants - Revenue, Registration and Relief, Housing and Information and Public Relations.

7.10 రా. **శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి (గౌరవ రెవిన్యూ మరియు గృహనిర్మాణ, సమాచార మరియు పౌరసంబంధాల శాఖామాత్యులు):-** అధ్యక్షా, నా శాఖలైన రెవెన్యూ, రిజిస్ట్రేషన్స్ అండ్ రిలీఫ్, హౌజింగ్, ఐఅండ్‌పీఆర్‌కి సంబంధించిన పద్దుల అప్రూవల్‌పై మా సభ్యులు సంజీవ రెడ్డి గారు, పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు, పాల్వాయి హరీష్‌గారు, కూనంనేని సాంబశివరావు గారు, అక్బరుద్దీన్ గారు, చాలా ఉపయోగకరమైనవి, అమూల్యమైనవి కొన్ని సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. తప్పకుండా రెవెన్యూకి సంబంధించిన అంశంలో స్లాట్ బుకింగ్‌కి సంబంధించిన అమౌంట్ రిటర్న్ రావడం లేదని, అసైన్డ్ భూములకు సంబంధించిన వాటిపై విధాన నిర్ణయాలు తీసుకోవాలని ధరణీ చట్టంలో అవకతవకలు సరిచేయాలని, అటవీ భూములు, అసైన్డ్ భూములు అన్యాక్రాంతం అయ్యాయని సంజీవరెడ్డి గారు అడగడం జరిగింది.

పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ, భూ భారతి అవసరం లేదని, ధరణీ చట్టం సరిపోతుందని, భూ భారతి చట్టాన్ని ఏప్రిల్ 1 నుండి అమలు చేస్తున్నామని ప్రకటించారు కానీ, ఇంకా ఎప్పుడు అమలు చేస్తారని, మాన్యువల్ పహాణీలు అవసరం లేదని, వీఆర్‌ఓలతో అవసరం లేదని, అనుభవైన కాలమ్‌ను తొలగించాలని, జమాబందీ నిర్వహించాల్సిన అవసరం లేదని, మ్యూటేషన్‌లో అందరి అభిప్రాయం ఉండకూడదని అనడం జరిగింది.

అదే రకంగా పెద్దలు సాంబశివరావు గారు భూ భారతి చట్టంలో అనుభవదారుడి కాలమ్ ఉండాలని, కౌలురైతులకు కార్డులివ్వాలని, కౌలు రైతులకు భద్రత కల్పించాలని, ఎమ్మార్వో డిప్యూటీ తహశీల్దారుల ట్రాన్స్‌ఫర్లు చేయాలని, షెడ్యూల్ ఏరియాలో గిరిజనేతరుల సాదాబైనామాల ద్వారా భూములు

కొనడం జరిగింది. వాటిని గ్రామసభలు పెట్టి పరిష్కరించాలని జీఓ నెంబర్ 58, 59 ద్వారా భూముల క్రమబద్ధీకరణకు పెట్టాలని, సింగరేణి ప్రాంతంలో ఉన్న భూముల క్రమబద్ధీకరణ సంబంధించిన జీఓ 76ను అమలు చేయాలని, అసైన్డ్ భూములు పేదవారు కొంటే వారికి పట్టాలివ్వాలని, ఖాళీగా ఉన్న దాదాపు 100 సర్వేయర్ పోస్టులను ఫిల్ చేయాలని, 61 సంవత్సరాలుపైగా ఉన్న వీఆర్వోలను కూడా తీసుకోవాలని చెప్పడం జరిగింది.

అదేవిధంగా, సోదరులు అక్బరుద్దీన్ గారు ధరణీ స్థానంలోని భూ భారతిని అమలు చేస్తారని చెప్పారు, కానీ, ఎప్పుడు అమలు చేస్తారని అడిగారు. ఇప్పుడు ముందుగా రెవెన్యూకి సంబంధించిన అంశానికి వచ్చినట్లైతే, ప్రధానంగా 2020 ఆనాటి ప్రభుత్వం కొత్త ఆర్వోఆర్ చట్టాన్ని తీసుకొచ్చి, ఈ కొత్త చట్టంతోనే ధరణీ అనే ఒక కొత్త పోర్టల్ తీసుకొచ్చి, ఈ పోర్టల్ వల్ల రాష్ట్రంలో ఉండే భూములున్న ఆసాములకు ఒక అభద్రత కల్పించడమే కాకుండా సుమారు ఒక కోటి 56 లక్షలపైగ ఎకరాలున్నాయో వాటితోపాటు ప్రభుత్వ స్థలాలు కూడా ఫారెస్ట్ కావచ్చు, రెవెన్యూ కావచ్చు, వక్ఫ్ బోర్డు కావచ్చు, దేవాదాయ భూములు కావచ్చు ఈ భూములన్నింటికి సంబంధించిన అనేక కొత్త సమస్యలు ఒక అర్ధరాత్రి నలుగురు వ్యక్తులు 4 గోడల మధ్య తీసుకున్న ఈ ధరణీ చట్టం ధరణీ పోర్టల్ గాని, 2020 చట్ట ఫలితం ఎటువంటిదో దానిలో మీరు కూడా ప్రత్యక్షంగా అనుభవించారు.

ఈ సభలో మీతోపాటు ఉన్న అనేకమంది సభ్యులకు దానిపై పడ్డ ఇబ్బందుల గురించి ప్రత్యక్ష అనుభవం ఉంది. ఎన్నికల ముందు ఆనాటి మా నాయకులు రాహుల్ గాంధీ గారికి గానీ, ఆనాటి మా పీసీసీ అధ్యక్షులు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు గానీ, ఇప్పుడు డిప్యూటీ చీఫ్ మినిస్టర్ గారు భట్టి విక్రమార్క గారు గానీ మిగతా నాయకులంత ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తరువాత ఈ ధరణీని తీసేస్తామని, ధరణీని ప్రక్షాళన చేస్తామని చెప్పారు. ఈ ధరణీ స్థానంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న భూములున్న ఆసాములందరికీ, అది ఏ రకమైన భూమి ఉన్నప్పటికీ పూర్తి భద్రత కల్పిస్తామన్నారు. విదేశీ సంస్థ అయినా టెరాసిస్‌ను విదేశీ, స్వదేశాల నుండి పారద్రోలి ఈ దేశానికి సంబంధించిన సంస్థకు ఈ పోర్టల్ ఇవ్వడం జరుగుతుందని ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తరువాత నలుగురు వ్యక్తులము 4 గోడల మధ్య ఏదో ఒక కొత్త చట్టం తేవాలని హడావుడిగా తేకుండా ఈ చట్టాన్ని కూలకషంగా పబ్లిక్ డొమైన్‌లో పెట్టడమే కాకుండా అనేక వందలాది మంది సలహాలు, సూచనలు, చివరికు హరీష్ రావు గారు లాంటి వారిచ్చిన సూచనలను ఈ పోర్టల్‌లో క్రోడీకరించి అద్భుతంగా భూ భారతి చట్టాన్ని తమరి ముందు ఈ సభలో పెట్టడం జరిగింది. ఈ చట్టాన్ని పెట్టే రోజు ఈనాడు ప్రధాన ప్రతిపక్షంలో ఉన్న నాయకులు ఏ రకమైన హడావుడి హల్‌చల్ చేశారో, ప్రత్యక్షంగా అదే స్థానంలో మీరు అక్కడున్నారు. నేను ఆ చట్టాన్ని ప్రవేశపెట్టేటప్పుడు వారు ఏ రకంగా యుద్ధ వాతావరణాన్ని క్రియేట్ చేశారో స్పష్టంగా తమరి కళ్ళతో తమరు, ఈ రాష్ట్ర ప్రజలందరూ ప్రత్యక్షంగా చూశారు. ఆ చట్టాన్ని జనవరి 4వ తేదీన చట్ట రూపంలో పూర్తిగా ఏర్పాటు చేసి తెచ్చుకోవడం జరిగింది. 2020 చట్టం ద్వారా ఏర్పడిన ధరణీ చట్టం ఉందో, దానికి ఏ విధమైన రూల్స్ రెగ్యులేషన్స్ పెట్టుకోలేదు. ఎందుకంటే, ఎవరు ఇబ్బంది పడుతున్నారు. ఎలా ఇబ్బంది పడుతున్నారు. ఆ ఇబ్బంది పడితే దానికి పరిష్కారం ఏమిటని ఆలోచన లేకపోవడం దురదృష్టకరం. 22 మాడ్యుల్స్‌తో ఆ ధరణీ పోర్టల్‌ను స్టార్ట్ చేసి 36 మాడ్యుల్స్ వరకు పెంచుకుంటుపోయినా, ఇందాక గౌరవ సభ్యులు సంజీవ రెడ్డి, మిగతా మిత్రులు అడిగినట్లు, ఏవైతే ఒక సర్వే నంబర్‌లో ఒక బై నంబర్ కోర్టులో ఉంటే ఆ మొత్తం నంబర్ కూడా ప్రొహిబిటెడ్ లిస్టులోకి ఆటోమెటిక్‌గా వెళ్ళిపోవడం జరిగింది. ఆ ధరణీలో ఉండే లోపాల కారణంగా ఈ విధంగా అనేక సమస్యలతో అనేక మంది అసలు మిస్సింగ్ నంబర్ల క్రింద ఇందాక వారి శాసనసభ్యులే నన్ను అడిగారు. వారి సొంత భూమి కూడా మిస్సింగ్ నంబర్‌లో మిస్ అయ్యింది అధ్యక్షా.

ఇలా అనేక మంది పడుతున్న ఇబ్బందులను చూసి, వాటన్నింటిని వీలైతే 36 మాడ్యుల్స్ ఏవైతే ఉన్నాయో, ఆ 36 మాడ్యుల్స్‌ను రెడ్యూస్ చేసి, 6 మాడ్యుల్స్ తీసుకొస్తానని

చట్టంలో పేర్కొనడం జరిగింది. ఆ 6 మాడ్యుల్స్‌తో అద్భుతమైన చట్టాన్ని తీసుకురావడమే కాకుండా ఆనాడు 2020 చట్టానికి 3 సంవత్సరాలకు పైనే అయినప్పటికీ, ఆ చట్టానికి రూల్స్ చేయకపోతే, 2025 జనవరి 4వ తేదీనాడు భూ భారతి చట్టం వచ్చిన తరువాత 3 నెలలు కాకముందే పూర్తిగా దీనికి సంబంధించి అన్ని అంశాలతో కూడిన వీటిని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అయితే దీనికి సంబంధించి రాబోయే కొద్ది రోజుల్లో తప్పకుండా ఈ సభలో గౌరవ సభ్యులు అడిగిన వాటన్నింటికీ ఈ భూ భారతి ఏర్పడిన తరువాత.., రాబోయే 10 నుండి 15 రోజుల్లోనే రూల్స్ అన్ని చేస్తాము. అవి ఫైనల్ స్టేజ్‌లో ఉన్నాయి. 3 నెలలు పూర్తి కాక ముందే ఈ రూల్స్ అన్నింటిని.., ఇద్దరు, ముగ్గురు ఈ రూల్స్‌ని తయారు చేయలేదు. ఈ రూల్స్‌ని అనుభవజ్ఞులైన కలెక్టర్లు, రెవెన్యూలో రిటైర్ అయిన అనుభవజ్ఞులు ఈ విధంగా ఒక 25 మందితో రెండు రోజులు దీనిపై పూర్తిగా క్షుణ్ణంగా అనుభవదారుని కాలంలో భవిష్యత్తులో ఇబ్బందులు వచ్చేవి ఏమిటని ఇతరత్రా చట్టంలో పేర్కొనబడిన ప్రతిదానికి భవిష్యత్తులో ఇబ్బంది లేకుండా ఉండే విధంగా ఈ రూల్స్‌ను ఫ్రేమ్ చేసి పూర్తి చేయడం జరిగింది. కాబట్టి, రాబోయే కొద్ది రోజుల్లో మంచి రోజు చూసుకొని తప్పకుండా భూ భారతిని ఇందిరమ్మ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న భూసాములకు మంచి అద్భుతమైన చట్టంతోపాటు మంచి పోర్టల్‌ను కూడా తీసుకురావడం జరుగుతుంది. విదేశాలలో ఉన్న టెరాసిస్ కంపెనీని రద్దు చేసిన తరువాత స్వదేశానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి ఎన్ఐసీ కంపెనీకి ఇవ్వడం జరిగింది. డిసెంబర్ 1వ తేదీ నుండి ఎన్ఐసీ కంపెనీ ఈ పోర్టల్‌ను అదే పేరుతో నడపడం జరుగుతుంది.

7.20 రా. అధ్యక్షా, ఈ ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి, ఈ ప్రభుత్వానికి తొందర పాటు లేదనడానికి రాష్ట్ర ప్రజలకు, ప్రతి పక్షానికి కూడా ఒకటి చెప్పదలచుకున్నాను. ఏదో పట్టుదలకు పోయో, ప్రభుత్వం వచ్చిన మొదటి రోజో మొదటి నెల్లోనో ధరణిని పూర్తిగా ఆత్రుతతో వారు ఎట్లా చేశారో, వాళ్ళు పెట్టిన ధరణిని పూర్తిగా తీసివేయాలనే ఆత్రుత మేము పడలేదు. ఎందుకంటే ఉన్న దాంట్లో ధరణి ఏర్పడిన తరువాత, ఇందిరమ్మ రాజ్యం వచ్చిన నాటికి 2లక్షల 47వేల పెండింగ్ అప్లికేషన్లు ఉన్నాయి. తరువాత మన ప్రభుత్వంలో ఈ గడిచిన పదిహేను నెలల్లో ఇంకా మూడున్నర లక్షల అప్లికేషన్లు వచ్చాయి. రమారమి సుమారు 6లక్షల అప్లికేషన్లలో ఈనాడు దాదాపు 74,000 అప్లికేషన్లు గడిచిన నెలన్నర రెండునెలల వివిధ కలెక్టర్ల దగ్గర, సిసిఎల్ఏ ఆఫీసులో పెండింగ్ ఉన్నాయి. నాకు తెలిసి దాదాపు ఒక 15 లాంగ్ పెండింగ్ కేసులు, అవీ పరిష్కారం లేని కేసులు పెండింగ్‌లో ఉంటే ఉండి ఉండవచ్చు. ఏదిఏమైనా, ఏదైతే ఈ భూభారతి చట్టం తీసుకొచ్చామో, ఈ భూభారతి చట్టం గురించి గౌరవ సభ్యులు ఈనాడు సభలో అడిగారో, ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో రైతులకే కాదు, భూములున్న ప్రతి వాళ్ళకి, వ్యవసాయ భూములకే కాదు, గ్రామీణ ప్రాంతంలో ఉండే ఆబాధి భూములకు కూడా రాబోయే రోజుల్లో ఈ చట్టంలో ఒక ప్లేస్ కేటాయించడం జరుగుతుంది.

అంతేకాదు, ఈ రిజిస్ట్రేషన్లు జరిగేటప్పుడు పక్క రాష్ట్రాల్లో, వివిధ ప్రాంతాల్లో ఈ చట్టం ఏర్పాటు చేసేటప్పుడు వివిధ అంశాల మీద క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత సర్వే అనేది తప్పని సరిగా కావాలని గ్రహించి, ఈ సర్వే కోసమని రిజిస్ట్రేషన్ టైంలోనే అది వ్యవసాయ భూమి కావచ్చు, వ్యవసాయేతర భూములకు కూడా తప్పకుండా ఆ స్కెచ్ ఏర్పాటు చేసి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌లోనే పెట్టాలనేది ఈ భూభారతిలో ప్రత్యేకంగా పేర్కొనడం జరిగింది.

అంతేకాదు, ఈ సర్వేకి సంబంధించిన అంశాలను కూడా ఆ సబ్జెక్ట్ వచ్చినప్పుడు చెబుతాను. ఇంకా అనేకమైన అంశాలని గతంలో భూభారతి చట్టాన్ని తమరి ముందు ప్రవేశపెట్టేటప్పుడు చెప్పాము. ఆ చెప్పిన దానిలో అనేక అంశాలను కూడా ఇక్కడ క్రోడీకరించడం జరిగింది. ఇంతకు ముందు గౌరవ సభ్యులడిగినట్లు ఆనాడు ఒక అర్ధరాత్రి, ఒక్క కలం పోటుతో సుమారు 10,954 మందిని, గ్రామాల్లో ఉండే రెవెన్యూ వ్యవస్థని, ఆనాటి ప్రభుత్వం పూర్తిగా డిమాలిషన్ చేసిన మాట పూర్తిగా నిజం.

ఈ రెవెన్యూ గ్రామాల్లో ఒక రెవెన్యూ భూముల వ్యవస్థే కాదు, ప్రభుత్వానికి ఏ రకమైన వివరాలు కావాలన్న అది

వ్యవసాయేతర భూములే కాదు, వ్యవసాయ భూములే కాదు, ఇతరత్రా ఎప్పుడైనా ప్రకృతిపరంగా ఇబ్బంది కలిగినప్పుడు అటువంటి పరిస్థితుల్లో కూడా ప్రాపర్‌గా రెవెన్యూ విలేజీల నుండి ఇన్ఫర్మేషన్ ఇచ్చే అధికారులే లేకపోవడం దురదృష్టకరం. మన ఇందిరమ్మ ప్రభుత్వంలో ఈనాడు తప్పకుండా ప్రతి రెవెన్యూ గ్రామానికి, ఒక రెవెన్యూ అధికారిని పెట్టాలని నిర్ణయించి, కేబినెట్‌లో అప్రూవ్ చేసుకున్న తరువాత దానికి సంబంధించిన జీవోని కూడా ఇవ్వడం జరిగింది.

అంతేకాదు, ఈ భూభారతి చట్టంలో పేర్కొన్నబడ్డ అనేక అంశాలన్నింటి మీద రూల్స్, రెగ్యులేషన్స్ తయారు చేసి, లా సెక్రటరీ గారితో కూడా వెట్టింగ్ చేసుకోవడం జరిగింది. వెట్టింగ్ అయిన తరువాత దాన్ని రాబోయే కొద్ది రోజుల్లో ఇంతకు ముందు చెప్పినట్లు తప్పకుండా ప్రజలు అనుకుంటున్నట్లు ఆత్రుతగా ఏదో ఒక చట్టాన్ని తేవాలని కాకుండా, ప్రాపర్ చట్టాన్ని ప్రజలకి ముఖ్యంగా భూములున్న ఆసాములకు ఇవ్వాలన్నదే ఈ ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని తమరి ద్వారా ఈ సభకి, యావత్తు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కూడా తెలియజేస్తున్నాను.

గతంలో ఈ చట్టం పెట్టేటప్పుడు గౌరవ సభ్యులు ఇదే సభలో అనేక అంశాలు, ధరణిలో జరిగిన అవకతవకల గురించి, ఇతరత్రా కూడా రెయిజ్ చేయడం జరిగింది. మహేశ్వర రెడ్డి గారు మిగతా మిత్రులకు తప్పకుండా దాని మీద ఒక ఆడిట్‌ను వేస్తామని చెప్పాము. ఈ భూ భారతిని ఏర్పాటు చేసే లోపే దానికి సంబంధించిన పూర్తి వివరాలను ప్రజల ముందు ఏ రకంగా ఇన్స్‌పెక్షన్ చేయబోతున్నామనేది కూడా ప్రజలకు, ఈ సభ్యులకు కూడా తెలియజేయడం జరుగుతుందని మీ ద్వారా ఈ గౌరవ సభ్యులకు కూడా తెలియజేయడం జరుగుతుంది.

అదే రకంగా, ఈ శాఖకు సంబంధించిన సర్వేలో ప్రధానంగా మీరు ఒక విషయం గమనించాలి. గత ప్రభుత్వంలో 2020 నుంచి మొదలు 2023 డిసెంబర్ వరకు ఇప్పుడున్న రాష్ట్రంలో ముప్పైఒక్క కొత్త మండలాలు, రెండు డివిజన్లు ఇచ్చారు. ఈ ముప్పైఒక్క మండలాలకు గానీ, రెండు డివిజన్లకు గానీ స్టాఫ్‌ని అలాట్ చేయలేదు. అంటే మూడు సంవత్సరాలైన, తెల్ల కాగితం మీద నల్ల ప్రింట్‌తో మండలాలనైతే ఏర్పాటు చేశారు గానీ ఆ మండలాలకు స్టాఫ్‌ని ఇవ్వలేదు. దాన్ని మన ఇందిరమ్మ ప్రభుత్వంలో మొత్తం స్టాఫ్ ఎంతమందైతే అవసరమున్నారో ఆ మండలాలకు, డివిజన్లకు కూడా ఇవ్వడం జరిగిందని తమరి ద్వారా ఈ సభకు తెలియజేస్తున్నాను.

అదే విధంగా, సర్వేకి సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా ఈనాడు సుమారు 380 మంది సర్వే చేసే టీమ్ ఉంది. ఇంకా అదనంగా మొత్తం కలిపి ఇంకా వెయ్యి మందిని విఆర్వోల నుంచి కానీ, ఖాళీ ఉన్న పోస్టులతో కలిపి ఈ సర్వే కోసమని ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరుగుతుంది. దీనితోబాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల్లో ఈ ప్రైవేట్ సర్వేయర్లని సుమారు 5,500 నుంచి 6,000 మందిని రెండు నెలలు వారికి ట్రైనింగ్ ఇచ్చి ప్రతి మండలంలో, ఆ మండల ఏరియాని బట్టి అవసరమైనంత వరకు రాష్ట్రవ్యాప్తంగా, హైదరాబాద్ లాంటి ప్రైమ్ ఏరియాలో ఎక్కువ అవసరముంటుంది కాబట్టి అవసరాన్ని బట్టి పెట్టడం జరిగింది. మారుమూల ట్రైబల్ ప్రాంతంలోనైతే తక్కువ అవసరముంటుంది కాబట్టి ఆ ఏరియాని బట్టి, అవసరాన్ని బట్టి ఏ జిల్లాకు, ఏ మండలానికి సంబంధించిన వాళ్ళని ఆ మండలంలో లైసెన్స్, ట్రెయిన్డ్ సర్వేయర్లను కూడా ఇచ్చి, రిజిస్ట్రేషన్ అప్పుడు మ్యాప్ పెట్టాలని అన్నామో, ఆ మ్యాప్‌ను వాళ్ళతో సర్వే చేయించి, ప్రభుత్వానికి సంబంధించిన సర్వేయర్ సర్టిఫై చేసిన దాన్ని ఈ రిజిస్ట్రేషన్ డాంట్లో పొందుపరిచే విధంగా రాబోయే రోజుల్లో ప్రణాళికను సిద్ధం చేస్తున్నాము.

7.30 రా.

ఎందుకంటే మన పక్క రాష్ట్రాలు చూస్తే ఉదాహరణకు కర్ణాటకలో సుమారు 17 వేల మంది సర్వేయర్లు ఉన్నారు. మహారాష్ట్రలో 23 వేల మంది, అంటే సర్వే వ్యవస్థలో మన దగ్గర 386 మంది ఉన్నారు. దీంతో ఈ సర్వే వ్యవస్థలో ఎటువంటి ఇబ్బంది వస్తుందో ఈ సభలో ఉన్నవారము, సభ బయట ఉన్నవాళ్లం ఎంత ఇబ్బంది పడుతున్నారు.. దీన్ని దృష్టిలో పెట్టుకొని యువతకు కూడా మంచి ఉపాధి లభిస్తుంది కాబట్టి వాళ్లకు ఫుల్‌ప్లెడ్జ్‌లో సర్వే ట్రైయినింగ్ ఇచ్చి సుమారు రాష్ట్ర వ్యాప్తంగా ఐదున్నరవేల నుంచి ఆరువేల మంది

సర్వేయర్లను మొదటి విడత తీసుకోవడం జరుగుతుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అంతేకాకుండా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌లో కూడా గతంలో స్లాట్ బుకింగ్ ఉండేది కాదు. మొదట్లో ఒకసారి స్టార్ట్ చేశారు. దాన్ని ఎందుకు డ్రాప్ చేశారో నాకు తెలియదు. కానీ దాన్ని రాబోయే కొద్ది రోజుల్లో పైలట్ ప్రాజెక్టుగా హైదరాబాద్, హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో ఉండే 17 సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్‌లలో స్లాట్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ తీసుకురావడం జరుగుతుంది. ఇప్పుడు గంట, గంటంపావు ఒక్కొక్క రిజిస్ట్రేషన్‌కు పడుతుంది. అంత టైమ్ పట్టకుండా కేవలం పదిహేను నిమిషాలలో ప్రజలకు పారదర్శకంగా టైమ్ వేస్ట్ కాకుండా ఈ రిజిస్ట్రేషన్ వ్యవస్థలో కూడా రాబోయే కొద్ది రోజుల్లో ఈ పైలట్ మోడల్‌గా కొన్ని రిజిస్ట్రార్ ఆఫీస్‌లలో తీసుకురావడం జరుగుతుంది. ఓవరాల్‌గా ఈ సర్వేకు సంబంధించింది ఈ భూ భారతి వల్ల, రిజిస్ట్రేషన్ వ్యవస్థ వల్ల తప్పకుండా ప్రజలకు మంచి జరుగుతుందనేది ఈ ప్రభుత్వం పూర్తిగా నమ్ముతుంది విశ్వసిస్తుంది.

అదేరకంగా ఎల్ఆర్ఎస్ కు సంబంధించి గౌరవ సభ్యులు కొన్ని అడిగారు. సుమారు 12 వేల లేఔట్‌లకు సంబంధించి 25లక్షల అప్లికేషన్‌లకు గత ప్రభుత్వంలోనే ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు రిసీవ్ చేసుకున్నారు. వాటికి సంబంధించింది రిసీవ్ చేసుకున్నాక ఎలక్షన్‌కు ఏడాదిన్నర కాలం టైమ్ ఉంది. అంతకంటే ముందు ఒక జీవో ఇష్యూ చేశారు. జీవో ఇష్యూ చేయడం తప్పు, ఒప్పు.. డెప్త్‌కు పోను నేను ఏదైతే ఎల్ఆర్ఎస్ స్కీం ద్వారా రిసీవ్ చేసుకున్న అప్లికేషన్‌లు గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో వారు పరిష్కరించే టైమ్ ఉంది కానీ పరిష్కరించాలన్న ఆలోచన కానీ చిత్తశుద్ధి కానీ ఆనాడు వారికి లేకపోవడం చాలా దురదృష్టకరం. గౌరవ సభ్యులు ఇంతకుముందు అడుగుతున్నారు, ఎల్ఆర్ఎస్ మీరు ఫ్రీగా చేస్తున్నారు ఇది, అది అని మేము ఫ్రీగా చేస్తామన్నది ఏంటనేది ప్రజలకు స్పష్టంగా తెలుసు. కానీ ప్రజలు ఈ ఫీజు కట్టేదానికంటే కూడా వారి ఆస్తిని వారు స్వేచ్ఛగా అనుభవించలేని పరిస్థితి రెండు సంవత్సరాలు దాపురించింది. మన ఇందిరమ్మ ప్రభుత్వంలో పూర్తిగా పారదర్శకంగా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసే కార్యక్రమాన్ని చేపట్టామని గౌరవ సభ్యులకు తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

ఇక ఇళ్ల విషయానికొస్తే.. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఇళ్లంటేనే ఇందిరమ్మ ప్రభుత్వం. 2004 నుండి 2014 వరకు ఆనాటి ఇందిరమ్మ ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 23లక్షల ఇళ్లు కట్టించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. ఏ మారుమూలప్రాంతం పోయినా, గూడెంకు పోయినా, ఏ తండాకు పోయినా తప్పకుండా ఆ తండాలో దర్శనమిచ్చేది దేవాలయం ఉంటదో, ఉండదో గానీ తప్పకుండా ఇందిరమ్మ ఇళ్లు దర్శనమిస్తాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 2014 నుండి 2023చివరి వరకు రాష్ట్ర వ్యాప్తంగా గత ప్రభుత్వం డబుల్‌బెడ్ రూమ్ స్కీంతో పిలిచిన టెండర్లు ఎన్ని అంటే సుమారు రెండు లక్షల యాభై వేలు. ఈ 2లక్షల యాభై వేలలో గ్రౌండ్ కానివి సుమారు 14 నుండి 15 వేలు ఉన్నాయి. మిగిలిన ఈ రెండు లక్షల ముప్పై ఐదు వేలల్లో వారు పూర్తయినవని చెప్పేవి సుమారు 1లక్షా 72 వేల దాకా ఉన్నవి. మిగతావి మొత్తం ఏ ప్రాంతానికి పోయినా మొండి గోడలతో మనకు ఈనాడు దర్శనమిస్తాయి. పూర్తయినవని అన్నదాంట్లో కూడా కొంతమందిని డ్రా సిస్టమ్‌లో బెనిఫిషరీని ఆనాడు ఫైనల్ చేసామని చెప్పారు. ఆ డ్రాలో ఏరకమైన బాగోతం జరిగిందో నేను డెప్త్‌గా వెళ్లను డ్రా తీయకుండా బెనిఫిషరీ అని ఒక లెక్క చెబుతారు ఆ లిస్ట్‌కు సంబంధించిన విషయంలో వారికి సర్టిఫికేట్ ఇచ్చారా ఏమి ఇచ్చారో తెలియదు. గౌరవ సభ్యులు దాని గురించి కూడా ఇంతకు ముందు అడిగారు. తప్పకుండా ఎవరైతే పేదవాళ్లలో బహు పేదవారున్నారో అది మీపార్టీయా, మాపార్టీయా అన్నది ముఖ్యం కాదు బహు పేదవాళ్లకు ఇవ్వడంలో ఈ ప్రభుత్వం పారదర్శకంగా చిత్తశుద్ధితో ఆ పేదవారికి మీరు కట్టిన ఇళ్లైనా, మీరు కట్టకుండ వదిలేసిన ఇండ్లు అయినా టెండర్లు పిలిచి వదిలేసిన ఇళ్లు అయినా బెనిఫిషరీని ఇప్పుడే ఫైనల్ చేసే కార్యక్రమానికి జీవో ఇచ్చాము. నిన్న మొన్న భద్రాచలంలోకి వెళ్లాను, మిగిలిన ప్రాంతాలలో, నా నియోజకవర్గంలో ఇచ్చాను ఇతరత్రా రాష్ట్రంలో ఉండే నియోజకవర్గంలో వారు చెప్పిన డబల్‌బెడ్‌రూమ్ పూర్తయి

ఫైనల్ చేయని వాటిని పేదవాళ్లలో బహు పేదవారిని ఫైనల్ చేసి వారు జిల్లా కలెక్టరు గారికి పంపిస్తే వారు జిల్లా కలెక్టరు గారి అప్రూవల్ తీసుకొని ఆ బహు పేదవారికి తప్పకుండా బెనిఫిషరీకి పూర్తయిన ఇళ్లను ఇవ్వడం జరుగుతుంది. వివిధ దశలలో ఉన్న ఇళ్లకు గతంలో ఏ పేమెంట్ అయితే ఇచ్చారో అది 5లక్షల్లో, ఒక రెండు లక్షల్లో ఇచ్చి ఉండి ఉంటే మిగిలిన మూడు లక్షల బెనిఫిషరీని ఇప్పుడే ఫైనల్ చేసి వారికి ఇందిరమ్మ ఇళ్లలో ఏ స్కీమ్ అయితే ఉందో అదేవిధంగా విడతల వారీగా ఆ డబ్బు ఆ బెనిఫిషరీకి ఇచ్చి వారితోనే కంప్లీట్ చేసే కార్యక్రమం చేపడుతున్నాము.

అదేవిధంగా మొదలు పెట్టని వాటికి కూడా బెనిఫిషరీ ఫైనల్ చేసి ఆ బెనిఫిషరీకే విడతల వారీగా ఈ డబ్బు ఇచ్చే కార్యక్రమం చేసి వారు స్టార్ట్ చేసిన స్కీమ్‌ను బేషజాలకు పోకుండా వందశాతం ఈ ఇందిరమ్మ ప్రభుత్వంలో ఆ ఇళ్లను కంప్లీట్ చేసే బాధ్యత మా ప్రభుత్వానిది. ఇక ఇందిరమ్మ ఇళ్ల విషయాని కొస్తే మొదట విడతగా రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇళ్లను ఇవ్వాలనే దృఢ సంకల్పంతో పోయిన బడ్జెట్‌లోనే పెట్టిన మాట వాస్తవం. ఈ స్కీం ప్రతి ఇంటికి ఐదు లక్షలు ఇచ్చే స్కీం ఎక్కడా పొరపాటు జరుగవద్దు, పారదర్శకంగా ఉండాలి, పేదవాళ్లకు అన్యాయం జరుగవద్దు ఎక్కడా రాజకీయ జోక్యం లేకుండా పేద వాళ్లలో బహు పేదవారికి ఇవ్వాలన్నది ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆ దిశలో పయనించే దాంట్లో భాగంగా కొద్దిగా లేట్ అయిన మాట వాస్తవం బెనిఫిషరీని ప్రాపర్‌గా సెలక్ట్ చేయడం కోసం ఆనాడు ఎన్నికల ముందు వారు గృహజ్యోతి అనే స్కీం చేపట్టారు. బ్రాందీ షాప్‌లకు అప్లికేషన్‌లకు 15రోజుల టైమ్ ఇచ్చారు. ఈ గృహజ్యోతి అప్లై చేయడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం రెండు రోజులు టైమ్ ఇచ్చింది. ఆనాడు ఆ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి మనకు స్పష్టంగా కనిపిస్తుంది. ఇక్కడ ఏదైతే ఒక పబ్లిక్ యాప్‌ను ప్రజా పాలనకు తయారు చేసి ప్రజాపాలనకు వచ్చిన ప్రతి అప్లికేషన్ ఇంటికి సుమారు 44 వేల మంది సుమారు 50రోజులు కష్టపడి 360 డిగ్రీస్‌లో సేకరించి లిస్ట్ ఫైనల్ చేయడం జరిగింది. ఆ లిస్ట్‌లో ఒకటి, అర మిస్టేక్ ఉంటే గ్రామ సభలలో ఆరోజు పేదవాళ్లలో మేము పేదవాళ్లం అని చెబితే వారిని కూడా లిస్ట్‌లో యాడ్ చేస్తాము.

7.40 రా. అధ్యక్షా, ఆ లిస్ట్‌లో ఎక్కడైనా ఒకటీ, అర తప్పుగా ఉంటే, గ్రామ సభల్లో ఎవరైనా ఆరోజు మేము poorest of the poorగా ఉన్నాం, మిస్ అయ్యామంటే వారిని కూడా ఈ లిస్ట్‌లో యాడ్ చేసి beneficiaries list ని ఇందిరమ్మ కమిటీలో ఫైనల్ చేసి, దానిని జిల్లా కలెక్టర్ గారు వెట్ చేసి, జిల్లా కలెక్టర్ గారు వెట్ చేసిన తరువాత, జిల్లా ఇంఛార్జ్ మంత్రి గారు అప్రూవ్ చేయడం జరుగుతుంది. ఇక్కడ ఏ రాజకీయ పార్టీకి, ఏ ప్రతిపక్షానికి ఏ రకమైన అపోహలు వద్దు. Poorest of the poorకి ఈ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లని తప్పకుండా ఇస్తుంది. మొదటి విడతగా 4,50,000 ఇస్తున్నాము. ఈ రాబోయే నాలుగు సంవత్సరాల్లో ఈ నాలుగున్నర లక్షలతో కలిపి తప్పకుండా ఈ ఇందిరమ్మ ప్రభుత్వంలో 20లక్షల ఇళ్లు కట్టాలన్నదే మా ప్రభుత్వం యొక్క ఆలోచన, ఆ దిశలోనే ఈనాడు మేము పయనిస్తున్నాము.

అంతే కాదు, గృహజ్యోతికి సంబంధించి కూడా మిత్రులు కొన్ని ప్రశ్నలు అడిగారు. వాటికి సంబంధించిన దాంట్లో కూడా ఎవరైతే అర్హులున్నారో, ఎవరైతే ఫౌండేషన్ స్టేజీ కట్టి, ఫర్దర్‌గా కట్టకుండా ఉన్నటువంటివి ఉంటే, వాళ్లు అర్హులైతే మీకు గృహజ్యోతి ఇచ్చామనో మేమేమి వాళ్లని తప్పించాలనే ప్రయత్నం చేయం. వాళ్లు నిజంగా poorest of the poor ఉంటే, వారిని కూడా ఈ ఇందిరమ్మ ఇళ్ల స్కీంలో తప్పకుండా తీసుకోవడం జరుగుతుంది. అంతేకాదు, కొందరు ఇళ్ల స్థలం లేనివారు ఉన్నారు. అర్బన్ ప్రాంతంలో పేదవారున్నారు. తప్పకుండా ప్రభుత్వ స్థలాలలో, అర్బన్ ప్రాంతాల్లో వాటికి కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు, సహచర మంత్రివర్యులం అందరం కలసి ఒక ప్రణాళికా బద్ధంగా, రూరల్ అంతా పూర్తయిన తరువాత, అర్బన్‌కు సంబంధించి కూడా రాబోయే కొద్ది రోజుల్లో దానిమీద కూడా ఒక నిర్ణయం తీసుకొని అర్బన్‌కు సంబంధించిన దానిలో కూడా ఇందిరమ్మ ఇళ్లు కట్టించాలన్నదే ఈ ప్రభుత్వం యొక్క ఆలోచన అని తమరిద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఈ ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి అనేక అపోహలు ఉన్నాయి. 400 sft. కట్టాలని అంటున్నారు. ఎక్కువ కట్టవచ్చా? తక్కువ కడితే ఇస్తారా? ఎక్కువ ఎంత కట్టాలనేది

చాలామంది శాసనసభ్యులు, చాలామంది నాయకులు వివిధ ప్లాట్‌ఫామ్స్ మీద వారి, వారి సందేహాలను వెళ్లబుచ్చుతున్నారు. చాలా క్లియర్‌గా చెప్పాం. అంటే 400 sft. అనేది మినిమమ్. 400 sft.కి, 800 sft. కట్టుకుంటానంటే, అతను poorest of the poor అవుతాడని నేను అనుకోవడం లేదు. 400 బదులు, 500 కట్టినా outer limit 600 వరకు యాక్సెప్ట్ చేయవచ్చు అనేది ఈ ప్రభుత్వం యొక్క ఆలోచన అనేది తమరి ద్వారా ఈ గౌరవ సభ్యులందరికీ తెలియజేస్తున్నాను.

ఇక ఈ పేమెంట్ సిస్టం - రాష్ట్రంలో ఏది ఇబ్బంది ఉన్నా, ఆర్థిక పరిస్థితి మీకు తెలియంది కాదు. నిజంగా గడచిన పది సంవత్సరాలని పదే పదే అధికార పార్టీ అంటుందని గౌరవ ప్రతిపక్ష మిత్రులు అంటున్నారు. జరిగింది కాబట్టి, అంటున్నాము. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఇందిరమ్మ ఇళ్లకి ఏ లోటూ రాకుండా ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పేదవాడికి ఒక గూడు కట్టేదాంట్లో ఒక్క అడుగు కూడా వెనక్కి వేయదని ఈ వేదికద్వారా తెలియజేస్తున్నాను.

ఇంకోక ముఖ్యమైన విషయం. నా స్వంత నియోజకవర్గం పాలేరు నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా చేస్తున్నాము. నా నాలుగు మండలాల్లో 252 ఇండ్లు ఇచ్చాం. అందులో ఇప్పటివరకు 200 ఇండ్ల వరకు ఫౌండేషన్లు వేసుకున్నారు. ఈ ఫౌండేషన్ వేసుకున్న తరువాత ప్రభుత్వం లక్ష రూపాయలు ఇచ్చే కార్యక్రమం మన స్కీం సిస్టమ్ అధ్యక్షా. ఎవరైనా పేదవాడు ఉంటే, ఎవరైనా బహు పేదవాడు ఉంటే, ఆడబిడ్డ పేరుతోనే మనం ఇండ్లు ఇస్తున్నాము. ఈ డ్వాక్రా మహిళా గ్రూపుల్లో వారి పొదుపుల్లో ఉన్న డబ్బు ఏదైతే ఉందో, వారితో టైఅప్ చేసి లక్ష రూపాయలు వారిద్వారా వారికి ఇప్పించే కార్యక్రమాన్ని నా నియోజకవర్గంలో మోడల్‌గా చేశాను.

గౌరవ సభ్యులందరికీ కూడా అటువంటి ఫెసిలిటీ క్రియేట్ చేసే అవకాశం ఉంది. కాబట్టి, మీ మీ నియోజకవర్గాల్లో నిజంగా, జెన్యూన్‌గా ఎవరైతే ఈ లక్ష రూపాయలు పెట్టుకొని ఫౌండేషన్ వేయలేదో వాళ్లకి ఈ పొదుపు సంఘాల్లో ఉండే డబ్బుతో సపోర్ట్ చేసే ఒక వ్యవస్థని కూడా మీరు డెవలప్ చేసుకోవాలని ఈ వేదిక ద్వారా గౌరవ సభ్యులందరికీ తెలియజేస్తున్నాను.

ఈ ఇందిరమ్మ ఇళ్లు, ఈ ప్రభుత్వం, ఇందిరమ్మ ఇళ్ల మీద ఉన్న చిత్తశుద్ధి తప్పకుండా ఎవరు ఏమనుకున్నా, ఎన్ని అవాక్కులు, చెవాక్కులు పేలినా ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే, ఇందిరమ్మ ఇళ్లు. కాబట్టి, ఇందిరమ్మ ఇళ్లు కట్టించే దాంట్లో ఈ ప్రభుత్వం పక్షపాతం లేకుండా, పార్టీలకు అతీతంగా అన్ని ప్రాంతాల్లో పేదవాళ్లకి ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే కార్యక్రమం చేస్తుందని ఈ సభ ద్వారా గౌరవ సభ్యులకి, రాష్ట్ర ప్రజలకు కూడా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఇంకొక విషయం. ఐ అండ్ పి.ఆర్.కు సంబంధించిన దాంట్లో గౌరవ సభ్యులు కొన్ని ప్రశ్నలు అడగటం జరిగింది. ప్రధానంగా, ఈ అక్రిడిషన్ కార్డుకు సంబంధించి ఇప్పటికే ఒక High level committee ని వేయడం జరిగింది. రెండు పర్యాయాలు వారు కూర్చోవడం జరిగింది. గౌరవ శ్రీనివాస్ రెడ్డిగారు దానికి ఛైర్మన్‌గా ఉన్నారు. దానిమీద నివేదిక వచ్చిన తరువాత తప్పకుండా అక్రిడిటేషన్ కార్డుకి సంబంధించిన విధివిధానాలతో ఈ ప్రభుత్వం మీడియా మిత్రులకు, అది ప్రింట్ మీడియా గానీ, ఎలక్ట్రానిక్ మీడియా గానీ, ఇంకా ఇతరత్రా మిత్రులు ఎవరైతే ఉన్నారో వాళ్లకి ఈ ప్రభుత్వం అక్రిడిటేషన్ కార్డ్సుతోపాటుగా, వాళ్ల ఆరోగ్య భద్రతకు సంబంధించి గానీ, ఇతరత్రా ఇతరత్రా ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో వారి పక్షాన ఉంటుందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

అంతేకాకుండా ఇందాక గౌరవ సభ్యులు ఒకటి, రెండు పాయింట్స్ మాట్లాడటం జరిగింది. అప్పుడు చెప్పాను, ఇప్పుడు ఫిగర్స్‌తో సహా చెబుతున్నాను. ఏదైతే గడచిన పది సంవత్సరాల్లో ఆనాడు ఆ ప్రభుత్వం ఉన్నప్పుడు ఈ రాష్ట్రంలోనే కాకుండా, బయట రాష్ట్రాలలో అది ప్రింట్ మీడియా కావచ్చు, ఎలక్ట్రానిక్ మీడియా కావచ్చు, లేకుంటే hoardings కావచ్చు. సుమారు 564.40కోట్లు ఆనాడు పది సంవత్సరాలలో ఆనాటి ప్రభుత్వం ఖర్చు పెట్టింది. ఆధారాలతో సహా ఈ ప్రభుత్వం, తప్పకుండా ఈ ఐ అండ్

పి.ఆర్.కి సంబంధించిన దాంట్లో మీరు డిబేట్ పెడతామంటే, మీరు యాక్సెప్ట్ చేస్తే ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని కూడా మళ్లీ రిపీట్ చేస్తున్నాను.

అదేవిధంగా మహారాష్ట్ర ఎన్నికల్లో, ఐ అండ్ పి.ఆర్. నుంచి ఎన్నికల సమయంలో, అదేరకంగా ఇంకొక రాష్ట్రం కూడా గౌరవ సభ్యులు కోట్ చేశారు. ఆ రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగేటప్పుడు ఐ అండ్ పి.ఆర్. నుండి మీరు పేపర్ యాడ్స్ ఇచ్చారు, ఇతరత్రా ఇతరత్రా అని చెప్పారు. ఈ ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తరువాత ఏ రాష్ట్రంలో కూడా ఒక్క రూపాయి అంటే, ఒక్క రూపాయి ఐ అండ్ పి. ఆర్. నుంచి ఈ ప్రభుత్వం ఖర్చు పెట్టలేదని మీద్వారా గౌరవ సభ్యులకి, రాష్ట్ర ప్రజలకి కూడా తెలియజేస్తున్నాను.

అంతేకాదు, ఏదైతే ఆనాడు ఆ ప్రభుత్వం ఉన్నప్పుడు, వారు పరిపాలనలో ఉన్నప్పుడు ఏదైతే ఈ ఐ అండ్ పి.ఆర్.కి సంబంధించిన టారిఫ్‌లు ఉన్నాయి. ఈ టారిఫ్‌లకు సంబంధించిన దాంట్లో కూడా ఉదాహరణకి ఒకటి, రెండు చెబుతాను. 2014లో నమస్తే తెలంగాణ పేపర్ టారిఫ్ రేటు స్క్వేర్ సెంటీమీటర్‌కి రూ. 875/-. 2014లో, పేపర్ పెట్టినప్పటి నుండీ, అంటే పేపర్ పెట్టడం, పెట్టడమే స్క్వేర్ సెంటీమీటర్‌కి రూ. 875/-. 2016లో, స్క్వేర్ సెంటీమీటర్‌కి రూ. 1150/-. 2019లో, స్క్వేర్ సెంటీమీటర్‌కి రూ. 1500/- ఈ నమస్తే తెలంగాణ పేపర్‌కి. ఈనాడు పేపర్‌కి రూ. 1,500/-. నమస్తే తెలంగాణ పేపర్ ఎక్కడా, ఈనాడు పేపర్ ఎక్కడా. ఈనాడు పేపర్‌కి రూ. 1,500/-. మీ చేతుల్లో అధికారం ఉందని దానికి విచ్చలవిడిగా రూ. 1,500/- చొప్పున ఈనాడు పేపర్‌తో కంపేర్ చేసుకొని మీరు, మీ టారిఫ్‌ని మీ చేతిలో సంతకం పెట్టుకునే హక్కు ఉందని పెట్టారంటే, ప్రజల సొమ్ముని ఏరకంగా లూటి చేస్తున్నారో, చేశారో మీరు గ్రహించవచ్చు.

7.50 రా. అదేవిధంగా, అధ్యక్షా, 2017లో తెలంగాణ టుడే పెట్టారు. 2017లో తెలంగాణ టుడే అని పేపరు పెట్టారు. ఆరోజు ఆ పేపరు పెట్టడమే పెట్టడం, వారి టారిఫ్... రూ. 1000/-లు అని పెట్టుకున్నారు.

డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి:- (మైకులేకుండా) తెలంగాణ ఉద్యమ పేపరది. తెలంగాణను తెచ్చిన పేపరది.

శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి:- 2019లో..., రెండు సంవత్సరాలు కూడా పూర్తి కాలేదు అధ్యక్షా, రూ. 2000/-లు చేసుకున్నారు. వారి టారీఫ్...రూ.2000/-లు చేసుకున్నారు... అదే.., ఆరోజు టైమ్స్ ఆఫ్ ఇండియాకు అది రూ. 1000/-లుంది. తెలంగాణ రాష్ట్రంలో ఆరోజు టైమ్స్ ఆఫ్ ఇండియాకు టారీఫ్ రేటు ఎంతంటే, అది రూ. 1000/-లుగా ఉంది. కానీ, తెలంగాణ టుడే పేపరుకి ఉన్న టారీఫ్ రేటు ఎంతంటే.. రూ. 2000/-లు.

అదేవిధంగా, టి-న్యూస్‌కి వద్దాం. టి-న్యూస్‌కి సెకనుకి రూ. 3000/-లు. ఈటీవీకి రూ. 2500/-లు. ఎన్టీవీకి రూ. 3000/-లు. అంటే, ఈటీవీకి, ఎన్టీవీ కంటే మీ టి-న్యూస్ గొప్పది.... ఆ రేంజిలో... అంటే, ఎలా ప్రజల సొమ్ముని... ఎలా ప్రజల సొమ్ముని కొల్లగొట్టొచ్చో... దీనిని చూస్తే మనకి అర్థమవుతుంది.

డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి:- (మైకులేకుండా) తెలంగాణ గొంతుకది... తెలంగాణ గొంతుక అది.

శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి:- చివరగా నేను చెప్పాలనుకుంది ఒక్కటే అధ్యక్షా. దీంట్లోకి మనం ఎందుకు పోయామంటే, లేనివాటిని ఉన్నట్టూ, ఉన్న వాటిని లేనట్టూ....అబద్ధాన్ని నిజం చేయాలని తాపత్రయపడు తున్నందుకు ఒక చిన్న మచ్చుతునకగా తమరి ముందుంచాను. ఇదొక శాంపిల్ మాత్రమే.

గడచిన కొన్ని సంవత్సరాలలో, ఐ అండ్ పి.ఆర్.. తరపున ఆనాటి ప్రభుత్వం ఏదైతే ఖర్చుపెట్టిందో, ఆ ఖర్చు పెట్టిన నిధుల్లో వారి స్వంత వ్యవస్థకి ఎన్ని వందల కోట్లు ఇచ్చుకుంది? మిగతా వ్యవస్థలకి ఎన్ని కోట్లు ఇచ్చింది? మీకు స్పష్టంగా... మీరు సమయమిస్తే, ఈ సభలో ఆ శాఖామంత్రిగా పూర్తిగా డిస్కస్ చేయడానికి సిద్ధంగా ఉన్నామని తమరిద్వారా తెలియజేసుకుంటున్నాను.

గౌరవ సభ్యులు నా శాఖకు సంబంధించిన అనేక అంశాలు అడిగారు. ల్యాండుకు సంబంధించిన సబ్జెక్ట్‌లో... వాటన్నింటికీ,

భూభారతికి సంబంధించిన దానిలో పరిష్కారం 99 శాతం దొరుకుతుందని నేను ఆశిస్తున్నాను. అదేరకంగా, మిగతా అంశాల విషయంలో కూడా, ఇందిరమ్మ ఇళ్ళ విషయంలో కూడా ఏ పేదవాడికీ అభద్రత అవసరం లేదు. భయపడాల్సిన అవసరం లేదు. ఏరకమైన పైరవీ అవసరం లేదు. ఇందిరమ్మ ప్రభుత్వం బ్రాండే, ఇందిరమ్మ ఇళ్ళు అని తమరిద్వారా తెలియజేసుకుంటున్నాను.

చివరగా, నా మంత్రిత్వశాఖకు సంబంధించిన కట్‌మోషన్లలో... కొంతమంది గౌరవ సభ్యులు అడిగారు కాబట్టి, దాన్ని డ్రాప్ కావలసిందిగా కోరుతూ, తమరి ద్వారా కూడా వారిని రిక్వెస్టు చేస్తున్నా. సెలవు తీసుకుంటున్నాను అధ్యక్షా, థ్యాంక్యూ.

శ్రీ టి. హరీష్‌రావు (సిద్ధిపేట):- అధ్యక్షా, నేను ఉపన్యాసం ఇవ్వను. మంత్రి గారిని సూటిగానే కొన్ని క్లారిఫికేషన్లను అడుగుతాను. వారు నోట్ చేసుకొని దయచేసి వాటన్నింటికీ సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

అధ్యక్షా, మొదటిది... ఆరోజు వీఆర్‌ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ గత ప్రభుత్వంలో వారందరినీ కూడా రెగ్యులరైజ్ చేసి, వారిని స్కేల్ ఎంప్లాయీస్‌గా గుర్తించాం. అయితే, అందులో 61 సంవత్సరాల వయస్సు దాటినటువంటి వారు 3797 మందున్నారు. ఈ 3797 మంది యొక్క ఏజ్ బార్ అయిపోయింది గనుక వారసత్వంగా వారి పిల్లలకు ఉద్యోగాలివ్వాలని ఆరోజే నిర్ణయం తీసుకున్నాం. దానిమీద మేమడిగాం, మంత్రిగారు సమాధానం చెప్పలేదు. ఈ 3797 మంది వీఆర్‌ఏలను ఎప్పటిలోగా ప్రభుత్వ ఉద్యోగులుగా వారిని గుర్తిస్తారు? ఎప్పటిలోగా నియామకం చేస్తారో, చెప్పాలి. ఇది నెంబర్-1.

నెంబర్-2, సాదాబైనామాల గురించి మంత్రిగారు చెప్పారు. సాదాబైనామాల అప్లికేషన్లన్నీ కూడా పెండింగులో ఉన్నాయి, వాటన్నింటినీ రెగ్యులరైజ్ చేస్తాము అని గతంలో మా మీద విమర్శ చేస్తూ చెప్పారు. ఆ సాదాబైనామాలో ఎంత మంది రైతులున్నారు? ఎప్పటిలోగా వాటన్నింటినీ కూడా క్లియర్ చేస్తారో, చెప్పాలి.

మూడవది, జీఓ నెంబర్ 59 క్రింద జిల్లాల్లో, తాలూకాల్లో కొంత మంది డబ్బులు కట్టి ఉన్నారు. అయితే వారికి పట్టాలన్నా ఇవ్వండి, లేదా, అనర్హులనుకుంటే వారి డబ్బులైనా వారికి తిరిగి వెనక్కివ్వండి. ఇస్తే, పట్టాలు ఎప్పటిలోగా ఇస్తారు? లేదా, డబ్బులు తిరిగి ఎప్పటిలోగా ఇస్తారో స్పష్టత ఇవ్వాలని కోరుతున్నాను.

ఇక నాలుగవ పాయింట్, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 16 నెలల్లో ఈ రాష్ట్రంలో ఎన్ని ఇళ్లు కట్టారు? జిల్లాల వారీగా వాటి వివరాలు చెప్పాలని కోరుతున్నాను.

పాయింట్ నెంబర్-5. 2-బిహెచ్‌కె లో 65 వేల ఆన్‌గోయింగ్ ఇళ్ళున్నాయి. వాటిని ఎప్పుడు స్టార్ట్ చేస్తారు? ఎప్పటిలోగా ఈ 65 వేల ఇళ్ళని పూర్తి చేసి వాటిని హ్యాండోవర్ చేస్తారో చెప్పాలి. ఇందులోనే ఒకటి, హైదరాబాదు నగరంలో చాలా చోట్ల డబుల్ బెడ్రూమ్ ఇళ్ళు కట్టి, వాటిలో కొన్ని హ్యాండోవర్ అయినాయి. కొంతమందిని సెలెక్ట్ చేసి సర్టిఫికేట్లు కూడా ఇచ్చారు. అక్బరుద్దీన్ ఓవైసీ గారు కూడా అడిగారు. మొన్నకూడా చాలా మంది నా దగ్గరకు వచ్చి, సార్, మాకు సర్టిఫికేట్లు కూడా ఇచ్చారు, సెలెక్షన్ అయిపోయింది గానీ ఇళ్ళు హ్యాండోవర్ చేయడం లేదు, దయచేసి తొందరగా ఇప్పించండి అని అడిగారు. అవి ఎప్పటిలోగా ఇస్తారో, మంత్రిగారు సమాధానం చెప్పాలి.

మొన్న నేను కొల్లూరు డబుల్ బెడ్రూం ఇళ్ళకు ఇఫ్తార్ విందు కోసం వెళ్ళాను. వాళ్ళు ఇళ్ళల్లో ఉంటున్నారు. కానీ, మునిసిపాలిటీ నుంచి మినిమమ్ శానిటేషన్ లేక ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోయింది. మెయింటెనెన్స్ లేక ఇబ్బంది పడుతున్నారు. దయచేసి, దాని మీద మీరు తగిన ఉత్తర్వులివ్వాలని కోరుతున్నాను.

పాయింట్ నెంబర్-7. మొన్న, ప్రతి మండలానికీ ఒక గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీసుకొని, ఆ ఊర్లో అందరికీ ఇళ్ళు అన్నారు. నిన్న, మా కలెక్టరు గారితో మాట్లాడితే లేదు లేదు అందరికీ గాదు, ఇప్పుడు కొందరికే ఇళ్ళు సార్ అన్నారు. మరి, ఆరోజు అందరికీ ఇళ్ళనీ, ఇప్పుడు కొందరికే ఇళ్ళని ఎందుకు ఆర్డర్లు ఇచ్చారు? మరి, అందరికా, లేక కొందరికా?

ఏ విధానాన్ని మీరు అవలంభిస్తున్నారో దీని మీద క్లారిటీ ఇవ్వాలని కోరుతున్నాను.

అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాములో గత పదేళ్ళలో ఐ అండ్ పి.ఆర్. కింద ఇంత ఖర్చు అయ్యిందని అన్నారు. మరి, 16 నెలల కాంగ్రెస్ పాలనతో ఎలక్ట్రానిక్, ప్రింట్ అండ్ ఔట్‌డోర్ మీడియా ద్వారా ఇప్పటి వరకు ఎన్ని రూపాయల యాడ్స్ ఇచ్చారు? ఎంత ఖర్చు అయ్యిందని అనడం లేదు, ఎన్ని యాడ్స్ ఇచ్చారు? అని అడుగుతున్నాను, ఎంత ఖర్చయ్యిందని అడగడం లేదు. మీ పేమెంట్స్ పెండింగు ఉన్నాయి. ఇప్పటి వరకు ఎలక్ట్రానిక్, ప్రింట్ అండ్ ఔట్‌డోర్ మీడియా మీద ఓవరాల్‌గా ఎంత ఖర్చు పెట్టారో సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

లాస్ట్‌లీ..., వారు నమస్తే తెలంగాణ, టి-న్యూస్‌ల మీద తమ అక్కసుని వెళ్ళబుచ్చారు. దాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపుతోందనో, మరి ఎందుకో గానీ, తన అక్కసుని ఏదైతే వెళ్ళబుచ్చారో, దానిని ఖండిస్తున్నాను. ఆనాడు ఒకే ఒక పత్రిక తెలంగాణ ఉద్యమ గొంతుకగా తెలంగాణ ప్రజలని చైతన్యం చేయడంలో... ఆ టి-న్యూస్ గానీ, నమస్తే తెలంగాణ గానీ పనిచేశాయి.

లాస్ట్ పాయింట్. ఆనాడు నో ఎల్ఆర్ఎస్, నో బీఆర్ఎస్ అన్నారు. ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేయాలన్నారు. పేద ప్రజల రక్తమాంసాలు పీల్చవద్దన్నారు. కానీ, ఈరోజు ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేయకుండా పేద ప్రజల రక్తమాంసాలను పీలుస్తూ, ముక్కుపిండి ఎల్ఆర్ఎస్ డబ్బులు వసూలు చేస్తున్నందుకు మా తీవ్ర నిరసన తెలియజేస్తూ... కూర్చుంటున్నాను.

శ్రీ ఏలేటి మహేశ్వర రెడ్డి:- థ్యాంక్యూ అధ్యక్షా. రెవిన్యూ డిపార్ట్‌మెంటులో భూ భారతి చట్టానికి గవర్నరుగారి ఆమోదం పొందిన తరువాత కూడా ఇప్పటి వరకు భూ భారతికి మార్గదర్శకాలను రాష్ట్రప్రభుత్వం ఎందుకు విడుదల చేయడం లేదు? ధరణి పోర్టల్‌లో జరిగిన అవకతవకలను నిగ్గు తేల్చేందుకు ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహిస్తామని అసెంబ్లీ సాక్షిగా మంత్రి గారు ఒప్పుకొని, ఇప్పటి వరకు మరి దాన్ని ఎందుకు అమలు చేయడం లేదు? ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించే ఏజెన్సీ ఎవరు? ఎప్పటిలోగా ఎంపిక చేస్తారు? అని నేను సూటిగా వారిని అడుగుతున్నాను.

ముఖ్యంగా, 22(ఏ) భూముల గుట్టు ఎప్పుడు బయట పెడతారు? వారే గతంలో చెప్పారు. మరి డిసెంబరులో జరిగినటువంటి సభలో వారు చెప్పిన ప్రకారం, 22(ఏ) క్రింద 2014 నుంచి 2023 వరకు దాదాపు 25 వేల ఎకరాల అసైన్డ్ భూమి అన్యాక్రాంతమయ్యిందని చెప్పారు. 25 వేల ఎకరాల అసైన్డ్ భూములు దాదాపు లక్షల విలువ చేసే భూములు అన్యాక్రాంతమైనాయి, వాటన్నింటి నిగ్గు తేలుస్తామన్నారు. అవి ఎప్పటిలోగా నిగ్గు తేలుస్తారో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

అంతేకాకుండా దాదాపు 2 లక్షల 50 వేల కోట్ల విలువ చేసే అసైన్డ్ భూములు, ఫారెస్ట్ భూములు, ఎండోమెంట్ భూములు, ఇతరత్రా భూములన్నీ కూడా అన్యాక్రాంతమైనాయి, వాటన్నింటి నిగ్గు తేలుస్తాం, లక్షల కోట్ల విలువ చేసేటువంటి భూములన్నీ అన్నారు. మరి ఎప్పటిలోగా నిగ్గు తేలుస్తారు? మరి కేవలం, మాటలకే పరిమితం అవుతున్నారా? వాస్తవంగా దాని మీద ఏమైనా చర్యలు తీసుకోబోతున్నారా? అని వారిని సూటిగా అడుగుతున్నాను.

8.00 రా. ధరణీ ముసుగులో జరిగిన భూ అక్రమాలన్నీ బయటపెడ్తామని, దాని వెనుక ఎంత పెద్దమనుషులున్నా వదిలే సమస్యే లేదని చెప్పారు. మరి దాని తరువాత ఇప్పటివరకూ దాని మీద ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక ఏమైనా మీ మధ్య రహస్యంగా సెటిల్‌మెంట్స్ అవుతా ఉన్నాయా? లేకుంటే ఇప్పటివరకు ఒక సంవత్సరం, నాలుగు నెలలు గడచినా, దాని మీద చర్యలెందుకు తీసుకోవడం లేదని గౌరవ మంత్రిగారిని మీ ద్వారా అడుగుతా ఉన్నాను. అంతేకాకుండా తెలంగాణలో ఉన్నటువంటి ఎనిమీ ప్రాపర్టీస్ వివరాలు... ఎనిమి ప్రాపర్టీస్ విషయంలో కూడా వేల కోట్ల విలువైన భూములని సమీక్ష చేసి క్షేత్రస్థాయిలో సర్వే చేసి వివరాలివ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం అడిగినప్పటికీ, దాని మీదింకా చర్యలు

తీసుకోకపోడానికి కారణాలేంది? వేల కోట్ల రూపాయలు విలువైనటువంటి భూములు నిజంగానే అన్యాక్రాంతం అయినాయా? మీ ఆదీనంలోనే ఇంకా అవి ఉన్నాయా? దాని మీద మీరెందుకు రిపోర్ట్ ఇవ్వడం లేదు, వైట్ పేపర్ ఇవ్వడం లేదు అని మేము అడుగుతా ఉన్నాం? అంతేకాదు, retired MROs మొన్న ఒక స్టేట్‌మెంట్ ఇస్తూ దాదాపు రూ.60 వేల కోట్ల విలువైన భూములు అన్యాక్రాంతమైనట్లు, దానిపై దర్యాప్తు జరపాలని చెప్పి రిటైర్డ్ రెవెన్యూ ఆఫీసర్లు ఫిర్యాదు చేసినా కూడా ఇప్పటివరకూ దాని మీద ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరంగా ఉంది. ఎందుకంటే, అవన్నీ విలువైన భూములుగా వారు చెబుతా ఉన్నారు. అంతేకాకుండా, మొన్ననే ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిగారు కూడా అనేకమైన ఆరోపణలు చేశారు. వాటి మీద కూడా ఎందుకు ప్రభుత్వం ఎన్క్వైరీకి వేయడం లేదు? నానక్‌రామ్‌గూడ కానివ్వండి.. సర్వే నెం.27లో 27 ఎకరాలలో కొన్ని వేల కోట్ల రూపాయలు విలువ చేసే భూమి ఉందని చెప్పి అనిరుథ్ రెడ్డిగారు చెప్పిన అంశం కానీ, కొండకల్‌లో ఉన్నటువంటి అనేక భూముల అంశంలో కూడా అనిరుథ్ రెడ్డిగారు చెప్పినప్పటికీ కూడా ఇప్పటివరకు దాని మీద ఎందుకు ఎన్క్వైరీ చేయడం లేదు? దాని మీద ఎప్పటి లోపల మీరు నిర్ణయం తీసుకుంటారో చెప్పాల్సిందిగా నేను గౌరవ మంత్రిగారిని కోరుతా ఉన్నాను.

గృహ నిర్మాణ శాఖలో కూడా 3500 ఇళ్ళు ఇస్తామని చెప్పి లాస్ట్ బడ్జెట్‌లో కూడా పెట్టి ఈ సంవత్సరం కూడా అదే సంఖ్య చెబుతా ఉన్నారు. అవి క్యారీ ఫార్వార్డ్ చేసి 7000 ఇండ్లు ఇస్తారా? 3000 ఇండ్లు అదే వచ్చే బడ్జెట్‌కు క్యారీ ఫార్వార్డ్ చేస్తారా? ఇప్పటికి కూడా దీని మీద పూర్తి వివరణ ఇవ్వలేనటువంటి పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. దయచేసి దాని మీద ఒక స్పష్టత ఇవ్వాల్సిందిగా కోరుతున్నాం. ఎందుకంటే, గతంలో డబుల్ బెడ్ రూం ఇళ్ళ విషయంలో గత ప్రభుత్వం ఏ రకంగానైతే పేదవారిని ఊరించిందో అదే మాదిరిగా ఊరిస్తా ఉన్నారా? నిజంగా కూడా 7000 ఇండ్లు ప్రతి నియోజకవర్గానికి ఇస్తారా? క్లారిటీ ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను. ధన్యవాదాలు.

శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా! నాకొక్కటే నిముషం చాలు. మీ ద్వారా గౌరవ రెవెన్యూ శాఖామంత్రిగారికి ఒక సూచన.. regularization of ULC lands.. ఇదేందంటే, చాలా మంది చాలా నియోజకవర్గాలలో ఎన్నో ఏండ్ల తరబడి దాదాపు 20 ఏండ్లు, 30 ఏండ్ల నుంచి నివాసం ఉంటున్నారు. ప్రత్యేకంగా మా మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో చాలా ULC lands ఉన్నాయి. అదే విధంగా, భూదాన్ ల్యాండ్స్ కూడా ఎన్నో రెగ్యులరైజేషన్ చేయాల్సిన అవసరముంది. ప్రత్యేకంగా మా దగ్గర 278 సర్వే నెంబరులో 22 కాలనీలు, చాలా మంది గత 20,30 సంవత్సరాల నుంచి అక్కడున్నారు. దీనిపైన గత ప్రభుత్వంలో జీ.ఓ.నెం.188 ద్వారా అవి చేశారు కాబట్టి, ఇది కూడా చేయాల్సిందిగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

రాజీవ్ గృహ కల్ప.. మా దగ్గర రాజీవ్ గాంధీగారి పేరు మీద 1800 ఫ్లాట్స్ కౌకూరులో కట్టడం జరిగింది. వీటికి కనీస సదుపాయాలు లేవు. అక్కడ నీళ్ళు గానీ, రోడ్లు గానీ ఎన్నో ఏండ్ల నుంచి వాళ్ళు ఇబ్బందిపడుతున్నారు.

వాంబే ఇండ్లు.. ఇవాళ కూలిపోయే పరిస్థితికి అవి వచ్చినాయి. దయచేసి రెవెన్యూ మంత్రిగారు దీనిపైన దృష్టి పెట్టాలని కోరుకుంటున్నాను. అదే విధంగా, అల్వాల్ ఏరియాలో అల్వాల్ సర్కిల్ పెద్దది, అందులో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లేదు, దయచేసి దాని మీద కూడా దృష్టిపెట్టాలని కోరుతున్నాను. మా మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో.. మొన్న జీరో ఆవర్‌లో కూడా నేను ప్రశ్నించాను, ఎన్నో భూములు కబ్జాకు గురవుతున్నాయి. దానిపైన దృష్టిపెట్టాలని కోరుతున్నాను.

డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి:- అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు.. ఒకటే నిముషం. మంత్రిగారిని కోరేదేంటంటే, గ్రామాలల్లో జర్నలిస్టులు, రిపోర్టర్లు.. మీ అందరికీ తెలుసు ఎంత పేదవాళ్ళో, వారందరూ నా దగ్గరకు రావడం జరిగింది. వారికి ప్లాట్లు ఉన్నాయి కానీ, ఇండ్లు కట్టుకోవాలని కోరుతూ నా దగ్గరకు రావడం జరిగింది. జర్నలిస్టులలో కూడా అతి పేద జర్నలిస్టులు ఉన్నారు, వాళ్ళలో

చాలా మందికి జీతాలు కూడా సరిగా లేవు. ఇళ్ళు కట్టుకునే వాళ్ళను కన్సిడర్ చేసి వాళ్ళకు ప్లాట్లు అందివ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను.

బ్రాహ్మణ సంఘ పెద్దలందరూ నా దగ్గరకు రావడం జరిగింది. మా నియోజకవర్గానికిసంబంధించి, ప్లాట్లు ఉండి ఇళ్ళు కట్టుకోవాలనుకునే వారు 25 మంది ఉన్నారు. చాలామంది పేద పూజార్లున్నారు, వాళ్ళను కన్సిడర్ చేయాలని కోరుకుంటున్నాను. ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు.

శ్రీ గండ్ర సత్యనారాయణరావు:- భూపాలపల్లిలో 186 సర్వే నెంబరు గతంలో 11 ఎకరాలు ప్రభుత్వం కొనుగోలు చేసి 120 మందికి house sites ఇచ్చారు. అదే భూమిని అదే పట్టేదారుతోని గత పాలకులు ఏదైతే రిజిస్ట్రేషన్ చేసుకొని పక్క నెంబరు దగ్గరకుపోయి ఒత్తిడీ తెచ్చి నాలా కనెక్షన్ తీసుకోవడం జరిగింది. ఆ నాలా కనెక్షన్‌ను కలెక్టర్‌గారు క్యాన్సల్ చేయమని, నవీన్ మిట్టల్ గారికి, రెవెన్యూకు రాయడం జరిగింది. అది క్యాన్సెల్ చేసి దానిమీద 27 మంది బాధితులున్నారు. వారికి పర్మిషన్లు ఇప్పించి, హక్కు కల్పించాలని కోరుతూ, 440 నుంచి 444 వరకు 1600 ఎకరాల భూమి ఉంది. వై.యస్.రాజశేఖర్ రెడ్డిగారి ప్రభుత్వంలో పట్టాలిచ్చారు. కేసీఆర్‌గారి ప్రభుత్వంలో కూడా లావోనీ పట్టా పాస్ బుక్స్ ఇచ్చారు. గత పాలకులు మాజీ ఎమ్మెల్యేగారు చేరిన తరువాత 2019, 2020లో ఆ పట్టాలు క్యాన్సెల్ చేయడం వల్ల 1600 ఎకరాలకు రైతు భరోసా గానీ, రైతు బీమా గానీ బ్యాంకు ఋణం కూడా రావడం లేదు. దానిని యథావిధిగా కొనసాగించవలసిందిగా మీ ద్వారా రెవెన్యూ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా, ఈరోజు చేన్‌పాకాలో గతంలో డబుల్ బెడ్ రూం ఇచ్చారు. ఆ బెడ్ రూముల దగ్గర లక్ష, లక్ష రూపాయలు తీసుకున్నారు కానీ, ఆ ఇండ్ల నిర్మాణం చేపట్టడం లేదు. తీసుకున్న వారి మీద చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను. భూపాలపల్లిలో కూడా సింగరేణీ కార్మికులకు రెండు లక్షలు, లక్ష రూపాయలు తీసుకొని డబుల్ బెడ్ రూములు ఇచ్చారు. ఆ ఇండ్లకు లాకులు వేశారు. కనుక వాళ్ళ మీద చర్య తీసుకుంటూ, ఇండ్లస్థలాలు ఇండ్లు లేని నిరుపేదలకు కేటాయించవలసిందిగా మీ ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాం.

శ్రీ గంగుల కమలాకర్:- సంబంధిత మంత్రిగారిక్కడే ఉన్నారు కాబట్టి, రిప్లైలో చెప్పాల్సిందిగా కోరుతున్నాం.

కరీంనగర్‌లో ఈ పత్రికా సోదరులందరికీ కూడా 160 మందికి గత ప్రభుత్వం భూ సర్వే చేసి ఎమ్మార్వో రిపోర్టు ఇచ్చి కలెక్టరుగారు పట్టాలిచ్చిన తరువాత వారి యొక్క అందరూ ఆ పట్టాలలో నివసించే సమయంలో కొత్త ప్రభుత్వం రావడం, ఆ ప్రొసీడింగ్స్ వారి చేతిలో ఉన్నా కూడా ఇప్పటికీ మళ్లీ CCLA నుంచి క్లారిఫికేషన్ రావాలని చెప్పి పెండింగ్ పెడుతున్నారు. దయచేసి మంత్రిగారు 150 మంది పట్టాలు చేతిలో పెట్టుకున్నారు, వారి ప్లాట్లు కూడా క్లియర్‌గా ఉన్నాయి. CCLA నుంచి వెంటనే డైరెక్షన్ ఇచ్చి, వాళ్ళ ఇండ్ల పట్టాలకు వాళ్ళు పొసెషన్‌కు పోయే విధంగా మంత్రిగారు ఆర్డర్ ఇవ్వాలని కోరుతున్నాం అధ్యక్షా.

శ్రీ కూనంనేని సాంబశివ రావు:- 58,59 నెంబర్లకు సంబంధించి 58 జి.ఓ.కు సంబంధించి చాలా చోట్ల పేద వాళ్ళు స్థలాలు ఆపుకొని గుడిసెలు వేసుకుని ఉన్నారు. వాళ్ళని క్రమబద్ధికరించవలసిందిగా మరొకసారి వారిని కోరుతా ఉన్నాను. వీలుంటే సమాధానం చెప్పాలని కోరుతున్నాను. అలాగే, కౌలుదారులకు కార్డులు ఇవ్వడానికి కూడా ఆలోచన చేస్తున్నారా అని ప్రశ్నిస్తున్నాను. అదే విధంగా ఈ సర్వేయర్ పోస్టులు ఇందాక కొంత చెప్పారు. దానిలో మళ్ళీ వేరే వాళ్ళకు కూడా అవకాశం ఉన్నట్లుగా చెబుతున్నారు. ఆ డిపార్ట్‌మెంటు చదివిన వారున్నారు. సర్వేయర్ పోస్టులు ఎవరికి? వారికే కదా?

(వారికే అంటూ గౌరవ రెవెన్యూ శాఖామాత్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్‌గారు స్పష్టతనిచ్చారు.)

థ్యాంక్యూ.. Statistics related ASO, MPSO వీళ్ళు కూడా Statistics, Economics చదివిన పిల్లలున్నారు.

వాళ్ళకి ఈ అవకాశం ఇస్తూ, ఏదైనా ఇంకా VROs అంటున్నారు, అది వీరు భయపడుతున్నారు. ఈ చదువుకున్న వారికే ఇస్తే బాగుంటుందనేది మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

తెలంగాణ ఉద్యమకార్లకు అప్పుడు ఇండ్లు ఇస్తామన్నారు. అది కూడా అవకాశం ఉంటే ఇవ్వాలని కోరుతున్నాను. భూదాన భూములకు సంబంధించి అన్యాక్రాంతం కాకుండా అబ్దుల్లాపూర్‌మెట్ వంటి చోట్ల పేదలు గుడిసెలు వేసుకుని ఉన్నారు. అలాగే, చేవెళ్లలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమి నాలుగేండ్ల క్రితమే 4,5 ఏండ్లైంది టీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడే, అదే విధంగా, హన్మకొండ, వరంగల్ వంటి ప్రాంతాలకు సంబంధించి మీకు మళ్ళీ ఒక representation ఇస్తాం, దానికి ఇవ్వాల్సిన ఇండ్లు మంజూరు చేయాలని కోరుతున్నాను.

8.10 రా. అలాగే ఆలేరు మండలం కొల్లూరు అనే గ్రామంలో 432,455 సర్వే నెంబర్లకి సంబంధించి వారికి కూడా పట్టాలు ఇవ్వాలని కోరుతున్నాను. ఆలేరు మండలం కొలనుపాకలో కూడా అదేవిధంగా ఉంది. ఇవన్నీ నేను మీకు విడిగా ఇస్తాను. ఇప్పటికిప్పుడు మీరు సమాధానం చెప్పాలని కాదు. ఈ అంశాలు మీకు విడిగా ఇస్తాను.

కొత్తగా ఏర్పాటైన మండలాలకు స్టాఫ్‌ని ఇచ్చారు. భవనాలు లేవు. అందులో భాగంగా మా కొత్తగూడెం లోని చుంచుపల్లి, సుజాత్‌నగర్, లక్ష్మీదేవి పల్లి లాంటివి కూడా ఉన్నాయి. ఆ భవనాలకి సంబంధించి మీకు ఆల్రెడీ లెటరు ఇచ్చాను. దానిపైన కూడా మీరు శ్రద్ధ పెట్టాలని కోరుతున్నాను.

60 సంవత్సరాలు నిండిన వి.ఆర్.ఏల గురించి అందరూ చెప్తున్నారు. దాదాపు 3674 మంది. వాళ్లు పేదవాళ్ళు. వాళ్లందరూ కూడా క్రింది స్థాయి బ్రతుకు బ్రతికేవాళ్ళు. వాళ్లందరికీ న్యాయం చేయాలి. తహశీల్దారులు, నాయబ్ తహశీల్దారుల బదిలీల అంశాన్ని కూడా మళ్ళొక్కసారి మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

చివరిగా జర్నలిస్టులకు సంబంధించి మా కొత్తగూడెంలో ఆల్రెడీ పది ఎకరాలు గవర్నమెంటు ఎలాట్ చేసింది. ఖమ్మంలో కూడా గత ప్రభుత్వం ఉన్నప్పుడు ఇవ్వడం జరిగింది. దానికి సంబంధించి మీరు కొంచెం క్లారిటీ ఇచ్చి ఆ జర్నలిస్టులకు అవకాశం ఇస్తే బాగుంటుంది. అందరూ ధర్నాలు చేస్తున్నారు. వారికి న్యాయం చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్:- ధన్యవాదాలు అధ్యక్షా. మా రామగుండం కార్పోరేషన్‌లో 1 లక్షా 80 వేల మంది జనాభా ఉంటుంది. అక్కడ ఒక సపరేట్ ఆర్.డి.ఒ, ఎం.ఆర్.ఒ ఆఫీసు కావాలని మంత్రిగారిని అడిగాము. దానిపైన ఆలోచించాలని కోరుతున్నాము. అదేవిధంగా అంతర్గం గాంధీచౌక్‌లకు సంబంధించిన.. ఇందిరాగాంధీగారు ఉన్నప్పుడు వారికి అక్కడ భూమి ఇచ్చారు. ఇప్పటివరకు అవి రెగ్యులరైజ్ కాలేదు. అక్కడ ఇండస్ట్రీస్‌తోని సమస్య ఉన్నది. రాజశేఖర్ రెడ్డి గారు ఉన్నప్పుడు మాట ఇచ్చారు. ఇప్పటివరకు కూడా కాలేదు. అది అధికారుల దగ్గర పెండింగు ఉంది. అది త్వరితగతిన పరిష్కరించాలని కోరుతున్నాను. ధన్యవాదాలు.

శ్రీ ధన్‌పాల్ సూర్యనారాయణ :- ధన్యవాదాలు అధ్యక్షా..నిజామాబాద్ అర్బన్‌లో గత రెండున్నర సంవత్సరాల క్రితం సుమారు 400 డబల్ బెడ్రూం ఇళ్ళు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వకుండా.. ఆ ఇళ్ళు డ్యామేజీ అయ్యి అక్కడ ఇల్లీగల్ పనులు జరుగుతావున్నాయి. 400 ఇళ్ళు, అవి నామ్స్ ప్రకారం లేవు. మంత్రిగారు అక్కడకు వచ్చినపుడు ఈ విషయాన్ని ఆయన దృష్టికి తీసుకురావడం జరిగింది. దానికి రూ.1.25 కోట్లు మంజూరు చేశారు. కానీ ఇప్పటివరకు పనులు ప్రారంభించలేదు. మిగతా 295 ఇళ్ళు 80 శాతం పూర్తి అయ్యాయి. వాటికి ఒక మూడు కోట్ల రూపాయలు మంజూరు చేస్తే లబ్ధిదారులకు సుమారు 675 ఇళ్ళు ఇచ్చే అవకాశం ఉంటుంది. అప్పటి ప్రభుత్వం నామ్స్ ప్రకారం కాకుండా ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీలకు ఏవిధంగా ఇవ్వాలో ఆ మొదటి 400 ఇళ్ళు నామ్స్ ప్రకారం ఇవ్వలేదు. రూ. 1.25 కోట్లతో పాటూ ఇంకొక మూడు కోట్ల రూపాయలు మంజూరు చేస్తే 675 ఇళ్ళు లబ్ధిదారులకు ఇచ్చే అవకాశం ఉంటుంది అధ్యక్షా.

అదేవిధంగా ఎన్నికల సమయంలో బదిలీ చేసిన ఎం.ఆర్.ఓ, డెప్యూటి ఎం.ఆర్.ఓలకు ఎన్నికల కన్నా ముందు ఇతర జిల్లాలకు బదిలీ చేయడం జరిగింది. తిరిగి మళ్ళీ వారి జిల్లాలకే బదిలీ చేసే ప్రక్రియ ఇంతకు ముందు జరిగేది. ఇప్పుడు 15 నెలలు అయింది. వారిని మళ్ళీ వారి వారి జిల్లాలకు బదిలీ చేస్తారని అడుగుతున్నాను అధ్యక్షా.

శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు హరీష్‌రావు గారు, మహేశ్వర రెడ్డి గారు, రాజేశ్వర్ రెడ్డిగారు, సత్తెన్న గారు, గంగుల కమలాకర్ గారు, సాంబశివరావు గారు, రాజ్‌ఠాకూర్ గారు అదేవిధంగా నిజామాబాద్ ఎం.ఎల్.ఏ గారు సుమారు 50 నుంచి 55 ప్రశ్నలు అడగడం జరిగింది.

హరీష్‌రావు గారు అడిగిన వాటిలో కొన్నిటికి తప్పకుండా నేను వరసగా చెప్పుకుంటూ వస్తాను. 61 సంవత్సరాలకి సంబంధించి వి.ఆర్.ఏ వ్యవస్థలో వారి మీద మీ ఆలోచన ఏంటి అన్నారు. తప్పకుండా ఈ ప్రభుత్వం ఉద్యోగస్తుల విషయంలో కూడా అన్నివేళలా పాజిటివ్‌గానే స్పందిస్తుంది. ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని ఏర్పాటు చేసే కార్యక్రమం పూర్తి అయిన తరువాత తప్పకుండా వారి గురించి కూడా ఈ ప్రభుత్వం ఆలోచిస్తదని ఆ ప్రశ్న అడిగిన సభ్యులందరికీ తమరిద్వారా తెలియజేస్తున్నాను.

అదేరకంగా సాదాబైనామీల గురించి గౌరవ హరీష్‌రావు గారు అడగడం జరిగింది. ఆనాడు 2020 చట్టం తీసుకొచ్చిన నాడు ఆనాటి ప్రభుత్వం చట్టం రావడానికి ముందు రెండు రోజులు, చట్టం వచ్చిన తరువాత రెండురోజులు సాదాబైనామీలకు సంబంధించి అప్లికేషన్లు సుమారు తొమ్మిదిన్నర లక్షల అప్లికేషన్లను రిసీవ్ చేసుకున్నారు అధ్యక్షా. కానీ ఈ సాదాబైనామాలకు సంబంధించిన అంశాన్ని చట్టంలో చేర్చడం అనేది వారు ఉద్దేశపూర్వకంగానా లేదా మిస్ అయిందేమో నాకు తెలియదు. న్యాయపరంగా ఈ సాదాబైనామాలకు సంబంధించి వాళ్ళు కోర్టును అప్రోచ్ అయినపుడు, నాకు తెలిసినంత వరకు ఆనరబుల్ కోర్టు ఇచ్చిన డైరెక్షన్ల ప్రకారం అసలు చట్టంలోనే మీరు ఆ అంశాన్ని పొందుపరచనప్పుడు ఈ సాదాబైనామాల సమస్యని ఎలా పరిష్కరిస్తారని కోర్టు ఒక ప్రశ్న వేసినపుడు ఆనాటి ప్రభుత్వం ఈ సాదాబైనామాలని అర్ధరాత్రి వీలైనంత వరకు రిజెక్టు చేసే కార్యక్రమాన్ని చేసిన మాట నిజం. ఏదైతే ఈ చట్టంలో సాదాబైనామాల అంశాన్ని చేర్చాము. ఆనాడు ఆన్‌లైన్లో అప్లై చేసిన అప్లికేషన్లు ఏవైతే ఉన్నాయో రిజక్టు కాకుండా ఉన్నవి అన్నీ కూడా రెవెన్యూ అధికారులు వారి వారి పరిధిలో జన్యూన్ ఉంటే వాటిని పరిశీలించి తప్పకుండా వాటిని క్లియరు చేస్తాము అధ్యక్షా. వారు ఆనాడు ఏవైతే రిజెక్టు చేశారో, వాటిని ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేశాము. రెవెన్యూ వ్యవస్థలో ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేశాము. ప్రతి జిల్లాలో ఒక ట్రిబ్యునల్‌ని ఏర్పాటు చేశాము. ఆ ట్రిబ్యునల్‌లో వారు అప్రోచ్ అవడానికి కూడా ఎక్స్‌క్లూజివ్‌లీ సాదాబైనామాలకు సంబంధించిన దాంట్లో యాక్సెస్ ఇవ్వడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మీద్వారా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా జి.ఓ.నెం.58, జి.ఓ.నెం.59 గురించి గౌరవ సభ్యులు కొంతమంది అడిగారు. హరీష్‌రావుగారు కూడా అడిగారు. నిజంగా 58 జి.ఓకి సంబంధించిన దాంట్లో బిలో 100 యార్డ్స్ ఉండి వాళ్ళు పేదవాళ్ళు, బహు పేదవాళ్ళు ఉంటే రెగ్యులరైజ్ చేయమని ఉంది. ఆ జి.ఓలోని సారాంశం అది. 59 జి.ఓకి సంబంధించి బోర్డర్లో ప్రభుత్వ స్థలాలు కనుక మీరు ఆక్రమించి ఉంటే వాటిని రెగ్యులరైజ్ చేయడానికి కార్డు వాల్యూతో ఉండాలనేది ఆ జి.ఓలోని సారాంశం అధ్యక్షా. ఈ జి.ఓ.నెం.59ని అడ్డం పెట్టుకుని ఆనాటి ప్రభుత్వం శేరిలింగంపల్లి, పుప్పాలగూడ లాంటి ప్రాంతాలలో ఎకరం 75 నుంచి 100 కోట్లు విలువ చేసే ప్రాంతంలో సుమారు 19 ఎకరాలను.. ఈ 59 జి.ఓని అడ్డం పెట్టుకుని ఆనాటి ప్రభుత్వం అటువంటి భూములన్నిటినీ కూడా ధారాదత్తం చేయాలని చూస్తే, మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వాటన్నిటినీ హోల్డ్ చేసిన మాట వాస్తవం అధ్యక్షా.

దీని గురించి తమరికి వివరంగా ఒక విషయం చెప్పాలి అధ్యక్షా. ఒకే దగ్గర ఒక ఐదెకరాల భూమి ఉంటుంది. ఈ ఐదెకరాల భూమిని 999 గజాలు, 998 గజాలు చొప్పున ముక్కలు ముక్కలుగా చేసి ఇది ఫలానా వాళ్ళ పేరుతో ఉంది, ఇది ఫలానా వాళ్ళ పేరుతో ఉందని ఒక బోగస్ ఇంటి నెంబరు

పెట్టుకుని ఆ ఇంటినెంబరుని బేస్ చేసుకుని ఇది వారి పొజిషన్‌లో ఉంది కాబట్టి మనం ఇవ్వాలని దాన్ని అడ్డం పెట్టుకుని అవన్నీ అలోకేషన్లు చేస్తే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కానీ, నేను కానీ అధికారులమంతా దాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ఏవైతే మా దృష్టికి వచ్చాయో వాటన్నిటినీ అడ్డుకున్న మాట నిజం. జి.ఓ.నెం.58లో కూడా అటువంటి అన్యాక్రాంతానికి గురయ్యే భూములను ఆపిన మాట నిజం. వాటిని పూర్తిగా పరిశీలిస్తాము. నిజం ఉంటే, న్యాయం ఉంటే తప్పకుండా జన్యూన్ ఉన్న కేసుల్లో కేస్ బై కేస్ జన్యూన్ ఉన్న కేసుల్లో తప్పకుండా వాటిని క్లియరు చేయడం జరుగుతుంది.

8.20 రా. రెండు పడకల ఇళ్ళ గురించి కొన్ని అంశాలు అడిగారు. ఇందులో కొన్ని చోట్ల మౌలిక వసతులు లేవని గౌరవ సభ్యులు చెప్పారు. ఇక్కడ మా అధికారులు కూడా ఉన్నారు. ఇప్పటికే కొన్ని రెక్టిఫై చేశాము. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సుమారు రూ.286 కోట్లతో రాష్ట్రంలో ఆనాటి ప్రభుత్వం మొదలు పెట్టిన రెండు పడకల ఇళ్ళు.. వాటి మౌలికవసతులకు గురించి ఇందాక నిజామాబాద్ ఎం.ఎల్.ఏ గారు మాట్లాడారు మా దగ్గర కూడా రెండు పడకల ఇళ్ళ గురించి ఒక కోటిన్నర రిలీజ్ చేశారని చెప్పారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా రెండు పడకల ఇళ్ళు కట్టి మౌలిక వసతులు కట్టకుండా వదిలేస్తే వాటి కోసం more than Rs.280 Crore ఈ ప్రభుత్వం మంజూరు చేయడమే కాకుండా చాలా చోట్ల పనులు కూడా గ్రౌండ్ అయ్యాయి అధ్యక్షా. తప్పకుండా మౌలికవసతులన్నిటినీ కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇందిరమ్మ ఇళ్ళు ఎన్ని కట్టారు అని ప్రశ్నించారు. మేము కట్టామని ఎప్పుడూ కూడా స్పష్టంగా చెప్పట్లేదు. మీలాగా ఆతృత పడి, మీలాగా తొందరపడి ఏదో చేయాలనే ఆతృత కంటే కట్టిన ఇళ్ళు పేద, బహు పేద వాళ్ళకి ఇవ్వాలనే కడుతున్నాము. మా చిత్తశుద్ధిని శంకించడానికి ముందు గడిచిన పది సంవత్సరాలలో మీరు కట్టిన ఇళ్ళెంటో చెప్పండి? అది చెప్పమంటే మీరు చేతులు ఎత్తేస్తారు తప్ప.. కొద్దిగా ఓపిక పడితే మీ నియోజకవర్గంలో కూడా కడతాము హరీష్‌రావు గారూ. తప్పకుండా కట్టించి చూపిస్తాము. ఇందులో ఎక్కడా అనుమానం లేదు. నేను ప్రతిపక్షంలో ఉన్నాను, మా దగ్గర కట్టరేమో అని అనుకోవద్దని హరీష్‌రావు గారికి మీద్వారా తెలియజేస్తున్నాను అధ్యక్షా.

I & PR – గడిచిన ఈ పదహారు నెలలలో ఎంత యాడ్స్ ఇచ్చారని అడిగారు. సుమారు నాకు తెలిసిన అందుబాటులో ఉన్న లెక్కల వరకు దాదాపు 200 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగింది అధ్యక్షా. ఇచ్చాము..

(గౌరవ హరీష్‌రావు గారు మైకు లేకుండా తన స్థానంలో కూర్చుని సార్ పదేళ్ళలో మేము 500 కోట్ల రూపాయలు, ఏడాదిలో మీరు 200 కోట్ల రూపాయలు. అడ్డగోలుగా ఎవరు ఖర్చు పెట్టారో తెలుస్తుంది అని అన్నారు)

నేను చెప్తాను. మళ్ళీ దాని చరిత్రలోకి పోతాను. అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా అనుభవజ్ఞులు. వారికి చాలా అనుభవం ఉంది. ఇందాక నేను చెప్పింది.. మళ్ళీ సభను తప్పుద్రోవ పట్టిస్తున్నారు. ఇందాక నేను చెప్పింది తెలంగాణలో ఇచ్చిన అడ్వర్టేజ్‌మెంట్ యాడ్స్ కాదు అధ్యక్షా. తెలంగాణ రాష్ట్రం కాకుండా దేశంలో మిగతా రాష్ట్రాలలో ఇచ్చిన అడ్వర్టేజ్‌మెంట్స్ 580 కోట్ల రూపాయలు. తెలంగాణ రాష్ట్రంలో ఇచ్చింది పెద్దమొత్తంలో ఉంది. దాని బాగోతం తీస్తాను. రూ.580 కోట్లు అనేది తెలంగాణ రాష్ట్రంలోని అంకె కాదు. తెలంగాణ రాష్ట్రమే కాకుండ దేశంలో ఈ పార్టీ నుంచి ఆ పార్టీకి మార్చాము, ఇదిగో మా అద్భుతమైన పరిపాలన అని తెలంగాణ రాష్ట్రాన్ని ఏడికో తీసుకుపోతాము, ఢిల్లీకి తీసుకిపోతాము, దేశాన్ని కూడా తీసుకుపోతామని బొమ్మలు చూపించి ఢిల్లీ లాంటి ప్రాంతంలో కూడా పెద్ద పెద్ద హోర్డింగ్స్ పెట్టి తెలంగాణ పేద ప్రజల కష్టార్జితమైన సొమ్ముని దేశ వ్యాప్తంగా రూ.580 కోట్లు ఎడ్వరైజ్‌మెంట్స్ కోసం ఖర్చు పెట్టారు. దాన్ని తెలంగాణ రాష్ట్రం అని చెప్తున్నారు గౌరవ హరీష్‌రావుగారని తమరిద్వారా సభకి తెలియజేస్తున్నాను అధ్యక్షా.

అదేరకంగా మహేశ్వరరెడ్డిగారు కూడా ఏదైతే అన్యాక్రాంతమైనవి కానీ, ఇతరత్రా, ఇతరత్రా ఏవైతే సభ్యులు కొంతమంది మా సభ్యులు కూడా అడిగిన దాన్ని.. తప్పకుండా ఇప్పటికే హైడ్రా ఎంటరైంది అధ్యక్షా. తప్పు ఎవరు చేసినా,

ఎవరున్నా అది మా సభ్యులా? వారా? వీరా? అన్నది కాదు. పేదవానికి సంబంధించిన ప్రాపర్టీ, పేదవానికి సంబంధించిన ఏ ఆస్తులు ఉన్నా ఈ ప్రభుత్వం చిత్తశుద్ధిగా ఎంతటి వాడు ఉన్నా ఉపేక్షించదని తమరిద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు మర్రి రాజశేఖర రెడ్డి గారు కూడా రెగ్యులరైజేషన్‌కి సంబంధించింది మల్కాజ్‌గిరి నియోజకవర్గంలోని మిగతా భూములకు సంబంధించిన విషయాలు అడిగారు. తప్పకుండా దానిని కూడా పరిశీలిస్తామని తమరిద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాము. అదేవిధంగా నాగర్‌కర్నూల్‌కి సంబంధించిన డాక్టరు గారు కూడా అడగడం జరిగింది. అది సుప్రీంకోర్టులో అగైనెస్టుగా వచ్చింది కాబట్టి నిర్ణయం తీసుకోవడానికి కొంత సమయం పడుతుందని గౌరవ సభ్యులకు మీద్వారా తెలియజేస్తున్నాను అధ్యక్షా.

అదేవిధంగా గోపాల్‌పల్లి ఎం.ఎల్.ఏ గారు అడిగిన దానికి 440,444,160 సర్వే నెంబర్లలో అస్సైన్డ్ భూములు ఉన్నాయి అంటున్నారు. తప్పకుండా దానిని కూడా పరిశీలిస్తాము. గంగుల కమలాకర్ గారు మిగతా మిత్రులు కూడా అడిగారు. నిజం. ఒక కమలాకర్ గారి నియోజకవర్గంలోనే కాదు, ఒక ఖమ్మం జిల్లాలోనే కాదు, హైద్రాబాదులో కూడా మీడియా మిత్రులకి గతంలో మన ఇందిరమ్మ ప్రభుత్వంలో ఇచ్చాము. పోయిన ప్రభుత్వంలో కూడా ఇచ్చారు. ఈ పట్టాలైతే ఇచ్చారు కానీ రీసెంటుగా సుప్రీంకోర్టునుంచి ఏదైతే ఒక జడ్జిమెంటు వచ్చిందో, ఈ జడ్జిమెంటు వచ్చిన తరువాత కొంత ఇరకాటంలో ఉన్న మాట వాస్తవం అధ్యక్షా. దీన్ని న్యాయపరంగా ఇబ్బందులు లేకుండా అదేవిధంగా జర్నలిస్టులకి కూడా ఇబ్బంది కలగకుండా తప్పకుండా దీనిమీద ఈ ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటుందని గౌరవ సభ్యులకు మీద్వారా తెలియజేస్తున్నాను.

చాలా మంది సభ్యులు, మిత్రులు కూనంనేని సాంబశివరావుగారు జి.ఓ.నెం.58.59 గురించి అడిగారు. భూదాన్ భూముల గురించి అడిగారు. ఇతరత్రా కొన్ని ప్రాంతాలలో గవర్నమెంటు భూముల్లో పేదవాళ్ళు ఇళ్ళు కట్టుకున్నారు అన్నారు. తప్పకుండా వాటిని సాధ్యాసాధ్యాలు పరిశీలించి, సాధ్యమయ్యేవి ఉంటే తప్పకుండా పరిశీలిస్తదని ఈ ప్రభుత్వం పక్షాన తమరికి తెలియజేస్తున్నాను.

చివరిగా ఒక్కటే అధ్యక్షా, ఎం.ఆర్.ఒ, డిప్యూటీ ఎం.ఆర్.ఒల బదిలీల గురించి అడిగారు. ఎవరైతే స్థానిక జిల్లాలలో కాకుండా ఆ జిల్లాలో ఉన్న ఎం.ఆర్.ఒని ఆ సొంత జిల్లాకి వెయ్యలేము. ఆ జిల్లా కాకుండా మిగతా జిల్లాలకి రాబోయే రెండుమూడు రోజుల్లో బదిలీ చేస్తున్నామని తమరిద్వారా గౌరవ సభ్యులందరికీ తెలియజేస్తూ శెలవు తీసుకుంటున్నాను అధ్యక్షా.

MR.SPEAKER:- Now, I request the Minister for Irrigation to give reply to the Demands for Grants - Irrigation & Command Area Development and also on the Demands for Civil Supplies Administration.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి(గౌరవ నీటిపారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి, ఆహార మరియు పౌరసరఫరాల శాఖామాత్యులు):- స్పీకర్ సార్, ఇరిగేషన్ అండ్ సివిల్ సప్లైస్ డిమాండ్లలో గౌరవ సభ్యులు సంజీవ్ రెడ్డి గారు, పాల్వాయి హరీష్ గారు, కూనంనేని సాంబశివరావు గారు, కృష్ణమోహన్ రెడ్డి గారు, మనోహర్ రెడ్డి గారు ఇతర సభ్యులు మాట్లాడారు. నేను ఆ సభ్యులు అడిగిన కొన్ని మెయిన్ విషయాలకు జవాబు చెప్తూ I will give an overall picture also. స్పీకర్ సార్, చాలా లేటు అయింది కాబట్టి, I will try to be brief the whole thing. స్పీకర్ సార్ సాంబశివరావుగారు అడిగిన విషయాలలో కాళేశ్వరం ప్రాజెక్టు గురించి మీరు ఏవిధంగా ముందుకు పోతున్నారు అని అడిగారు. సాంబశివరావు గారూ, కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో మేడిగడ్డ బ్యారేజీ కొలాప్స్ విషయం మీ అందరికీ తెలిసిందే. అయితే ఆ విషయంలో విజిలెన్సు రిపోర్టు రావడం జరిగింది. అదేవిధంగా National Dam Safety వాళ్ళ రిపోర్టు ఈ వారం వస్తుందని మాకున్న సమాచారం.

అదేవిధంగా జ్యుడీషియల్ కమిషన్ రిపోర్టు కూడా వారం పదిరోజుల్లో వస్తుందని మేము అనుకుంటున్నాము. ఈ రిపోర్టులన్నీ పరిశీలించిన తరువాత ఒక నిర్ణయం తీసుకుని ముందుకు పోతాము.

అదేవిధంగా సీతారామ ప్రాజెక్టు గురించి అడిగారు. సీతారామ ప్రాజెక్టు నుంచి మీ నియోజకవర్గానికి నీరు రావడానికి .. సరే ఇప్పుడు మీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కొన్ని నియోజకవర్గాలకు నీళ్ళు వస్తున్నాయి. కొత్తగూడెం జిల్లాకి కదా, సరే. మీరు చెప్పిన విషయాన్ని మేము పరిశీలన చేసి, ఈ ప్రాజెక్టులో అదనంగా మీరు అడుగుతున్న ప్రాంతాలకి నీళ్ళు ఎట్లా వస్తాయి? రాగలుగుతాయా? లేదా? ఏమి చేయాలనేది పరిశీలిస్తామని నేను మనవి చేస్తున్నాను.

8.30 రా. అదే విధంగా మీరు రేషన్ డీలర్లకు అదనపు కమీషన్ ఫెసిలిటీ ఇస్తారని అడిగిన విషయానికి సంబంధించి, వాస్తవంగా కొంత కాలం క్రితమే వారికి కమీషన్ పెంచడం జరిగినందున ప్రస్తుతం ప్రభుత్వం దగ్గర ఆ ఆలోచన లేదు. కానీ, రేషన్ డీలర్లు వ్యాపారం పెంచుకోవడానికి ఇతర వస్తువులు లేదా మినీ మార్టులను నడుపుకునే విధానానికి సంబంధించి ప్రపోజల్‌ను తయారు చేస్తున్నాము. వీరికి ఇప్పుడు రూ.700 కమీషన్‌ను చెల్లిస్తున్నాము.

అదేవిధంగా డా. పాల్వాయి హరీష్ గారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా, ఒకట్రెండ్ విషయాలు హైలెట్ అయ్యాయి. బోనస్‌లకు రూ.1,199 కోట్లు చెల్లించగా, ఇంకా రూ.37 కోట్లు పెండింగ్‌లో ఉన్న వాటిలో మీవి రానున్న రెండు రోజుల్లో చెల్లిస్తామని హామీనిస్తున్నాను.

కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలైనదానిలో ముందుగా పాత రేషన్ కార్డులో additional ఫ్యామిలీ మెంబర్స్‌ను చేర్చడంతోబాటు ఈ ప్రాసెస్‌లోనే కొత్త రేషన్ కార్డులను కూడా ఇవ్వడం జరుగుతోంది.

Additional రేషన్ వస్తువుల గురించి మీరు అడిగిన ప్రశ్నకు సమాధానంగా, ఈ విషయం గురించి నేను ముఖ్యమంత్రిగారు, డెప్యూటీ సి.ఎం.గారు చర్చించి బియ్యంతోపాటు, అదనపు నిత్యావసర వస్తువులను కూడా రేషన్ షాపుల ద్వారా ఇవ్వాలనే విధంగా నిర్ణయం తీసుకొని వాటి యొక్క విధివిధానాలను ఫైనలైజ్ చేస్తున్నాము.

మీరు ఇరిగేషన్ శాఖకు సంబంధించి కాళేశ్వరం మరియు ఇతర ప్రాజెక్టులకు సంబంధించి లోన్స్, వడ్డీల గురించి అడిగిన ప్రశ్నకు సమాధానంగా, గత ప్రభుత్వం ఇరిగేషన్ శాఖకు సంబంధించి తీసుకున్న లోన్లకు, హైకాస్ట్ షార్ట్ టర్మ్ లోన్స్‌కు ఇప్పుడు ప్రతి సంవత్సరం దాదాపు .రూ.16 వేల కోట్ల లోన్ ఇంట్రస్ట్‌ను చెల్లించడం జరుగుతోంది.

అదేవిధంగా మీ ఏరియాలోని ప్రాజెక్టుల గురించి అడిగిన ప్రశ్నకు సమాధానంగా, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రాజెక్టులన్నీ కూడా తప్పనిసరిగా చనాక-కొరాట ప్రాజెక్టుకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి మొదటగా దానిని పూర్తి చేస్తాము. కాళేశ్వరం నీళ్ల గురించి అడిగిన దానికి ముందే సమాధానం చెప్పాను.

ఒకటే పిల్లర్ పోయింది కదా దానికి మరమ్మతులు చేయించి నీళ్లను నింపవచ్చని గతంలో అధికారంలో ఉన్న వారి నుండి అనేక సార్లు ఒకటే సమాధానం వింటున్నాను. డిజైన్‌లో, కన్‌స్ట్రక్షన్‌లో లోపముందని చాలా స్పష్టంగా విజిలెన్స్ రిపోర్ట్, ఎన్‌డిఎస్‌ఏ ప్రాథమిక రిపోర్ట్‌లు ఇవ్వడం జరిగింది. ప్రధానంగా డీపీఆర్‌లో sheet pile foundation technology ఉందని, కానీ వాస్తవానికి వాడిందేమో secant piles technology. ఆ మూడు బ్యారేజీలు కూడా మేము స్టాంగ్‌గా మేము నీళ్లు నింపి ఇస్తే ఏ విధంగా ఉంటుందన్న విషయం గురించి ఎన్‌డిఎస్‌ఏకి పలుమార్లు వెళ్లివాళ్లని అడగగా, దానికి వారు గతంలో ఏర్పడిన సమస్య ఇంకొంత పెరిగి బ్యారేజీ కొట్టుకుపోయి క్రింద ఉన్న ఊర్లకు ప్రమాదం ఏర్పడి భద్రాచలం టౌన్ ప్రమాదంలో పడితే మేము అయితే బాధ్యత తీసుకోమని, దీనిని సర్టిఫై చేయలేమని చెప్పారు. పది రోజుల్లో ఎన్‌డిఎస్‌ఏ నివేదిక వచ్చిన తరువాత మేము పరిగణనలోకి తీసుకుంటాము.

అదేవిధంగా కృష్ణమోహన్ రెడ్డిగారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా, తప్పనిసరిగా రేలంపాడు రిజర్వాయర్‌కి 4 టీఎంసీలకు సంబంధించిన డీపీఆర్‌ను తయారు చేస్తున్నాము, రిపేరును ఏ విధంగా చేయించాలన్న విషయాన్ని చూస్తాము.

గూడెందొడ్డి రిజర్వాయర్ కోసం డీపీఆర్ తయారీ కోసం ఫైనాన్స్ శాంక్షన్ కోసం ఉంది.

గౌరవ స్పీకర్‌గారు వారి స్థానంలో లేరు. వారు చాలా నెలల నుండి.., వారి నియోజకవర్గంలో కోటపల్లి ప్రాజెక్టు పెండింగ్‌లో ఉన్న దానికి తప్పనిసరిగా ఈ వారంలో మంజూరు చేస్తామని వారికి మనవి చేస్తున్నాను. మనోహర్‌రెడ్డిగారు అడిగిన జూటుపల్లి, లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టులను తప్పనిసరిగా చేపడుతున్నామని సభా ముఖంగా మేము హామీ ఇస్తున్నాము. షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకరయ్యగారు, మనోహర్ రెడ్డిగారు కోరిన విధంగా లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టును కూడా చేపట్టబోతున్నామని, పత్తిపాక ప్రాజెక్టు కూడా చేపడతామని నేను మనవి చేస్తున్నాను.

మిత్రులారా, నేను కొన్ని ముఖ్యమైన సమస్యలను వివరించిన తరువాత మిగిలినవి కూడా స్పెసిఫిక్‌గా చెబుతాను.

సివిల్ సప్లై శాఖకు చెందిన విషయాలను ముందుగా పూర్తి చేస్తాను. పౌర సరఫరా శాఖలో కొన్ని విప్లవాత్మక మార్పులను తీసుకొస్తున్నాము. 2014వ సంవత్సరంలో దాదాపు 89.8 లక్షల రేషన్ కార్డులు, 2.8 కోట్ల లబ్ధిదారులున్నారు. అదేవిధంగా చెన్నూరు నియోజకవర్గంలో 2 టీఎంసీల నీటిని విడుదల చేయమని చెన్నూరు శాసన సభ్యులు కోరిన దానిని పరిశీలిస్తామని తెలియజేస్తున్నాను. గతంలో కమలాకర్‌గారు, హరీష్‌గారు మేము కూడా కార్డులిచ్చామని పదే పదే చెప్పారు. అప్పుడప్పుడు బైఎలక్షన్స్ సమయంలో దానికి కార్డులివ్వడం తప్పితే ఇప్పుడు మనం చేస్తున్నట్లుగా మొత్తం ఓపెన్ చేసి ఎంత మందికి కొత్త కార్డుల అర్హత ఉంటే అంత మందికి ఇవ్వబోతున్నట్లుగా వారు పది సంవత్సరాల పాటు ఇవ్వలేదు. ఈ నెంబర్లు గురించి కమలాకర్ గారికి కూడా తెలిసే ఉంటాయి. 2014-2023 వరకు net deletions తీసివేసే, net deletions, net additions కలిపితే మొత్తం additional cards 49 వేల కార్డు పది సంవత్సరాల కాలంలో వచ్చాయని మనవి చేస్తు, మరి ఇప్పుడు మన ప్రభుత్వం సుమారు 30 లక్షల additional cards ను ఇవ్వడానికి సిద్ధమవుతుందని మనవి చేస్తున్నాను.

గతంలో గానీ, ఇప్పుడు గానీ ఈ రేషన్‌లో ఇచ్చే బియ్యం 80, 90 శాతం జనాభా తినడం లేదని గౌరవ సభ్యులందరికీ కూడా తెలుసు. రేషన్ రైస్‌లో coarse బియ్యం ఇవ్వడంతో ఇది రీ సైక్లింగ్ అవ్వడం, కోళ్ల ఫారాలకు, బీర్ల కంపెనీలకు, పాలీష్‌చేసి కాకినాడ ఎక్స్‌పోర్ట్ చేయడం జరుగుతున్నటువంటి విషయాలను మనం గమనిస్తున్నాము. వీటి మీద ప్రభుత్వం సంవత్సరానికి 7,8 కోట్ల రూపాయలను ఖర్చు పెడుతుంది. ముఖ్యమంత్రిగారితో చర్చించి ఇంకొంత అదనంగా ఖర్చు పెట్టి మొత్తం జనాభాలో కొత్త కార్డులతో సహా జనాభాలో 84 శాతం జనాభాకి మంచి క్వాలిటీ ఫైన్ రైస్ ఇవ్వాలనే నిర్ణయం తీసుకొని ఉగాది నుండి ఇచ్చే విధంగా ఆ కార్యక్రమాన్ని లాంచ్ చేస్తున్న విషయాన్ని చాలా సంతోషంగా ఈ రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తున్నాను. ఇది ఎంత పెద్ద మార్పు అంటే గతంలో 80, 90 శాతం తినని వారు ఇప్పుడు మేము ఇచ్చే సన్నబియ్యం సుమారు 100 శాతం consumption ఉంటుందని మనవి చేస్తున్నాను. అందరికీ కొత్త రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియను కూడా మొదలు పెట్టాము. అంటే యాక్చువల్‌గా, ఫిజికల్‌గా కార్డు ఇవ్వబోతున్నాము. బీపీఎల్ కుటుంబాలకు మూడు రంగుల కార్డు, ఏపీఎల్ కుటుంబాలకు గ్రీన్ కార్డులను ఇచ్చే ప్రక్రియను కూడా మొదలు పెట్టాము. సన్నబియ్యంతో సహా other essential commoditiesని కూడా కలిపి సివిల్ సప్లై డిపార్ట్‌మెంట్ ద్వారా ఈ రేషన్ బెనిఫీషరీస్‌కు ఇవ్వాలనే నిర్ణయం తీసుకొని ఆ దశలో ముందుకు పోతున్నామని మనవి చేస్తున్నాను.

8.40 రా. అధ్యక్షా, ప్రొక్యూర్‌మెంట్ విషయంలో వానాకాలంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండితే మొత్తానికి మొత్తం 3, 4 రోజులు ఎంఎస్‌పీ ప్రొక్యూర్‌మెంట్ పర్‌ఫెక్ట్ అందించడం జరిగింది.

శ్రీ టి. హరీష్ రావు:- (మైకు లేకుండా) మీరు చెప్పిన 153 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యంలో మీరు 52 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే మొత్తానికి మొత్తం కొన్నామని అంటే..,

శ్రీ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి :- మేము మా చర్యల వల్ల దయచేసి అన్నింటికి ఏదో విమర్శించాలని విమర్శిస్తే, ఇది కరెక్ట్ కాదు. ప్రొక్యూర్‌మెంట్‌లో ప్రతి గింజా కొనడం జరిగింది.

(అంతరాయం) మా చర్యల వల్ల ప్యాడీకి మంచి మార్కెట్ రేట్ వచ్చింది. సన్న ఒడ్లను రూ.500/- బోనస్‌తో కొన్నాము. హరీష్ రావు గారు మీరు పదే పదే కాళేశ్వరం వల్ల వచ్చింది, కాళేశ్వరం వల్ల వచ్చిందని అంటున్నారు. కాళేశ్వరం కూలిపోయి..,

(ఈ సందర్భంగా ప్రతిపక్ష పార్టీ సభ్యులచే అంతరాయం)

నో, నో వన్ మినిట్ నన్ను పూర్తి చేయనీయండి. మీరు మొత్తం ఫాల్స్ ప్రాపగాండ చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో మేడిగడ్డ బ్యారేజ్ కొలాప్స్ అయ్యి సుందిళ్ళ అన్నారం బ్యారేజ్ ఉపయోగంలో లేకుండా 66.7 లక్షల ఎకరాల్లో 153 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండింది.

(ఈ సందర్భంలో అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు.)

అంటే మీ ఫాల్స్ ప్రాపగండ పూర్తిగా exposure అయిన విషయం హరీష్ రావు గారు మీరు గమనించాలి. మేము తీసుకున్న చర్యలకు సన్న ధాన్యానికి రూ.500/- బోనస్ ఇచ్చి మంచి మార్కెట్ క్రియేట్ చేసి అంటే, రూ. 2,300/- + రూ.500/- అంటే రైతులకు రూ.2,800/- కంటే ఎక్కువ వస్తే వారు బయట అమ్ముకుంటే దానికి కూడా మీకు నొప్పిగా ఉంటే ఎట్లా హరీష్‌రావు గారు?

శ్రీ టి. హరీష్ రావు:- (మైకు లేకుండా) మీరు కొనకపోతే అంటున్నాను.

(అంతరాయం)

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి:- మేము ఒక్క గింజ కూడా వదలకుండా కొనడం జరిగింది. అదేవిధంగా గతంలో ప్రొక్యూర్‌మెంట్ విషయంలో తాలు, తరివరి రైతులను మోసం చేసి ప్రొక్యూర్ చేస్తే గత ప్రభుత్వం ఏమి చేయలేదు. ఈ సారి పర్ఫెక్ట్‌గా ప్రొక్యూర్‌మెంట్ చేయగలిగిన విషయాన్ని నేను మనవి చేస్తున్నాను. అధ్యక్షా, అందరికీ ఆలస్యమవుతుందని నేను కట్‌షార్ట్ చేస్తున్నాను. అదేవిధంగా,

శ్రీ టి. హరీష్ రావు:- (మైకు లేకుండా) ఎందుకు సార్ మాట్లాడండి. Take your own time.

(సభలో నవ్వులు)

శ్రీ ఎస్.ఉత్తమ్ కుమార్ రెడ్డి:- థాంక్యూ. అధ్యక్షా, ఇరిగేషన్ విషయంలో 10 ఏండ్ల గత ప్రభుత్వ కాలంలో అస్తవ్యస్తం జరిగింది.

శ్రీ టి. హరీష్ రావు:- (మైకు లేకుండా) ఫాల్స్ సార్.

శ్రీ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి:- మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి ఇరిగేషన్ శాఖలో లక్షల కోట్ల రూపాయల అప్పు ఉంది. అదేవిధంగా రూ.14 వేల కోట్లు కట్టని బిల్లులు, మ్యాన్‌పవర్ రిక్రూట్ చేయని వారు పూర్తిగా ఇరిగేషన్ శాఖ అస్తవ్యస్తంగా ఉంది. ఏ ప్రాజెక్ట్ చూసినా లక్ష కోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు వారే డిజైన్ చేసి, వారే కట్టించారు, వారి హయాంలోనే కూలిపోయింది.

(సభలో అధికార పార్టీ సభ్యుల నవ్వులు)

వాళ్ళు లక్షల కోట్ల రూపాయలు ఖర్చు పెడితే, కొత్త ఆయకట్టు వచ్చింది లక్ష ఎకరాలు కూడా కాదు. అదేవిధంగా పాలమూరు రంగారెడ్డికి రూ.27,500 కోట్లు ఖర్చు పెట్టినప్పటికీ, ఒక ఎకరం కొత్త ఆయకట్టు రాలేదు. సీతారామ సాగర్ ప్రాజెక్టుకు రూ.8 వేల కోట్లు ఖర్చు పెట్టినప్పటికీ, ఒక ఎకరం కొత్త ఆయకట్టు రాలేదు. గత పదేండ్ల హయాంలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులు కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కొయిల్‌సాగర్, దేవాదుల ఏ ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని మనవి చేస్తున్నాను.

(ఈ సందర్భంలో అధికార పార్టీ సభ్యులు షేమ్ షేమ్ అని అన్నారు.)

నేను ప్రతిపక్షంలో ఉండి కేసీఆర్ గారు, హరీష్ రావు గారు మాట్లాడితే, అద్భుతాలు సాధించుకుంటున్నారని నేను అనుకుంటున్నాను. వాస్తవంగా లోపలికి పోతే ఏమిలేదు. గత పదేండ్లుగా కృష్ణా నది జలాల షేరింగ్‌లో తెలంగాణ రాష్ట్రానికి పూర్తిగా అన్యాయం జరిగిందని మనవిచేస్తున్నాను. In en bloc allotment 811 TMC, గత ప్రభుత్వంలోని పెద్ద మనుషులు ప్రతి సంవత్సరం పదేండ్లపాటు 811 టీఎంసీలో 512 టీఎంసీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాసిచ్చి, 299 తెలంగాణ రాష్ట్రానికి రాసుకున్నారు. మేము వచ్చిన తరువాత KWDT-II లో మ్యాటర్ రీ-ఓపెన్ చేసి ఇట్లా కాదు మేము

ఒప్పుకోవడం లేదని క్యాచ్‌మెంట్ ఏరియ 6% ఉంది దాని ప్రకారం నీటి కేటాయింపులు జరగాలని చెబితే, మాతో వాదనలు మొదలయ్యాయని తమద్వారా తెలుపుతున్నాను. అదేవిధంగా నీటి కేటాయింపులు చేయలేకపోయారు. వారి హయాంలో కృష్ణా నది జలాల విషయంలో the infrastructure to divert Krishna water illegally was created in the last 10 years. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ వారి హయాంలో మొదలైంది. మల్యాల దగ్గర డబుల్ అయ్యింది. Illegal diversion of Krishna waters ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కంటే, సపరేట్ తెలంగాణలో more water is being diverted, అదేవిధంగా పోతిరెడ్డి పాడు కూడా 88 వేల క్యూసెక్కులకు పోయింది. మేము లెక్కలతో సహా నిరూపిస్తాము. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కంటే, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కృష్ణా నది జలాలు ఇల్లీగల్‌గా ఎక్కువగా డైవర్ట్ అయ్యాయనే విషయాన్ని తమ ద్వారా మనవిచేస్తున్నాను.

(ఈ సందర్భంలో అధికార పార్టీ సభ్యులు షేమ్ షేమ్ అని అన్నారు.)

శ్రీ టి. హరీష్ రావు:- (మైకు లేకుండా) ఫాల్స్ సార్.

శ్రీ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి:- అదేవిధంగా కృష్ణా నది జలాలపై పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయలేదు. కొత్త ప్రాజెక్టులు పూర్తి చేయలేదు. పూర్తిగా కృష్ణా నది జలాల విషయంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకి, నల్గొండ జిల్లాకి తీవ్రమైన అన్యాయం జరిగిందనే విషయాన్ని నేను మనవిచేస్తున్నాను. అదేవిధంగా, తుమ్మడిహట్టి నుండి అసలు మేడిగడ్డకు ఎందుకు మార్చారో నేను డాక్యుమెంట్ మొత్తం చూసిన నాకు ఎక్కడ కనిపించలేదు. తుమ్మడిహట్టి నుండి నీళ్ళు లేవనే కారణం, ఇంకా ఏవేవో కారణాలు చూపెట్టి తుమ్మడిహట్టి నుండి మేడిగడ్డ బ్యారేజికి షిఫ్ట్ చేసి రూ.38 వేల కోట్లు ఉన్న ప్రాజెక్ట్ ఈ రోజు లక్షన్నర కోట్లు అవుతుంది. అధ్యక్షా, తుమ్మడిహట్టి నుండి మేడిగడ్డ బ్యారేజికి ఎందుకు షిఫ్ట్ చేశారో ఇప్పటికి కూడా నాకు అర్థం కాదు.

శ్రీ టి. హరీష్‌రావు:- (మైకు లేకుండా) నన్ను అడుగు చెప్తాను.

శ్రీ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి:- మీ వల్లనే ఇంత భారీ స్థాయిలో నష్టం జరిగింది. రూ.38 వేల కోట్ల నుండి లక్షన్నర కోట్లకు ఖర్చు పెరిగింది. అదేవిధంగా రన్నింగ్ కాస్ట్ కూడా రూ.18 వేల కోట్లకు పోయింది. CWC తుమ్మడిహట్టి దగ్గర నీళ్ళు లేవని వీరు చెప్పిన మాటలు పచ్చి అబద్ధం. CWC మేము specific query చేస్తే, లేదు మేము ఏనాడు చెప్పలేదని చెప్పారు. అదేవిధంగా వారు ఏం అన్నారంటే, మేడిగడ్డను 100 మీటర్లపై కడతాము. తుమ్మడిహట్టి దగ్గర 140 simultaneous' గా కడతామని అన్నారు. తుమ్మడిహట్టి దగ్గర తట్టెడు మట్టి వేయలేదు.

(ఈ సందర్భంగా అధికార పార్టీ సభ్యులు షేమ్ షేమ్ అనడం జరిగింది.)

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు ఎవరు మోసం చేశారో, ఎవరు ద్రోహం చేశారో అడగాలి. అదేవిధంగా గతంలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు దేవాదుల గానీ, కల్వకుర్తి గానీ, నెట్టెంపాడు గానీ, కొయిల్ సాగర్ గానీ, బీమా గానీ ఏ ప్రాజెక్టు పదేళ్ళ పాటు లక్షల కోట్ల రూపాయలు అప్పు తెచ్చి కూడా పూర్తి చేయలేకపోయారు. అదేవిధంగా, వాటర్ అలొకేషన్ విషయంలో వీరి హయాంలో నిర్మాణంలో ఉన్న పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్‌కి, నీటి కేటాయింపు చేయలేకపోయారు. సీతారామ సాగర్‌కి నీటి కేటాయింపు చేయలేకపోయారు. సమక్క సారక్కకి నీటి కేటాయింపు చేయలేకపోయారు. వీటన్నింటిలో మన ప్రభుత్వం వచ్చిన తరువాత 16 నెలల కాలంలో సిగ్నిఫికెంట్ ప్రొగ్రెస్ సాధించిందని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, వారి హయాంలోనే కృష్ణా నది జలాలు ఇల్లీగల్‌గా ఆంధ్రాకి డైవర్ట్ కావడానికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఆంధ్రప్రదేశ్ క్రియేట్ చేసుకున్నది. కనీసం telemetry instruments పెట్టుకుంటే, ఎంత ఇదిగా డైవర్ట్ అయినా ఒక అంచనా ఉండేది. పదేళ్ళ పాటు telemetry instruments పెట్టించలేకపోయారు. అంటే ఎంత వాటర్ పోతున్నాయో కూడా లెక్క లేదు. మేము వచ్చిన తరువాత మా ఇనిషియేటివ్‌తో మేము పలుమార్లు కేంద్రంతో సంప్రదించి కేఆర్ఎంబికి ఫండ్స్ ఇచ్చి ఇప్పుడు telemetry instruments install చేస్తామనే విషయాన్ని మనవిచేస్తున్నాను.

8.50 రా. అధ్యక్షా, వారి హయాంలోనే కృష్ణా నది జలాలు ఇల్లీగల్‌గా ఆంధ్రప్రదేశ్‌కు డైవర్టు కావడానికి ఇన్ఫ్రాస్ట్రక్చర్‌ను ఆంధ్రప్రదేశ్ క్రియేట్ చేసుకుంది. కనీసం telemetry instruments పెట్టుకుంటే ఎంత ఇల్లీగల్‌గా డైవర్టు అవుతున్నాయనేది ఒక అంచనా ఉండేది. పది సంవత్సరాల పాటు కనీసం వీరు telemetry instruments పెట్టించలేకపోయారు. అంటే ఎంత వాటర్ పోతుందో కూడా లెక్కలేదు. మేము వచ్చిన తరువాత, ఇనీషియేటీవ్ తీసుకొని పలుమార్లు కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించి, మేము కేఆర్ఎంబీకి ఫండ్స్ ఇచ్చి telemetry instruments ను ఇన్‌స్టాల్ చేసిన విషయాన్ని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, I am keeping it short, వారు అడిగిన ప్రశ్నలకు జవాబు చెబుతాను. కృష్ణా నది జలాల విషయంలో గానీ, గోదావరి నది జలాల విషయంలో గానీ గత ప్రభుత్వంలో జరిగిన అన్యాయాన్ని సవరిస్తూ, మన ప్రభుత్వం వచ్చిన తరువాత తక్కువ ఖర్చుతో, ఎక్కువ ఆయకట్టు తొందరగా సాధించే విధంగా ముందుకుపోతున్నామని చెప్పి నేను మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, నేను కొన్ని ఫిగర్స్ చెప్పాలి. అంటే వాళ్ళు ప్రతి సారి..., అంటే గత ప్రభుత్వంలో పండిన పంటలు, మన ప్రభుత్వం వచ్చిన తరువాత పండిన పంటల లెక్కలు మరి figures don't lie, 2021-22 వానాకాలంలో 124లక్షల మెట్రిక్ టన్నులు, యాసంగిలో 97 లక్షల మెట్రిక్ టన్నులు మొత్తం 202 లక్షల మెట్రిక్ టన్నుల ప్యాడి ప్రొడక్షన్ వచ్చింది. 2022-23 వానాకాలంలో 65 లక్షల ఎకరాలో 138 లక్షల మెట్రిక్ టన్నులు, యాసంగిలో 120 లక్షల మెట్రిక్ టన్నులు మొత్తం 258 లక్షల మెట్రిక్ టన్నుల ప్యాడి ప్రొడక్షన్ వచ్చింది. 2023-24 మొత్తం 260 లక్షల మెట్రిక్ టన్నులు వచ్చింది.

మన ప్రభుత్వం వచ్చిన తరువాత దయచేసి మీరు గమనించాలి. అధ్యక్షా, పది సంవత్సరాలపాటు ఏనాడు జరగని విధంగా గత వానాకాలం పంటలో 66లక్షల ఎకరాల్లో 153 లక్షల మెట్రిక్ టన్నులు, ఈ యాసంగిలో 56.49 లక్షల ఎకరాల్లో 130 లక్షల మెట్రిక్ టన్నుల పంట వస్తుంది. ఈ సారి వానాకాలం మరియు యాసంగి కలిపి 285 లక్షల మెట్రిక్ టన్నులు రికార్డ్ స్థాయిలో పంట పండిందని మనవి చేస్తున్నాను.

(బీఆర్ఎస్ సభ్యుల నుండి అంతరాయం)

అధ్యక్షా, ఏ క్లారిఫికేషన్ ఉన్నా మాట్లాడుదాం. నేను ఒకటే విషయం హైలైట్ చేస్తున్నాను. సభ్యులందరికి, అన్ని పార్టీల గౌరవ సభ్యులకు తెలియాలి. 2024-25 అంటే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత, రికార్డు స్థాయిలో గతంలో ఎన్నడూ జరగని విధంగా వానాకాలంలో 66.77 లక్షల ఎకరాల్లో 153 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండింది. యాసంగిలో 56.49 లక్షల ఎకరాల్లో 130 లక్షల మెట్రిక్ టన్నులు పండింది. రెండు పంటలు కలిపి రికార్డు స్థాయిలో 123 లక్షల ఎకరాల్లో 283 లక్షల మెట్రిక్ టన్నులు పండిందనే విషయాన్ని నేను మనవి చేస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

అదేవిధంగా, వీళ్ళు రోజు మొత్తుకుంటారు. ఈ పంట నష్టం కూడా నోటిఫైడ్ ఆయకట్టులో, శివం ద్వారా ఇచ్చిన నోటిఫైడ్ యాసంగి ఆయకట్టులో ఎన్ని ఎకరాలు నష్టపోయినా ఆ రైతులకు మేము compensation ఇస్తామని చెప్పి సభాముఖంగా మనవి చేస్తున్నాను.

అలాగే, చివరిగా మా శాఖకు సంబంధించి గౌరవ శాసనసభ్యులిచ్చిన కట్‌మోషన్స్‌ను ఉపసంహరించుకొని ప్రతిపాదించిన డిమాండ్స్‌ను ఏకగ్రీవంగా ఆమోదించడానికి సహకరించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ గంగుల కమలాకర్:- స్పీకర్ గారు, మేము సివిల్ సప్లై సంబంధించిన క్లారిఫికేషన్స్ మీద మాట్లాడటానికి టైం తీసుకున్నాము. మైకు మీరు ఇచ్చారని గౌరవ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు అబద్ధాన్ని అందంగా మీ ముందు, మాకు, ప్రజలకూ చెప్పారు. (కొన్ని పేపర్స్ చూపిస్తూ) ఇది స్టేట్‌మెంట్ అధ్యక్షా, మీకు మరియు మంత్రి గారికి పంపిస్తాను. ఈ స్టేట్‌మెంట్‌ను నేను తయారు చేయలేదు. సివిల్ సప్లై డిపార్టుమెంట్‌లో ఉన్న స్టేట్‌మెంటే తమరి ముందు పెడ్తాను. 2013-14 తెలంగాణ రాష్ట్రం రాకముందు...,

(అధికారపక్ష సభ్యులచే అంతరాయం)

అధ్యక్షా ఇది కరెక్ట్ కాదు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు గత పది సంవత్సరాల్లో ఈ తెలంగాణ రాష్ట్రంలో పండిన పంట ఒక కోటి మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తే 2014-15 కేసీఆర్ గారి ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక కోటి మెట్రిక్ టన్నుల ప్రొక్యూర్‌మెంట్, కేసీఆర్ గారు వచ్చిన పది సంవత్సరాల్లో 8కోట్ల 90లక్షల ప్రొక్యూర్‌మెంట్ చేశాము. ఇవి దీనికి సంబంధించిన స్టేట్‌మెంట్స్. (ఈ సమయంలో సభకు కొన్ని పేపర్స్ చూపించారు) మంత్రి గారు ఏమి చెప్పారంటే...,

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- మీరు క్లారిఫికేషన్ అడగండి. మీరు స్పీచ్ ఇస్తానంటే ఎట్లా? మీరు క్లారిఫికేషన్ అడగండి.

శ్రీ ఎస్. ఉత్తమ్ కుమార్ రెడ్డి:- అధ్యక్షా, ఇట్లా హౌస్‌ని మిస్‌లీడ్ చేయవద్దు. సభ్యులందరూ అర్థం చేసుకోవాలి. What is important for our State ఎంత ప్రొడ్యూస్ చేశామనేది ముఖ్యం. బయట మార్కెట్ లేకపోతే మీరు ప్రొక్యూర్ చేయాలి. రైతులకు బయట మార్కెట్‌లో ఎక్కువ ధర వస్తుంటే మనమెందుకు ప్రొక్యూర్ చేయాలి. I just want to clarify to all the Members, దయచేసి కమలాకర్ గారూ you were also Civil Supplies Minister earlier, నేను ఒక్క నిమిషంలో I will finish.

అధ్యక్షా, నేను ఒక్కటే విషయం చెబుతున్నాను. మా ప్రభుత్వం వచ్చిన తరువాత స్వాతంత్ర్య భారతదేశంలో ఏ రాష్ట్రంలో పండని వరి పంట ఈ సంవత్సరం పండింది. దానిలో ఏమైనా డిఫరెన్స్ ఉంటే మీరు చెప్పండి.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

శ్రీ గంగుల కమలాకర్:- అధ్యక్షా, నేను ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికంటే జూనియరే కానీ, నేను చెప్పిన దాంట్లో తప్పుంటే రెక్టిఫై చేయండి. నేను చెప్పక ముందే ఎందుకు సార్. నేను ఏమన్నాను, పంట పండింది డెఫినెట్‌గా కేసీఆర్ గారి హయాంలో పండింది. నేను ఏమంటున్నాను. పండిన పంట మొత్తం కొనే బాధ్యత సివిల్ సప్లై డిపార్టుమెంటుకు ఉంటుంది. మీరు సకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల దళారులకు అమ్ముకొని పంట మొత్తం కూడా ..,

శ్రీ ఎస్. ఉత్తమ్ కుమార్ రెడ్డి:- అధ్యక్షా, కమలాకర్ గారు మా పాత మిత్రుడు. అబద్దాలు చెప్పవద్దు కమలాకర్ గారు. అబద్ధాలు చెబుతున్నావు. మీ వాళ్ళు ప్రొక్యూర్‌మెంట్ సెంటర్స్ తెరిచే ముందే మనము తెరిచాము. వాళ్ళకంటే ఎక్కువ ప్రొక్యూర్‌మెంట్ సెంటర్స్ చేశాము. This is only because మనం బయట బెటర్ మార్కెట్ రేట్ ఇచ్చాము కాబట్టి రైతుల బయట అమ్ముకున్నారు, ప్రొక్యూర్‌మెంట్ సెంటర్‌కు రాలేదు.

(ఈ సమయంలో వారికి మైక్ కట్ చేయవద్దని సభ్యులు శ్రీ గంగుల కమలాకర్ గారు కోరారు)

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- కమలాకర్ గారు క్లారిఫికేషన్ ఇవ్వండి.

శ్రీ గంగుల కమలాకర్:- ప్రొక్యూర్‌మెంట్ తగ్గిందని మంత్రిగారే చెప్పారు. నేను క్లియర్‌గా చెబుతున్నాను. ఈ ప్రభుత్వానికి సంబంధించి గౌరవ మంత్రి గారు ఇక్కడే ఉన్నారు.

9.00 రా.

దానికి ఏడువేల కోట్ల రూపాయలు వస్తాయని చెప్పి మంత్రిగారు యాక్షన్ చేయడం జరిగింది. ఆరోజు మంత్రిగారు మూడు నెలల లోపల ఈ మొత్తం వడ్లు లిఫ్ట్ చేసి ఏడు వేల కోట్ల రూపాయలు ఖజానాకు చేర్చాలని మంత్రిగారు నిర్ణయం చేశారు, డేట్ కూడా ఫిక్స్ చేశారు. తేది.23.05.2024 వరకు ఇవ్వాలని, ఆరోజు మొత్తం డబ్బులు కట్టలేదు లిఫ్ట్ చేయలేదు. తరువాత మళ్లీ ఈ ప్రభుత్వం మూడు నెలలు ఎక్స్‌టెన్షన్ చేసింది. 23, సెప్టెంబర్ వరకు సమయం ఇచ్చారు. మళ్లీ కట్టలేదు, మళ్లీ లిఫ్ట్ చేయలేదు. చివరగా లాస్ట్ 31, డిసెంబర్ 2024 వరకు ఇచ్చారు. నిన్న కాక మొన్న మళ్లీ ఇచ్చారు అంటే ఒక మూడు నెలలు అంటే సంవత్సరం మీద ఒక నెల వరకు ఆ టెండరు డబ్బులు ఏడు వేలకోట్ల రూపాయలు జమ కాలేదు. ఆ కాంట్రాక్టరును మిమ్మల్ని కూడా రిక్వెస్ట్ చేస్తున్నదేమంటే ఏడు వేలకోట్ల రూపాయలు జమ కాకపోవడం వల్ల ఇంతవరకు జమ అయ్యింది మూడువేల నుండి మూడు వేల రూపాయల లోపల ఒక వేళ ఏడు వేల కోట్ల రూపాయలు ఒక సంవత్సరం క్రితం జమ చేస్తే దానిమీద ఒక వెయ్యి కోట్ల ఇంట్రస్ట్ కూడా మాఫీ అయ్యేది. ఏడు వేల కోట్ల రూపాయలు జమ చేయలేదు కాబట్టి...

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి :- అధ్యక్షా, అసలు ఆ పరిస్థితి ఎందుకు ఏర్పడింది? బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక రెండు వేల మిల్లర్ల దగ్గర సెక్యూరిటీ లేకుండా గవర్నమెంట్ స్టాక్ పెట్టారు. నేను కేసీఆర్ గారి అసెంబ్లీ స్పీచ్ తమరికి అందిస్తాను. ఇది పూర్తిగా కరాబైన ప్యాడీ అని ఆనాడు కేసీఆర్ గారు సభలో ప్రకటించారు. భారతదేశంలో జరిగిన అప్పుడు గానీ, ముందుగానీ, ఎప్పుడైనా అన్ని ప్యాడి ఆక్షన్స్‌లో హయ్యెస్ట్ ప్రైస్ వచ్చింది. తెలంగాణలో ప్యాడీ ఆక్షన్ ప్రైస్ ఛత్తీస్‌ఘడ్‌లో వేరే రాష్ట్రాలలో అన్నింటి కంటే ఎక్కువ వచ్చింది. కేసీఆర్ గారు ఆ ప్యాడీ పనికిరాదు అందు కోసమే ఆక్షన్ చేశామని శాసనసభలో స్టేట్‌మెంట్ ఇచ్చారు.

శ్రీ గంగుల కమలాకర్:- అధ్యక్షా, మీరు ఎందుకు అమ్మారు అని అడగడం లేదు. అమ్మడాన్ని మేము స్వాగతిస్తున్నాము. చెడిపోయిన ధ్యాన్యాన్ని అమ్మవలసిందే. ఎందుకు అమ్మారని మేము అనడం లేదు. కానీ అమ్మిన ధాన్యానికి వచ్చిన డబ్బులను ఏ కాంట్రాక్టరు ఖజానాకు జమ చేయలేదు. సంవత్సర కాలమైనా జమ చేయకపోడం వల్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సుమారు వెయ్యి కోట్ల రూపాయలు నష్టపోయింది. ఆ వెయ్యి కోట్ల రూపాయల నష్టాన్ని ఎవరు భరించాలి? ఒకవేళ ఒక వర్క్‌కు మనం టెండరు కు పిలిస్తే సకాలంలో ఆ కంట్రాక్ట్ పూర్తి చేయకపోతే EMD forfeit...

శ్రీ ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి:- అధ్యక్షా, బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న పదేండ్ల కాలంలో ఎన్ని వర్క్స్‌కు ఎక్స్‌టెన్షన్ ఇచ్చిందనేది హరీష్‌రావు గారిని అడగండి. పదేండ్లు ఎక్స్‌టెన్షన్ ఇచ్చారు, అసలు ఎక్స్‌టెన్షన్ ఇస్తే ప్రభుత్వానికి ఏం నష్టం వచ్చింది. గత పాలకులు మిల్లర్ల దగ్గర పెట్టి అసలు స్టాక్ ఉందో లేదో తెలియకుండానే స్టాక్ కరాబ్ అయిపోయిందని వారు ఇప్పుడు మాట్లాడితే ఎట్లా? అసలు నష్టానికి కారణం బీఆర్ఎస్ ప్రభుత్వమే.

శ్రీ గంగుల కమలాకర్:- అధ్యక్షా, ఇది రాష్ట్ర ఖజానాకు సంబంధించిన విషయం కాబట్టి నన్ను చెప్పనీయండి. నేను ఏమంటున్నానంటే ఒక పదమూడు నెలల నుండి కాంట్రాక్టర్ ఎందుకు లిఫ్ట్ చేయడం లేదు, వారు లిఫ్ట్ చేస్తే మనకు ఏడువేల కోట్ల రూపాయల ఖజానా వస్తుంది కదా? నేనేమంటున్నానంటే ఇందులో వెయ్యి కోట్ల రూపాయల స్కామ్ అయ్యింది కాబట్టి మీ నిజాయితీని నిరూపించుకోవాలంటే మీరు సీబిఐ ఎంక్వైరీ వేయాలి ....

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, వారు సీనియర్ శాసనసభ్యులే కాదు, వారు మంత్రిగా కూడా పని చేశారు. వారికి అనభవం ఉంది. When he is making sweeping remarks, there should be a substantial base for any remarks to be passed. Those are sweeping remarks. We strongly condemn. నేను వారిని కోరేదేమంటే నేను కూడా గతంలో సివిల్‌సప్లైస్ మంత్రిగా పనిచేశాను. That is a toughest department for anybody. ఆ ప్రభుత్వ హయాంలో తప్పు జరిగింది దాన్ని మేము సరిచేయాలి. మా ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఉత్తమ్ కుమార్‌రెడ్డి గారు ఎవరైతే డీఫాల్టర్స్ ఉన్నారో ఆ డీఫాల్టర్స్ నుండి ప్యాడీని తిరిగి ప్రభుత్వానికి చెల్లించే విధంగా.... గత ప్రభుత్వమే ప్రయత్నం మొదలు పెట్టింది తప్ప మా ప్రభుత్వం కాదు. బీఆర్ఎస్ ప్రభుత్వమే మొదలు పెట్టింది. నేను తప్పు ఒప్పు అనడం లేదు. I don't want to go into the merits of the case. పెద్దలు ఉత్తమ్ కుమార్‌రెడ్డి గారు కూడా మొదలు పెట్టడమే కాకుండా కచ్చితంగా రికవరీ చేయాలనుకున్నారు. రికవరీ చేయాలనే ఒక మంచి ఆలోచనతో ముందుకు పోయారు. చాలా టఫ్ ఉన్న రైస్ మిల్లర్స్ అనేక సంవత్సరాలుగా ఏ విధంగా ప్రొసీజర్స్ డీవియేట్ చేయాలని తెలిసిన చాలా మంది ఉన్నారు. వారు ఎవరనేది వారికి కూడా తెలుసు. మేము ఈరోజు ప్రత్యేకంగా పోవడం లేదు. రాలేదు రికవరీ చేయాలని ఎక్స్‌టెన్షన్ ఇచ్చారు. రెండు సార్లు ఎక్స్‌టెన్షన్ ఇచ్చినా రికవరీ కాలేదు. We are trying to get back our money. As long as Government gets the money, we will give that అనే ఆలోచనతో ముందుకు పోతున్నారు. మీరు ఇంకేమైనా ఆలోచన ఉంటే చెప్పండి. ప్రతిపాదన ఉంటే చెప్పండి కానీ అలాంటి స్వీపింగ్ రిమార్క్స్ వద్దు. మీరు కూడా మంత్రిగా చేశారు కాబట్టి దయచేసి ఆ విధంగా మాట్లాడకండి.

శ్రీ గంగుల కమలాకర్ :- సార్, మీరే మాట్లాడమంటున్నారు మళ్లీ మీరే మైక్ కట్ చేస్తున్నారు. మంత్రిగారికి నేను రిక్వెస్ట్ చేస్తున్నదేమంటే ఏడు వేల కోట్ల రూపాయలు మన ఖజానాకు జమ చేయాలి కానీ సంవత్సరకాలమైనా జమ కాలేదు. ఇప్పటికీ సంవత్సరం సమయం ఇచ్చినా మూడువేల కోట్ల రూపాయలు కూడా జమ కాలేదు. ఇంకా ఎన్ని రోజులు ఎక్స్‌డెంట్ చేస్తాము. నేనేమంటున్నానంటే ఒక రోడ్డు కాంట్రాక్టు వేయకపోతేనే EMD forfeit చేసి రీటెండర్ నాలుగైదు రోజులలో వేస్తాం. అలాగే ఆయన మీద యాక్షన్ తీసుకుంటారా? ఈయొక్క ఇంట్రస్ట్ కోసం యాక్షన్ తీసుకుంటారా .. మనకు ఏం లాభం సార్? కాంట్రాక్టర్‌తో మనకు లాలూచీ ఉండి వచ్చిందేమీ లేదు. EMD forfeit, అఫిడవిట్ వేయండి...

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి:- బీఆర్ఎస్ వారి హయాంలో వర్క్‌లకు ఒక సంవత్సరం, రెండు సంవత్సరాలు ఆఖరికి పదేండ్లు ఎక్స్‌టెన్షన్ ఇచ్చినా గానీ అడగలేదు.

శ్రీ గంగుల కమలాకర్:- అధ్యక్షా, వారు సత్యదూరమైన విషయం మాట్లాడారు. వారు అబద్ధం చెబుతున్నారు. ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో ప్యాడీనే అమ్మలేదు, ఫస్ట్ టైమ్ అమ్మింది ఇప్పుడే. ఈసభ ద్వారా మంత్రిగారిని సూటిగా అడుగుతున్నదేమంటే ఎప్పటిలోగా ఆ డబ్బులు రాష్ట్ర ఖజానాకు జమ అవుతాయి? ఒకవేళ ఈ మార్చి వరకు టైమ్ ఇచ్చారు కదా? ఒకవేళ ఆ లోపు కాకపోతే ఆయన మీద EMD forfeit చేసి ఈ పెనాల్టీ ఆయన మీద వేస్తారా లేదా? ఆయనతో మనకు లాలూచీ లేకపోతే కాంట్రాక్టరు మీద తప్పనిసరిగా ఎంక్వైరీ చేసి యాక్షన్ తీసుకోవాలి.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి:- కమలాకర్ గారూ, లాలూచీ గురించి మీరు మాట్లాడొద్దు, మీరు సివిల్ సప్లైస్ మంత్రిగా ఏం మాట్లాడారనేది తెలుసు. ఉత్తమ్‌కుమార్ రెడ్డిని అడుగు, చెబుతాడు అనవసరంగా ఎక్కువ, తక్కువ మాట్లాడొద్దు. కేబినేట్‌లో మూడు నెలలు ఎక్స్‌టెన్షన్ ఇవ్వడం జరిగినందున ఈ కంట్రాక్ట్ , ఈ టెండరు మూసివేస్తాం.

శ్రీ గంగుల కమలాకర్:- అధ్యక్షా, వారు చెప్పిన దాంట్లో ఏ మాత్రం డౌట్ లేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కేసీఆర్ గారు నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ కన్నా ఎక్కువ ఉండాలని తీసుకున్నాము. గౌరవ మంత్రిగారు ఆగస్టులో ఒక సబ్ కమిటీ వేశారు. ఏం చేసింది సబ్ కమిటీ సిఫారసు అంటే అర్హులందరికీ రేషన్‌కార్డులు, అది కూడా స్మార్ట్ కార్డులు ఇస్తామన్నారు. అప్పుడు మేము చాలా సంతోషపడ్డాము. అక్టోబర్ ఒకటవ తారీఖు మొత్తం ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాలలో పైలట్ సర్వీసులు ఇస్తామన్నారు దానిలో గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా పాల్గొన్నారు.

9.10 రా. ఒకసారి ప్రజాపాలనలో ఇస్తామని చెప్పారు. ఒకసారేమో మీసేవ ద్వారా ఇస్తామని చెప్పారు. కానీ, ఇంతవరకూ ఒక్క స్మార్ట్ కార్డు ఇవ్వలేదు. ఒక మామూలు కార్డు ఇవ్వలేదు, అసలు ఇంతవరకు కార్డులే లేవు సార్.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి :- అధ్యక్షా, ఇది ఎట్లా ఉందని అంటే, ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే అన్నట్లుగా ఉంది. పదేండ్ల పాటు మీరు కార్డే ఇవ్వలేదు, మీరు పది నెలల్లో ఎందుకు ఇవ్వలేదు అని అంటున్నారు.

శ్రీ గంగుల కమలాకర్ :- సార్, వారు మంత్రిగారు. మేము ఒక్క కార్డు ఇవ్వలేదని అంటున్నారు కదా. ఇదే శ్రీధర్‌బాబు గారు సజీవ సాక్షం. 6,47,500 కార్డ్సు ఈ ఐదు సంవత్సరాల్లో ఇచ్చామని చెప్పి భూపాల పల్లిలో లాంచ్ చేయడం జరిగింది సార్. మంత్రిగారు ఒక్క కార్డు ఇవ్వలేదని ఎట్ల చెబుతారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత మేము దశల వారీగా సంవత్సరం, సంవత్సరం ఇచ్చుకొని 6,47,500 కార్డ్సు ఇస్తూ, 21,000 యూనిట్స్ ఇవ్వడం జరిగింది. సంవత్సరంన్నర కాలం అయింది. ఇంతవరకు ఎవరికైనా ఒక్క కార్డు అయినా ఇచ్చారా?

మిస్టర్ స్పీకర్ :- కమలాకర్ గారూ... పొద్దుగాల మీకు అవకాశం రాలేదని చెప్పేసి, క్లారిఫికేషన్‌లో సమయం ఇచ్చాను. కానీ...... ప్లీజ్ కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ గంగుల కమలాకర్ :- ప్రభుత్వం అందరికీ రేషన్ కార్డ్సు ఎప్పటివరకు ఇస్తుంది? రేషన్ షాప్ డీలర్స్‌కి అందరికి కూడా రూ.5,000/- హానరోరియమ్ ఇస్తామని చెప్పారు. వాటిని ఎప్పటినుండి ఇస్తారు? వారు మెట్రిక్ టన్నుకు రూ.3,000/- ఇస్తామని ప్రకటించారు. వాళ్లకు మీరు ఏమైనా కమీషన్ పెంచే ఆలోచనలో ఉన్నారో, లేదో తెలియజేయాలని మీద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్ రావు :- స్పీకర్ సార్, ఒక్కటే నిముషం. ఇరిగేషన్ మీద మా పార్టీ నుండి మాట్లాడే అవకాశమే ఇవ్వలేదు మీరు. అసలు కంప్లీట్‌గా we have lost our time. మాదిక్కే చూడటం లేదు, దయ ఉంచండి సార్. ఇరిగేషన్ మీద మాట్లాడుతూ, వారు మామీద sweeping remarks చేశారు. మేము క్లారిఫై చేయకపోతే కష్టం అవుతుంది సార్. House Records set right చేయాలి సార్. సార్ ఈరోజు ఎక్కువ టైమ్ లేదు. వీలైతే I request you to put the same for a discussion. సమాజానికి కూడా తెలియాలి. షార్ట్ డిస్‌కషన్ పెట్టాలి. నిజానిజాలు తెలియాలి. ఉత్తమ్ గారికి కూడా ఒక రిక్వెస్ట్. ఈమధ్య మీరు ఆవేశానికి ఎక్కువ వస్తున్నారు. ఆలోచన ఎక్కువ ఉండాలి ఉత్తమన్నా, ఆవేశం పనికి రాదు. మీరు కూడా నేను అడిగే ప్రశ్నలు పూర్తయినాక లేచి సమాధానం చెప్పండి. కానీ, తాపకోసారి, రెండు నిమిషాలకు ఒకసారి లేవవద్దని కోరుతున్నాను. అసత్యాలు చెబితే.... మీరు కూడా మైకు తీసుకొని గంట మాట్లాడండి. ప్రజలు నా మాట వింటారు, ప్రజలు మీ మాట వింటరు. ఎవరిది నిజమో, ఎవిరిది అబద్ధమో ప్రజలకు తెలుసు కదా. గౌరవనీయులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారిని సూటిగా అడుగుతున్నాను. పోయిన బడ్జెట్‌లో పద్దుల మీద చర్చ జరిగినప్పుడు ఈ ఆర్థిక సంవత్సరంలో 6,50,000 ఎకరాలకు కొత్త ఆయకట్టు ఇస్తా, 6 ప్రాజెక్టులు పూర్తి చేస్తా అని ఈ సభలో శపథం చేశారు. సంవత్సరం అయింది, ఎంత కొత్త ఆయకట్టు ఇచ్చారు? ఎన్ని కొత్త ప్రాజెక్టులు పూర్తి చేశారో చెప్పండి. తమ్మిడి హట్టి దగ్గర, నాకు అర్థమే కాలేదని అన్నాడు నా దగ్గర లెటర్ కూడా ఉంది. Central Water Commission అక్కడ నీళ్లు లేవు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయండి, చేసుకోండని ఈ రాష్ట్రానికి సలహా ఇచ్చింది. నేను ఆ లెటర్, CWC letter చూపిస్తాను.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి :- అధ్యక్షా, ఈ అబద్ధం మీద తెలంగాణ రాష్ట్రానికి లక్షన్నర కోట్ల నష్టం జరిగింది.

శ్రీ టి. హరీష్ రావు :- అధ్యక్షా, ఉత్తమ్ గారికి ఓపిక ఉండాలి. ఈమధ్య బి.పి. గానీ పెరిగిందో ఏమో, పద్మావతి అక్కా కొద్దిగ చూపించండి, టెన్షన్ ఎక్కువ అవుతున్నారు. మొత్తం విన్నాక జవాబు చెప్పమనండి. మంత్రులకు సహనం ఉండాలి. You are not able to listen to us. ఆయన ఎందుకు అసహనానికి గురవుతున్నారో నేను అర్థం చేసుకోగలను. కానీ, నేను ఇప్పుడు ఆ పాలిటిక్స్‌లోకి వెళ్లను. తమ్మిడిహట్టి దగ్గర సిడబ్ల్యూసి మార్చమన్నదానికి నాదగ్గర ఆధారం ఉంది. ఒకవేళ తప్పు అయితే నేను ముక్కు నేలకు రాస్తాను. ఒకవేళ నిజమే అయితే వారు క్షమాపణ చెబుతారా? అని మీద్వారా అడుగుతున్నాను. I stand by my word. Notified ayacut ఎక్కడైనా ఎండిపోతే నష్టపరిహారం ఇస్తామన్నారు. దేవాదులలో నోటిఫైడ్ ఆయకట్టు ఈ ప్రభుత్వ నిర్లక్ష్యం, 33రోజులు మోటార్లు ఆన్ చేయకపోవడం వల్ల దాదాపు రూ. 600 కోట్ల పంట ఎండిపోయింది. దానికి నష్టపరిహారం చెల్లించాలని మీద్వారా సూటిగా అడుగుతున్నాను.

ముఖ్యంగా 299:512 దీనిమీద డిస్‌కషన్ పెడితే నేను చెబుతాను. దీనికి కారణం, ఇది మేము నిర్ణయించలేదు. 2014-2023 మధ్య వాస్తవంగా ఏమి జరిగింది. ఇది ఎక్కడినుండి వచ్చిందని అంటే, బచావత్ అవార్డ్ నిర్ణయించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం బచావత్ ముందు సరిగ్గా రిప్రజెంట్ చేయకపోవడం వల్ల, ఆనాడు బచావత్ 299, మనకు 512 ఆంధ్రాకి ఇచ్చింది. అయితే, ఆరోజు మేము ట్రైబునల్ ముందుకు, కేంద్ర ప్రభుత్వం ముందుకు పోయినప్పుడు, ఇవి తాత్కాలికంగా ఇప్పటికే ఉన్నటువంటి కేటాయింపులు కొనసాగించుకుందాం, ఈ కేటాయింపులు ట్రైబునల్ ముందు మీరు వినిపించే

వాదనలో ఏరకమైనటువంటి దీనికి ఉండదు. So, you will have your fair choice అనేటువంటిది కూడా స్పష్టంగా పెట్టాం. అదే విషయాన్ని ఈ సంవత్సరం కూడా, ఈ ప్రభుత్వం వచ్చినాక కూడా అదే 299:512కు నీళ్లు కూడా అగ్రిమెంట్ చేశారు.

నేను చెప్పాలనుకున్న మెయిన్ పాయింట్. ఈ సంవత్సరం కృష్ణా నదిలో 1020టిఎంసిల నీళ్లు వచ్చాయి. అదే 66:34 ప్రకారంగా చూస్తే కూడా మనకు 346టిఎంసిలు రావాలి. కానీ, ఈ ప్రభుత్వం కేవలం 266టిఎంసిలు మాత్రమే వాడింది. మనకు 34శాతం ఎలిజిబిలిటీ ఉంటే, ఈ ప్రభుత్వం యొక్క చేతగానితనం వల్ల, ఆంధ్రప్రదేశ్ నీళ్లు ఎక్కువ తీసుకపోవడం వల్ల, ఈరోజుకు 27శాతం నీళ్లు మాత్రమే కృష్ణా నదీ పరివాహకంలో వాడుకున్నాము. ఈయొక్క failureకు బేషరతుగా మీరు ఈ రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని చెప్పి నేను డిమాండ్ చేస్తున్నాను. They used only 27%. అదేవిధంగా ఆర్‌డిఎస్‌లో 15.9టిఎంసిల నీళ్లు మనకు అలొకేషన్ ఉంటే, కేవలం 5.65టిఎంసిలు మాత్రమే వాడుకున్నారు. బీమా లిఫ్ట్‌లో 20టిఎంసిలు మనకు అలొకేషన్ ఉంటే, వీళ్ల failure వల్ల కేవలం 8.63టిఎంసిలు మాత్రమే వాడారు. ఈరోజు ఈ ప్రభుత్వం కృష్ణా నదిలో న్యాయమైన వాటాను మనం ఉపయోగించుకోలేక పోయినాము.

శ్రీ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి :- అధ్యక్షా, హరీష్ రావు గారు కంటిన్యుయస్‌గా అబద్ధాలు చెబుతున్నారు. Central Water Commission తమ్మిడిహట్టి నుండి మేడిగడ్డకు షిఫ్ట్ చేయమని చెప్పిన లెటర్ చూపెట్టమని నేను మిమ్మల్ని అడుగుతున్నాను. వాళ్లు, వాళ్ల ప్రభుత్వంలో ఒక 5 Men Chief Engineers' Committee వేస్తే, వాళ్లు తిరిగి వచ్చి మేడిగడ్డలో ప్రాజెక్ట్ కట్టొద్దు అన్న ఆ లెటర్ మీకు ఇస్తా. అదేవిధంగా 512:299 temporary agreement అని అంటున్నాడు. పదేండ్ల పాటు ప్రతి సంవత్సరం ఆంధ్రాకు 512, మనకు 299 సరిపోతుందని అగ్రిమెంట్ చేసింది వీళ్లు. ఆంధ్ర ఎక్కువ నీళ్లు తీసుకుపోతుందని వాళ్లు చెప్పడం ఎంత విడ్డూరంగా ఉందని అంటే. పోతిరెడ్డిపాడు కెపాసిటీ పెరిగింది ఎప్పుడు? వాళ్ల ప్రభుత్వంలో. Rayalaseema Lift Irrigation Project మొదలుపెట్టింది ఎప్పుడు? వాళ్ల ప్రభుత్వంలో. మల్యాల కెపాసిటీ పెరిగింది ఎప్పుడు? వాళ్ల హయాంలో. ముచ్చుమర్రిలో కెపాసిటి పెరిగింది ఎప్పుడు? వాళ్ల హయాంలో. ఆంధ్రా ఇల్లీగల్‌గా కృష్ణా వాటర్ డైవర్ట్ చేయడానికి infrastructure మీ హయాంలో క్రియేట్ చేస్తుంటే కెసిఆర్ గారు, జగన్‌మోహన్ రెడ్డి గారు అలాయ్-బలాయ్, విందు-విలాసాలు ప్రగతిభవన్ చేస్తున్నారు. వాళ్లు ఇంకొకరికి చెప్పే అర్హతే లేదని చెప్పి నేను మనవి చేస్తున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు :- స్పీకర్ సార్, మూడు విషయాలు. తమ్మిడిహట్టి దగ్గర మీకు సరిపడా నీళ్లు లేవు, ప్రత్యామ్నాయం చూసుకోండి అని సిడబ్ల్యూసి చెప్పింది నిజం. నేను దానికి కట్టుబడి ఉన్నాను. నేను చూపించకపోతే నేను క్షమాపణ చెబుతాను. చూపిస్తే, ఉత్తమ్ గారు క్షమాపణ చెబుతారా? అని సూటిగా అడుగుతున్నాను. 5 Men Chief Engineers' Committee మేడిగడ్డ దగ్గర కట్టవద్దని చెప్పిందని అంటున్నారు. 5 Men Chief Engineers' Committeeకి ఇచ్చిన mandate ఏమిటంటే, Medigadda to Mid Manair direct lifting వాళ్లకు mandate ఇచ్చాం. Medigadda to Mid Manair direct lift సాధ్యం కాదు. మీరు గోదావరి ద్వారా తీసుకుపొమ్మని చెప్పారు తప్ప, 5 Men Committee కట్టొద్దని చెప్పలేదు. 10 Years పాటు మీరు ఎందుకు తీసుకుపోయారని అన్నారు. అది టెంపరరీ అని అన్నారు. అది టెంపరరీ అని అన్నరా? లేదా నేనే చదివి వినిపిస్తాను. ఇది 2015, జూన్ 26. ఇందులో చాలా స్పష్టంగా చెప్పారు. The list of projects dated 18.10.2013 may be followed as the working alignment for the current year only without prejudice to the rights of the two States about their entitlements which have been raised or to be raised before the appropriate forum.

9.20 రా. అంతే కాకుండా, The entire alignments agreed for the current year would be without any prejudice to the stand of both the States before any forum. ఇంత స్పష్టంగా ఆరోజు చేశారు.

అయితే, మంత్రిగారు చెప్పినట్టు, అది టెంపరరీ అరేంజ్‌మెంట్. సెక్షన్-3ని మేము కొట్లాడి సాధించినం. ఇవాళ ఆ సెక్షన్-3 ప్రకారంగా గట్టి వాదనలు వినిపిస్తే, 555 టిఎంసీలు తెలంగాణకు దక్కేందుకు అవకాశముంది. దాని మీద కృషి చేయండి.

అదేవిధంగా, పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు గురించి వారు మాట్లాడారు. పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు కట్టిననాడు మంత్రులుగా... మేము త్యాగం చేసినం. మంత్రులుగా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో పెదవులు మూసుకొని అన్యాయం చేసింది, మీరు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ గురించి మీరు చెప్పారు. రాయలసీమ మీద స్టే తెచ్చింది, మేము. ఈరోజుకి కూడా స్టే ఉన్నది. ఈరోజుకు కూడా ప్రాజెక్టు పూర్తి కాలేదు.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి:- అధ్యక్షా, ఈ సభలో పదే పదే అసత్యాలు, అబద్ధాలు మాట్లాడడం కరెక్టు కాదు. నేను స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను, సి.డబ్ల్యూ.సి. మీకు తుమ్మిడిహట్టి నుండి మేడిగడ్డకు షిఫ్ట్ చేయమని చెప్పిందా? చెప్పలేదు. ఫైవ్‌మెన్ చీఫ్ ఇంజనీర్స్ కమిటీ రిపోర్టులో మేడిగడ్డ దగ్గర బ్యారేజ్ కట్టొద్దు అని మీకు స్పష్టంగా రైటింగ్‌లో ఇవ్వడం జరిగింది.

(అంతరాయం)

చాలా స్పష్టంగా రైటింగ్‌లో వీళ్ళు అపాయింట్ చేసిన ఫైవ్‌మెన్ చీఫ్ ఇంజనీర్స్ కమిటీ మేడిగడ్డ దగ్గర బ్యారేజ్ కట్టొద్దు అని మీకు చెప్పడం జరిగింది.

అదేవిధంగా, 512 అండ్ 299 టిఎంసిల కేటాయింపుకు సంబంధించి టెంపరరీ గా ఏమీ చేయలేదు. అగ్రిమెంట్‌లు 2014లో సైన్ చేసిన్రు, 2015లో సైన్ చేసిన్రు, 2016లో సైన్ చేసిన్రు, 2017లో సైన్ చేసిన్రు, 2018లో సైన్ చేసిన్రు..., మేమొచ్చే వరకు ప్రతి సంవత్సరం వాళ్ళు సైన్ చేసుకొని పోయారనే విషయం కూడా నేను గుర్తు చేస్తున్నాను.

శ్రీ టి. హరీష్ రావు:- తమ్మిడిహట్టి దగ్గర 160 టి.ఎం.సి.ల నీళ్ళు లేవు, ప్రత్యామ్నాయం చూసుకోండి అని సి.డబ్ల్యూ.సి. చెప్పింది...చెప్పింది, ఇది నిజము, నిజం, నిజం. రెండు, ఫైవ్‌మెన్ రిటైర్డ్ ఉద్యోగులు... వాళ్ళు చెప్పింది.... మేడిగడ్డ నుండి డైరెక్ట్‌గా మిడ్‌మానేరు సాధ్యం కాదు అని చెప్పారు తప్ప, మేడిగడ్డ వద్దని చెప్పలేదు.

అధ్యక్షా, మా కట్ మోషన్స్ మీద గౌరవ మంత్రి గారు ఒక్క దానికి కూడా సమాధానం చెప్పలేదు. మల్లన్నసాగర్ ప్రాజెక్టు నిర్వాసితులకు రూ.1260 కోట్లు మేము పే చేశాము. ఈమధ్య కోర్టు ఆర్డర్ల ద్వారా ఇంకొక 10%, దాదాపు రూ.152 కోట్లు ఉంది, అది ఎప్పటిలోగా నిర్వాసితులకు చెల్లిస్తారో, చెప్పాలి.

అదేవిధంగా, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్, గంధమల్ల ప్రాజెక్టుల క్రింద కెనాల్స్ తవ్వకపోవడం వల్ల ఆయకట్టు రావడం లేదు. ఆ కెనాల్స్‌కు ల్యాండ్ ఎక్విజిషన్‌కు డబ్బులిస్తారా? లేదా? కట్ మోషన్ ఇచ్చాం. దానిమీద కూడా వారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

అదేవిధంగా ఇర్కోడ్ లిఫ్ట్ విషయంలో కట్ మోషన్ ఇచ్చాం. దేవాదుల మోటార్లు సకాలంలో ఆన్ చేయకపోవడం వల్ల పంటలు ఎండిపోవడం మీద కట్ మోషన్ ఇచ్చాం. యాసంగి పంటలకు సరిగ్గా నీరు అందించకపోవడం మీద కట్ మోషన్ ఇచ్చాం. అధ్యక్షా, దేనిమీదా కూడా సరైన సమాధానం ఇవ్వకపోవడం వల్ల బీఆర్ఎస్ పార్టీ తరపున తీవ్రమైన నిరసన తెలియజేస్తూ..., కూర్చుంటున్నాం.

(అంతరాయం)

డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు:- అధ్యక్షా, క్రిమినల్ నెగ్లిజెన్స్ అంటే, నేరపూరిత నిర్లక్ష్యం అధ్యక్షా. దానికి మారు పేరు ఈ బీఆర్ఎస్ నాయకులు.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

క్రిమినల్ నెగ్లిజెన్స్‌కు మారు పేరు ఈ బీఆర్ఎస్ నాయకులు. కాళేశ్వరం అనేది బ్యారేజి అధ్యక్షా. అన్నారం అనేది బ్యారేజి అధ్యక్షా. సుందిళ్ళ అనేది బ్యారేజి అధ్యక్షా. ఆ బ్యారేజిలను డ్యామ్‌లుగా వాడింది వీళ్ళా, కాదా? అధ్యక్షా, ఈరోజు అవి కూలడానికి ఆరోజు సీకెంట్ పైల్స్ ఎంత కారణమో వీళ్ళ నేరపూరిత నిర్లక్ష్యం కూడా అంతే కారణం అధ్యక్షా. ఇవాళ ఆ మూడు బ్యారేజీలలో నీటిని నిల్వచేయలేక

ప్రత్యామ్నాయం కోసం వెతుక్కోవలసిన పరిస్థితి ఎందుకు వచ్చిందో ఒకసారి అధ్యయనం చేయాల్సిన అవసరముంది.

అధ్యక్షా, తుమ్మిడిహట్టి దగ్గర నీళ్ళు లేవని చెప్పడం శుద్ధ అబద్ధం. నేను మొన్నటి ఆదివారమే తుమ్మిడిహట్టి దగ్గరకు పోయివచ్చినా. బ్రహ్మాండమైన నీటి వనరు. మార్చిలో, ఏప్రిల్‌లో, మేలో, జూన్‌లో... ఏ సంవత్సరం కూడా 300ల టి.ఎం.సి.లకు తక్కువ అక్కడ నీళ్ళు లేవు అని సి.డబ్ల్యూ.సి. ఎప్పుడూ కూడా చెప్పలేదు. అంటే, తుమ్మిడిహట్టి దగ్గర ప్రతి సంవత్సరం కూడా 300ల టి.ఎం.సి.లకన్నా ఎక్కువ నీళ్ళే ఉన్నాయి. వరద వచ్చిన సంవత్సరమైతే అక్కడ 3 వేల టి.ఎం.సి.ల నీళ్ళు ఉన్నాయి అధ్యక్షా. అబద్ధాలకు, మోసాలకు బట్టలేస్తే, ఈ బీఆర్ఎస్ నాయకులైతారు.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

ఎంత నేరపూరిత నిర్లక్ష్యమంటే, అధ్యక్షా, నేను ఛాలెంజ్ చేస్తున్నా...

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

ఐ యామ్ ఛాలెంజింగ్ ఆన్ ద ఫ్లోర్ ఆఫ్ ద హౌస్..., ఒకవేళ మీరు నిజమని ప్రూవ్ చేస్తే, ఇదే నిండు సభలో నేను భూమికి ముక్కు రాస్తా.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

మీరుగిట్ల ప్రూవ్ చేస్తే, నేను ఇదే నిండు సభలో గుండు కొట్టించుకుంటా, వీళ్ళు చెప్పిన మాటలు నిజమైతే. వాళ్ళ కమీషన్ల కోసం, వాళ్ళ కాంట్రాక్టుల కోసం... ఇక్కడ కడితే, పాత ప్రాజెక్టు..., మాకు పేరు రాదనీ, అది పాత ప్రాజెక్టు ఆల్‌రెడీ కాంట్రాక్టర్లు అసైన్ అయ్యారని చెప్పి, పేరు కోసం, పైసల కోసం, కాంట్రాక్టర్ల కోసం ఇవాళ కాళేశ్వరం కట్టి, లక్ష కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రజల మీద అప్పు చేశారు.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

నాశనం చేసిన్రు. ఆ పది సంవత్సరాలు, మా ఉసురు తాకే వీళ్ళు నాశనమయ్యిన్రు. మా ఉసురు తాకే అక్కడ్నుంచి ఇక్కడికొచ్చిన్రు. ఇంకా బుద్ధి తెచ్చుకుంటలేరు.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యులు ఒక్కసారిగా తీవ్రమైన అభ్యంతరాన్ని వ్యక్తం చేయడంతో సభలో తీవ్ర గందరగోళ పరిస్థితి ఏర్పడింది)

అడ్డగోలుగా, ఈ సభ సాక్షిగా మా మీద అభాండాలు వేస్తున్నారు. ఇది నేరపూరిత నిర్లక్ష్యం అధ్యక్షా, తప్పకుండా వీళ్ళకు తగిన శాస్తి జరగాలి. దీనికి ప్రత్యామ్నాయం, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ళ సుజల స్రవంతి ప్రాజెక్టు. తప్పకుండా ఆ ప్రాజెక్టుని నిర్మించాల్సిన గురుతర బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉన్నదని తెలియజేస్తూ, నేను సెలవుతీసుకుంటున్నాను. ధన్యవాదాలు.

(సభలో తీవ్ర గందరగోళ పరిస్థితి కొనసాగుతోంది)

శ్రీ ఎస్. ఉత్తమ్ కుమార్ రెడ్డి:- అధ్యక్షా, ఎప్పుడు మాట్లాడినా, మేము కట్టినాం...మేము కట్టినామంటారు వీళ్ళు. మల్లన్నసాగర్ నిర్వాసితులకు మీరు పైసలెందుకివ్వలేదు? కెనాల్స్‌కు ఎందుకు పైసలివ్వలేదు? ....

(సభలో తీవ్ర గందరగోళ పరిస్థితి కొనసాగుతోంది)

(డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు గారి సీటు వద్దకు ట్రెజరీ బెంచెస్ నుండి శ్రీ చింతకుంట విజయ రమణారావు గారు వచ్చి ఆలింగనం చేసుకొని వెళ్ళగా, శ్రీ వెడ్మ బొజ్జు గారు వచ్చి షేక్‌హ్యాండ్ ఇచ్చి వెళ్ళారు)

శ్రీమతి దనసరి అనసూయ సీతక్క:- అధ్యక్షా, నేను ఆదిలాబాద్ జిల్లా ఇన్‌ఛార్జ్ మినిస్టరుగా కూడా మాట్లాడుతున్నాను. పాల్వాయి హరీష్‌గారు మాట్లాడుతూ..., వందశాతం అక్కడుండే రైతుల యొక్క ఆవేదన, ఆవేశాన్ని వారిక్కడ వ్యక్తం చేయడం జరిగింది. ఎందుకంటే, ఆదిలాబాద్ జిల్లాలో రెండు పంటలు కాదు, ఒక్కపంట కూడా పండే పరిస్థితి లేదు.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది)

ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను సస్యశ్యామలం చేయాలనే ఆ ప్రాజెక్టులు తీసుకొస్తే, వీళ్ళు వచ్చిన తరువాత, మరి వాళ్ళ కమీషన్ల కోసం, కాంట్రాక్టర్ల కోసమే షిఫ్ట్ చేశారనే ముచ్చట మాట్లాడితే, ఆయన మీదకి అంతమంది

ఎగబడుడు అవసరం లేదు, అధ్యక్షా. ఏమైనా ఉంటే, మీ దిక్కుచూసి మాట్లాడాలి. వాస్తవానికి ఈరోజు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పంటలు పండక ఆదివాసీలు గానీ, దళితులు గానీ, బీసీలు గానీ, ఇతర అట్టడుగువర్గాల రైతులు ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి, రాబోయేటువంటి కాలంలో తొందరలోనే అక్కడ ఈ ప్రాజెక్టుని పునరుద్ధరించాలని సీఎంగారు ఆలోచన చేస్తున్నారు. కానీ బీఆర్ఎస్ వాళ్ళు పాల్వాయి హరీష్ గారు ఉన్న ముచ్చటే అంటే అంతగనం ఎగబడవలసిన అవసరం లేదు అధ్యక్షా.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది)

పంటలు ఎండిపోతే మీరు ఒక్కరోజైనా ఇచ్చారా, మీరు? ఇవాళ ఆయకట్టు క్రింద ఎండిపోతే ఇస్తామంటే కూడా, ఆరొందల ఎకరాలు, ఏడొందల ఎకరాలు...

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది)

రేపు లెక్కలు తీస్తం. అధికారులు లెక్కలు తీస్తారు. ఇవాళ పంట నష్టం జరిగితే మా ప్రభుత్వం నుంచి నష్టపరిహారాలు ఇస్తున్నారు. మీరొక్కరోజు కూడా అకాల వర్షానికియ్యలే, అతి వర్షానికియ్యలే. ఈరోజు మాత్రం బాగా మాట్లాడుతున్నారు. కానీ, ఆరకంగా ఒక సభ్యుని మీద వాళ్ళు అట్లా ఎగబడడం కరెక్టు కాదు అధ్యక్షా. కానీ, వీళ్ళ యొక్క నిర్ణయం మూలంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మొత్తం ఎండిపోయి, ఇవాళ పంటలు లేకుండా పేదరికంలో మగ్గడానికి కారణం...వీళ్ళే అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(ఆ సందర్భంలో తమకు కూడా మాట్లాడేందుకు మైకివ్వాలని ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి గారు గౌరవ సభాపతి గారిని కోరసాగారు)

9.30 రా. **మిస్టర్ స్పీకర్:-** హరీష్‌రావుగారూ... మీరు చాలా సీనియర్ శాసన సభ్యులు. పది సంవత్సరాలు మంత్రిగా పని చేశారు .. ఎల్.ఎ.మినిస్టర్‌గా కూడా చేశారు. సభలో హాలు లోపట ఫోటోలు తీయడం ప్రొహిబిటెడ్ అని మీకు తెలుసు, అయినా తీశారు, దయచేసి ఆ ఫోటోలేవైతే ఉన్నాయో అవి డిలీట్ చేయండి.

(ఈ సందర్భంలో బీఆర్ఎస్ సభ్యులు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వవలసిందిగా కోరుతూ అంతరాయం కలిగించారు)

మంత్రిగారు మాట్లాడిన తరువాత మీకు అవకాశం ఇస్తాం.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి:- నేను మీకు ఫిగర్స్ ఇస్తున్నాను. అంటే, బీఆర్ఎస్ పార్టీ జగన్‌మోహన్ రెడ్డితో కొల్యూడ్ అయి, తెలంగాణ interest sacrifice చేశారు. తెలంగాణ రాక ముందు పదేండ్లలో కృష్ణా నదీ జలాలు ఆంధ్రకు ఎన్ని పోయినాయి, వీళ్ళ పదేండ్ల హయాంలో ఎన్ని పోయాయనేది లెక్కలతో సహా ఉన్నాయి. అదే విధంగా చాలా స్పష్టంగా మా ప్రభుత్వం తరఫున ప్రకటిస్తున్నాం, ప్రాణహిత-చేవెళ్ళ ప్రాజెక్టు తిరిగి తుమ్మిడిహట్టిలో కడుతాము, కడుతామని చెప్పి నేను మనవి చేస్తున్నాను.

DEMAND NO. IX - FISCAL ADMINISTRATION, PLANNING, SURVEYS AND STATISTICS

71. Sri Thanneeru Harish Rao: Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 17589,08,47,000/- for fiscal Administration, Planning, Surveys and Statistics by 100/-

మహిళలకు మహాలక్ష్మి పథకంలో నెలకు 2500/- రూపాయలు ఇవ్వనందుకు.

72. To reduce the allotment of Rs. 17589,08,47,000/- for fiscal Administration, Planning, Surveys and Statistics by 100/-

రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్, రిటైర్మెంట్ బెనిఫిట్లు ఇవ్వనందుకు.

73. To reduce the allotment of Rs. 17589,08,47,000/- for fiscal Administration, Planning, Surveys and Statistics by 100/-

సర్పంచులకు, చిన్న కాంట్రాక్టర్‌లకు పెండింగ్ బిల్లులు చెల్లించనందుకు.

74. To reduce the allotment of Rs. 17589,08,47,000/- for fiscal Administration, Planning, Surveys and Statistics by 100/-

ప్రభుత్వం ప్రకటించిన విధంగా కళ్యాణలక్ష్మి పథకంలో నగదు సహాయంతో పాటు తులం బంగారం ఇవ్వనందుకు.

75. To reduce the allotment of Rs. 17589,08,47,000/- for fiscal Administration, Planning, Surveys and Statistics by 100/-

ప్రభుత్వం ప్రకటించిన విధంగా సంపూర్ణ ఋణ మాఫీ కోసం 31 వేల కోట్ల రూపాయలు నిధులు ఇవ్వనందుకు.

76. To reduce the allotment of Rs. 17589,08,47,000/- for fiscal Administration, Planning, Surveys and Statistics by 100/-

ప్రభుత్వం ప్రకటించిన విధంగా మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయకపోవడం మరియు ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌ను అమలు చేయకపోవడం

77. To reduce the allotment of Rs. 17589,08,47,000/- for fiscal Administration, Planning, Surveys and Statistics by 100/-

విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు ఇవ్వనందుకు.

78. To reduce the allotment of Rs. 17589,08,47,000/- for fiscal Administration, Planning, Surveys and Statistics by 100/-

ప్రభుత్వ ఉద్యోగులకు D.A.లు ఇవ్వకపోవడం మరియు P.R.C. అమలు చేయనందుకు

79. To reduce the allotment of Rs. 17589,08,47,000/- for fiscal Administration, Planning, Surveys and Statistics by 100/-

రాష్ట్రంలో M.L.A/M.L.C. లకు ACDP నిధులు విడుదల చేయనందుకు నిరసనగా సిద్దిపేట నియోజకవర్గంలో S.D.F. నిదులు రద్దు చేసినందుకు.

80. Sri Kalvakuntla Sanjays:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 17589,08,47,000/- for fiscal Administration, Planning, Surveys and Statistics by 100/-

సర్పంచ్‌లకు వారు చేసిన పనులకు బిల్లులు చెల్లించకపోవడం వలన వారికి కలిగిన ఇబ్బందులు.

81. SriKalvakuntla Sanjay:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 17589,08,47,000/- for fiscal Administration, Planning, Surveys and Statistics by 100/-

మన ఊరు - మన బడి పనులు చేసి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడం వలన జరిగిన ఇబ్బందులు.

82. Palla Rajeshwar Reddy:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 17589,08,47,000/- for fiscal Administration, Planning, Surveys and Statistics by 100/-

సర్పంచ్‌లు చేసిన గ్రామీణాభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించకపోవడం వలన వారికి అనేక ఇబ్బందులు.

83. To reduce the allotment of Rs. 17589,08,47,000/- for fiscal Administration, Planning, Surveys and Statistics by 100/-

రిటైర్డ్ ఎంప్లాయిస్‌కు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకపోవడం వలన వారికి ఇబ్బందులు.

84. Smt. Vakiti Sunitha Laxma Reddy:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 17589,08,47,000/- for fiscal Administration, Planning, Surveys and Statistics by 100/-

నర్సాపూర్‌లో S.D.F. నిధులు క్యాన్సిల్ చేసినందుకు.

85. Dr. Palvai Harish Babu:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 17589,08,47,000/- for fiscal Administration, Planning, Surveys and Statistics by 100/-

The Public debt figures shown in the Budget 2025-26 are incorrect. It should also include off Budget borrowings.

DEMAND NO. XXXV - ENERGY

86. Sri Thanneeru Harish Rao:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 16074,76,95,000/- for Energy by 100/-

వ్యవసాయ రంగానికి అప్రకటిత విద్యుత్ కోతలు విధించడం.

87. Sri Palla Rajeshwar Reddy:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 16074,76,95,000/- for Energy by 100/-

గ్రామాల్లో వ్యవసాయానికి కరెంటు సరిగ్గా ఇవ్వకపోవడం వలన రైతులకు ఇబ్బందులు.

88. Dr. Palvai Harish Babu:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 16074,76,95,000/- for Energy by 100/-

The Power distribution companies are reeling under debt to the tune of more than Rs.65,000/- crores and these mere allocations are insufficient.

89. Sri Kunamneni Sambasiva Rao: Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 16074,76,95,000/- for Energy by 100/-

సింగరేణి సంస్థలో పెన్షన్ పొందుతున్న మాజీ ఉద్యోగుల పాత పెన్షన్ విధానాన్ని సవరించి, పెన్షన్ మొత్తాన్ని పెంచడంతో పాటు వారికి వైద్య సౌకర్యాలు ఇండ్ల స్థలాల వంటి సౌకర్యాలను కల్పించడానికై అవసరమైన నిధులను కేటాయించనందుకు నిరసనగా.

90. To reduce the allotment of Rs. 16074,76,95,000/- for Energy by 100/-

సింగరేణి సంస్థలో మంజూరైన బొగ్గు గనులకు అనుమతులు లభించకపోవడం. మంజూరైన వాటికి (గనులకు) అటవీ, పర్యాటక శాఖల నుండి సకాలంలో అనుమతులు పొందడంలో ప్రభుత్వం నిర్లక్ష్యానికి నిరసనగా.

91. To reduce the allotment of Rs. 16074,76,95,000/- for Energy by 100/-

జెన్కో, ట్రాన్స్కో విద్యుత్ సంస్థలలో దీర్ఘకాలికంగా పని చేస్తున్న ఆర్టిజన్లకు కనీస వేతన చట్టం అమలు పరిచి, ఉద్యోగ భద్రత కల్పించనందుకు నిరసనగా.

DEMAND No. IV - GENERAL ADMINISTRATION AND ELECTIONS

92. Sri Kunamneni Sambasiva Rao:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 447,63,44,000/- for General Administration and Elections by 100/-

రాష్ట్రవిభజనానంతరం అనేక మంది ప్రభుత్వ ఉద్యోగులు, మోమ్‌గార్డ్స్, తెలంగాణకు చెందిన వారు ఆంధ్రప్రదేశ్‌లోను, ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారు తెలంగాణలోనూ పనిచేస్తున్నారు. తక్షణమే వారందరిని వారి వారి స్వస్థలాలకు బదిలీలు చేయవలసిందిగా కోరుతూ.

DEMAND No. X - HOME ADMINISTRATION

93. Sri Kunamneni Sambasiva Rao:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 10188,00,53,000/- for Home Administration by 100/-

రాష్ట్ర పోలీసు శాఖలో పోలీసులకు బకాయిలుగా ఉన్న ఐదు డి.ఎ.లు సరెండర్లు, టి.ఎ.లను ఇంతవరకు చెల్లించనందుకు నిరసనగా.

94. To reduce the allotment of Rs. 10188,00,53000/- for Home Administrationy by 100/-

రాష్ట్రవ్యాప్తంగా చిరకాలంగా కారాగారాలలో మగ్గుతున్న 65 సంత్సరాలు పైబడిన వృద్ధ ఖైదీలను, అనారోగ్యంతో బాధపడుతున్న ఖైదీలను, సత్ప్రవర్తన కలిగిన ఖైదీల విడుదలకై తగు చర్యలు చేపట్టనందుకు నిరసనగా.

DEMAND No. V - REVENUE, REGISTRATION AND RELIEF

95. Sri Thanneeru Harish Rao:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1339,74,89000/- for Revenue, Registration and Relief by 100/-

రాష్ట్రంలో గృహ లక్ష్మి పథకంలో రాష్ట్రంలో నిర్మించిన ఇండ్లకు బిల్లులు చెల్లించుట, ఇందిరమ్మ ఇండ్ల క్రిందికి కన్వర్షన్.

DEMAND No. XVIII - HOUSING

96. Sri Prashanth Reddy Vemula:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 8563,37,78,000/- for Housing by 100/-

ఇందిరమ్మ ఇండ్లను నిర్మించనందుకు మరియు SC, ST లకు అదనంగా లక్ష రూపాయలు కేటాయించనందుకు.

97. Smt. Vakiti Sunitha Laxma Reduy:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 8563,37,78,000/- for Housing by 100/-

నర్సాపూర్ మున్సిపాలిటిలో డబుల్ బెడ్ రూమ్‌లు కంప్లీట్ చేయకపోవడం గురించి.

98. Smt. Patlolla Sabttha Indra Reddy:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 8563,37,78,000/- for Housing by 100/-

మహేశ్వరం నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్‌లను వెంటనే లబ్ధిదారులకు అప్పగించడం కోరకు.

99. Sri Kunamneni Sabmasiva Rao:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 8563,37,78,000/- for Housing by 100/-

రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన పేదలందరిని గుర్తించి డబుల్ బెడ్ రూమ్‌లను వారికి కేటాయించడానికై తగు చర్యలు చేపట్టనందుకు నిరసనగా.

100. Sri Kunamneni Sabmasiva Rao:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 8563,37,78,000/- for Housing by 100/-

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపులో హామీ ఇవ్వకపోవడం, వారికి సకాలంలో అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, బస్ సౌకర్యాలు కల్పించడంలో వైఫల్యాల పట్ల నిరసనగా.

DEMAND No. XXXIII - IRRIGATION AND COMMAND AREA DEVELOPMENT

101. Sri Thanneeru Harish Rao:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 23330,65,05000/- for Irrigation and Command Area Dvelopment by 100/-

M-Sagar Project లో నిర్వాసితులకు పెండింగులో ఉన్న బకాయిలు చెల్లించుట గురించి.

102. To reduce the allotment of Rs. 23330,65,05000/- for Irrigation and Command Area Dvelopment by 100/-

కాళేశ్వరంలో భాగంగా ఉన్న M-Sagar, R-Sagar, K. Pochamma Sagar,Gundlamalla Project ల క్రింద ఆయకట్టు కన్వర్షన్‌కు . L.A. ల నిధులు విడుదల చేయకపోవడం, పనులు జరగకపోవడం.

103. To reduce the allotment of Rs. 23330,65,05000/- for Irrigation and Command Area Dvelopment by 100/-

M-Sagar, Project క్రింద Ivkode Lift పనులు పూర్తి చేయకపోవడం వల్ల 20,000 ఎకరాల ఆయకట్టుకు నీరు అందక పోవడం – పనులు త్వరగా పూర్తి చేయాలని.

104. Sri Palla Rejeshwar Reddy: Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 23330,65,05000/- for Irrigation and Command Area Dvelopment by 100/-

దేవాదుల మోటార్స్ సకాలంలో ఆన్ చేయకపోవడం వల్ల వేలాది ఎకరాలలో పంట ఎండిపోవడం – ప్రభుత్వ నిర్లక్ష్యం. రైతులకు నష్టపరిహారం చెల్లించుట.

105. Sri Thanneeru Harish Rao:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 23330,65,05000/- for Irrigation and Command Area Dvelopment by 100/-

యాసంగి పంటలకు సరైన సాగునీరు అందించడంలో విఫలం.

106. Sri Palvai Harish Babu: Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 23330,65,05,000/- for Irrigation and Command Area Dvelopment by 100/-

The Dr. B.R. Ambedkar Pranahitha - Chevella Sujala Sravanthi Project was allocated a mere sum of Rs. 32 Crores which is just sufficient for a DPR to be made.

DEMAND No. XXXVIII - CIVIL SUPPLIES ADMINISTRATION

107. Sri Kunamneni Sambasiva Rao:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 3954, 80,54,000/- for Civil Supplies Administration by 100/-

రాష్ట్ర వ్యాప్తంగా పర్యాటక శాఖలో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, డైలీ వేజెస్ పద్ధతిలో పని చేస్తున్న సిబ్బందికి కనీస వేతన చట్టం అమలుపరచడంలో వారి వారి సర్వీసులను క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రత కల్పించే చర్యలు చేపట్టనందుకు నిరసనగా.

MR. SPEAKER:- Discussion and reply on Demands for Grants completed. The Cut Motions from 71 to 107 are moved.

(ఈ సందర్భంలో బీఆర్ఎస్ సభ్యుల తీవ్ర అంతరాయం)

The question is :

That the Cut Motions Nos. 71 to 107 are before the House.

Those who are for the Cut Motions, please say 'Aye'

Those who are against, please say 'No'

'Noes' have it, 'Noes' have it,

The Motion is negatived and the Cut Motions are lost.

I shall now put the Demands for Grants for voting. The question is:

"That the Government be granted a sum not exceeding Rs.30,72,50,000/- under Demand No.II (2) – Governor and Council of Ministers."

"That the Government be granted a sum not exceeding Rs.447,63,44,000/- under Demand No.IV (4) – General Administration and Elections."

"That the Government be granted a sum not exceeding Rs.2072,66,34,000/- under Demand No.III (3) – Administration of Justice."

"That the Government be granted a sum not exceeding Rs.250,71,52,000/- under Demand No. I (1) – State Legislature."

"That the Government be granted a sum not exceeding Rs.10188,00,53,000/- under Demand No. X (10) – Home Administration."

"That the Government be granted a sum not exceeding Rs.17589,08,47,000/- under Demand No. IX (9) – Fiscal Administration, Planning, Surveys and Statistics."

"That the Government be granted a sum not exceeding Rs.16074,76,95,000/- under Demand No.XXXV (35) – Energy."

"That the Government be granted a sum not exceeding Rs.1339,74,89,000/- Demand No. V (5) – Revenue, Registration and Relief."

"That the Government be granted a sum not exceeding Rs.8563,37,78,000/- under Demand No. XVIII (18) – Housing."

"That the Government be granted a sum not exceeding Rs.430,13,85,000/- under Demand No. XIX (19) – Information and Public Relations."

"That the Government be granted a sum not exceeding Rs.23330,65,05,000/- under Demand No. XXXIII (33) – Irrigation and Command Area Development."

"That the Government be granted a sum not exceeding Rs.3954,80,54,000/- under Demand No. XXXVIII (38) – Civil Supplies Administration."

Are before the House.

Those who are for the Motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes have it, 'Ayes' have it,

The Motion is carried and the Demands are granted."

వాయిదా ప్రతిపాదనలు

మిస్టర్ స్పీకర్:- శ్రీ పాయల్ శంకర్ మరియు డా.పాల్వాయి హరీష్ బాబు గార్లు .. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న వేధింపులు మరియు దాడుల గురించి చర్చించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

శ్రీ కూనంనేని సాంబశివరావుగారు... రాష్ట్రంలో జెన్కో, ట్రాన్స్కో మరియు డిస్కంలలో పని చేస్తున్న ఆర్టిజన్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

Now, the House is adjourned to meet again on Thursday, the 27th March, 2025, at 10.00 A.M.

(The House then adjourned at 9.35 P.M. to meet again at 10.00 AM on Thursday, the 27th March, 2025.)

******

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."